'అవినీతి, అసత్య వార్తలు క్యాన్సర్ కన్నా ప్రమాదకరం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 8.00

సంపుటి: 18
సంచిక: 221

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

కాశీబుగ్గలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట దృశ్యం

ఘటనాస్థలిలో తమ వారి మృతదేహాల వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన భక్తులు

దేవుడా.. మరో ఘోరం

మొన్న తిరుపతి.. నిన్న సింహాచలం నేడు శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయం

కార్తీక ఏకాదశి రోజున తొక్కిసలాట

9 మంది భక్తులు మృతి

20 మందికి పైగా గాయాలు

ముగ్గురి పరిస్థితి విషమం.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఘోరం

2లో

- ఆలయానికి పోటెత్తిన భక్తులు.. ఒక్క పోలీసునూ బందోబస్తుకు పంపని వైనం
- పై అంతస్తులో కొలువైన స్వామి దర్శనం కోసం వెళ్లి వచ్చేందుకు ఒకేదారి
- 20 మెట్లు ఉన్న మార్గంలో 11.45 సమయంలో తోపులాట
- ఓ వైపు వంగిపోయిన రెయిలింగ్.. పడిపోయిన భక్తులు
- అరుపులు, కేకలు, ఆర్తనాదాలతో ఏం జరుగుతోందో అర్థం కాని పరిస్థితి
- ప్రాణ భయంతో పైనున్న వారు కిందపడిపోయిన వారిపై నుంచి తొక్కుకుంటూ వచ్చిన వైనం.. ఫలితంగా ఊపిరాడక ప్రాణాలు విడిచిన భక్తులు
- వైఎస్సార్‌సీపీ నేతలు, ఇతరులు సీపీఆర్ చేయడంతో కొందరికి తప్పిన ప్రాణాపాయం
- ఘోర ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే శిరీషను నిలదీసిన బాధితులు

విలపిస్తున్న కుటుంబసభ్యులు

అప్పటి వరకు హరి నామస్మరణతో మార్మోగిన ఆలయ పరిసరాలు ఒక్కసారిగా హాహాకారాలతో దద్దరిల్లాయి.. ఎటుచూసినా భీతావహ దృశ్యాలే.. హృదయ విదారకమే.. కళ్ల ముందే కొన ఊపిరితో తన చిట్టి తండ్రి కనులు తేలేస్తుంటే.. చీర కొంగుతో చెమటలు తుడుస్తూ, దేవుడా.. కాపాడు అని అరుస్తున్న ఓ తల్లి కష్టం వర్ణనాతీతం. 'అయ్యో.. దేముడా.. ఇది నీకు న్యాయమా..' అంటూ మరో మహిళ వద్ద కూతురు గుండెలు బాదుకోవడం చూస్తుంటే అయ్యో పాపమనిపిస్తోంది. అప్పటికే చనిపోయిన ఓ తల్లిని పట్టుకుని.. 'అమ్మా, లే.. నీకు ఏం కాదు.. లే అమ్మా' అంటూ మరో బిడ్డ ఆర్తనాదం. ఏకాదశి నాడు స్వామిని దర్శించుకుంటే మంచిదని నేను తీసుకొస్తే.. ఇలా మమ్మల్ని వదిలేసి వెళ్లిపోయావా అక్కా.. అంటూ ఇంకో మహిళ గుండెలవిసేలా రోదిస్తున్న దృశ్యం కంట తడిపెట్టించింది. కళ్ల ముందే తోటి వారు ప్రాణం నిలబెట్టుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నం.. గాలి తీసుకోలేక డొక్కలు ఎగేస్తుంటే చూసి తట్టుకోలేని దైన్యం అక్కడున్న వారిని అచేతనంగా మార్చేసింది. పూలు, పళ్లు, కొబ్బరి కాయలు, కుంకుమ, పసుపు, ప్రసాదాలు.. ఇలా పూజా సామగ్రి మొత్తం చెల్లాచెదురై రక్తపు మడుగులో కలిసిన దృశ్యం ఈ ప్రాంతంలో ఇదివరకెన్నడూ కనీవినీ ఎరగనిది.

మనం నిమిత్తమాత్రులం!



- ఒక్కోసారి ఇలా జరుగుతుంటాయ్
- కాశీబుగ్గ ఘటనపై సీఎం చంద్రబాబు

13లో

ప్రభుత్వ నిర్లక్ష్యమే మా వాళ్ల ప్రాణాలు బలిగొంది

కూటమి సర్కారు తీరుపై మృతులు, క్షతగాత్రుల బంధువుల ఆగ్రహం

3లో

ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే

కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటపై వైఎస్ జగన్

- పోలీసు, ఇంటెలిజెన్స్ విభాగాలను రాజకీయ కక్ష సాధింపులకే వాడుకుంటున్న చంద్రబాబు
- ప్రజల భద్రతనే కాదు.. ఆలయాలకు వస్తున్న భక్తుల భద్రతను కూడా గాలికి వదిలేశారు
- ప్రైవేటు ఆలయం.. ఎలాంటి సమాచారం లేదంటూ తప్పించుకునే ప్రయత్నం.. అసలు ఈ రాష్ట్రంలో ప్రభుత్వం అన్నది ఉందా?
- కూటమి ప్రభుత్వంలో వరుస ఘటనలు.. మొన్న తిరుపతి.. నిన్న సింహాచలం.. నేడు కాశీబుగ్గ
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం అందించాలి
- గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి
- సత్వరమే స్పందించి ఇద్దరిని కాపాడిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకు అభినందన

3లో

రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల పరిహారం ప్రకటించిన కేంద్రం

ఆపద్బాంధవుడు సీదిరి అప్పలరాజు

ఇప్పుడు ఏం చేద్దామని వచ్చారు?

- వివరాలు 2,14 పేజీల్లో..

నష్టపరిహారం కావాలంటే..

మీ ధాన్యం కొనం

ఏలూరు జిల్లా ఉంగుటూరులో నేలవాలి.. నీట మునిగిన వరి పనలను కట్టలు కడుతున్న రైతు మురళీకృష్ణ

మిల్లర్లకు నచ్చితే.. వాళ్లు ఇచ్చే రేటుకు అమ్ముకోండంటూ ఉచిత సలహాలు

తుపాను బాధిత రైతులకు తెగేసి చెబుతున్న కూటమి ప్రభుత్వం

- మిగిలిన ధాన్యం కొనుగోలుకు సంచులు కూడా ఇవ్వలేం.. రంగుమారినా, మొలకలొచ్చినా కొనే ప్రసక్తి లేదు
- ప్రభుత్వ అడ్డగోలు నిబంధనలతో అన్నదాతలకు ఇక్కట్లు.. ఇన్‌పుట్ సబ్సిడీ ఎగ్గొట్టడమే లక్ష్యంగా కుట్రలు
- 2 రోజుల్లో తుది పంట నష్టం అంచనాలు రూపొందించాలంటూ సర్క్యులర్
- మొక్కుబడి తంతుగా మారిన పంట నష్టం సర్వే.. వాస్తవ నష్టానికి విరుద్ధంగా ప్రాథమిక అంచనాలు
- ఆ అంచనాల్లోనూ అడ్డగోలుగా కోతలు పెట్టేందుకు యత్నం.. చరిత్రలో ఎన్నడూ ఈ పరిస్థితి లేదంటున్న రైతులు
- తాము కష్టాల్లో ఉంటే గాలికొదిలేసి చంద్రబాబు లండన్ పర్యటనకు వెళ్లడమేమిటని అన్నదాతల నిలదీత

5లో

ఉచిత పంటల బీమాతో

రైతులకు శ్రీరామ రక్ష

అది రద్దు చేయడం బెటర్ మేనేజ్‌మెంట్ అవుతుందా బాబూ?

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజం

- మొంథా తుపానుతో సుమారు 15 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం.. బీమాలేని ఆ రైతులకు దిక్కెవరు?
- మా హయాంలో ఉచిత పంటల బీమాతో 54.55 లక్షల మంది రైతులకు రూ.7,802 కోట్ల పంట నష్ట పరిహారం
- ఇప్పుడు సొంతంగా ప్రీమియం కట్టుకోవడంతో కేవలం 19 లక్షల మంది రైతులే పంటల బీమా పరిధిలోకి
- మరి మిగిలిన రైతుల పరిస్థితి ఏమిటి బాబూ?
- ఆర్బీకేలు నిర్వీర్యం.. ఈ -క్రాప్, ఇన్‌పుట్ సబ్సిడీని నీరుగార్చారు
- రైతుల వెన్ను విరగ్గొట్టడాన్ని మంచి ప్లానింగ్ అంటారా?
- తుపానును మీరు గొప్పగా మేనేజ్ చేసుంటే 8 మంది ఎందుకు చనిపోయారు?

5లో



తొక్కిసలాటలు తప్పించే టెక్నాలజీ త్వరగా కనిపెట్టండి సార్!!

మన మహిళలు మహారాణులయ్యేనా!

నేడు మహిళల వన్డే వరల్డ్ కప్ ఫైనల్

12లో

దక్షిణాఫ్రికాతో భారత్ ఢీ

మ. 3గం. నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్‌లలో ప్రత్యక్ష ప్రసారం

నక్సలిజం త్వరలోనే అంతం

ప్రధాని నరేంద్ర మోదీ

- దేశంలో నక్సలిజం పూర్తిగా అంతమయ్యే రోజు ఇక ఎంతో దూరంలో లేదని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. మావోయిస్టుల ప్రభావం ఇప్పటికే చాలా తగ్గిపోయిందన్నారు. ఒకప్పుడు నక్సలైట్ల హింసాకాండకు, వెనుకబాటుతనానికి ప్రతీక అయిన ఛత్తీస్‌గఢ్ నేడు అభివృద్ధి, స్థిరత్వానికి మారుపేరుగా మారిందని హర్షం వ్యక్తంచేశారు. ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ నూతన భవనాన్ని ప్రధాని ప్రారంభించారు.

6లో

జనవరి 21 నుంచి

జేఈఈ మెయిన్

- మొదటి సెషన్ ఎంట్రన్స్ షెడ్యూల్ విడుదల చేసిన ఎన్‌టీఏ
- ఈ నెల 27 వరకు దరఖాస్తుల సమర్పణకు అవకాశం
- ఫిబ్రవరి 12న ఫలితాల విడుదలకు ప్రాథమిక తేదీ ఖరారు

14లో

9 శాతం పడిపోయిన

జీఎస్టీ వసూళ్లు

ఈ ఏడాది అక్టోబర్‌లో రాష్ట్ర జీఎస్టీ వసూళ్లు రూ.3,490 కోట్లకు పరిమితం.. దేశవ్యాప్తంగా 2 శాతం పెరుగుదల

14లో

పలాస ఆస్పత్రి వద్ద విలపిస్తున్న క్షతగాత్రులు, మృతుల బంధువులు

మార్చురీలో కుమారుడు నిఖిల్ మృతదేహాన్ని చూసి విలపిస్తున్న తండ్రి

దేవుడా.. మరో ఘోరం

మొన్న తిరుపతి.. నిన్న సింహాచలం.. నేడు కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయం

కార్తీక ఏకాదశి రోజున తొక్కిసలాట

తొమ్మిది మంది భక్తులు మృతి.. 20 మందికి పైగా గాయాలు

ముగ్గురి పరిస్థితి విషమం.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఘోరం

మృతిచెందిన ఏదూరి చిన్నమ్మి, డొక్కరి అమ్ములమ్మ, రాపాక విజయ, మురిపింటి నీలమ్మ, చిన్ని యశోదమ్మ, రూప, బోర బృంద, దువ్వు రాజేశ్వరి, నిఖిల్ (ఫైల్ ఫొటోలు)

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం/ సాక్షి నెట్‌వర్క్: మొన్న తిరుపతిలో తొక్కిసలాట జరిగి ఆరుగురు.. నిన్న సింహాచలంలో గోడ కూలి ఏడుగురు.. ఇప్పుడు శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం తొక్కిసలాట జరిగి తొమ్మిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. కార్తీక ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఏమాత్రం ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడమే ఘటనకు ప్రధాన కారణం అని స్పష్టమవుతోంది. ఉత్తరాంధ్ర చిన్న తిరుపతిగా పేరుగాంచిన ఈ ఆలయానికి కార్తీక ఏకాదశి రోజున వేలాదిగా భక్తులు వస్తారని తెలిసి కూడా బందోబస్తు ఇవ్వలేదు. ఆలయంలో గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మెట్లెక్కి పై అంతస్తుకు వెళ్తే అక్కడ వేంకటేశ్వరస్వామి దర్శనమిస్తారు. ఈ క్రమంలో దర్శనానికి వెళ్లే వారు.. దర్శనం చేసుకుని బయటకు వచ్చే వాళ్లతో ప్రవేశ మార్గం (రాకపోకలకు ఒకే మెట్ల మార్గం) కిక్కిరిసింది. భక్తుల రద్దీని నియంత్రించేందుకు పోలీసులు లేకపోవడంతో ఉదయం 11.45 గంటల సమయంలో అక్కడ తోపులాట చోటుచేసుకుంది. దీంతో భక్తులు ఒకరిపై ఒకరు పడిపోయారు. తీవ్ర గందరగోళం ఏర్పడింది. కేకలు.. ఆర్తనాదాలు.. ఏం జరుగుతోందో అర్థం కాని పరిస్థితి.. ప్రాణ భయంతో మిగితా వారు కింద పడిన వారిని తొక్కుకుంటూ బయటకు వెళ్లడానికి దూసుకొచ్చారు. ఈ క్రమంలో భక్తుల ఒత్తిడి కారణంగా కుడి వైపు రెయిలింగ్ ఒరిగిపోయింది. దీంతో క్షణాల్లో ఘోరం జరిగిపోయింది. దీంతో కింద పడిపోయిన వారిలో ఊపిరి ఆడక తొమ్మిది మంది అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. పదుల సంఖ్యలో భక్తులు గాయపడ్డారు. తీవ్రంగా గాయపడ్డ 20 మందిని ఆస్పత్రికి తరలించారు. వీరిలో ముగ్గురు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. మరికొంత మంది మెట్లపై నుంచి కిందకు దూకి గాయపడ్డారు. కింద పడిపోయిన తర్వాత వృద్ధులు, పిల్లలు లేచేందుకు ఎంత ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదని.. 'అమ్మా.. అయ్యా.. ఊపిరి అందడం లేదు.. మీకు దండం పెడతా.. చచ్చిపోతున్నా.. ఎవరైనా కాపాడాలంటూ..' ప్రాధేయపడి అడుగుతున్నా ఎవరూ వినిపించుకునే పరిస్థితే లేకపోయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగిన ప్రదేశం

మార్చురీ వద్ద పోలీసులతో వాగ్వాదం చేస్తున్న మృతుల బంధువులు

క్షమార్హం కాని ప్రభుత్వ నిర్లక్ష్యం

ఈ ఆలయానికి కొంత కాలంగా ప్రతి శనివారం వేలాది మంది భక్తులు వస్తారనే విషయం అందరికీ తెలుసు. పైగా శనివారం కార్తీక ఏకాదశి. ఈ దృష్ట్యా భక్తులు మరింతగా తరలి వస్తారని ఎవరూ ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. మామూలుగా పర్వదినాల్లో, కార్తీక మాసంలో ఆలయాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకునేలా దిశా నిర్దేశం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఈ విషయంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిందని చెప్పడానికి ఈ ఘోర ఘటనే ప్రత్యక్ష నిదర్శనం. కాశీబుగ్గ ఆలయానికి భక్తులు భారీగా తరలి వచ్చినా పోలీసుల పర్యవేక్షణ కొరవడింది. పైన ఉన్న ఆలయంలో మామూలుగా 2000 మంది భక్తులు ఉండటానికి అవకాశం ఉంటుంది. అయితే ఘటన జరిగే సమయానికి అంతకు రెండు మూడు రెట్లలో భక్తులు ఉన్నారు. వారంతా ఒక్కసారిగా కిందకు రావడానికి ప్రయత్నించడంతో మెట్లపై తోపులాట చోటు చేసుకుంది. వారు కిందకు రాకుండా నియంత్రించి ఉంటే ఇంతగా ప్రాణ నష్టం జరిగి ఉండేది కాదని, ఇలా జరగడానికి కారణం ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని భక్తులు మండిపడుతున్నారు.

తొలుత స్పందించిన వైఎస్సార్‌సీపీ నేతలు

విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలంతా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మాజీ మంత్రి సీదిరి పలువురికి సీపీఆర్ చేశారు. గాయపడ్డ వారిని ఆస్పత్రికి తరలించడానికి చర్యలు తీసుకున్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష సంఘటనా స్థలానికి చేరుకోగా, కొంత సమయం తర్వాత మంత్రి అచ్చెన్నాయుడు వచ్చారు. అనంతరం మృతదేహాలను తరలించే చర్యలు చేపట్టారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి తదితరులు సంఘటనా స్థలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి పోలీస్ సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. ఆ తర్వాత పోలీసులు ఆలయం, ఆస్పత్రితో పాటు పరిసర ప్రాంతాలను ఆధీనంలోకి తీసుకున్నారు. మృతదేహాల వద్ద కుటుంబ సభ్యుల రోదనలు, క్షతగాత్రుల కేకలతో ఆస్పత్రి దద్దరిల్లింది. డీఐజీ గోపినాథ్ జెట్టి ఆస్పత్రి వద్దకు చేరుకుని పోలీసులకు దిశా నిర్దేశం చేశారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ తదితరులు ఆస్పత్రిలో మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. శనివారం రాత్రి మంత్రి లోకేశ్ వచ్చారు. బాధిత కుటుంబాలను పరామర్శించి మీడియాతో మాట్లాడారు. అంతకు ముందు మృతులు, క్షతగాత్రుల బంధువులు మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే శిరీషను నిలదీశారు.

ఆలయ సమాచారమే ప్రభుత్వం వద్ద లేదట!

ఏకాదశి కావడంతో 20 వేల నుంచి 25 వేల మంది ఒక్కసారిగా వచ్చారని అంచనా. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తోంది. రహదారిపై 10–20 మంది నిరసన తెలపడానికి వస్తే.. వెంటనే ఆంక్షల పేరిట పెద్ద సంఖ్యలో పోలీసులు వాలి పోవడం చూస్తుంటాం. అలాంటిది ఏకాదశి రోజున వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద వేలాది మంది భక్తులు తరలి వచ్చారని తెలిసినా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోక పోవడం దారుణం అని భక్తులు మండిపడుతున్నారు. ఘటన జరిగిన తర్వాత వందల సంఖ్యలో పోలీసులను పెట్టి లాభమేమిటని ప్రజలు నిలదీస్తున్నారు. 20 మెట్లు ఎక్కే క్రమంలో ఒక్కసారిగా తోపులాట చోటుచేసుకుంది. క్షతగాత్రులను తరలించేందుకైనా.. మృతదేహాలను పక్కకు తీసేందుకైనా ప్రభుత్వ యంత్రాంగమెవరూ చాలా సేపటి వరకు అక్కడ అందుబాటులో లేకపోవడం గమనార్హం. ఘటన తర్వాత భక్తుల సంఖ్యపై వేర్వేరు ప్రకటనలు చేశారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దాదాపు 20 వేల మందికిపైగా భక్తులు వచ్చారని చెబుతున్నారు. అసలు ఆలయ సమాచారమే ప్రభుత్వం వద్ద లేదని చెప్పుకొచ్చారు. ఇలా గందరగోళ ప్రకటనలు చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. కాగా, మృతుల బంధువులు, క్షతగాత్రులకు ఏదైనా సాయం కావాలంటే 08942–240557 నంబర్‌కు సంప్రదించాలని అధికారులు తెలిపారు.

పోలీసు దిగ్బంధంలో సీహెచ్‌సీ

ఈ దుర్ఘటనలో మరణించినవారి మృతదేహాలను ఉంచిన కాశీబుగ్గ కమ్యూనిటీ హాస్పిటల్(సీహెచ్‌సీ) వద్ద పోలీసులు భారీగా మోహరించారు. మృతుల బంధువులు అక్కడ ఆందోళన చేయకుండా చేశారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఆందోళన చేస్తుండగా పోలీసులు బలవంతంగా తరలించారు.

మృతుల వివరాలు

1. ఏదూరి చిన్నమ్మి (50), రామేశ్వరం, టెక్కలి మండలం
2. రాపాక విజయ (48), పిట్టలసరియా, టెక్కలి మండలం
3. మురుపింటి నీలమ్మ (60), దుక్కవానిపేట, వజ్రపుకొత్తూరు మండలం
4. దువ్వు రాజేశ్వరి (60), బెల్లుపటియా, మందస మండలం
5. లొట్ల నిఖిల్ (13), బెంకిలి, సోంపేట మండలం
6. డొక్కర అమ్ములమ్మ (54) పలాస-కాశీబుగ్గ
7. చిన్ని యశోదమ్మ (56), శివరాంపురం, నందిగాం మండలం
8. బోర బృంద (62), మందస
9. రూప (52) గుడ్డిభద్ర, మందస మండలం

ఇప్పుడు ఏం చేద్దామని వచ్చారు?

మంత్రి అచ్చెన్న, ఎమ్మెల్యే శిరీషపై బాధితుల మండిపాటు

అచ్చెన్నాయుడు, శిరీషలను ప్రశ్నిస్తున్న మృతుల కుటుంబ సభ్యులు

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: 'ఇప్పుడు మీరు ఎందుకొచ్చారు? ఏం చేద్దామని వచ్చారు? చీమ చిటుక్కుమంటే తెలుసుకునే మీరు ఇక్కడికి ఇంత మంది భక్తులు వచ్చారని ముందుగా ఎందుకు తెలుసుకోలేకపోయారు? ప్రభుత్వంలో ఉన్నది మీరే కదా.. ఇక్కడ కనీసం ఒక్క పోలీసు అయినా లేరు. పట్టించుకునే వారే లేరు. వేలాది మంది భక్తులు వస్తే ఇలా చేస్తారా? ప్రమాదం జరిగిన తర్వాత కూడా చాలా సేపటి వరకు ప్రభుత్వం తరపున ఎవరూ రాలేదు.. కనీసం వైద్యులు, అంబులెన్స్ అయినా పంపలేదు. మీ తీరు ఏం బాగోలేదు' అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషపై తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి కుటుంబీకులు, గాయపడ్డ వారు, ఇతర భక్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట అనంతరం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే శిరీష ఘటనా స్థలికి చేరుకున్నారు. అక్కడే మృతదేహాల వద్ద రోదిస్తున్న వారి కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్లగా మంత్రిని చూసి బాధితుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఈ ఘోరం జరిగిందని గట్టిగా నిలదీశారు. బాధితులు వేసే ప్రశ్నలకు మంత్రి, ఎమ్మెల్యే సమాధానం చెప్పలేని పరిస్థితిలో మౌనంగా ఉండిపోయారు.

క్షతగాత్రులకు సీపీఆర్ చేస్తున్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు

ఆపద్బాంధవుడు సీదిరి అప్పలరాజు

పలువురి ప్రాణాలు కాపాడిన మాజీ మంత్రి

వజ్రపుకొత్తూరు రూరల్: ఆలయంలో జరిగిన తోపులాట ఘటనలో గాయపడిన వారికి వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అత్యవసర సేవలు అందించారు. ఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న ఆయన స్వతహాగా వైద్యుడు కావడంతో తొక్కిసలాటలో ఊపిరి తీసుకోలేక పోతున్న వారిని, స్పృహ తప్పిన వారిని గుర్తించి సీపీఆర్ చేశారు. వృత్తి ధర్మం పాటిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. తోపులాట ఘటనలో తీవ్రంగా గాయపడ్డ మహిళలకు సీపీఆర్ చేసి ప్రాణాలను నిలపడంతో పాటు, అంబులెన్స్‌ను రప్పించి.. ఆస్పత్రికి తరలించారు. అప్పలరాజు స్ఫూర్తితో పక్కనున్న వారు సైతం గాయపడ్డ వారికి సేవలందించారు.

తల్లికి కడుపుశోకం

బాలుడి మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లి అను

సోంపేట: కాశీబుగ్గ తొక్కిసలాట దుర్ఘటనలో బెంకిలి గ్రామానికి చెందిన లొట్ల నిఖిల్(12) మృతిచెందడంతో అతని తల్లి అనుకు తీరని కడుపుశోకం మిగిలింది. ఆమెను ఓదార్చడం ఎవరివల్లా కావడం లేదు. నిఖిల్‌కు చిన్నతనం నుంచే వేంకటేశ్వరస్వామి అంటే అమితమైన భక్తి. జింకిబద్ర ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. దీపావళి నుంచి బెంకిలి, జింకిభద్ర గ్రామాల్లో గోవిందుని నగర సంకీర్తనల్లో పాల్గొంటున్నాడు. ఆరేళ్లుగా కార్తీక సంకీర్తనల్లో పాలుపంచుకుంటున్నాడు. శనివారం వేకువజామున గ్రామంలోని శివాలయానికి వెళ్లి స్వామి దర్శనం అనంతరం భక్తులతో కలిసి సంకీర్తన చేశాడు. ఉదయం 9 గంటలకు అమ్మ అనుతోపాటు, అక్క, మరికొందరితో కలిసి కాశీబుగ్గ వేంకటేశ్వరుని దర్శనానికి వెళ్లాడు. 11 గంటల ప్రాంతంలో జరిగిన తొక్కిసలాటలో అక్కడికక్కడే చనిపోయాడు. కొడుకు కళ్లెదుటే మరణించడంతో ఆ తల్లి తల్లడిల్లిపోయింది. పలాస ప్రభుత్వాస్పత్రి వద్ద అపస్మారకస్థితికి వెళ్లింది. ఆమెను ఓదార్చడం ఎవరి వల్లా కాలేదు. నిఖిల్ తండ్రి పాపారావు సోంపేట లోకనాథేశ్వర కలాసీ సంఘంలో కలాసీగా పనిచేస్తున్నారు.

మృతులంతా సామాన్యులే

- సోంపేట మండలం బెంకిలి గ్రామానికి చెందిన బాలుడు నిఖిల్ తండ్రి పాపారావు కలాసీగా పని చేస్తున్నాడు.
- టెక్కలి మండలం పిట్టలసరియా గ్రామానికి చెందిన రాపాక విజయ వ్యవసాయ కూలీ. ఈమె భర్త చిన్నారావు వ్యవసాయ కూలీగా పని చేస్తున్నారు.
- టెక్కలి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన యేదూరి చిన్నమ్మి భర్త గణపతిరావు మృతి చెందడంతో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.
- వజ్రపుకొత్తూరు మండలం దుక్కవానిపేట గ్రామానికి చెందిన మురిపింటి నీలమ్మ గృహిణి. భర్త కన్నయ్య మృతి చెందడంతో కుటుంబానికి పెద్దగా వ్యవహరిస్తోంది.
- మందస మండలం బెల్లుపటియా గ్రామానికి చెందిన దువ్వు రాజేశ్వరి వ్యవసాయ కూలీ.
- నందిగాం మండలం శివరాంపురం గ్రామానికి చెందిన చిన్ని యశోదమ్మ వృద్ధురాలు. కుటుంబం వ్యవసాయ ఆధారితంగా జీవనం సాగిస్తోంది. ఈమె ఇంటి పెద్దగా వ్యవహరిస్తోంది.
- మందస మండలం గుడ్డిభద్ర గ్రామానికి చెందిన రూపది నిరుపేద కుటుంబ.
- మందస గ్రామానికి చెందిన బోర బృందావతి భవన నిర్మాణ కార్మికురాలు.
- పలాస గ్రామానికి చెందిన డొక్కరి అమ్ములమ్మ సామాన్య గృహిణి.

ఆస్పత్రిలో అవస్థలు

పలాస కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

ప్రభుత్వ నిర్లక్ష్యమే మా వాళ్ల ప్రాణాలు

బలిగొంది

ఘటన తర్వాతా పోలీసులు కానరాలేదు

కూటమి సర్కారు తీరుపై మృతులు, క్షతగాత్రుల బంధువుల ఆగ్రహం

ప్రభుత్వమే మా వాళ్ల ప్రాణాలు బలిగొందని కాశీబుగ్గ తొక్కిసలాట బాధితుల బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనని ధ్వజమెత్తారు. ఘటన తర్వాతా పోలీసులు కానరాలేదని, భద్రతా చర్యలు అసలే లేవని విమర్శించారు. కూటమి సర్కారు తీరుపై ఆక్రోశించారు.

కంచిలి

ఆస్పత్రి మార్చురీ వద్ద రోదిస్తున్న మృతులు, క్షతగాత్రుల బంధువులు

నా భార్య మరణానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం

స్వామి దర్శనానికి వేలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా కనీస భద్రతా చర్యలు చేపట్టలేదు. నా భార్య మరణానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం. ఆలయం వద్ద ఒక్క పోలీసూ లేరు. సరైన బందోబస్తు నిర్వహించి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదు. ఇది ముమ్మాటికీ అధికార యంత్రాంగం లోపమే. ఇంత నిర్లక్ష్యంగా పోలీసులు వ్యవహరించారు. అలాగే ఆలయ ధర్మకర్తలు కూడా సరైన ఏర్పాట్లు చేయలేదు. మా కుటుంబానికి తీరని దుఃఖం మిగిలింది. నేను ఒంటరినయ్యాను.

– మృతురాలు అమ్ములు భర్త రాజారావు, సూర్యకుండ కాలనీ, పలాస

సర్కారు నిర్లక్ష్యం వల్లే అమ్మ బలైంది

దైవ దర్శనానికి వెళ్లిన మా అమ్మ ప్రాణం పోయింది. ఆరోగ్యంగా వెళ్లిన అమ్మ విగత జీవిగా బయటకొచ్చింది. ప్రమాదానికి ప్రభుత్వానిదే బాధ్యత. వేలాది మంది భక్తులు వస్తున్నారని తెలిసి కనీస భద్రతా చర్యలు చేపట్టలేదు. సర్కారు నిర్లక్ష్యం కొట్టిచ్చినట్టు కనిపిస్తోంది. ఇప్పుడు ఎంత నష్ట పరిహారం ఇస్తే ఏం ప్రయోజనం. మా అమ్మ తిరిగి వస్తుందా.. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి.

– రాజేశ్వరి కుమారుడు వైకుంఠరావు, బెల్లుపటియా, మందస మండలం

సరైన చర్యల్లేవు

తిరుపతి వెళ్లలేక దగ్గరలో ఉన్న కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లాను. ప్రభుత్వం సరైన రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదం జరిగింది. పోలీసులు కూడా లేకపోవడం వల్ల మహాఘోరం జరిగింది. తొక్కిసలాట ఘటనలో మా పిన్ని మృతి చెందింది.

– కొర్రాయి అప్పయ్య, మృతురాలు యశోద అక్క కుమారుడు, శివరాంపురం

రక్షణ ఏర్పాట్లు లేవు



గుడి దగ్గర ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేవు. అంతమంది జనాలు వచ్చే గుడికి పోలీసులు కాపలా ఉండాలి. కానీ అక్కడ పోలీసులు లేరు. అన్నీ అయిపోయాక పోలీసులు కాశీబుగ్గంతా నిండిపోయారు.

– రాపాక గవరయ్య, పిట్టల సరియా, మృతురాలు రాపాక విజయ బావ

సర్కారు పర్యవేక్షణేదీ?

కార్తీక ఏకాదశి మంచిరోజని దేవుడి దర్శనం కోసం చిన్న తిరుపతి వెళ్లాం. ఒక్కసారిగా తోపులాట జరగడంతో పడిపోయాం. మా వదిన మురిపింటి నీలమ్మపై జనాలు ఒక్కసారిగా పడిపోవడంతో ఆమె కింద పడిపోయి నా కళ్ల ముందే చనిపోయింది. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోలేదు.

– దుక్క తవిటమ్మ, దుక్కవానిపేట, వజ్రపుకొత్తూరు మండలం

ఘోరానికి కారణం ప్రభుత్వమే

నిఖిల్‌ను ఎంతో అల్లారుముద్దుగా పెంచుకున్నారు. ఇప్పుడు మమ్మల్ని ఒంటరి చేసి వదిలివెళ్లిపోయాడు. మా కంటిదీపం ఆరిపోయినట్లయ్యింది. ప్రభుత్వం నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించడం వల్లే ఈ దారుణం జరిగింది.

– లొట్ల పార్వతి, నిఖిల్ పెద్దమ్మ

ఇంత నిర్లక్ష్యమా? కళ్లముందే ముగ్గురు మృతి

దర్శనం చేసుకొని బయటకు వచ్చే తలుపులు తీయడంతో ఒక్కసారిగా లోపలకి వెళ్లేవారు, బయటకు వచ్చేవారు తోసుకోవడంతో కింద పడిపోయాం. మా మీద మరి కొంత మంది పడిపోయారు. నా కిందనే పడిన ముగ్గురు ఆడవాళ్లు చనిపోయారు. కొద్దిసేపు అయి ఉంటే నేను కూడా చనిపోయే దాన్ని.

– కూర్మాపు హిమ, ప్రత్యక్ష సాక్షి, నందిగాం

ఇలాంటి కష్టం పగవాళ్లకూ రాకూడదు

నేను నా భార్య దర్శనానికి వెళ్లాం. తోపులాటలో నా భార్య కిందపడిపోయింది. మరో ఐదుగురు ఒకరిపై ఒకరు పడ్డారు. ఆ క్షణం ఏం చేయాలో పాలుపోలేదు. ఎలాగో నా భార్యను కాపాడుకోగలిగాను. ఇలాంటి కష్టం పగవాళ్లకు కూడా రాకూడదు.

– దుంప రుషికేశ్వరరావు, సీతారాంపురం, వజ్రపుకొత్తూరు మండలం

ఒక్క పోలీసూ లేరు

మాది వజ్రపుకొత్తూరు మండలం శివరాంపురం గ్రామం. మా బంధువులతోపాటు మరో 10 మంది దర్శనం కోసం వచ్చాం. దర్శనానికి వెళ్తుండగా మెట్ల వద్ద తోపులాట జరిగింది. 30 నిమిషాలకుపైగా ఆలయంలో ఇరుక్కుపోయాం. అనేక మంది మహిళలు కింద పడిపోయారు. మా గ్రామస్తులకు కూడా పలువురికి గాయాలయ్యాయి.

– దుబ్బ బోడెయ్య, షణ్ముఖరావు

అంబులెన్సులూ సమయానికి రాలేదు

మాది నందిగాం మండలం శివరాంపురం గ్రామం. ఏకాదశి రోజు టెక్కలిలోని విష్ణుమూర్తి గుడికి వెళ్లాల్సి ఉంది. ఆధార్ కార్డు ఉంటే ఉచితంగా బస్సులో ప్రయాణం చేయవచ్చునంటూ పలాస–కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి మా ఊరి వారితో కలిసి నా భార్య వెళ్లింది. దర్శనం చేసుకొని బయటకు వస్తుండగా తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడింది. జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. అంబులెన్సులూ సమయానికి రాలేదు.

– బోరసింగు కామేష్, నందిగాం

ముప్పావు గంట ఊపిరాడలేదు.. సర్కారుదే పాపం

తొక్కిసలాటలో రెయిలింగ్ నుంచి మెట్ల పక్కన జారిపోయి కిందపడిపోయాను. నా మీద పది నుంచి పదిహేను మంది పడిపోయారు. ముప్పావు గంట వరకు పడిపోయిన నన్ను ఎవరూ బయటకు తీయలేదు. ఊపిరాడక పోవడంతో ప్రాణాలపై ఆశలు వదులుకున్నాను. తొక్కిసలాటలో నా కాళ్లు బెణికిపోయి, నడవలేని పరిస్థితి నెలకొంది. సరైన భద్రత చర్యలు తీసుకోని సర్కారుదే ఈ పాపం.

– రోణంకి రమాదేవి, క్షతగాత్రురాలు, తేలినీలాపురం, టెక్కలి మండలం

సహాయ చర్యల గురించి పట్టించుకోలేదు

ఉదయం 10 గంటలకు ఆలయానికి వెళ్లిన మేము 11.30 గంటలకు దర్శనం పూర్తిచేసుకుని తిరిగి వస్తుండగా ఒక్కసారిగా తలుపులు తెరవడంతో, బయట నుంచి వచ్చిన భక్తులు లోపలికి వెల్లువలా పరుగులు తీశారు. దీంతో ఒకవైపు స్టీలు రెయిలింగ్ ఊడిపోయింది. దీంతో జనం మధ్య తొక్కిసలాట జరిగింది. నాకు తీవ్ర గాయాలయ్యాయి. సహాయక చర్యల గురించి సర్కారు పట్టించుకోలేదు.

– గున్న చిట్టెమ్మ, గణేష్ కాలనీ, నందిగాం గ్రామం

తలుపు తీయడంతో తోపులాట

దేవుడిని దర్శించుకుని బయటకు వచ్చే తోవలో ఉన్న గేటు వేసేశారు. తలుపు తీయకపోవడం వల్ల జనాలు పెరిగిపోయారు. తర్వాత ఒక్కసారిగా తలుపు తీయడంతో తోపులాట జరిగింది. కింద పడిపోయిన వారు చనిపోయారు.

– కొర్రాయి శీలమ్మ, శివరాంపురం, సంఘటన ప్రత్యక్ష సాక్షి

ఆస్పత్రికి తీసుకెళ్లే నాథుడే లేడు

మా దర్శనం అయిపోయింది. బయటకు వస్తుండగా క్యూ ఆగిపోయింది. 10 నిమిషాలు అయ్యాక తోపులాట జరిగింది. ఏం జరుగుతుందో తెలుసుకునేలోపు మహిళలు కింద పడిపోయారు. వారిని ఆస్పత్రికి తీసుకెళ్లేవారెవరూ కానరాలేదు.

– చెలియ మోహిణి సరియాపల్లి, మందస మండలం

ఘటన జరిగిన తర్వాతైనా స్పందించలేదు

మేము దర్శనానికి వెళ్లేటప్పుడు అంతా సజావుగా ఉంది. 10 గంటల సమయంలో రద్దీ బాగా పెరిగింది. ఆలయం లోపల ఉన్నాం. దర్శనం చేసుకొని బయటకు వస్తుండగా తొక్కిసలాట జరిగింది. నాతో పాటు వచ్చిన పైల సీతమ్మ, నర్సమ్మలకు గాయాలయ్యాయి. ఘటన జరిగిన తర్వాతైనా సర్కారు స్పందించలేదు.

– పైల జయమ్మ, ధర్మవరం, ఇచ్ఛాపురం మండలం

భద్రత సర్కారు బాధ్యత కాదా?

మేము దర్శనం చేసుకొని వస్తున్నాం. గేటు వేసి ఉంది. ముందుకు వెళ్లేందుకు అవకాశం లేక మెట్లపై నిలబడ్డాం. వెనుక నుంచి అరుపులు వినిపించాయి. దీంతో ముందున్న తలుపులు తెరిచారు. ఒక్క సారి అందరం ముందుకు వెళ్లాం. అప్పుడే తొక్కిసలాట జరిగింది. ఎలాగో తప్పించుకొని బయటపడ్డాం. ఇది సర్కారు పాపమే. భద్రత సర్కారు బాధ్యత కాదా?

– పిట్ట జగన్నాయకులు, ధర్మవరం

ప్రభుత్వం వల్ల రెండుకాళ్లూ పోయాయ్

కార్తీక ఏకాదశి నాడు భక్తిభావంతో వేంకటేశ్వరస్వామి గుడికి వచ్చాను. ఇక్కడ సరైన బందోబస్తు లేకపోవడంతో తొక్కిసలాటలో రెండు కాళ్లూ పోగొట్టుకొన్నాను. మా కుటుంబానికి తీవ్ర నష్టం ఏర్పడింది. ప్రభుత్వమే ఆదుకోవాలి.

– చెలియా కాంతమ్మ, సరియాపల్లి, మందస మండలం

విజయవాడ సమీపంలోని పవిత్ర సంగమం వద్ద కృష్ణా నదిలో జరిగిన బోటు ప్రమాదంలో మృతులు (ఫైల్)

చంద్రబాబు ప్రచార పిచ్చి వల్ల గోదావరి పుష్కరాల సందర్భంగా రాజమండ్రిలో జరిగిన తొక్కిసలాటలో మరణించినవారు (ఫైల్)

తొలి ఏకాదశి సందర్భంగా తిరుపతి తొక్కిసలాట.. ఇక్కడ ఆరుగురు భక్తులు మృతిచెందారు (ఫైల్)

దేవుడా!

రెడ్‌బుక్ రాజ్యాంగంతో చంద్రబాబు పొలిటికల్ పాలన

కూటమి ప్రభుత్వంలో కుప్పకూలిన అన్ని వ్యవస్థలు

- దేవాలయాలకు వెళ్లే భక్తుల ప్రాణాలకూ భరోసా కరువు
- సీఎం చంద్రబాబు ప్రభుత్వ పాపాలే శాపాలు
- మొన్న తిరుపతి... నిన్న సింహాచలం... నేడు కాశీబుగ్గ
- ఆలయాల వద్ద వరుస దుర్ఘటనలు..అయినా అదే నిర్లక్ష్యం
- ప్రచార ఆర్భాటమే తప్ప భద్రత పట్టని చంద్రబాబు సర్కారు
- పటిష్ఠ చర్యలు తీసుకుంటే వరుసగా ఘటనలు ఎందుకు జరుగుతాయంటున్న భక్తులు

సింహాచలం ఆలయంలో టీడీపీ ప్రభుత్వం వచ్చాక నాణ్యత లేకుండా నిర్మించిన గోడ కూలి మృతిచెందిన భక్తులు (ఫైల్)

2015లో చంద్రబాబు ప్రచార కండూతితో గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాట.. 29 మంది మృతి

విచారణ నివేదికను తొక్కిపెట్టిన నాటి టీడీపీ ప్రభుత్వం

ఈ ఏడాది జనవరి 8వ తేదీన తిరుమల ఆలయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైకుంఠ ఏకాదశి దర్శన టికెట్ల క్యూలైన్‌లో తొక్కిసలాట. ఆరుగురు సామాన్య భక్తులు మృతి.

ఏప్రిల్ 30న సింహాచలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చందనోత్సవం సమయంలో క్యూలైన్ పక్కన ఉన్న గోడ కూలి గాల్లో కలిసిన ఏడుగురు భక్తుల ప్రాణాలు.

నవంబరు 1న కార్తీక ఏకాదశి సందర్భంగా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట.. 9 మంది భక్తుల దుర్మరణం.

సాక్షి, అమరావతి: రెడ్‌బుక్ రాజ్యాంగంతో చంద్రబాబు పొలిటికల్ పాలన తేవడంతో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు కుప్పకూలిపోతున్నాయి... దేవాలయాలకు వెళ్లే భక్తుల ప్రాణాలకు భరోసా కరువైంది! కేవలం పది నెలల కాలంలో మూడు ఆలయాలలో మూడు ఘోర దుర్ఘటనలు. ఒక ఘటన జరిగిన తర్వాత ప్రభుత్వం మేల్కొని ఉంటే, అన్ని గుడుల వద్ద తగిన భద్రతా చర్యలు చేపట్టి ఉంటే దారుణాలు జరిగేవి కాదన్న చర్చ రాష్ట్రంలో జోరుగా సాగుతోంది. వరుస దుర్ఘటనల్లో భక్తులు దుర్మరణం చెందుతున్నా, పోయేది సామాన్యుల ప్రాణాలే కదా అన్నట్లు చంద్రబాబు సర్కారు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందనే వాదన వ్యక్తమవుతోంది. టీడీపీ కూటమి ప్రభుత్వ పాపాలు సామాన్యుల పాలిట శాపాలుగా మారుతున్నాయని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇన్ని విషాదాలు జరుగుతున్నా అమెరికా కంటే గొప్ప టెక్నాలజీ తెచ్చానంటూ చంద్రబాబు గొప్పలు చెప్పుకోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. తుపానునే కంట్రోల్ చేశానని, సంక్షోభాలను నివారించడంలో చాలా అనుభవజ్ఞుడినని చెప్పుకొంటూ సీఎం ప్రచార ఆర్భాటంతో కాలం వెలిబుచ్చుతున్నారనే చర్చ జరుగుతోంది. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనట్లుగా ఆలయాల్లో వరుస దుర్ఘటనలు జరిగి భక్తులు చనిపోతున్నా నిరోధించేందుకు చేపడుతున్న చర్యలు లేవని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన విద్యార్థుల ప్రాణాలకు భరోసా లేకుండా పోయిందని, కనీసం మంచినీళ్లు కూడా సమకూర్చలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

29 మందిని బలిగొన్న బాబు ప్రచార కండూతి

- చంద్రబాబు ప్రచార కండూతి 2015 గోదావరి పుష్కరాల్లో ఏకంగా 29మంది భక్తుల దుర్మరణానికి కారణమైంది. రాజమహేంద్రవరం ఘాట్ వద్ద వేలాది భక్తుల సమక్షంలో సీఎంగా బాబు కుటుంబ సభ్యులతో పుణ్యస్నానం చేసేలా వీడియో తీయాలని భావించారు. ముందు రోజే ఘాట్ గేట్లు మూసి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు పడిగాపులు కాసేలా చేశారు. చంద్రబాబు రాగానే గేట్లు తెరిచారు. భక్తులు ఒక్కసారిగా స్నానాలకు రావడంతో తొక్కిసలాట జరిగి 29 మంది చనిపోయిన విషయం ఇప్పుడు మళ్లీ చర్చనీయంగా మారింది. దీనిపై బాబు కనీసం నైతిక బాధ్యత తీసుకోలేదు. పైగా పుష్కరాల దుర్ఘటనపై విచారణ కమిషన్ నివేదికను తీవ్ర జాప్యం చేశారు. చివరికి ఎవరి బాధ్యత లేదని తేల్చారు.
- ఇక 2017లో కార్తీక మాసం సందర్భంగా నవంబరు 12న విజయవాడ ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద కృష్ణా నదిలో పర్యాటకుల బోటు బోల్తాపడి పదుల సంఖ్యలో ప్రజలు చనిపోయారు.

కూటమి పాలనలో అపచారాలు ఎన్నో...

- తిరుమల–తిరుపతి చరిత్రలో తొలిసారిగా వైకుంఠ ఏకాదశి టికెట్ల జారీ సమయంలో ఈ ఏడాది జనవరి 8న తొక్కిసలాట చోటుచేసుకుని ఆరుగురు దుర్మరణం చెందారు. 40 మంది తీవ్రంగా గాయపడడం యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. కానీ, చంద్రబాబు ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేకపోయింది.
- తిరుమల లడ్డూ విక్రయ కేంద్రంలో జనవరి 13న షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.
- ఈఏడాది ఫిబ్రవరి 18న శ్రీవారి ఆలయ మహాద్వారం ఎదుట టీటీడీ ఉద్యోగి, పాలకమండలి సభ్యుడికి మధ్య వివాదం చోటుచేసుకుంది. మార్చిలో నల్లమల అటవీ ప్రాంతంలోని పవిత్ర కాశినాయన క్షేత్రంలో అన్నదాన భవనం, సత్రాలు, గోశాలను కూల్చివేశారు.
- ఏప్రిల్‌లో శ్రీ మహావిష్ణువు తాబేలు అవతారంలో వెలిశారని భక్తులు విశ్వసించే శ్రీ కూర్మంలో పెద్దసంఖ్యలో తాబేళ్లు మృత్యువాత పడ్డాయి.
- 300 ఏళ్ల చరిత్ర ఉన్న శ్రీకాకుళం జిల్లా గార మండలం కళింగపట్నం పెద్ద పల్లిపేట బాల శశిశేఖర ఆలయంలో ఈ ఏడాది మే 18న కొందరు వ్యక్తులు ఏడు విగ్రహాలను ధ్వంసం చేశారు.
- 2014–19 మధ్య చంద్రబాబు సీఎంగా ఉండగా విజయవాడ కృష్ణానది ఒడ్డున ఉండే 30పైగా ఆలయాలను కూల్చివేశారు.
- తిరుమలలో 1472లో నిర్మితమైన వేయి కాళ్ల మండపాన్ని 2003లో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో కూల్చివేశారు.
- చంద్రబాబు హయాంలోనే... విజయవాడ దుర్గ గుడిలో క్షుద్ర పూజలు జరిగాయంటూ పెద్ద దుమారం చెలరేగింది. ఇంకోవైపు, చంద్రబాబు గతంలో సీఎంగా కొనసాగిన సమయంలో భక్తులు అయ్యప్ప మాలధారణ కారణంగా రాష్ట్రంలో మద్యం అమ్మకాలు తగ్గుతున్నాయంటూ ఎగతాళిగా మాట్లాడారు.

ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే

కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటపై వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటకు ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే కారణమని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. పరిపాలనలో తనను మించిన వారు లేరన్నట్టుగా ప్రతి రోజూ చంద్రబాబు చెప్పుకొనే గొప్పలు ఒక వైపు కనిపిస్తే.. మరో వైపు పరిపాలనలో ఆయన ఘోర వైఫల్యాలు కనిపిస్తున్నాయని ఎత్తిచూపారు. తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఏమన్నారంటే..

- పరిపాలనలో తనను మించిన వారు లేరన్నట్టుగా ప్రతి రోజూ చంద్రబాబు చెప్పుకొనే గొప్పలు ఒకవైపు కనిపిస్తే, పరిపాలనలో ఆయన ఘోర వైఫల్యాలు మరోవైపు కనిపిస్తాయి. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటకు ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే కారణం.
- రాష్ట్రంలో పోలీసు, ఇంటెలిజెన్స్ విభాగాలను పూర్తిగా రాజకీయ కక్షసాధింపులకు వాడుకుంటున్న చంద్రబాబు.. ప్రజల భద్రతనే కాదు, ఈ రకంగా ఆలయాలకు వస్తున్న భక్తుల భద్రతను కూడా గాలికి వదిలేశారు. లేని కల్తీ లడ్డూ వ్యవహారాన్ని సృష్టించి, అందులో రాజకీయ ప్రత్యర్థుల్ని ఇరికించడంపై చంద్రబాబుకు ఉన్న శ్రద్ధ, ఆలయాలకు వచ్చే భక్తులకు భద్రత కల్పించడంలో లేదు. ఏకాదశి సందర్భంగా భక్తులు వస్తున్నారని తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం. ఇప్పుడు ప్రైవేటు ఆలయం అంటూ, ఎలాంటి సమాచారం లేదు అంటూ.. తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అసలు ఈ రాష్ట్రంలో ప్రభుత్వం అన్నది ఉందా? లేదా?
- రాష్ట్రంలో దేవాదాయ శాఖ ఆలయమైనా, ప్రైవేటు ఆలయమైనా భక్తులు ఎక్కువగా వస్తున్నారని తెలిసినప్పుడు బందోబస్తు కల్పించడం అన్నది ప్రభుత్వ కనీస బాధ్యత. ప్రొద్దుటూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానం, అనకాపల్లి సమీపంలోని శ్రీ సూర్యనారాయణస్వామి వారి దేవస్థానం, ద్వారంపూడిలోని అయ్యప్పస్వామి ఆలయం, సీతానగరం విజయకీలాద్రిపై చినజీయర్‌స్వామి కట్టిన వివిధ దేవాలయాలు సహా రాష్ట్రంలోని వివిధ ప్రైవేటు ఆలయాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. పర్వదినాలు, వేడుకల సమయాల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. మరి వీరికి భద్రత కల్పించే బాధ్యత ప్రభుత్వానిది కాదా? కాశీబుగ్గలో తొక్కిసలాట జరిగిన ఆలయం ప్రైవేటుదని, తమకు సంబంధం లేదని ప్రభుత్వం చెబుతోందంటే దీని అర్థం తప్పు జరిగినట్టే కదా?
- చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆలయాల్లో ఇలాంటి ఘటనలు జరగడం ఇదే తొలిసారి కాదు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా చరిత్రలో తొలిసారి తిరుపతిలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోగా, సింహాచలంలో జరిగిన దుర్ఘటనలో ఏడుగురు బలయ్యారు. కానీ, ఈ ఘటనల నుంచి పాఠాలు నేర్చుకోకుండా ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. ఇప్పుడు మళ్లీ కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొమ్మిది మంది మరణించారు.
- మరణించిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. తొక్కిసలాట జరిగిన వెంటనే వైద్యుడైన, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు స్పందించి, సత్వర చికిత్స అందించి, ఇద్దరు భక్తుల ప్రాణాలను కాపాడారు. గాయపడ్డ వారిని ఆస్పత్రికి తరలించి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. మా డాక్టర్ అప్పలరాజును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.



> విస్తారమైన మాటలలో దోషముండక మానదు.
> తన పెదవులను మూసుకొనువాడు బుద్ధిమంతుడు.
> – క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, కార్తిక మాసం, **తిథి:** శు.ద్వాదశి రా.1.14 వరకు, తదుపరి త్రయోదశి, **నక్షత్రం:** పూర్వాభాద్ర ప.1.55 వరకు తదుపరి ఉత్తరాభాద్ర, **వర్జ్యం:** రా.11.09 నుండి 12.41 వరకు, **దుర్ముహూర్తం:** సా.3.55 నుండి 4.41 వరకు, **అమృత ఘడియలు:** ఉ.6.04 నుండి 7.37 వరకు, **క్షీరాబ్ధి ద్వాదశి**.

సూర్యోదయం : 6.02
సూర్యాస్తమయం : 5.26
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

పరేశ్ రావల్ (నటుడు)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

సినిమాలో దమ్ము లేదని టాక్!

దమ్ము ఉందా లేదా అన్నది కాదు, అసలైతే ‘టాక్’ ఉంది. అది కదా ఒక మంచి సినిమాకు నిజంగా ఆదరణ. సినిమా చూసేసి, ఖాళీ పాప్‌కార్న్ బకెట్‌ను సీటు దగ్గరే వదిలేసినట్లు, సినిమాను సినిమా హాల్లోనే వదిలేసి పోతే... అప్పుడు కదా ఆ సినిమా పోయినట్లు!

“పరేశ్‌జీ! మీరెందుకు ఇలాంటి సినిమాను ఎంచుకున్నారు? పైగా మీరొక మాజీ లోక్‌సభ ఎంపీ. ఇంకా పైగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఛైర్‌పర్సన్! కళంకం కాదా ఆ స్థానానికి?!”

శుక్రవారం రిలీజ్ అయిన ‘ద తాజ్ స్టోరీ’ గురించే ఈ ప్రశ్నలన్నీ! నేనేమీ ప్రెస్ మీట్ పెట్టలేదు. వాళ్లే వచ్చి ప్రశ్నల మీట్ పెట్టారు.

“చూడండీ ఒకటి చెబుతాను. ఏ నటుడూ సినిమాను ఎంచుకోడు. సినిమానే నటుడిని ఎంచుకుంటుంది. ‘తాజ్ స్టోరీ’లోని విష్ణుదాను తన పాత్ర కోసం ఈ ముంబయిలో నన్ను వెతికి పట్టుకున్నాడు” అన్నాను.

“కానీ పరేశ్‌జీ, ఆ విష్ణుదాను... తాజ్‌మహల్ కింద నిజానికి ఏం ఉండేదో వెలికి తీసేందుకు తవ్వకాలు జరిపించాలని కోర్టు సీన్‌లో వాదిస్తున్నాడు. అంటే, ఆ పాత్రలో



మీరు వాదిస్తున్నారు. ఎందుకు మీరు ఇదంతా చేస్తున్నారు పరేశ్‌జీ?” – మరో ప్రశ్న.

“ఎందుకు?” అనే ప్రశ్నకు నా దగ్గర ఎప్పుడూ సరైన సమాధానమే ఉంటుంది. అయితే అది అర్థం చేసుకోటానికే సరైన మనుషులు ఉండాలి.

నేను ఎప్పుడూ అహ్మదాబాద్ వెళుతుండే వాడిని. ఎందుకంటే అక్కడ నా సిస్టర్ ఉండేవారు. నేను ముంబైలో ఉన్నప్పుడు కూడా ఢిల్లీనే ఇష్టపడుతుంటాను. ఎందుకంటే ఢిల్లీకి మనోహరమైన చరిత్ర ఉంది. అక్కడ స్వీట్స్ కూడా బాగుంటాయి.

“పరేశ్‌జీ, మీరెంతో మనోహరమైనవిగా భావించే ఢిల్లీ చరిత్ర పుటల కంటే కూడా దేశ ప్రజల మనోభావాలు మరింత మనోహరమైనవి, తియ్యనైనవి. కానీ మీరేం చేస్తున్నారు! విష్ణుదాసు అవతారం ఎత్తి, తాజ్ మహల్‌ను తవ్వి తీయిస్తే ఏదో బయట పడుతుందని ఆశిస్తున్నారు. ఎందుకు మీరిలా చేస్తున్నారు పరేశ్‌జీ... అదీ, దేశం కొద్దో గొప్పో ప్రశాంతంగా ఉన్న ఈ సమయంలో!” – ఇంకొక ప్రశ్న.

కళాస్వేచ్ఛ గురించి ఈ విమర్శకులకు ఎందుకు పట్టదు!

“మోదీజీని మెప్పించేందుకే మీరు విష్ణుదాను పాత్రను భుజం మీద వేసుకున్నారని తెలుస్తూనే ఉంది పరేశ్‌జీ. తాజ్ మహల్ ఒకప్పుడు హిందూ రాజు రాజభవనం అని, షాజహాన్ దానిని స్వాధీనం చేసుకుని ముంతాజ్ మహల్ సమాధిగా మార్చాడని సినిమాలో మీరు వాదించటం చూస్తే అలాగే అనిపిస్తోంది” అని మరొక యక్షుడు!

“భారతీయ కళాకారులకు ‘పీఆర్’ లేకపోవడం వల్ల వామపక్ష చరిత్రకారులు గతాన్ని వక్రీకరించి మొఘలులను కీర్తించారని ఆ సీన్‌లో విష్ణుదాసుగా మీరు ఆరోపించడం కూడా మోదీజీ కోసమే కదా?” – ఇంకో ప్రశ్న!

మహా భారతంలో ధర్మరాజును పరీక్షించింది ఒకరే యక్షుడు. శుక్రవారం కొత్త సినిమా రిలీజ్ అయితే చాలు సవా‘లక్షులు’!

“మంచిది మిత్రులారా! మరొక సినిమాతో, మరొక శుక్రవారం కలుద్దాం” అన్నాను, నవ్వుతూ పైకి లేస్తూ.

“చివరి ప్రశ్న పరేశ్‌జీ, ఆ మరొక సినిమా కూడా ఇలాగే, ఈ ‘తాజ్ స్టోరీ’లానే ఉంటుందా?” – వ్యంగ్యం.

నేనూ వారికి చివరి జవాబు ఇచ్చాను.

“కొరుకుడు పడని కాలాల మీద నేను మనసు పడతాను. కొరుకుడు పడని మనుషుల మీద ఆ కాలాల వలను విసిరి, వారిని పడతాను” అన్నాను.

“అర్థం కాలేదు పరేశ్‌జీ” అన్నారు!

“ఒక సినిమా ఆడనంత మాత్రాన ఇక సినిమాలనే తీయకూడదని కాదు” అని వారికి విడమరిచి చెప్పవలసి వచ్చింది.

అన్నీ ఉన్నా... అరచేతిలో అలజడి!

జనతంత్రం

వర్ధెల్లి మురళి



అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థులు ఉప ఎన్నికల్లో గెలవడం పెద్ద విశేషమేమీ కాదు. గెలవడానికి అవసరమైన వనరులన్నీ వారికి పుష్కలంగా అందుబాటులో ఉంటాయి. సాధారణ ఎన్నికలకు ఇంకో రెండు మూడేళ్ల గడువు ఉన్న సందర్భాల్లో ఆ ప్రాంతంలో ఉండే ప్రభావశీల వర్గాలు కూడా అధికార పార్టీకి అనుకూలంగా మెలగడం చూస్తూనే ఉన్నాము. స్థానిక సమస్యల పరిష్కారానికి కదలిక వచ్చే అవకాశముంటుందన్న ఆశ సహజం కనుక అధికార పార్టీ వైపు కొంత మొగ్గ ఉంటుంది. అధికార దుర్వినియోగమనే ఆయుధాన్ని కూడా పాలకపార్టీలిప్పుడు యథేచ్ఛగా వాడేస్తున్నాయి.

తెలంగాణలో మొన్నటి సాధారణ ఎన్నికలకు ఏడాది ముందు మునుగోడు అసెంబ్లీ సీటుకు ఉప ఎన్నిక జరిగింది. అప్పటికే బీఆర్ఎస్ తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉన్నది. ప్రభుత్వ వ్యతిరేక వాతావరణం పరుచుకుంటున్న దశ అది. బీజేపీ తరఫున పోటీ చేసిన రాజగోపాల్‌రెడ్డికి నియోజకవర్గంలో గణనీయమైన పలుకుబడి ఉన్నది. అర్థబలం, అంగబలం కూడా ఆయనకు దండిగానే ఉన్నాయి. అయినప్పటికీ అధికార పార్టీకి ఉండే వనరుల దన్నుతో బలమైన రాజగోపాల్‌రెడ్డిని బీఆర్ఎస్ ఓడించ గలిగింది.

అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఇంకా మూడేళ్ల పదవీకాలం మిగిలే ఉన్న దశలో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికను ఎదుర్కొంటున్నది. పార్టీ తరఫున పదిమంది మంత్రులు, పలువురు ఎంపీలు, 30 మంది ఎమ్మెల్యేలు నియోజకవర్గ వ్యాప్తంగా జాతర చేస్తున్నారు. రాజు తలుచుకుంటే దెబ్బలకు, నేటి ప్రజా ప్రభుత్వాలు తలుచుకుంటే డబ్బులకు కరువేముంటుంది? బీసీ రిజర్వేషన్ల అంశం మీద రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమానికి సన్నాహాలు జరుగుతున్న సందర్భం. ఈ నేపథ్యంలో స్థానికంగా ఉన్న బలమైన బీసీ వర్గం అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ బరిలోకి దించింది. ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్నట్లు రౌడీషీటరా? సంఘసేవకుడా? అనే మీమాంసను పక్కనబెడితే కాంగ్రెస్ అభ్యర్థి తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ అక్కడ అంతో ఇంతో పలుకుబడి ఉన్న వ్యక్తే.

సంఘ సేవకులకు మాత్రమే టిక్కెట్లిస్తామనే నియమాన్ని దేశంలో ఏ రాజకీయ పార్టీ పెట్టుకోకపోవడం ఒక నయా వాస్తవికత. రౌడీషీటర్, యాంటీసోషల్ వగైరా టైటిళ్లు బలహీన వర్గాలకు లభించినంత సులభంగా ఉన్నత వర్గాలకు లభించవు. అదేవిధంగా కొన్ని బిరుదులూ, సత్కారాలూ ఉన్నత వర్గాలకు లభించినంత తేలిగ్గా బలహీన వర్గాలకు దక్కవు. ఇదొక సామాజిక రీతి. అయినప్పటికీ పెద్ద సంఖ్యలో వలసవచ్చిన ప్రజలు నివాసం ఏర్పరచుకున్న ప్రాంతం కనుక, దాదాపు లక్షమంది అపార్టుమెంట్లలో నివసిస్తున్న భద్రలోకులు కనుక రౌడీషీటర్ ప్రచారం వల్ల తమకు మేలు జరుగుతుందని బీఆర్ఎస్ శ్రేణులు నమ్మకంతో ఉన్నాయి.

మైసూర్ పాక్‌లో మైసూర్ ఉండదనే కుళ్లు జోకు తరహాలోనే హైదరాబాద్‌లోనే జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో జూబ్లీ హిల్స్ ఉండదు. జూబ్లీ హిల్స్, బంజారా హిల్స్ ప్రాంతాలు ఖైరతాబాద్ నియోజకవర్గంలో భాగంగా ఉన్నాయి. శ్రీనగర్ కాలనీ, మధురా నగర్, యూసఫ్‌గూడ, వెంగళరావు నగర్, ఎల్లారెడ్డిగూడ, సోమాజిగూడ వంటి మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతోపాటు షేక్‌పేట, రహమత్ నగర్, బోరబండ, ఎర్రగడ్డ వంటి కార్మికులు, చిరుద్యోగులు ఎక్కువగా ఉండే ప్రదేశాలు ఈ నియోజకవర్గంలోకి వస్తాయి. మొత్తం ఓటర్లలో ఇరవై ఐదు శాతం మంది ముస్లిం మైనారిటీలు. మజ్లిస్ పార్టీ తన అభ్యర్థిని రంగంలోకి దించకుండా కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించింది. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్యన ప్రధాన పోటీ ఉన్న సందర్భాల్లోనే ముస్లిం ఓటు కాంగ్రెస్‌కు పడే సంప్రదాయం ఉన్నది. రెండు సెక్యులర్ పార్టీల మధ్యనే ప్రధాన పోటీ ఉన్నప్పుడు ముస్లిం ఓటు ఏకపక్షంగా ఉండదు.

జూబ్లీ హిల్స్‌లో బీజేపీ అభ్యర్థి రంగంలో ఉన్నప్పటికీ ప్రధాన పోటీ మాత్రం బీఆర్ఎస్–కాంగ్రెస్‌ల మధ్యనే నెల కొన్నట్టు ప్రచార పర్వంలో నిరూపితమైంది. ముస్లిం ఓటు కూడా ఏకపక్షంగా లేదని అర్థమైనందువల్లనే హఠాత్తుగా అజారుద్దీన్‌కు మంత్రిపదవి నిర్ణయాన్ని కాంగ్రెస్ తీసుకున్నట్టు తేలిగ్గానే అర్థం చేసుకోవచ్చు. ముస్లిం మైనారిటీకి ఒక మంత్రి పదవి ఇవ్వాలనేది కాంగ్రెస్ సంకల్పమైతే ఇంతకు ముందే ఈ నిర్ణయాన్ని తీసుకొని ఉండేది. కొత్తగా ముగ్గుర్ని మంత్రివర్గంలోకి తీసుకున్న సందర్భంలోనే వారికే ప్రాతినిధ్యం కల్పించి ఉండేది. అలాకాకుండా ఉప ఎన్నిక పోలింగ్‌కు సరిగ్గా పది రోజుల ముందు అజారుద్దీన్ చేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించడం కచ్చితంగా అనైతిక చర్యగానే భావించవలసి ఉంటుంది.

అజారుద్దీన్ జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఓటరు కాక పోవచ్చు. కానీ ఆ నియోజకవర్గం నుంచి గత సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఉప ఎన్నికల సందర్భంగా కూడా పార్టీ టిక్కెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. ఆయనకు టికెట్ ఇవ్వడానికి నిరాకరించిన పార్టీ ప్రచార రంగంలో మైనారిటీ ఓటుపై భరోసా కనిపించకపోవడం వల్లనే ఇప్పుడు ఆదరాబాదరాగా మంత్రి పదవి కట్టబెట్టిందనే వాదనలో ఔచిత్యం కనిపిస్తున్నది. క్రీడారంగంలో దేశానికి అజర్ చేసిన సేవకు గుర్తింపుగానే ఆయనకు మంత్రిపదవి ఇచ్చినట్టు కాంగ్రెస్ చేస్తున్న ప్రచారంలో పస లేదు. అటువంటి గ్రహింపు కేవలం పోలింగ్‌కు పది రోజుల ముందే కలగడమేమిటనే ప్రశ్నకు వారి దగ్గర సమాధానం లేదు.

ఆరు మాసాల్లోగా అజర్ భాయ్ శాసనమండలికో, శాసనసభకో ఎన్నిక కావలసి ఉన్నది. లేకపోతే ఈ మంత్రి పదవి ఆరు నెలల ముచ్చటగానే మిగిలిపోతుంది. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల నేపథ్యంలో క్రికెటర్‌గా ఆయనపై జీవితకాల నిషేధం కొనసాగుతున్నది. హెచ్‌సీఏ అధ్యక్షునిగా ఉన్న కాలంలో నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఆయన క్రిమినల్ కేసును ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో గవర్నర్ కోటాలో ఆయన్ను ఎమ్మెల్సీగా నామినేట్ చేయడానికి కేంద్రం ఏ మేరకు సహకరిస్తుందనేది అనుమానమే. గడువులోగా ఏదో సభకు ఎన్నిక కానట్టయితే ‘దేశానికి అజర్ చేసిన సేవలకు’గాను ఆయన్ను కాంగ్రెస్ పార్టీ అవమానించినట్టవుతుంది.

మజ్లిస్ మద్దతు కారణంగా గుండుగుత్తగా పడే మైనారిటీ ఓట్లతో జూబ్లీ హిల్స్ గెలుపు తమకు నల్లేరుపై బండి నడకే కాగలదని కాంగ్రెస్ పార్టీ తొలుత భావించినట్టుంది. క్షేత్ర స్థాయిలో ఏదో తేడా కొట్టడంతోనే హడావిడిగా అసందర్భంగా అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారనే అభిప్రాయం బల పడుతున్నది. బీజేపీ అభ్యర్థిని ప్రధాన పోటీదారుగా నియోజక వర్గ ప్రజలు భావించడం లేదు. అందువల్ల అక్కడ మతపరమైన పోలరైజేషన్ ఏమాత్రం కనిపించడం లేదు. ప్రధాన పోటీదార్లుగా కనిపిస్తున్న కాంగ్రెస్–బీఆర్ఎస్‌లు అభివృద్ధి ఎజెండానే ప్రచారం చేసుకుంటున్నాయి. ఓటర్లు కూడా ఇదే ప్రాతిపదికన చీలుతున్నారు. ఇందులో మైనారిటీ, మెజారిటీ అన్న తేడాలేమీ కనిపించడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో అజారుద్దీన్‌కు మంత్రిపదవి ఇవ్వడం వల్లనో, ముంబైలో సల్మాన్‌ఖాన్‌తో ముఖ్యమంత్రి దిగిన ఫొటోలను సీఎమ్ఓ విడుదల చేయడం వల్లనో మైనారిటీలు ప్రభావితులయ్యే అవకాశాలు తక్కువ.

ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల్లో సానుకూల స్పందనే ఉన్నది. అదే సందర్భంలో ఇంటింటి ప్రచారానికి వెళ్తున్న కాంగ్రెస్ నేతలను అక్కడక్కడా మహిళలే నిలదీస్తున్న వార్తలు కూడా మీడియాలో రిపోర్టవుతున్నాయి. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగా మహాలక్ష్మి పథకం కింద నెలకు రెండున్నర వేల గురించి అడుగుతున్నారు. తులం బంగారం సంగతేమిటని నిలదీస్తున్నారు. ‘మాకు స్కూటీలిస్తామన్నారు, ఇంకెప్పుడిస్తార’ని ఒకచోట పది మంది బాలికలు ప్రశ్నించారు. వృద్ధాప్య పెన్షన్‌ను పెంచుతామని ఇచ్చిన హామీని విస్మరించడాన్ని కూడా ప్రశ్నిస్తున్నారు.

ఉప ఎన్నికలకు ముందు 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపనలు చేసింది. అందులో కొన్ని పనులు పూర్తి చేశారు కూడా! ఇది కాంగ్రెస్ అభ్యర్థికి మేలు చేసే అంశం. కానీ, కంటోన్మెంట్ ఉప ఎన్నికకు ముందు అక్కడ కాంగ్రెస్ వాళ్లు అనేక హామీలు గుప్పించి మోసం చేశారని ఆ ప్రాంతం నుంచి వచ్చిన మహిళల టీమ్ ఒకటి జూబ్లీ హిల్స్‌లో విస్తారంగా ప్రచారం చేస్తున్నది. ఇటువంటి ఉదంతాలు కొన్ని స్వచ్ఛందంగా జరిగి ఉండవచ్చు. కొన్ని ప్రతిపక్ష పార్టీ ఆర్గనైజ్ చేసి ఉండవచ్చు. ఎలా జరిగినా ఇవి కాంగ్రెస్ ప్రచారానికి ఇబ్బంది కలిగించే విషయాలే! కేసీఆర్ హయాంలో తమకు అందిన రంజాన్ తోఫా, షాదీ ముబారక్‌ల గురించి కూడా మైనారిటీ ప్రజలు గుర్తు చేస్తున్నారు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో నియోజకవర్గానికి జరిగిన లబ్ధిపై బీఆర్ఎస్ పార్టీ ఒక పత్రాన్ని విడుదల చేసింది. దానితోపాటు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి ఎగవేసిన అంశాలను ఉటంకిస్తూ ఒక బాకీ పత్రాన్ని కూడా ఆ పార్టీ ప్రచారంలో పెట్టింది. ఇవి జనంలో చర్చనీయాంశాలుగా మారాయి. సినీ రంగంలో పనిచేసే కార్మికులు దాదాపు పదిహేను వేలమంది వరకు ఈ నియోజకవర్గంలో ఓటర్లుగా ఉన్నారు. వీరిని ప్రసన్నం చేసుకోవడానికి స్వయంగా ముఖ్యమంత్రే ఒక సభకు హాజరై, వారికి అనేక హామీలిచ్చారు. కానీ ఆ కార్మికులు సంతృప్తి చెందినట్లయితే కనిపించలేదు. పదివేల మంది వరకున్న ఆటోడ్రైవర్ల కుటుంబాలు పూర్తిగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నాయి.

> జూబ్లీ హిల్స్ నియోజక వర్గంలో మొత్తం ఓటర్లలో ఇరవై ఐదు శాతం మంది ముస్లిం మైనారిటీలు. మజ్లిస్ పార్టీ తన అభ్యర్థిని రంగంలోకి దించకుండా కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించింది. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్యన ప్రధాన పోటీ ఉన్న సందర్భాల్లోనే ముస్లిం ఓటు కాంగ్రెస్‌కు పడే సంప్రదాయం ఉన్నది. రెండు సెక్యులర్ పార్టీల మధ్యనే ప్రధాన పోటీ ఉన్నప్పుడు ముస్లిం ఓటు ఏకపక్షంగా ఉండదు.
>
> జూబ్లీ హిల్స్‌లో బీజేపీ అభ్యర్థి రంగంలో ఉన్నప్పటికీ ప్రధాన పోటీ మాత్రం బీఆర్ఎస్–కాంగ్రెస్‌ల మధ్యనే నెల కొన్నట్టు ప్రచార పర్వంలో నిరూపితమైంది. ముస్లిం ఓటు కూడా ఏకపక్షంగా లేదని అర్థమైనందువల్లనే హఠాత్తుగా అజారుద్దీన్‌కు మంత్రిపదవి నిర్ణయాన్ని కాంగ్రెస్ తీసుకున్నట్టు తేలిగ్గానే అర్థం చేసుకోవచ్చు. ముస్లిం మైనారిటీకి ఒక మంత్రి పదవి ఇవ్వాలనేది కాంగ్రెస్ సంకల్పమైతే ఇంతకు ముందే ఈ నిర్ణయాన్ని తీసుకొని ఉండేది. కొత్తగా ముగ్గుర్ని మంత్రివర్గంలోకి తీసుకున్న సందర్భంలోనే వారికే ప్రాతినిధ్యం కల్పించి ఉండేది. అలాకాకుండా ఉప ఎన్నిక పోలింగ్‌కు సరిగ్గా పది రోజుల ముందు అజారుద్దీన్ చేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించడం కచ్చితంగా అనైతిక చర్యగానే భావించవలసి ఉంటుంది.

గడచిన రెండేళ్ళలో మార్కెట్‌లో ద్రవ్య చలామణీ బాగా తగ్గిందనే అభిప్రాయం ప్రజల్లో ఉన్నది. దాని ప్రభావం అన్ని రంగాల మీద కనిపిస్తున్నది. జీఎస్టీ వసూళ్లలో, స్థిరాస్తి రిజిస్ట్రేషన్లలో కాంగ్రెస్ ప్రభుత్వ అథోముఖయానం దీన్ని ధ్రువీకరిస్తున్నది. కేసీఆర్ కాలం నాటి పరిస్థితులను నేటి పరిస్థితులతో జనం పోల్చి చూసుకుంటున్నారు. ఈ రకంగా క్షేత్రస్థాయి నాడి కాంగ్రెస్‌కు అంత సానుకూలంగా ఏమీ లేదు. కానీ అధికార పార్టీగా దానికుండే బలాలను కూడా తీసిపారేయలేము. పెద్ద సంఖ్యలో ఉన్న మైనారిటీ ఓట్ల కోసం ఆ పార్టీ సర్వశక్తులు ఒడ్డుతున్నది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం వేసిన ఎత్తుగడ మిస్‌ఫైరయినప్పటికీ అందులోంచి ప్రయోజనం పొందడం కోసం ప్రయత్నాలను మానలేదు. నియోజకవర్గంలో విస్తృత సంబంధాలున్న కుటుంబాన్ని బరిలోకి దింపింది. రేషన్ కార్డుల మీద సన్నబియ్యం పంపిణీ చేయడం కూడా కలిసొస్తుందని ఆ పార్టీ ఆశిస్తున్నది. కొత్తగా నియోజకవర్గంలో నలభై వేల రేషన్ కార్డులు పంపిణీ చేసినట్టు ప్రచారం చేసుకుంటున్నారు. కానీ వాస్తవాలు పరిశీలిస్తే వెయ్యికి మించి పంపిణీ చేయలేదని తెలిసింది. ఇక డబ్బులు వెదజల్లడం, ప్రలోభాలకు తెరలేపడం అధికార పార్టీకి పెద్ద కష్టమేమీ కాదు. ఇలాంటి అనుకూలాంశాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్‌లో ఏదో తెలియని అలజడి కనిపిస్తున్నది. ఓడిపోతే తర్వాత పర్యవసానాలెలా ఉంటాయోనన్న కలవరం ఆ శిబిరంలో నెలకొన్నది. ఉపఎన్నిక పోలింగ్‌కు ఇంకా 9 రోజుల సమయం ఉంది. ఆలోగా అధికార పార్టీకి అనుకూలంగా ఏదైనా అద్భుతం జరుగుతుందేమో చూడాలి!

vardhelli1959@gmail.com

ఉదాత్త ఆశయాల యువతతోనే ప్రగతి

అభిప్రాయం

పి. వేణుగోపాల్ రెడ్డి

ఒక దేశ ప్రగతికి పునాదిని నిర్మించ గలిగింది ఉదాత్త ఆదర్శాలు కలిగిన యువతరం మాత్రమే. దేశభక్తి, సేవాతత్పరత, నిజాయతీ, నూతన ఆలోచనలు కలిగిన నవతరమే మాతృదేశ గతిని మార్చగలదు. చరిత్రలో అందుకు ఎన్నో సాక్ష్యాలున్నాయి. సమాజానికి తగిన దిశా నిర్దేశం చేయగలిగిన కొత్త ఆలోచనలు యువత సొంతం. వారిలో ఉత్సాహం, ధైర్యం, సాహసం, ప్రశ్నించే గుణాలు సహజ లక్షణాలు. అయితే యువత నడిపిన ఉద్యమాలు ఒక దశ తర్వాత ఉన్నత ఆదర్శాలను వదులుకోవడం కూడా చరిత్రలో భాగమవుతోంది. అందుకే యువత నడిపిన కొన్ని ఉద్యమాలు ఉవ్వెత్తున లేచి చతికిలపడుతున్నాయి.

అస్సాంలో విద్యార్థులు జరిపిన ఉద్యమం విజయవంతమైనా రాజకీయ రూపం పొందగానే తనదైన ప్రత్యేకతను పోగొట్టుకుంది. ఫలితంగా అస్సాం గణపరిషత్ (ఎ.జి.పి.) అనే పార్టీ ఇప్పుడు పోటీలో లేకుండా పోయింది. మన పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లలో కూడా యువత పాలకులను గద్దె దించగలిగిన ఉద్యమాలను నడిపింది. కానీ ఆ పైన వారి ఆవేశం సద్దుమణిగి తిరిగి స్వార్థ రాజకీయాల చేతుల్లోకే దేశం చేరుకున్నది. ఉద్యమ దీర్ఘకాల ఫలాలు దేశానికి అందకపోవటం యువత బలహీనతను సూచిస్తోంది.

ఒక దేశ ప్రగతికి వనరు ఆ దేశ ప్రజలే అని భావించితే ఆఫ్రికా ఖండంలోని దేశాలు అద్భుతమైన ప్రగతిని సాధించిన దేశాలుగా ప్రపంచ పటంలో నిలిచి ఉండాలి. కానీ అవి అభివృద్ధికి నోచుకోలేదు. ప్రజా వనరులను దేశ అవసరాలకు అనుగుణంగా ఉపయోగించే నాయకత్వం తోడైనప్పుడు ఏ దేశమైనా ప్రగతి బాటలో నడుస్తుంది. స్వదేశీ ప్రయోజనాలకు భంగం వాటిల్లే విధాన నిర్ణయాలను వ్యతిరేకించే నాయకత్వం ప్రతి దేశానికీ అవసరం.

రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత ఐరోపా ఖండ దేశాల వలస పాలన అంతమై వరుసగా ఆసియా, ఆఫ్రికా ఖండ దేశాలు స్వతంత్ర దేశాలుగా అవతరించాయి. అలా స్వతంత్ర దేశాలుగా వ్యవహరించిన వాటిలో జాతీయ భావం, జాతి ప్రయోజనాలకు పెద్దపీట వేసి యువతను మార్గదర్శనం చేసిన నాయకులు ఉన్న దేశాలు అభివృద్ధి పథంలో నడిచాయి. అలాకాకుండా, ప్రజాస్వామ్య ముసుగులో రాజకీయ దురాలోచనలు, వారసత్వ

◆ భారతదేశానికి సంఖ్యాపరమైన యువత ఒక ఆస్తి. ఆస్తిని గొప్ప శక్తిగా మార్చుకుని లబ్ధి పొందాల్సిన సమయం వచ్చింది. యువత ఆదర్శవంతంగా ఆలోచిస్తే, ఉన్నత సమాజం నిర్మాణం అవుతుంది, దేశం దానంతటదే పురోగమిస్తుంది.

స్థాపనకు పనిచేసిన దేశాలు అభివృద్ధికి నోచుకోలేదు. కొత్త ఆలోచనలతో ముందుకు నడవడానికి సిద్ధంగా ఉన్న యువతకు చక్కని సహకారం అందించిన జపాన్, కొరియా అభివృద్ధి చెందగా, మన జాతీయ విద్యాసంస్థలను అమెరికాకు అద్భుత మానవ వనరులను అందించే లాగా మార్చింది అప్పటి భారత నాయకత్వం. మన దేశ పెట్టుబడితో నిర్మించిన ఐఐటీల వంటి సంస్థలలో తయారైన మెరికల్లాంటి యువతను జాతీయ అభివృద్ధికి వినియోగించుకోలేని వైఫల్యం నాటి నాయకత్వానిది. నేడు అమెరికా, ఐరోపా ఖండాలలోని పలు బహుళ జాతి సంస్థలను నడిపిస్తున్నది భారతీయ మూలాలున్న యువతే. వారి సేవలను మన దేశం ఎందుకు ఉపయోగించుకోలేకపోయింది? ఇప్పటికీ దేశం అభివృద్ధి చెందుతున్న దేశంగానే మిగిలిపోవడం ఈ సందర్భంగా గమనార్హం.

యువశక్తిని సరైన మార్గంలో పెట్టి ఉపయోగించుకోలేనప్పుడు అది దారి తప్పుతుంది. దారితప్పిన యువత జాతికి భారం అంటారు. భారతదేశానికి సంఖ్యాపరమైన యువత ఒక ఆస్తి. ఆస్తిని గొప్ప శక్తిగా మార్చుకుని లబ్ధి పొందాల్సిన సమయం వచ్చింది. వినిమయ సంస్కృతి, విలాస జీవనం, దుర్వ్యసనాల వల్ల యువత నిర్వీర్యమవుతోంది. ఇవ్వాళ అతివేగంగా సంపాదన పెంచుకునే మార్గాలను వారు వెతుకుతున్నారు. కొందరు స్వార్థంతో దేశ శత్రువులతో కూడా చేయి కలుపుతున్నారు. విద్య అనేది వ్యక్తిత్వ నిర్మాణానికి కాక కేవలం కెరీర్ కోసమేనని భావిస్తున్నారు. తాత్కాలిక ప్రయోజనాలే లక్ష్యంగా ఉండటంతో వారి ప్రాధాన్య అంశాలు మారిపోయి సులభంగా జాతి వ్యతిరేక ఉద్యమాలలో కూడా భాగస్వాములు అవుతున్నారు.

విద్య అనేది ఒకరిని ఉత్తమ గుణాలు కలిగిన వారిగా తీర్చిదిద్దేది. శారీరకంగా, మానసికంగా, ఆలోచనల పరంగా బలీయంగా తీర్చిదిద్దేది అని మహాత్మా గాంధీ ప్రవచించిన విషయం అన్ని తరాలకూ వర్తిస్తుంది. విద్యాసంస్థల్లో కేవలం మార్కులు, ర్యాంకులు, విదేశాలలో అవకాశాలు అనే అంశాలు మాత్రమే కాక, నైతిక విలువలు, జాతీయ భావాలను విద్యార్థులలో నింపాలి. సాటి వారిపట్ల దయ కరుణ, జాతీయ భావన, సమయం, విలువల పట్ల అవగాహన, పర్యావరణం పట్ల గౌరవాన్ని వారిలో పెంపొందింపచేయాలి. స్వదేశీ జీవనశైలిని ప్రతి వ్యక్తి, కుటుంబం అవలంబిస్తూ ఆదర్శంగా నిలిచినప్పుడే యువశక్తి జాతీయ శక్తిగా పరిణమించి, ఆదర్శంగా నిలు స్తుంది. యువత ఆదర్శవంతంగా ఆలోచిస్తే, ఉన్నత సమాజం నిర్మాణం అవుతుంది, దేశం దానంతటదే పురోగమిస్తుంది.

వ్యాసకర్త ‘ఏకలవ్య ఫౌండేషన్’ ఛైర్మన్
pvg2020@gmail.com

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com
ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

సాహితీ శిఖరం

ఇన్ బాక్స్

కొందరు పానుగంటిని ‘ఆంధ్రా అడిసన్’ (రచయిత జోసెఫ్ అడిసన్ పేరుతో) అనీ, మరికొందరు ‘ఆంధ్రా షేక్‌స్పియర్’ అనీ అంటారు. సామాజిక రుగ్మతలను ఎండగడుతూ ఆయన రాసిన ‘సాక్షి’ వ్యాసాలు తెలుగు సాహితీ వినీలాకాశంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి. ఆయన రాసిన నాటకాలు కూడా సాహితీ అభిమానుల ఆదరణను పొందాయి.

1865 నవంబరు 2న ఉమ్మడి గోదావరి జిల్లాలోని సీతానగరంలో పానుగంటి లక్ష్మీనరసింహారావు జన్మించారు. ఉపాధ్యాయుడిగా పనిచేసినా... సంపాదన చాలకపోవడంతో తొలుత లక్ష్మీనరసాపురం సంస్థానంలో దివానుగా చేరారు. ఆ తర్వాత ఉర్లాం, అనెగొంది, పిఠాపురం వంటి సంస్థానాల్లో కూడా పనిచేశారు. పానుగంటి వారి రచనలు చదివి పిఠాపురం మహారాజు సూర్యారావు బహదూర్ ముగ్ధుడై ఆయన్ని తన ఆస్థానంలో నాటక కవిగా నియమించారు. ఆయన పుస్తకాలను కూడా వారే అచ్చువేయడం ప్రారంభించారు.



పానుగంటి లక్ష్మీనరసింహారావు

పానుగంటి రచనల్లో ప్రముఖమైనవి ‘సాక్షి వ్యాసాలు’. ఈ వ్యాసాలన్నీ అచ్చమైన గ్రాంథిక భాషలో ఉన్నా, వ్యవహారానికి దగ్గరగా ఉండే శైలితో రాయడం రచయిత ప్రత్యేకత. వినోద ప్రధాన శైలిలో రాస్తూ... ఆనాటి సామాజిక రుగ్మతలను ఎండగట్టడం ఈ వ్యాసాల ప్రధాన ఉద్దేశం. ఈ వ్యాసాలలో కాలాచార్యుడు, జంఘాల శాస్త్రి, వాణీదాసు, బొర్రయ్య శెట్టి అనే పాత్రల ద్వారా సామాజిక విషయాలపై చర్చలు పెట్టి వారి సంభాషణల ద్వారా పాఠకుడికి అందాల్సిన సందేశాన్ని అందించారు. ‘సారంగధర చరిత్ర’, ‘వృద్ధ వివాహము’, ‘రాధాకృష్ణ’, ‘నర్మదా పురుకుత్సీయము’, ‘సరస్వతి’, ‘విప్రనారాయణ చరిత్ర’ వంటి ఎన్నో రచనలు చేశారాయన. ఆయన రాసిన నాటకాలు ఆయనకు ‘అభినవ కాళిదాసు’ బిరుదును అందించాయి.

తన రచనల వలన తొలినాళ్లలో పానుగంటివారు విశేషంగా ధనమార్జించినా... అవసానదశలో పేదరికానికి, రుణబాధకు గురవ్వడం గమనార్హం. సంస్థానం అందించే గౌరవ వేతనంపైనే ఆధార పడాల్సి వచ్చింది. ‘నాకెవరును దానధర్మము చేయనక్కరలేదు. తగ్గింపు ధరలకు నూట యాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును’ అని తన చివరిదశలో ఆ మహా రచయిత వాపోయాడంటేనే పరిస్థితి ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. ఆ తర్వాత అనారోగ్యం ఆయనను బాగా కుంగ దీసింది. 1940 అక్టోబరు 7న తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయిన ఆయన శైలి, మార్గం అనితర సాధ్యాలు.

– ఎం. రాం ప్రదీప్ । జేవీవీ సభ్యులు, తిరువూరు
(నేడు పానుగంటి లక్ష్మీనరసింహారావు జయంతి)

నష్టపరిహారం కావాలంటే.. మీ ధాన్యం కొనం

మిల్లర్లకు నచ్చితే.. వాళ్లు ఇచ్చే రేటుకు అమ్ముకోండంటూ ప్రభుత్వం ఉచిత సలహాలు

సంచులు కూడా ఇచ్చేది లేదంటున్నారు

ఈ కౌలు రైతు పేరు నంద్యాల రాంబాబు. ఏలూరు జిల్లా ఉంగుటూరుకు చెందిన ఈయన 4 ఎకరాల్లో వరి వేశారు. 'బ్యాంకులో బంగారం తాకట్టుపెట్టి రూ.1.62 లక్షలు అప్పు తెచ్చి పంట మీద పెట్టాను. తీరా పంట చేతికొచ్చే సమయంలో తుపాను దెబ్బ తీసింది. పంట పూర్తిగా నేలనంటేసింది. పెట్టుబడి చేతికి వచ్చేలా కనిపించడం లేదు. ఇప్పటివరకు అధికారులెరూ ఇటువైపు కన్నెత్తి చూడలేదు. అంతా బాగుంటే 30–40 బస్తాల దిగుబడి వచ్చేది. పడిపోయిన పంటను మెషిన్‌తో కోస్తే 15 బస్తాలు కూడా రావు. పైగా నేలవాలిన పంటను కోయడానికి అధిక కిరాయి అడుగుతారు. ఎకరాకు 18 బస్తాలు కౌలు చెల్లించాలి' అని రైతు రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కోసిన పంటను కొనుగోలు చేస్తారా అంటే అదీ కనిపించడం లేదని, రైతు సేవా కేంద్రానికి వెళ్లి అడిగితే నష్ట పరిహారం కోసం రాస్తే సంచులు ఇచ్చేది లేదని చెబుతున్నారని వాపోయారు. ఎన్యుమరేషన్‌లో పేరు రాస్తే.. మిగిలిన పంటను ఒబ్బిడి చేసుకున్నా ప్రభుత్వం కొనదట. బయట అమ్ముకోవాలని సలహా ఇస్తున్నారు. దళారులకు అమ్మితే ఆ వచ్చే నాలుగు డబ్బులు కూడా రావు. చేసిన అప్పులు ఎలా తీర్చాలి? భూ యజమానికి ఏ విధంగా కిస్తీ కట్టాలో తెలియడం లేదని కన్నీటి పర్యంతమయ్యాడు.

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదుర్రులో నీటిలో ఉన్న వరిపంట

సాక్షి, అమరావతి: విపత్తు సంభవించి పంట నష్టం వాటిల్లినప్పుడు మిగిలిన పంటను ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. మొలకలొచ్చినా.. రంగుమారినా.. నూకలైనా సరే మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ.. కూటమి ప్రభుత్వం మోంథా తుపాను వేళ పుట్టెడు కష్టాల్లో ఉన్న రైతులను నట్టేట ముంచేలా వ్యవహరిస్తోంది. కక్షగట్టినట్టుగా వారిపై కుట్రలకు పాల్పడుతోంది. ఉదారంగా ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఓ వైపు ఇన్‌పుట్‌సబ్సిడీ ఏదోవిధంగా ఎగ్గొట్టేందుకు ప్రయత్నాలు సాగిస్తూనే.. ఇన్‌పుట్ సబ్సిడీ వంకతో పంటను కొనేందుకు మొహం చాటేస్తోంది. ఇంతకు ముందెన్నడూ ఇలాంటి దుస్థితి చూడలేదని రైతులు లబోదిబోమంటున్నారు. మోంథా తుపాను వల్ల కష్టాల్లో ఉండగా తమను గాలికి వదిలేసి సీఎం చంద్రబాబు లండన్ పర్యటనకు వెళ్లడం ఏమిటని అన్నదాతలు నిలదీస్తున్నారు.



అక్టోబర్ 31 లోపు పంట నష్టం వివరాలను తెలపాలంటూ రైతులకు ప్రభుత్వం పంపిన మెసేజ్

నిండా మునిగినా..

పంట నష్టపరిహారం ఇచ్చేందుకు సవాలక్ష నిబంధనలు విధిస్తున్న ప్రభుత్వం కనీసం ఒబ్బిడి చేసుకున్న పంటనైనా కనీస మద్దతు ధరకు కొనే పరిస్థితి లేకపోవడంతో ఏం చేయాలో పాలుపోవడం లేదని రైతులు వాపోతున్నారు. మీ పేరు తుది జాబితాలో చేర్చాలంటే.. మీ పంటను కొనే అవకాశం ఉండదని తెగేసి చెబుతుండటం రైతులను విస్మయానికి గురిచేస్తోంది. తుపాను మింగేయగా మిగిలిన పంటను మిల్లర్ల ఇచ్చే రేటు మీకు నచ్చితే అమ్ముకోవచ్చని, కొనుగోలు కేంద్రాల్లో కొనే అవకాశాలు లేవని అధికారులు తెగేసి చెబుతున్నారు. ముంపునకు గురైన పంటలో తేమ శాతం అధికంగా ఉంటుందని, రంగు మారి, మొలకలొచ్చే అవకాశం ఉండటంతో తాము మద్దతు ధర ఇచ్చే ప్రసక్తే లేదని మిల్లర్లు,దళారులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రైతులు గగ్గోలు పెడుతున్నారు. పుట్టెడు కష్టాల్లో ఉన్న తమను ఉదారంగా ఆదుకోవాల్సింది పోయి దేశంలో ఎక్కడా లేని నిబంధనలు విధించడంపై వారంతా మండిపడుతున్నారు.

అన్ని పంటలకూ ఇదే పరిస్థితి

18 నెలల్లో వివిధ వైపరీత్యాలు, కరువు కాటకాలకు సంబంధించి 5.50 లక్షల మంది రైతులకు రూ.595 కోట్ల మేర పంట నష్టపరిహారం చెల్లించలేదు. ఎన్నిసార్లు ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం పైసా కూడా జమ చేయలేదు. ఈమాత్రం దానికి హడావుడి చేయడం తప్ప తమను ఆదుకున్న దాఖలాలు లేవని రైతులు వాపోతున్నారు. మోంథా కారణంగా 15 లక్షల ఎకరాల్లో పంటలు తుడిచిపెట్టుకుపోయినట్టు రైతులు చెబుతుండగా.. ప్రాథమిక అంచనా ప్రకారమే 3.50 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టు అంచనా వేసిన ప్రభుత్వం దాన్ని కూడా ఏ విధంగా కోత వేయాలా అని ఆలోచిస్తోంది. శుక్రవారం రాత్రికే పంట నష్టం అంచనాల సర్వే పూర్తి చేయాల్సి ఉండగా.. శనివారం సాయంత్రానికి 47 శాతమే సర్వే పూర్తయింది. ఉద్యాన పంటలకు తొలుత 62,595 ఎకరాలుగా పేర్కొనగా.. చివరికి 14,700 ఎకరాలకు పరిమితం చేశారు. తొలుత 24,570 మంది రైతులకు నష్టం వాటిల్లిందని పేర్కొన్న ప్రభుత్వం రైతుల సంఖ్యను 14,165 మందికి కుదించింది. వ్యవసాయ పంటలకు తొలుత 3.45 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టు గుర్తించగా.. శనివారం సాయంత్రానికి 2.39 లక్షల ఎకరాల్లో పరిశీలన పూర్తి చేసి 1.02 లక్షల ఎకరాల్లోనే పంటలు 33 శాతానికిపైగా దెబ్బతిన్నట్టు అంచనా వేసినట్టుగా చెబుతున్నారు.

ఐదేళ్లూ అండగా నిలిచిన వైఎస్ జగన్ ప్రభుత్వం

వరదలు, తుపానులు, అధిక వర్షాలు వంటి విపత్తులు సంభవించినప్పుడు రైతులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు అడుగడుగునా అండగా నిలిచేది. విపత్తు వేళ నేనున్నానంటూ రైతులకు భరోసా కల్పించడమే కాకుండా.. నష్టపోయిన ప్రతి ఎకరాకు దెబ్బతిన్న ప్రతి రైతుకు అదే సీజన్ చివరిలో పరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ) అణాపైసలతో సహా లెక్కగట్టి మరీ నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసేవారు. పైగా ఎవరైనా మిగిలిపోయారేమోనని బూతద్దం పెట్టి మరీ వెతికి సాయం అందించేవారు. అంతకు ముందు ప్రభుత్వం ఎగ్గొట్టిన బకాయిలతో సహా వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న 24.80 లక్షల మంది రైతులకు రూ.2,558.07 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని అందజేసింది. మరోవైపు పైసా భారం పడకుండా గత ప్రభుత్వం వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద 54.48 లక్షల మంది రైతులకు రూ.7,802.05 కోట్ల బీమా పరిహారం అందించి సంపూర్ణంగా ఆదుకుంది. ఇలా ప్రతి సందర్భంలోనూ వైఎస్ జగన్ ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలిచింది.

24 గంటల్లో తుది జాబితాలు సాధ్యమేనా?

ఈ ప్రక్రియ అంతా పూర్తి కావాలంటే ఎంత వేగంగా చేసినా కనీసం వారం లేదా 10 రోజులు సమయం పడుతుంది. మోంథా తుపాను గతనెల 28న తీరం దాటింది. కనీసం బృందాలు కూడా వేయకుండా ఆగమేఘాల మీద 29న ప్రభుత్వం మార్గదర్శకాలతో కూడిన సర్క్యులర్ జారీ చేసింది. 30వ తేదీ నుంచి తుది అంచనాల రూపకల్పన చేస్తున్నట్టు వ్యవసాయ శాఖ ప్రకటించింది. కనీసం వారం రోజులకు పైగా సమయం పట్టే ఈ జాబితాల రూపకల్పనకు కేవలం 24 గంటలు మాత్రమే ప్రభుత్వం గడువునిచ్చింది. 31వ తేదీలోగా పూర్తిచేసి నవంబర్ 1న తుది జాబితాలు పంపాలని ఆదేశించింది. క్షేత్రస్థాయిలో అభ్యంతరాల స్వీకరణకు కనీసం ఒక్కరోజు కూడా గడువు ఇవ్వలేదు. దీంతో పంట నష్టం అంచనాల రూపకల్పన ప్రహసనంగా తయారైంది.



Enumeration of Agricultural crop damages more than 33% in yield loss, sand casting and soil erosion by the field functionaries-Formation of teams for enumeration – Certain instructions to the Team members – Orders - Issued - Regarding.

Ref:- 1) G.O.Ms.No.1 of the Rev (DM-II) Department, dated 07.01.2025
2) Preliminary crop damage report received from the concerned Mandal Agricultural Officers.
3) AGC02-26025/15/2025 Dt.30-10-2025 of the Director of Agriculture, A.P. Guntur
4) Office Note Rc No C4/ 325/2025 Dt 30.10.2025 submitted by the Joint Director of Agriculture, Krishna Machilipatnam.

---

enumeration and care should be taken if the farmer is not covered in Kharif, 2025 e-Panta due to technical reasons the names of such farmers should still be considered for damage assessment. The details of these farmers and their crops must subsequently be recorded in Kharif, 2025 e-Panta before submitting the final lists for future reference and processing.

6. Enumeration of crop damage & social audit should be completed by 31.10.2025 & any grievances shall be redressed immediately.
7. The final proposals for input subsidy must be submitted to this office along with the list of beneficiaries through the approval of the District Collector by 01.11.2025

జాబితాల రూపకల్పనకు కేవలం 24 గంటలు సమయం మాత్రమే ఇస్తూ ప్రభుత్వం జారీచేసిన సర్క్యులర్

పంట నష్టం అంచనాల్లో నిబంధనలకు పాతర

తుపానులు, వరదలు, అకాల వర్షాలు వంటి వైపరీత్యాలు సంభవించినప్పుడు తొలుత క్షేత్రస్థాయిలో సిబ్బంది అందించే సమాచారాన్ని బట్టి ప్రాథమిక నష్టాన్ని అంచనా వేస్తారు. ఆ తర్వాత కనీసం గ్రామ, మండల, డివిజన్ స్థాయి బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత నిబంధనల మేరకు 33 శాతానికి పైగా దెబ్బతిన్న పంటలతోపాటు నేల కోతకు గురవడం, ఇసుక మేటలు వేయడం వంటి కారణాలతో దెబ్బతిన్న పంటలను సైతం ఈ పంట నమోదును పరిగణనలోకి తీసుకుని పంటనష్టం తుది జాబితాలను రూపొందిస్తారు. ఇందుకోసం కనీసం 34 అంశాలతో కూడిన ఫార్మాట్‌ను నింపి.. వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్‌చేయాల్సి ఉంటుంది. ఈ జాబితాలను గతంలో రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించే వారు. నిర్దేశిత గడువులోగా అభ్యంతరాల్ని స్వీకరించి, వాటిని పరిష్కరించిన తర్వాత తుది జాబితాలను మళ్లీ ఆర్బీకేల్లో ప్రదర్శించే వారు. దెబ్బతిన్న విస్తీర్ణాన్ని బట్టి పంటల వారీగా ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ నిబంధనల మేరకు నిర్దేశించిన పంట నష్టపరిహారాన్ని (ఇన్‌పుట్ సబ్సిడీ) లెక్కించి నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాకు జమ చేస్తారు.

4.4 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందంటూ అక్టోబర్ 29న చంద్రబాబు చెప్పినట్లు ఈనాడు కథనం

అక్టోబర్ 31 నాటికి పంటనష్టాన్ని 3.75 లక్షల ఎకరాలని సీఎం చెప్పినట్లుగా ఈనాడు కథనం

ఇలాంటి నిబంధనలు ఎప్పుడూ చూడలేదు

పంట మొత్తం తుపాను దెబ్బకు నేలపాలైంది. రైతులు, కౌలు రైతుల పరిస్థితి హృదయ విదారకంగా ఉంది. ప్రభుత్వం జీవో నంబర్–1 ద్వారా నష్టపరిహారం అరకొరగా పెంచి ప్రతి రైతును ఆదుకుంటామని ప్రకటనలు చేస్తోంది. కానీ, క్షేత్రస్థాయిలో 33 శాతం పైన పంట నష్టపోయిన రైతుల పేర్లు రాస్తున్నారు. ఇది దారుణం. పైగా ఆ సర్వే నంబర్లలో ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేది లేదని చెప్పడం సిగ్గుచేటు. 33 శాతం నష్టపరిహారం రాస్తే మిగిలిన పంటను ఎక్కడ అమ్ముకోవాలి? అలవికాని నిబంధనలు పెట్టి రైతును నష్టాల ఊబిలోకి నెట్టేయడం దుర్మార్గం. ప్రభుత్వం ఉదారంగా రైతులను ఆదుకోవాలి

– ఎం.హరిబాబు, ప్రధాన కార్యదర్శి, ఏపీ కౌలురైతుల సంఘం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో బీమా డబ్బులు అందాయి..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రైతుల తరఫున పంటల బీమా చెల్లించడంతో మిచాంగ్ తుపాను వల్ల దెబ్బతిన్న నిమ్మ చెట్లకు రూ.4,500, ఎకరం పొలంలో వరినాట్లు నష్టపోయినందుకు రూ.4 వేలు మా ఖాతాల్లో జమ చేశారు. రైతుల పక్షాన పంటల బీమా నగదు చెల్లించి ఉంటే బాగుండేది.

– వెన్నపూస రంగమ్మ, మహిళా రైతు, కల్యాణపురం, పొదలకూరు మండలం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఉచిత పంటల బీమాతో రైతులకు శ్రీరామ రక్ష

అది రద్దు చేయడం బెటర్ మేనేజ్‌మెంట్ అవుతుందా బాబూ?

'ఎక్స్'లో మాజీ సీఎం వైఎస్ జగన్ ధ్వజం

- మోంథా తుపాన్‌తో సుమారు 15 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం.. బీమాలేని ఆ రైతులకు దిక్కెవరు?
- మా హయాంలో ఉచిత పంటల బీమాతో 54.55 లక్షల మంది రైతులకు రూ.7,802 కోట్ల పంట నష్ట పరిహారం
- ఇప్పుడు సొంతంగా ప్రీమియం కట్టుకోవడంతో కేవలం 19 లక్షల మంది రైతులే పంటల బీమా పరిధిలోకి
- మరి మిగిలిన రైతుల పరిస్థితి ఏమిటి బాబూ? అద్భుతంగా పని చేశానని చెప్పుకోవడానికి సిగ్గుగా లేదా?

సాక్షి, అమరావతి: మోంథా తుపాన్ మేనేజ్‌మెంట్‌లో సీఎం చంద్రబాబు మాటలు పిట్టల దొరని మైమరపిస్తున్నాయని వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రైతులకు శ్రీరామరక్షలా నిలిచే ఉచిత పంటల బీమాను రద్దు చేయడం.. ఆర్బీకేల నిర్వీర్యం.. ఈ–క్రాప్ వ్యవస్థ, ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే ఆ సీజన్‌లోనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే విధానాన్ని నీరుగార్చి రైతు వెన్ను విరగ్గొట్టడం బెటర్ మేనేజ్‌మెంట్ అవుతుందా? అని సీఎం చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. తుపానులైనా.. వరదలైనా.. కరువైనా.. వైపరీత్యాల నుంచి రైతులను ఆదుకోవడంలో ప్లానింగ్ అంటే ఇదీ అని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసి భరోసాగా నిలిచిందని గుర్తుచేస్తూ శనివారం తన 'ఎక్స్' ఖాతాలో వైఎస్ జగన్ పోస్టు చేశారు. అందులో ఆయన ఏమన్నారంటే..

- చంద్రబాబు గారూ.. తుపాను పరిస్థితులను గొప్పగా మేనేజ్‌మెంట్ చేశానంటూ మీకు మీరే గొప్పలు చెప్పుకోవడం పిట్టలదొర మాటల్లా ఉన్నాయి. తుపానైనా, వరదలైనా, కరువైనా.. అలాంటి వైపరీత్యాల వల్ల నష్టపోకుండా, రైతు కుటుంబాలకు శ్రీరామ రక్షగా, భద్రతగా నిలిచే ఉచిత పంటల బీమా పథకాన్ని రద్దు చేయడం బెటర్ మేనేజ్‌మెంట్ అవుతుందా? మీరు అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా రద్దు చేసి రైతుల గొంతు కోయడం వాస్తవం కాదా? ఇది మీ తప్పిదం కాదా? మోంథా తుపాను కారణంగా సుమారు 15 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. పంటల బీమాలేని ఇంత మంది రైతులకు ఇప్పుడు దిక్కెవరు? మరి మీది ఏరకంగా మంచి మేనేజ్‌మెంట్ అవుతుంది?
- మా ప్రభుత్వ హయాంలో 84.8 లక్షల మంది రైతులు ఉచిత పంటల బీమా పరిధిలో ఉన్నారు. ఇందులో 54.55 లక్షల మంది రైతులు రూ.7,802 కోట్ల మేర పంట నష్ట పరిహారం అందుకున్నారన్నది వాస్తవం కాదా? ఇలాంటి విపత్తుల వేళ 'ఉచిత పంటల బీమా' రైతులకు శ్రీరామరక్ష కాలేదా?
- ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తమకు తాముగా ప్రీమియం కట్టుకోవడంతో కేవలం 19 లక్షల మంది రైతులు మాత్రమే పంటల బీమా పరిధిలో ఉన్నారు. ఇక మిగిలిన రైతుల పరిస్థితి ఏమిటి? అయినా సరే మీరు అద్భుతంగా పని చేశానని చెప్పుకోవడానికి సిగ్గుగా లేదా? వీరందరికీ గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాదిరిగా ఈ–క్రాప్, ఉచిత పంటల బీమా జరిగి ఉంటే ఈ విపత్తు సమయంలో ఎంతో భరోసాగా ఉండేది కదా?
- మీ 18 నెలల కాలంలో సుమారు 16 సార్లు ప్రతికూల వాతావరణం, వైపరీతాల్యలతో రైతులు నష్టపోయారు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని బకాయి పెట్టారు! ఒక్క పైసా కూడా పంట నష్ట పరిహారం కింద ఇవ్వలేదు. మరి మీరు చేసింది మంచి మేనేజ్‌మెంట్ ఎలా అవుతుంది?
- ఆర్బీకేలను నిర్వీర్యం చేశారు. ఈ – క్రాప్ వ్యవస్థను, ఏ సీజన్‌లో నష్టం జరిగితే ఆ సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే విధానాన్ని నీరుగార్చారు. ఉచిత పంటల బీమాను రద్దు చేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో పంటల పెట్టుబడికి తోడుగా నిలిచిన 'రైతు భరోసా' స్కీమ్‌ను మీరు రద్దు చేశారు. అన్నదాతా సుఖీభవ కింద ఏటా రూ.20,000 చొప్పున ఈ రెండేళ్లకు రూ.40,000 ఇవ్వాల్సి ఉండగా చివరకు కేవలం రూ.5,000 మాత్రమే ఇచ్చి రైతుల వెన్ను విరగ్గొట్టారు. ఇది మంచి ప్లానింగ్ అంటారా? మీకు ప్లానింగ్ ఉంటే ఇలా చేస్తారా?
- తుపాను పరిస్థితులను మీరు గొప్పగా మేనేజ్ చేసి ఉంటే 8 మంది ఎందుకు చనిపోయారు? ఇంత దారుణమైన ప్లానింగ్ వల్ల చనిపోయినా, రైతులు మరణించినా మీలో ఏ కోశానా మంచి చేయాలన్న ఉద్దేశం కనబడదు. అన్నీ అబద్ధాలే. అన్నీ లేనిపోని గొప్పలు చెప్పుకోవడమే.

ప్లానింగ్ అంటే ఇదీ..!

దశాబ్దాలుగా వ్యవసాయ రంగంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారంగా మా ప్రభుత్వంలో విప్లవాత్మక నిర్ణయాలు!

దేశంలోనే తొలిసారిగా ఆర్బీకేల ఏర్పాటు. విత్తనం నుంచి పంట విక్రయం దాకా రైతులకు అండగా, వారి చేయిపట్టుకుని నడిపించే వ్యవస్థ.

ప్రతి గ్రామంలో అగ్రికల్చర్ అసిస్టెంట్, గ్రామ–వార్డు సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థతో ఆర్బీకేలను మిళితం చేయడం.

దేశంలోనే తొలిసారిగా ఉచిత పంటల బీమాతో రైతుకు భరోసా. మళ్లీ సీజన్ వచ్చే నాటికి రైతుల చేతికి పంట నష్టపరిహారం.

ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే, ఆ సీజన్ ముగిసేలోగా రైతుకు ఇన్‌పుట్ సబ్సిడీ.

దేశంలోనే తొలిసారిగా రైతు సాగుచేసే ప్రతి పంటనూ ఈ–క్రాప్ చేయడం. పంట నష్టం జరిగితే శరవేగంగా ఎన్యుమరేషన్ పూర్తి చేసి ఈ–క్రాప్ డేటా ఆధారంగా రైతులను ఆదుకోవడం.

రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ద్వారా సీఎం యాప్ (కాంప్రహెన్సివ్ మానిటరింగ్ ఆఫ్ అగ్రికల్చర్, ప్రైస్, అండ్ ప్రొక్యూర్‌మెంట్)తో గిట్టుబాటు ధరలు రాని రైతులను ఆదుకోవడం. వెంటనే ఆర్బీకేల పరిధిలో పంటల కొనుగోలు చేస్తూ వారికి అండగా నిలవడం.

ప్లానింగ్ అంటే ఇదీ చంద్రబాబూ! వీటన్నింటినీ మీరు పథకం ప్రకారం నాశనం చేశారు. మరి మీది మంచి మేనేజ్‌మెంట్ ఎలా అవుతుంది? మీది ముమ్మాటికీ ఇన్ సెన్సిటివ్ అండ్ ఇన్ కాంపిటెంట్ గవర్నెన్స్. మీది మంచి ప్లానింగ్, మంచి మేనేజ్‌మెంట్ అని చెప్పుకుంటున్నారంటే దాని అర్థం.. లేని దానికి గొప్పలు చెప్పుకోవడం, ఫోటో షూట్లు, పబ్లిసిటీ మాత్రమే!!

క్లుప్తంగా...

పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతో తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం

ఏపీ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు వైఎస్ జగన్ శుభాకాంక్షలు

సాక్షి,అమరావతి: పొట్టి శ్రీరాములు అహింసా దీక్ష, ప్రాణ త్యాగంతో తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం పొట్టి శ్రీరాములు అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. 'నేడు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు. ఏపీ అవతరణ దినోత్సవాన్ని జరపకుండా చంద్రబాబు ప్రభుత్వం చారిత్రక తప్పిదాలకు పాల్పడుతూనే ఉంది. ఇది ముమ్మాటికీ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని అవమానపరచడమే. రాష్ట్ర అవతరణ దినోత్సవం రాజకీయాలకు అతీతంగా జరగాలి' అంటూ శనివారం వైఎస్ జగన్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

జ్యూట్ బ్యాగ్ తయారీలో మహిళలకు ఉచిత శిక్షణ

సాక్షి, అమరావతి: మహిళల కోసం నవంబర్ 3 నుంచి 21 రోజులు పాటు జ్యూట్ బ్యాగ్ తయారీలో ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు ఏపీ చాంబర్స్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొంది. రోజూ ఉదయం 9గం.ల నుంచి 5గం.ల వరకు శిక్షణ ఉంటుందని, ఆసక్తి గల మహిళలు 94908 80172 నెంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరింది. శిక్షణ అనంతరం సొంతంగా యూనిట్లు స్థాపించడానికి అవగాహన కల్పించనున్నట్లు తెలిపింది.

ఈఎన్‌సీగా నరసింహమూర్తి పునర్నియామకం

సాక్షి, అమరావతి: జలవనరుల శాఖ ఇంజినీర్–ఇన్–చీఫ్(ఈఎన్‌సీ) కె.నరసింహమూర్తి పదవీ కాలాన్ని ప్రభుత్వం ఏడాదిపాటు పొడిగించింది. శుక్రవారం ఆయన పదవీ విరమణ చేయగా మళ్లీ ఈఎన్‌సీగా ఆయనను పునర్నియమించింది. కాంట్రాక్ట్ పద్ధతిలో మరో ఏడాదిపాటు ఆయనను ఈఎన్‌సీగా నియమిస్తూ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ శనివారం ఉత్తర్వులిచ్చారు. అలాగే, కమిషనర్ ఆఫ్ టెండర్స్ ఈఎన్‌సీ ఎస్‌కే వెంకటాచార్యులు శుక్రవారం పదవీ విరమణ చేయగా ఆయనను జలవనరుల శాఖ సంయుక్త కార్యదర్శి(సాంకేతిక)గా ప్రభుత్వం నియమించింది. ఈ పోస్టులో ఈయన కాంట్రాక్టు పద్ధతిలో ఏడాదిపాటు పనిచేయనున్నారు.

నకిలీ మద్యం కేసులో జోగి రమేష్ న్యాయ పోరాటం

కేసును సీబీఐకి అప్పగించాలంటూ హైకోర్టులో పిటిషన్

సాక్షి, అమరావతి: నకిలీ మద్యం కేసులో కూటమి ప్రభుత్వం తనను అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో వైఎస్సార్ సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే జోగి రమేష్ న్యాయ పోరాటానికి దిగారు. ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. మొలకలచెరువు, భవానీపురం పోలీస్ స్టేషన్లలో నమోదైన రెండు కేసుల్లో దర్యాప్తును తక్షణమే సీబీఐకి బదిలీ చేయాలని ఆయన తన పిటిషన్‌లో హైకోర్టును కోరారు. ప్రస్తుతం ప్రభుత్వ దర్యాప్తు నిష్పాక్షికంగా జరగడం లేదని, ఈ నేపథ్యంలో సీబీఐ మాత్రమే నిష్పాక్షికంగా దర్యాప్తు జరపగలదని రమేష్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్‌లో ముఖ్యాంశాలు... నకిలీ మద్యం కేసులో మొదటి నిందితునిగా ఉన్న అద్దేపల్లి జనార్దనరావు పోలీస్ కస్టడీలో ఉన్నప్పుడు రికార్డు చేసి, విడుదల చేసిన వాంగ్మూలంపై గత నెల 15న తానిచ్చిన ఫిర్యాదు విషయంలో దర్యాప్తు చేసేలా సీబీఐని ఆదేశించాలి. తన ఫిర్యాదుపై కేసు నమోదు చేయడంలో విజయవాడ కమిషనర్ అలసత్వం, నిర్లక్ష్యాన్ని చట్ట విరుద్ధంగా ప్రకటించాలి. రిమాండ్ రిపోర్ట్‌లో ఎక్కడా కూడా తన ప్రస్తావన లేదు. జనార్దనరావు పోలీస్ కస్టడీలో ఉన్నప్పుడు రికార్డ్ చేసి, విడుదల చేసిన వీడియో వెనుక పెద్ద కుట్ర ఉంది. నకిలీ మద్యం కేసులో తనను ఇరికించేందుకే ఈ వీడియోను రికార్డ్ చేశారు. ఈ వీడియో బలవంతంగా తీసినట్లు కనిపిస్తోంది. ఈ వ్యవహారంలో స్థానిక పోలీసులు, సిట్ అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారు. రాజకీయ కక్ష సాధింపులు, రాజకీయ కోణంలోనే దర్యాప్తు చేస్తున్నారు. ఈ నకిలీ మద్యం కుంభకోణం వెనుక టీడీపీ నేతల పాత్ర, సహకారం ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలిశాయి. అందుకు అనుగుణంగా నకిలీ మద్యం సరఫరా విస్తృతమైంది', అని పేర్కొన్నారు.

నకిలీ మద్యం కేసులో నిందితుల కస్టడీ కోరుతూ పిటిషన్

విజయవాడ లీగల్: నకిలీ మద్యం కేసులో ఏ-1 జనార్దనరావు, ఏ-2 జగన్మోహనరావులను 5 రోజులు కస్టడీ కోరుతూ ఎక్సైజ్ పోలీసులు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని ఆరో అదనపు జిల్లా మేజిస్ట్రేట్ కోర్టులో శనివారం పిటిషన్ వేశారు. కస్టడీ పిటిషన్‌పై జనార్దనరావు, జగన్మోహనరావులను కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ న్యాయమూర్తి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

నక్సలిజం త్వరలోనే అంతం

మావోయిస్టుల సిద్ధాంతంతో అధోగతే

- వారు లొంగిపోతుండటం శుభపరిణామం
- రాజ్యాంగాన్ని స్వీకరించి, శాంతి మార్గంలో నడుస్తుండటం హర్షణీయం
- ఛత్తీస్‌గఢ్ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడి
- రాష్ట్ర అసెంబ్లీ నూతన భవనం ప్రారంభం

రాయ్‌పూర్: దేశంలో నక్సలిజం పూర్తిగా అంతమయ్యే రోజు ఇక ఎంతో దూరంలో లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. మావోయిస్టుల ప్రభావం ఇప్పటికే చాలావరకు తగ్గిపోయిందని చెప్పారు. ఆయన శనివారం ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించారు. రూ.14,260 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. ఛత్తీస్‌గఢ్ అవతరించి 25 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో నవ రాయ్‌పూర్‌లో నిర్వహించిన 'రజత్ మహోత్సవ్'లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రగతి ప్రయాణం తనకు ఆనందం కలిగిస్తోందని అన్నారు. 25 ఏళ్ల క్రితం నాటిన విత్తనం ఇప్పుడు వటవృక్షంగా మారిందని ఉద్ఘాటించారు. ఛత్తీస్‌గఢ్ 25 ఏళ్ల ప్రయాణం స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ఒకప్పుడు నక్సలైట్ల హింసాకాండకు, వెనుకబాటుతనానికి ప్రతీక అయిన రాష్ట్రం నేడు అభివృద్ధి, భద్రత, స్థిరత్వానికి మారుపేరుగా మారిందని హర్షం వ్యక్తంచేశారు. నక్సల్స్ హింసాకాండ నుంచి రాష్ట్రం విముక్తి పొందడం ఎంతో సంతృప్తినిస్తోందని తెలిపారు. మావోయిస్టుల సిద్ధాంతం వల్ల అధోగతే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలేసి లొంగిపోతుండడం శుభపరిణామం అని అభివర్ణించారు. వారు భారత రాజ్యాంగం స్వీకరించి, శాంతి మార్గంలో నడుస్తున్నారని పేర్కొన్నారు. శాసనసభ అంటే కేవలం చట్టాలు చేసే వేదిక కాదని.. రాష్ట్ర భవిష్యత్తును గొప్పగా తీర్చిదిద్దే మహోన్నత క్షేత్రమని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని నవ రాయ్‌పూర్ అటల్ నగర్‌లో రాష్ట్ర అసెంబ్లీ నూతన భవనాన్ని ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలోనే ఉన్న దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని కూడా నరేంద్ర మోదీ ఆవిష్కరించారు.

రామచరిత మానస్ పఠనం

16వ శతాబ్దంలో తులసీదాస్ రచించిన రామచరిత మానస్‌లోని ఓ శ్లోకాన్ని ప్రధాని మోదీ పఠించారు. సుపరిపాలనకు శ్రీరాముడి ఆశయాలే నాంది అని తెలిపారు. 'అభివృద్ధి చెందిన భారత్' అనే దార్శనికతకు ఆయనే స్ఫూర్తి అని పేర్కొన్నారు. శ్రీరాముడి తల్లి జన్మస్థలం ఛత్తీస్‌గఢ్‌లోనే ఉందన్నారు. ఛత్తీస్‌గఢ్‌కు రాముడు ప్రియమైన మేనల్లుడు అని వ్యాఖ్యానించారు. సామాజిక సామరస్యం, సమానత్వానికి శ్రీరాముడి ఆశయాలే పునాది అని ఉద్ఘాటించారు. సమాజంలో వివక్ష అంతం కావాలని, అందరికీ సామాజిక న్యాయం దక్కాలని ఆకాంక్షించారు.

సత్యసాయి ఆస్పత్రిలో గుండె ఆపరేషన్ చేయించుకున్న చిన్నారితో ప్రధాని మోదీ ముచ్చట

శాంతి శిఖర్ ధ్యాన కేంద్రం ప్రారంభం

అంతర్జాతీయంగా ఎలాంటి సంక్షోభం తలెత్తినా మొదట భారత్ ప్రతిస్పందిస్తోందని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. బాధితులకు తగిన సాయం అందించేందుకు దేశం ముందుకు వస్తోందని అన్నారు. నవ రాయ్‌పూర్‌లో బ్రహ్మకుమారీలకు సంబంధించిన శాంతి శిఖర్ సెంటర్ ఫర్ స్పిరిచ్యువల్ లెర్నింగ్ అండ్ మెడిటేషన్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. రాష్ట్రాల అభివృద్ధి ద్వారా దేశాభివృద్ధి సాధించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. ప్రతి మనిషిలో మనం శివుడిని దర్శిస్తున్నామని చెప్పారు. ప్రపంచం సౌభాగ్యంతో విలసిల్లాలని, అందరిలోనూ మానవత్వం నెలకొనాలని కోరుకోవడం మన సంప్రదాయమని తెలిపారు. అభివృద్ధి చెందిన భారత్ అనే ఆశయ సాధనకు తోడ్పాటు అందించాలని బ్రహ్మకుమారీలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ అవతరించి ఈ రోజుతో 25 ఏళ్లు పూర్తయ్యాయని, ఇది చాలా ప్రత్యేకమైన దినమని చెప్పారు. జార్ఖండ్, ఉత్తరాఖండ్ కూడా 25 ఏళ్లు పూర్తి చేసుకున్నాయని గుర్తుచేశారు. మరికొన్ని రాష్ట్రాలు కూడా అవతరణ దినోత్సవం నిర్వహించుకుంటున్నాయని పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాలకు శుభాభినందనలు ప్రధానమంత్రి తెలియజేశారు.

శ్రీసత్యసాయి సంజీవని ఆసుపత్రి సందర్శన

నవ రాయ్‌పూర్‌లో శ్రీసత్యసాయి సంజీవని హాస్పిటల్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. సత్యసాయి బాబా విగ్రహానికి పూజలు చేశారు. 'గిఫ్ట్ ఆఫ్ లైఫ్' కార్యక్రమంలో భాగంగా ఈ ఆసుపత్రిలో గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేయించుకున్న చిన్నారులతో మాట్లాడారు. వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కూడా పాల్గొన్నారు.

అత్యంత పేదరికం మటుమాయం

మొత్తం దేశానికే కేరళ ఆదర్శం

- రూ.1,000 కోట్లకుపైగా ఖర్చు చేసి, అత్యంత పేదరికాన్ని అంతం చేశాం
- అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటన
- సీఎం ప్రకటనను ఖండించిన ప్రతిపక్షాలు... సభ నుంచి వాకౌట్

విజయన్

తిరువనంతపురం: అత్యంత పేదరికం (ఎక్స్‌ట్రీమ్ పావర్టీ) నుంచి కేరళ విముక్తి పొందినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ శనివారం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. కేరళ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా నిర్వహించిన అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అత్యంత పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించామని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాలకు కేరళ ఒక ప్రయోగశాలగా మారిందన్నారు. మొత్తం దేశానికి ఆదర్శంగా నిలిచామని తెలిపారు. పేదరికాన్ని జయించే విషయంలో ఇతర రాష్ట్రాలకు ఒక నూతన మోడల్‌ను చూపుతున్నామని వివరించారు. ప్రజల భాగస్వామ్యం, వివిధ ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థల సహకారం వల్లనే అత్యంత పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యమైందని ఉద్ఘాటించారు. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం వెనుక ఎంతోమంది కృషి ఉందని వెల్లడించారు. రాష్ట్రంలో 62 లక్షల కుటుంబాలకు సంక్షేమ పెన్షన్ అందజేస్తున్నామని, ఆవాసం లేని 6.47 లక్షల కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చామని, 6,000 ప్రజా ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పామని, 43 లక్షల కుటుంబాలకు ఉచితంగా వైద్య బీమా సదుపాయం కల్పిస్తున్నామని తెలియజేశారు. అలాగే నాలుగు లక్షల కుటుంబాలకు భూమి పంపిణీ చేశామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో అత్యంత పేదరికం క్రమంగా తగ్గిపోయిందని స్పష్టంచేశారు. కానీ, తమ లక్ష్య సాధన విషయంలో ఇది ముగింపు కాదని... నూతన ఆరంభమని తేల్చిచెప్పారు.

2021లోనే తొలి కేబినెట్ భేటీలోనే నిర్ణయం

నిజానికి రాష్ట్రంలో అత్యంత పేదరికాన్ని నిర్మూలించాలని 2021లో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక తొలి కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించామని విజయన్ వెల్లడించారు. విస్తృతమైన భాగస్వామ్య ప్రక్రియ ద్వారా అర్హులను గుర్తించామని చెప్పారు. పైలట్ ప్రాజెక్టుగా తొలుత వడక్కాంచెరీ మున్సిపాలిటీతోపాటు మరో రెండు గ్రామ పంచాయతీల్లో అత్యంత పేదరిక నిర్మూలనకు శ్రీకారం చుట్టామని గుర్తుచేశారు. అక్కడ సానుకూల ఫలితాలు రావడంతో రాష్ట్రమంతటా విస్తరింపజేశామని తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా 64,006 పేద కుటుంబాలకు ఒక్కో సూక్ష్మ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. వాటిని స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక కార్యక్రమాలుగా విభజించామన్నారు. 2023–24లో రూ.50 కోట్లు, 2024–25లో రూ.50 కోట్లు, 2025–26లో రూ.60 కోట్లు ప్రత్యేకంగా కేటాయించి, ఆరోగ్య సంరక్షణ, గృహవసతి, జీవన భద్రత కోసం ఖర్చు చేశామని ముఖ్యమంత్రి వివరించారు. అత్యంత పేదరిక నిర్మూలనకు రూ.1,000 కోట్లకుపైగా ఖర్చు చేశామన్నారు.

అదంతా మోసమే: విపక్షాలు

అత్యంత పేదరికం నుంచి కేరళ విముక్తి పొందినట్లు సీఎం విజయన్ చేసిన ప్రకటనను అసెంబ్లీలో ప్రతిపక్ష నేత వి.డి.సతీశన్ ఖండించారు. ముఖ్యమంత్రి చెప్పిందంతా మోసమేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. జరగనిది జరిగినట్లు చెప్పడం సభా నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందన్నారు. సీఎం తీరుని నిరసిస్తూ సభను బహిష్కరిస్తున్నట్లు చెప్పారు. సీఎం ప్రకటన సిగ్గుచేటు అని నినదిస్తూ విపక్ష సభ్యులు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. మరోవైపు విపక్షాల ప్రవర్తనను సీఎం విజయన్ తప్పుపట్టారు. తాము చెప్పిందే చేస్తామని, చేసిందే చెబుతామని అన్నారు.

అత్యంత పేదరికం అంటే?

ప్రపంచ బ్యాంకు నిర్వచనం ప్రకారం.. భారత్‌లో రోజుకు మూడు డాలర్ల కంటే తక్కువ ఖర్చుతో జీవిస్తే అత్యంత పేదరికం కేటగిరీలో ఉన్నట్లే. ఇది 2021 నాటి లెక్క. అప్పటి ధరలు, ప్రజల కొనుగోలు శక్తి ఆధారంగా రోజుకు మూడు డాలర్ల కంటే తక్కువ వ్యయంతో జీవిస్తే అత్యంత పేదవారిగా నిర్ధారించారు. అంతకంటే ముందు ఇది 2.15 డాలర్లుగా ఉండేది. దేశంలో అత్యంత పేదరికం క్రమంగా తగ్గుముఖం పడుతున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. 2011–12లో 16.2 శాతంగా ఉన్న అత్యంత పేదరికం 2022–23 నాటికి 2.3 శాతానికి పడిపోయింది. అంటే 17.1 కోట్ల మంది అత్యంత పేదరికం నుంచి బయటపడ్డారు. ఆహారం, శుభ్రమైన తాగునీరు, గృహ వసతి, విద్య వంటి కనీస అవసరాలు కూడా అందనివారిని అత్యంత పేదలుగా పరిగణిస్తారు.

షెన్‌జెన్ వేదికగా తదుపరి అపెక్ శిఖరాగ్రం: జిన్‌పింగ్

బీజింగ్: వచ్చే ఏడాది నవంబర్‌లో జరిగే ఆసియా పసిఫిక్ ఆర్థిక సమాఖ్య(అపెక్) దేశాల నేతల శిఖరాగ్రానికి షెన్‌జెన్ వేదిక కానుందని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ చెప్పారు. శనివారం ఆయన దక్షిణ కొరియాలోని గియాంగ్జులో జరుగుతున్న అపెక్ సమావేశంలో ఈ విషయం ప్రకటించారు. ఈ మేరకు అపెక్ దేశాలు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నాయి. పసిఫిక్ తీరంలో ఒకప్పుడు చేపల వేటకు మాత్రమే పరిమితమైన షెన్‌జెన్ కొన్ని దశాబ్దాల్లోనే అంతర్జాతీయ స్థాయి నగరంగా మారిందని జిన్‌పింగ్ అన్నారు. ఆసియా–పసిఫిక్ ప్రాంత దేశాల ఆర్థిక వ్యవస్థలు పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని బలోపేతం చేయాలి. కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలి. సవాళ్లను ఎదుర్కొంటూ సుస్థిరమైన, సంపద్వంతమైన భవిష్యత్తును సృష్టించాలి'అని జిన్‌పింగ్ పిలుపునిచ్చారని చైనా అధికార వార్తా సంస్థ జిన్హువా తెలిపింది.

వ్యామోహంతో చేసిన నేరం కాదది!

- బాధితురాలిని వివాహమాడిన వ్యక్తిపై 'పోక్సో' కేసు కొట్టివేత
- విశేషాధికారాన్ని ఉపయోగించిన సుప్రీం

న్యూఢిల్లీ: బాలికతో లైంగిక సంబంధం కొనసాగించి, ఆ తర్వాత ఆమెను పెళ్లి చేసుకున్న పోక్సో కేసు దోషిని సుప్రీంకోర్టు తన విశేషాధికారం ద్వారా వదిలేసింది. అతడు ప్రేమతోనే ఈ నేరానికి పాల్పడ్డాడే తప్ప, వ్యామోహంతో కాదని తాము భావిస్తున్నట్లు వ్యాఖ్యానించింది. 'బాధితురాలు దోషిని చట్టబద్ధంగా పెళ్లి చేసుకుంది. వీరికి ఏడాది వయస్సున్న బాబు కూడా ఉన్నాడు'అని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మసీహ్‌ల ధర్మాసనం తెలిపింది. వీరు సంతోషంగా జీవిస్తున్నారని, తన కుమార్తె భర్తపై ఉన్న కేసును కొట్టివేయాలని ఆమె తండ్రి కూడా కోరుకుంటున్నారంది. 'దోషిపై నేరస్తుడిగా ఉన్న ముద్రను చెరిపేయాలని బాధితురాలు స్వయంగా కోరింది. అతడితో కలిసి ప్రశాంతమైన, స్థిరమైన కుటుంబ జీవితాన్ని గడపాలనే కోరికను వ్యక్తం చేసింది'అని ధర్మాసనం పేర్కొంది. న్యాయస్థానంలో కేసు విచారణ కొనసాగడం, దోషికి జైలు శిక్ష, ఆ కుటుంబానికి ఆందోళన కలిగిస్తుంది. ఈ పర్యవసానాలు బాధితురాలితోపాటు చిన్నారికి, చివరికి సామాజిక వ్యవస్థకు కూడా చేటు కలిగించేవే'అని ధర్మాసనం తెలిపింది. 'ఇందుకు అనుగుణంగా అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని సంపూర్ణ న్యాయం అందించేందుకు నిందితుడిపై నేర విచారణలను, శిక్ష, తీర్పు సహా రద్దు చేయడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద మా అధికారాలను ఉపయోగించడం సముచితంగా భావిస్తున్నాం. తదనుగుణంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నాం'అని ధర్మాసనం ప్రకటించింది.

అవి బందీల అవశేషాలు కావు: ఇజ్రాయెల్

జెరూసలేం: హమాస్ ఈ వారంలో రెడ్ క్రాస్ ప్రతినిధులకు అందజేసిన అవశేషాలు బందీలవి కావని ఇజ్రాయెల్ పేర్కొంది. ఇజ్రాయెల్ తమ వద్ద ఉన్న 30 మంది పాలస్తీనియన్ల మృతదేహాలను గాజాలో అందజేసింది. ప్రతిగా శుక్రవారం హమాస్ శ్రేణులు ముగ్గురు బందీల అవశేషాలను రెడ్ క్రాస్ ప్రతినిధులకు అందజేశారు. ఇజ్రాయెల్ అధికారులు పరీక్షలు జరిపి అవి బందీలవి కావని తేల్చారు. ఇదే విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ శనివారం ప్రకటించారు. ఆ అవశేషాలు ఎవరివనే విషయం తేలాల్సి ఉంది. అక్టోబర్ 10న కాల్పుల విరమణ అమల్లోకి వచ్చాక, 17 మంది బందీలను హమాస్ విడుదల చేసింది. చిట్టచివరిగా 11 మంది మృతదేహాల అప్పగింత ప్రక్రియ చాలా నెమ్మదిగా సాగుతోంది. ఇజ్రాయెల్ అందజేసిన 225 మంది పాలస్తీనియన్ల మృతదేహాల్లో 75 మందిని మాత్రమే కుటుంబాలు గుర్తించాయని గాజా ఆరోగ్య విభాగం తెలిపింది.

నిర్బంధాన్ని ఒప్పుకోం

- ఆసియా పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛా నౌకాయానం ఉండాలి
- ప్రాంతీయ భద్రతకు ఈ ప్రాంత దేశాలన్నీ కలిసి పని చేయాలి
- ఏషియాన్ రక్షణ మంత్రుల సమావేశంలో రాజ్‌నాథ్‌సింగ్

న్యూఢిల్లీ: ఆసియా పసిఫిక్ సముద్ర ప్రాంతంలో స్వేచ్ఛాయుత, సమ్మిళిత నౌకాయానం ఉండాలని భారత్ కోరుకుంటోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఎలాంటి నిర్బంధ విధానాలు సహించేది లేదని స్పష్టంచేశారు. కౌలాలంపూర్‌లో శనివారం ఆయన ఏషియాన్ డిఫెన్స్ మినిస్టర్స్ మీటింగ్ ప్లస్ (ఏడీఎంఎం–ప్లస్) కాంక్లేవ్‌లో ఆయన ప్రసంగించారు. 'చట్టంపట్ల భారత్ తన విశ్వాసాన్ని, నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తోంది. ముఖ్యంగా యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ది లా ఆఫ్ సీస్ (యూఎన్‌సీఎల్‌ఓఎస్)పై భారత్‌కు పూర్తి నమ్మకం ఉంది. ఇండో పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుత నౌకాయానం ఉండాలన్న భారత ఆకాంక్ష ఏ దేశానికీ వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం కాదు. ఈ ప్రాంత దేశాల ఉమ్మడి భద్రత, ప్రయోజనాల కోసమే మేం ఈ విధానం అవలంబిస్తున్నాం. ఈ ప్రాంతం ఎలాంటి నిర్బంధాలు, బలప్రయోగాలు లేకుండా స్వేచ్ఛాయుతంగా ఉండాలి. భవిష్యత్తులో భద్రత అనేది కేవలం సైనిక సామర్థ్యంపై ఆధారపడి ఉండదు. వనరులు పంచుకోవటంపై, డిజిటల్, భౌతిక మౌలిక వసతులపై, మానవతా సంక్షోభాలను కలిసికట్టుగా ఎదుర్కోవటంపై ఆధారపడి ఉంటుంది'అని పేర్కొన్నారు. దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడుగా సైనిక బలప్రయోగానికి పాల్పడుతూ ఆ ప్రాంత దేశాలపై బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ఏషియాన్‌తో భారత్‌ది ఆర్థిక బంధం కాదు

ఏషియాన్ దేశాలతో భారత్‌కు ఉన్నది ఆర్థిక బంధం మాత్రమే కాదని, అంతకుమించి సైద్ధాంతిక అనుబంధమని రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. ఏషియాన్ నాయకత్వంలో ఈ ప్రాంత సమగ్ర భద్రత కోసం పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. పరస్పర ప్రయోజనాలు కాపాడేందుకు ఏషియాన్‌తో భారత్ మరింత సన్నిహితంగా కలిసి పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఏషియాన్ ప్లస్ దేశాలతో రక్షణ సహకారాన్ని భారత్ ఈ ప్రాంతంలో శాంతి, సుస్థిరత, సామర్థ్య పెంపు కోసమేనని భావిస్తోందని పేర్కొన్నారు. ఈ రక్షణ సహకారాన్ని మరో మెట్టు పైకి తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. 'భద్రత, వృద్ధి, స్వయం సమృద్ధిలో ఈ బలమైన అంతర్గత సంబంధం ఇండియా, ఏషియాన్ మధ్య నిజమైన భాగస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది'అని తెలిపారు.

నెహ్రూ-పటేల్ సంభాషణ చదువుకో

ప్రధాని మోదీకి మల్లికార్జున ఖర్గే హితవు

న్యూఢిల్లీ: మొత్తం జమ్మూకశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసేందుకు సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ ప్రయత్నించగా, అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందుకు అనుమతించలేదంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఖండించారు. అప్పట్లో జమ్మూకశ్మీర్ అంశంపై నెహ్రూ–పటేల్ మధ్య జరిగిన సంభాషణలు, ఉత్తర ప్రత్యుత్తరాలను చదువుకోవాలని, వాస్తవం ఏమిటో తెలుస్తుందని మోదీకి హితవు పలికారు. ఈ మేరకు ఖర్గే శనివారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. రాజ్యాంగ సభలో జరిగిన చర్చను కూడా తెలుసుకోవాలని సూచించారు. హిందూ మహాసభ, ఆర్‌ఎస్‌ఎస్, జనసంఘ్ నేతలు జమ్మూకశ్మీర్‌ను ప్రత్యేక స్వతంత్ర దేశంగా మార్చాలని డిమాండ్ చేశారని చెప్పారు. ఈ విషయం కూడా మోదీ తెలుసుకోవాలని అన్నారు. భారత్‌లో జమ్మూకశ్మీర్‌లో విలీనానికి నెహ్రూ అంగీకరించలేదంటూ మోదీ చేసిన విమర్శల్లో ఎంతమాత్రం వాస్తవం లేదని ఖర్గే తేల్చిచెప్పారు. నిజానికి జమ్మూకశ్మీర్ విలీనానికి నెహ్రూ, పటేల్ ఎంతగానో కృషి చేశారని వివరించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో జమ్మూకశ్మీర్‌లో హిందూ మహాసభ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు త్రివర్ణ పతాకానికి బదులు మహారాజా హరిసింగ్‌కు సంబంధించిన జెండాను ఎగురవేశారని ఆక్షేపించారు.

లక్నోకు విశిష్ట గుర్తింపు

గ్యాస్ట్రోనమీ కేటగిరీలో చేర్చిన యునెస్కో

లక్నో: నవాబ్‌ల నగరం లక్నో కీర్తికిరీటంలోకి మరో కలికితురాయి వచ్చి చేరింది. దూది పింజంలాంటి సుత్తి మెత్తని గలౌటీ కబాబ్‌లు, ఘుమఘుమల అవధ్ బిర్యానీ, మఖన్ మలాయ్ దాకా ఎన్నెన్నో నోరూరించే వంటకాలకు పేరెన్నికగన్న లక్నోకు యునెస్కో తన 'పాకశాస్త్ర ప్రవీణ' కంకణాన్ని కట్టబెట్టింది. ప్రాచీన సంప్రదాయ వంటకాలకు వారసత్వంగా కాపాడుకుంటూ భావి తరాలకు వాటిలోని కమ్మదనం, రుచి, ఘుమఘుమలను అందిస్తూ లక్నో తన ఆహార, ఆతిథ్య ప్రతిభను చాటిందని యునెస్కో శ్లాఘించింది. ఈ మేరకు 'క్రియేటివ్ సిటీ ఆఫ్ గ్యాస్ట్రోనమీ' హోదాతో గౌరవించింది. ఆహార సంస్కృతి సంప్రదాయాలకు తోడు మేలైన దినుసుల మేళవింపుగా అద్భుతమైన రుచితో పలు రకాల వంటకాలకు లక్నో కేంద్రస్థానంగా మారిందని యునెస్కో పొగిడింది. ఐక్యరాజ్యసమితి విద్య, శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ(యునెస్కో) తాజాగా 58 నగరాలను తమ క్రియేటివ్ సిటీస్ నెట్‌వర్క్(సీసీఎన్)లో చేర్చగా అందులో లక్నో స్థానం సంపాదించుకుంది. దీంతో మొత్తం 100 దేశాల్లో ఇప్పటిదాకా ఈ జాబితాలో చేరిన నగరాల సంఖ్య 408కి పెరిగింది.

వంటల రాజధాని

లక్నోకు విచ్చేసే స్వదేశీ, విదేశీ పర్యాటకులకు ఏ మూలన చూసిన విశిష్టమైన ఆహారపదార్థాలు ఆహ్వానం పలుకుతాయి. చూడగానే నోట్లో లాలాజలం ఊరేలా చేస్తాయి. గలౌటీ కబాబ్, అవధ్ బిర్యానీ, ఎన్నో దినుసుల ఛాట్, గోల్‌గప్పాతోపాటు మఖన్ మలాయ్ వంటి తీపి పదార్థాలను రుచి చూసిన వాళ్లకే తెలుస్తుంది ఆ వంటకాల్లోని గొప్పదనం. భోజనప్రియులకు లక్నో ఒక స్వర్గం. అక్కడ స్థానిక వంటకాలకు కొదువే లేదు. శతాబ్దాల నాటి సంప్రదాయక వంటకాలకు ఎప్పట్నుంచో అంతర్జాతీయ పేరున్నా యునెస్కో వంటి ఐరాస అనుబంధ సంస్థ జాబితాలో స్థానం దక్కించుకోవడం ఇదే తొలిసారి. ''భారత ఘన వారసత్వాల్లో ఆహార పదార్థాలూ ప్రధానమే. పాక నైపుణ్యంలో విలక్షణ భారతీయ శైలిని లక్నో శతాబ్దాలుగా అలాగే కొనసాగిస్తోంది'' అని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఆనందం వ్యక్తంచేశారు. తిండిప్రియులకు లక్నో స్వర్గధామం. '' మెత్తని చికెన్, మటన్‌తో చేసే గలౌటీ(గలావతి) కబాబ్ నోట్లో వేయగానే కరిగిపోతుంది. సాధారణ స్థాయి మసాలా దట్టించిన ఈ కబాబ్ రుచి అసాధారణం. నగర చిరునామాగా ఎన్నో వంటకాలున్నాయి'' అని లక్నోలోని అమీనాబాద్‌లోని ప్రఖ్యాత తండే కబాబ్ దుకాణం యజమాని మొహమ్మద్ ఉస్మాన్ చెప్పారు. ''మలాయ్ గిలౌరీ లక్నోలో ఎంతో ఫేమస్. బంగాళాదుంపకు బదులు ఉడికించిన తెల్ల బఠానీల మసాలాతో పానీ కీ బతాషే రుచి చూస్తే అంతే ఇక. షీర్మల్, దవళవర్ణ బటర్ కుల్చా, నిహారీ, దాల్–గోష్త్, పత్థర్ కీ కబాబ్‌ల దాకా ఎన్నో వెరైటీ వంటకాలను ఇక్కడ రుచి చూడొచ్చు.

టాంజానియా అధ్యక్షురాలిగా సమియా హసన్ ఎన్నిక

కంపాలా(ఉగాండా): టాంజానియా అధ్యక్షురాలు సమియా సులుహు హస్సన్ అపూర్వ విజయం సాధించారు. పోలైన ఓట్లలో ఆమెకు 97 శాతానికి పైగా ఓట్లు పడ్డాయని శనివారం అధికారులు ప్రకటించారు. ఎన్నికలు వివాదాస్పదంగా మారిన వేళ అధికారులు ఈ ప్రకటన చేయడం గమనార్హం. దేశ పరిపాలనా రాజధాని డొడోమాలో జరిగిన కార్యక్రమంలో అధికారులు ఆమెను ఎన్నికల్లో విజేతగా ధ్రువీకరిస్తూ సర్టిఫికెట్ అందజేశారు. ఇటీవల జరిగిన ఎన్నికలకు ముందు రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలను పోటీలో లేకుండా చేయడం, చిన్న పార్టీలకు చెందిన 16 మంది అభ్యర్థులను హస్సన్ ఎదుర్కోవడం తదితర అంశాల్లో ఈ ఎన్నికలపై దేశీయంగా, అంతర్జాతీయంగా విమర్శలు వెల్లువెత్తాయి. అక్టోబర్ 29వ తేదీన ఎన్నికల సమయంలో పెద్ద సంఖ్యలో జనం వీధుల్లోకి రావడంతోపాటు పోలింగ్ ప్రక్రియను అడ్డుకునేందుకు యత్నించారు. అడ్డుకోబోయిన పోలీసులు, మిలటరీతో తలపడ్డారు. ఈ ఘర్షణల్లో కనీసం 10 మంది చనిపోయినట్లు ఐరాస మానవ హక్కుల విభాగం ప్రకటించింది. అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన జాన్ పొంబె ముగుపులి కొద్దిరోజులకే అనారోగ్యంతో చనిపోవడంతో, ఉపాధ్యక్షురాలిగా ఉన్న హస్సన్ 2021లో అధ్యక్షురాలయిన సంగతి తెలిసిందే.

'చతుర్ముఖ' వ్యూహాన్ని ఛేదిస్తేనే పీఠమెక్కేది..!

4 ప్రధాన రీజియన్‌లలో పట్టుపైనే బిహార్ రాజకీయ భవిత

సోమన్నగారి రాజశేఖర్‌రెడ్డి
(బిహార్ నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి)

బిహార్ రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర ఎన్నికలు సర్వత్రా ఉత్కంఠను రేపుతున్నాయి. మరోమారు పట్నా గద్దెనెక్కేందుకు నితీశ్ ఉవ్విళ్లూరుతుంటే ప్రస్తుత ఎన్నికల సంగ్రామంలో ఆయనను పడగొట్టేందుకు ఆర్జేడీ యువనేత తేజస్వీ యాదవ్ వ్యూహాలు రచిస్తున్నారు. సమరంలో ఎవరు గట్టెక్కుతారో నిర్ణయించే గెలుపు వ్యూహాలు మాత్రం రాజధాని పాటలీపుత్రలో కాకుండా రాష్ట్రంలోని నాలుగు విభిన్న ప్రాంతాల్లోని క్షేత్రస్థాయి సమీకరణాల్లో దాగి ఉన్నాయి. సీమాంచల్‌లోని మతపరమైన ఓటు బ్యాంకు, మిథిలాంచల్‌లోని ఈబీసీల మద్దతు, మగధ్‌లోని దళిత ఓటర్లు, భోజ్‌పూర్‌లోని గ్రామీణ–పట్టణ వ్యత్యాసాలు అనే ఈ 4 అంశాలపైనే అధికార, విపక్ష కూటముల భవిష్యత్ ఆధారపడి ఉంది. నితీశ్ పాలనపై తీర్పుతో పాటు కుల, ప్రాంతీయ అస్తిత్వాల మధ్య జరుగుతున్న ఈ పోరు అటు ఎన్‌డీఏ, ఇటు ఇండియా కూటములకు అసలుసిసలు పరీక్ష పెడుతోంది. కుల సమీకరణాల పునాదులపై జరుగుతున్న ఈ ఎన్నికల సమరంలో, ఎన్డీఏ 'డబుల్ ఇంజిన్'నినాదం, మహాగఠ్‌బంధన్ 'సామాజిక న్యాయం' హామీ రెండూ పదునైన అస్త్రాలే.



సీమాంచల్: మహాగఠ్‌బంధన్ కోటలో 'చీలిక'గండం

సీమాంచల్‌లో కిషన్‌గంజ్, అరేరియా, పూర్నియా, కతిహార్ అనే నాలుగు ఉపప్రాంతాలున్నాయి. మొత్తంగా ఇక్కడ దాదాపు 28 స్థానాలున్నాయి సీమాంచల్ అనేది బిహార్‌లోని ముస్లిం ప్రాబల్య ప్రాంతం. కిషన్‌గంజ్‌లో దాదాపు 70 శాతం జనాభా ముస్లింలు కాగా, ఇతర జిల్లాల్లో 35–45 శాతం వరకు ఉంటారు. ఇది సహజంగానే ఆర్జేడీ–కాంగ్రెస్ కూటమికి కంచుకోట. 'ముస్లిం –యాదవ్'సమీకరణంలో 'ముస్లిం'ఓటు బ్యాంకు ఇక్కడ అత్యంత బలంగా ఉంది. అయితే గత ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం ఇక్కడ 5 స్థానాలను గెలుచుకుని, మహాగఠ్‌బంధన్ అవకాశాలను దారుణంగా దెబ్బతీసింది. ఈసారి 8 స్థానాల్లో పోటీ చేస్తోంది. మహాగఠ్‌బంధన్ ఓట్ల ఏకీకరణే లక్ష్యంగా పెట్టుకుంది. బీజేపీని ఓడించాలంటే తమ కూటమికి పడే ఓట్లు చీలకుండా కాపాడుకోవాలని మహాగఠ్‌బంధన్ చూస్తోంది. ఎంఐఎం అనేది బీజేపీ 'బీ–టీమ్' అని, ఓట్లు చీల్చడానికే వచ్చిందని ప్రచారం చేస్తూ, తమ సంప్రదాయ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి మహాగఠ్‌బంధన్ కూటమి సర్వశక్తులూ ఒడ్డుతోంది. ఎన్డీఏ పూర్తిగా మహాగఠ్‌బంధన్ ఓట్లు ఎంత ఎక్కువగా చీలితే తమకు అంత లాభం చేకూరుతుందని ఎన్‌డీఏ కూటమి భావిస్తోంది. ఈ వ్యూహంలో భాగంగా ముస్లింలలో వెనుకబడిన వర్గాలకు గాలమేస్తోంది.

మిథిలాంచల్: నితీశ్‌కు అసలు సిసలు అగ్నిపరీక్ష

మిథిలాంచల్‌లో ప్రధానంగా దర్భంగా, మధుబని, సమస్తిపూర్, సహర్సా, సుపాల్, మధేపుర ప్రాంతాలున్నాయి. మొత్తంగా ఇక్కడ దాదాపు 50–60 స్థానాలున్నాయి. ఇది అత్యంత సంక్లిష్టమైన సామాజిక సమీకరణాలున్న ప్రాంతం. బ్రాహ్మణులు, రాజ్‌పుత్‌లు (బీజేపీ ఓటు బ్యాంకు), యాదవులు (ఆర్జేడీ బలం) ఇక్కడ బలంగా ఉన్నారు. అయితే, ఫలితాలను శాసించేది మాత్రం ఈబీసీ (అత్యంత వెనుకబడిన వర్గాలు). మల్లా, టెలీ, ధానుక్ వంటి అనేక చిన్న కులాలు సీఎం నితీశ్ కుమార్‌కు అండగా నిలుస్తున్నాయి. అయితే 'సన్ ఆఫ్ మల్లా'గా పిలుచుకునే ముఖేశ్ సహానీకి నిషాద్ కమ్యూనిటీపై గట్టి పట్టుంది. ఈయన ప్రస్తుతం మహాగఠ్‌బంధన్ కూటమిలో ఉండటం వారికి కలిసిరానుంది. ఈ ప్రాంతంలో ఎన్డీఏ తన సంప్రదాయ ఓటు బ్యాంకుకు తోడుగా ఈబీసీలను కలుపుతోంది. నితీశ్‌ను ముందు నిలిపి ఈబీసీ ఓట్లను, అగ్రవర్ణాల ఓట్లను కొల్లగొట్టాలని ఎన్డీఏ ఆశపడుతోంది. ఈ కూటమి 2020లో మెరుగైన ప్రదర్శన చేసి 34 సీట్లు గెలుచుకుంది. మహాగఠ్‌బంధన్ మాత్రం 'సహానీ'తో ఎన్డీఏ ఓట్లకు గండి కొట్టే ప్లాన్ చేస్తోంది. ముస్లిం, యాదవ్‌లతోపాటు ఈసారి మల్లాలను, వామపక్ష పార్టీలకు దగ్గరగా ఉన్న శ్రామిక వర్గాలను ఏకం చేయాలని విపక్షపార్టీలు ఆశిస్తున్నాయి. నితీశ్‌పై ఇప్పటికే ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత ఈబీసీ ఓట్లను తమ వైపు తిప్పుతుందని మహాగఠ్‌బంధన్ గట్టిగా నమ్ముతోంది. ఇది నితీశ్ విశ్వసనీయతకు అసలైన పరీక్ష.

మగధ్: 'లెఫ్ట్'జోరుకు కళ్లెం!

మగధ్ ప్రాంతంలో గయా, జెహానాబాద్, ఔరంగాబాద్, నవాడా, అర్వాల్ అనేవి ముఖ్యమైనవి. ఇక్కడ సుమారు 28 స్థానాలున్నాయి. మగధ్ ప్రాంతం ఆర్జేడీ, వామపక్షాలకు కంచుకోట. ఇక్కడ యాదవులు, దళితులు/మహాదళితులు (ముసహర్, పాశ్వాన్), భూమిహార్ల జనాభా ఎక్కువ. ఈ ప్రాంతంలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీకి బలమైన కేడర్ ఉంది. 2020లో ఎన్డీఏ ఇక్కడ ఘోర పరాజయం చవిచూసింది. ఈ ప్రాంతంలోని 26 స్థానాల్లో మహాగఠ్‌బంధన్(ముఖ్యంగా ఆర్జేడీ, సీపీఐ –ఎంఎల్) ఏకంగా 20 స్థానాలను కైవసం చేసుకుంది. అయితే ఈ ప్రాంతాల్లో ఎన్‌డీఏలోని జితన్ రాం మాంఝీ (హెచ్ఏఎం పార్టీ), చిరాగ్ పాశ్వాన్ (లోక్‌జనశక్తి- పాశ్వాన్) గత కొంతకాలంగా బలాన్ని పుంజుకుంటున్నారు. ఈ దళిత మిత్రుల సాయంతో 2020 నాటి ఓటమికి బదులు తీర్చుకోవాలని ఎన్‌డీఏ కూటమి కంకణం కట్టుకుంది. గయా ప్రాంతానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి మాంఝీ (ముసహర్ నేత), చిరాగ్ పాశ్వాన్ (పాశ్వాన్ నేత) ద్వారా విపక్షాల దళిత ఓటు బ్యాంకును చీల్చాలని ఎన్డీఏ లక్ష్యంగా పెట్టుకుంది. మహాగఠ్‌బంధన్ మాత్రం 'ఆర్జేడీ (యాదవ్), సీపీఐ–ఎంఎల్ (అణగారిన వర్గాలు/దళితులు) అనే విజయవంతమైన ఫార్ములాను నమ్ముకుంది. ఈసారి కూడా తమను అదే ఫార్ములా విజయతీరాలకు చేర్చనుందని బలంగా నమ్ముతోంది. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే మగధ్ ప్రాంతంలో తప్పనిసరిగా మోదీ మ్యాజిక్ పనిచేయాల్సిందే. 2020లో గెలిచిన ఆరు సీట్లను పెంచుకుని ఈసారి కనీసం 15 సీట్లలో విజయపతాక ఎగరేస్తేనే అధికారంపై ఆశలు బలపడతాయి.

భోజ్‌పూర్: నగరాలపై 'కమలం'ఆశ

భోజ్‌పూర్ పరిధిలో పట్నా, భోజ్‌పూర్(ఆరా), రోహ్‌తాస్, బక్సర్, కైమూర్ ప్రాంతాలున్నాయి. ఇక్కడ మొత్తంగా దాదాపు 46 స్థానాలు ఉన్నాయి. ఈ ప్రాంతాన్ని రాజ్‌పుత్‌ల గడ్డగా పిలుస్తారు. అగ్రవర్ణాలలో రాజ్‌పుత్‌ల ఆధిపత్యం ఎక్కువ. ఆర్‌జేడీకి మద్దతుగా నిలబడే యాదవ్, జేడీయూకు మద్దతుగా నిలిచే కుర్మీ–కోయిరీల సంఖ్య కూడా ఈ ప్రాంతంలో అధికంగా ఉంటుంది. పట్నాలోని పట్టణ ఓటర్లు (కాయస్థులు, బనియాలు) బీజేపీకి మద్దతునిస్తున్నారు. 2020లో మగధ్ లాగే భోజ్‌పూర్ గ్రామీణ ప్రాంతాల్లో మహాగఠ్‌బంధన్ అద్భుతమైన ప్రదర్శన చేసి 43 స్థానాలకు గాను ఏకంగా 30 చోట్ల విజయం సాధించడం విశేషం. ఇక్కడ పట్టు సాధించేందుకు ఎన్డీఏ పట్టణ ఓటును, అగ్రవర్ణాలను ఏకీకరణ చేస్తూనే ఈబీసీ, ఓబీసీలను కలుపుకుపోయే ఫార్ములాతో బరిలోకి దిగుతోంది. మహాగఠ్‌బంధన్ మాత్రం గ్రామీణ పట్టు నిలుపుకునే యత్నం చేస్తోంది. ఈ చతుర్ముఖ పోరులో విజయం సాధించేది ఎవరో తెలియాలంటే ఫలితాల వెల్లడిదాకా ఆగక తప్పదు.

సామూహిక వ్రతం

దుగ్గిరాల: దుగ్గిరాలలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం సామూహిక రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు.

గ్యార్మీ జెండా మహోత్సవం

తెనాలి అర్బన్: 30వ మహబూబ్ సుభానీ గ్యార్మీ జెండా మహోత్సవాన్ని తెనాలి సాలిపేటలో శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. జెండాను పట్టణంలో ఊరేగించారు.

5న లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం



దాచేపల్లి: భట్రుపాలెంలోని లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం, తిరునాళ్ల మహోత్సవం ఈ నెల 5వ తేదీన జరుగుతుందని దేవదాయశాఖ అధికారులు, కమిటీ సభ్యులు శనివారం తెలిపారు.

న్యూస్‌రీల్

కోదండరామునికి లక్ష తులసి దళార్చన



అమరావతి: అమరావతిలో వేంచేసియున్న శ్రీ సీత సమేత కోదండరామస్వామి వారికి కార్తిక శుద్ధ ఏకాదశి సందర్భంగా లక్ష తులసి పూజను శనివారం వైభవంగా నిర్వహించారు. వేదపండితుడు జాగర్లపూడి సుబ్బారామశాస్త్రి వారసులు ఆధ్వర్యంలో తులసి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత విఘ్నేశ్వరపూజ, నవగ్రహారాధన అనంతరం స్వామి వారికి వేదపండితులచే లక్షనామాలతో తులసి దళార్చన నిర్వహించారు. ఆలయ అర్చకుడు పరాశరం రామకృష్ణమాచార్యులు కార్తిక శుద్ధ ఏకాదశి రోజున శివున్ని మారేడు దళాలతోను, విష్ణువుని తులసి దళంతోను శివకేశవారాధన చేయటం శ్రేష్టమని, అందులో భాగంగానే కోదం డరామునికి లక్ష తులసి పూజ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఐఎంఏ నూతన కార్యవర్గ ఎన్నిక

తెనాలిరూరల్: ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) తెనాలి శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం రాత్రి ఇక్కడి బోస్‌రోడ్డులోని అసోసియేషన్ హాలులో నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులు డాక్టర్ జి.నరసింహారావు, డాక్టర్ ఎంవీ సత్యనారాయణ, డాక్టర్ జె.శివప్రసాద్ బాబు సమక్షంలో ఎన్నికలు నిర్వహించగా, 2025–26 కాలానికి అధ్యక్షుడిగా డాక్టర్ కొత్తమాసు శ్యాంప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ టి.రాకేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా డాక్టర్ జి.రవిశంకరరావు, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ జి.కోటేశ్వరప్రసాద్, కోశాధికారిగా డాక్టర్ టి.అఖిలేష్ గెలుపొందారు.

ఎట్టకేలకు బీఈడీ ఫలితాలకు మోక్షం

సాక్షి ఎఫెక్ట్

పెదకాకాని: ఎట్టకేలకు మూడున్నర నెలల తర్వాత బీఈడీ ఫలితాలను వర్సిటీ అధికారులు వెల్లడించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మూడో సెమిస్టర్ ఫలితాలను, రెండో సెమిస్టర్ రెగ్యులర్ ఫలితాలను అధికారులు శనివారం విడుదల చేశారు. శనివారం సాక్షి దినపత్రికలో విడుదలకు నోచుకోని బీఈడీ ఫలితాలు అనే కథనానికి స్పందన లభించింది. మూడు నెలల తర్వాత బీఈడీ ఫలితాలు విడుదలయ్యాయి. జూలై నెలలో దరఖాస్తు చేసుకున్న మూడో సెమిస్టర్ పునఃమూల్యాంకన ఫలితాలను విడుదల చేశారు. సెకండ్ సెమిస్టర్ ఫలితాలను కూడా శనివారం ప్రకటించారు. అక్టోబరు 30న బీఈడీ మూడో సెమిస్టర్ పరీక్ష ఫీజు గడువు ముగిసింది. దీంతో విద్యార్థులు అధికంగా ఫీజులు చెల్లించారు. అధికంగా ఫీజులు చెల్లించడంపై యూనివర్సిటీ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. తేదీని పొడిగిస్తూ నిర్ణయం కూడా జరగలేదు. ఈ ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు అధిక ఫీజులు చెల్లించి ఆర్థికంగా నష్టపోయారు.

ఏఎన్‌యూ విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు

ఏఎన్‌యూ(పెదకాకాని): వర్సిటీలోని వివిధ జీవశాస్త్ర విభాగాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు హైదరాబాద్‌లోని ప్రముఖ ఔషధ సంస్థ డాక్టర్ రెడ్డి లాబొరేటరీస్‌లో ఆరు నెలల ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌కి ఎంపికయ్యారని వీసీ ఆచార్య కె. గంగాధరరావు అన్నారు. ఈ సందర్భంగా శనివారం వారిని అభినందించారు. వీసీ మాట్లాడుతూ ఈ కాలంలో ప్రతి విద్యార్థికి నెలకు రూ. 25 వేలు స్టైఫండ్ అందజేయబడుతుందన్నారు. ఇంటర్న్‌షిప్ విజయవంతంగా పూర్తి చేసిన తరువాత, విద్యార్థులకు సంవత్సరానికి 5 లక్షల రూపాయల వేతనంతో శాశ్వత నియామకం కల్పించబడుతుందన్నారు.

పంటలు నీట మునిగి బురద మిగిలి..!

ప్రత్తిపాడు మండలం పాతమల్లాయపాలెంలో ఉరకెత్తి నల్లగా మాడిపోయిన పత్తి పంట

రైతన్న ఏటా వ్యవసాయ క్షేత్రంలో కుదేలవుతూనే ఉన్నాడు. అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు కర్షకుడి నడ్డి విరుస్తూనే ఉన్నాయి. ఈ ఏడాది కూడా తుపాను కర్షకుడిని కన్నీటి వరదలో ముంచేసింది. చేతికొచ్చిన పంటలు వర్షార్పణం అయ్యాయి. చివరికి బురద మిగిలింది. దీంతో రైతు నష్టాల చట్రంలో ఇరుక్కోక తప్పని దుస్థితి 'సాక్షి' క్షేత్రస్థాయి పరిశీలనలో కనిపించింది.

- అన్నదాతను కన్నీళ్లు పెట్టించిన మోంథా తుపాను
- ఇంకా లోతట్టు ప్రాంతాల్లో నీట నానుతున్న పంటలు
- పంటలకు తిరిగి ప్రాణం పోసేందుకు రైతుల పాట్లు
- అప్పులు చేసి రూ.లక్షల్లో పెట్టిన పెట్టుబడులు వరదపాలు
- పీకల్లోతు నష్టాల్లో రైతులు

ఈ రైతు పేరు ఆలపాటి ఫణీంద్ర. పెదనందిపాడు మండలం రావిపాడు గ్రామం. ఈ ఏడాది మూడు ఎకరాల్లో పత్తి సాగు చేశాడు. ఎకరాకు ఏడు నుంచి పది క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అనుకున్నాడు. తుపాను విరుచుకుపడటంతో పత్తి మొక్కలన్నీ నేల వాలిపోయాయి. శుక్రవారం ఇదిగో ఇలా కుటుంబమంతా కలిసి పడిపోయిన మొక్కలను పైకి లేపుతూ కష్టాల సేద్యం చేస్తున్నారు. తీరా ఇప్పుడు ఎకరాకు మూడు నాలుగు క్వింటాళ్లు కూడా దిగుబడి వస్తుందో రాదో తెలియని స్థితి. ఎకరాకు కౌలు రూ. 22 వేలు. పెట్టుబడులు మరో పాతిక ముప్పై వేలు అయ్యాయి. మొత్తమ్మీద ఎకరాకు సుమారు యాభై వేలకు పైగానే పెట్టుబడి పెట్టాడు. కానీ పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి కనిపించడంలేదు.

ఈ రైతు పేరు గుంజా కోటేశ్వరరావు. ప్రత్తిపాడుకు చెందిన ఈ రైతు ఈ ఏడాది 9.5 ఎకరాల్లో మిరప సాగు చేశాడు. ఎకరాకు ఇప్పటి వరకు కౌలుతో కలిపి సుమారు రూ. 60 నుంచి 70 వేలు పెట్టుబడి పెట్టి సాగు చేశాడు. తుపాను ప్రభావంతో మొక్కలు అన్నీ నేలకొరిగిపోయాయి. అప్పులు తెచ్చి పెట్టిన పెట్టుబడులు అయినా వస్తాయో రావోనన్న ఆందోళన ఈ రైతును వెంటాడుతుంది. దేవుడిపై భారం వేసి పడిపోయిన మొక్కలను నిలబెట్టుకుంటూ పైరును కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు.

పొలంలో నిలిచిన నీటిని కాలువలు చేసి మోటార్ల ద్వారా బయటకు పంపుతున్న దృశ్యం

వంగిపురంలో ఇంకా నీట నానుతున్న పంట పొలాలు

సాక్షి గ్రాండ్ రిపోర్ట్

సాక్షి ప్రతినిధి గుంటూరు/ప్రత్తిపాడు: మోంథా తుపాను ప్రభావంతో రైతు పడ్డ కష్టమంతా వరదపాలయ్యింది. ఏ ఏరు చూసినా ఉప్పొంగి జల తాండవం చేయడంతో పొలాల్లో కన్నీటి వరద పారింది. రైతుకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. వ్యవసాయ అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం గుంటూరు జిల్లాలో మొత్తం 1,07,512 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. నష్టం విలువ సుమారుగా రూ. 354.04 కోట్లు ఉంటుంది.

జిల్లాలో దెబ్బతిన్న పంట విస్తీర్ణం (ఎకరాలలో) వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనా ప్రకారం

వరి	56,537
పత్తి	43,370
బ్లాక్ గ్రామ్	3,770
మిరప	1117.5
అరటి	842
పసుపు	900
కూరగాయలు	810
ఇతర పంటలు	165



నీట నానుతూ.. బురదమయమై..

తిమ్మాపురం సమీపంలో మిర్చి చేనులో వరద వెళ్లాక దుస్థితి

బురదమయమైన పొలాలు, ఇంకా నీట నానుతున్న పంటలు, పంటను కాపాడుకునేందుకు రైతులు పడుతున్న పాట్లు, ఇప్పటికే తెచ్చిన అప్పులకు తోడు పంటను కాపాడుకునేందుకు కొత్త అప్పుల కోసం పడే తిప్పలు, ఎరువుల కోసం అరువు కోసం దీనంగా వెతికే చూపులు.. ఇలా రైతులు పడుతున్న అవస్థలు శుక్రవారం 'సాక్షి' క్షేత్రస్థాయి పరిశీలనలో ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రత్తిపాడు, అబ్బినేనిగుంటపాలెం, రావిపాడు, వంగిపురం, తిమ్మాపురం, పాతమల్లాయపాలెం గ్రామాల్లో ప్రస్ఫుటంగా కనిపించాయి.

- మిర్చి రైతు పరిస్థితి అగమ్యగోచరంగా కనిపిస్తుంది. మొక్కలు నేలవాలడంతో పాటు అసలు బతుకుతుందో లేదో కూడా తెలియని దుస్థితిలో పొలంలో నిలిచిన నీటిని కాలువలు చేసి బయటకు పంపుతూ ఎరువులు చిమ్ముకునే పనిలో ఉన్నాడు.
- వరిని సాగు చేసిన అన్నదాతలు కంకి బయటకు వచ్చి పాలుపోసుకునే సమయంలో పంటను తుపాను ఊచకోత కోయడంతో నేల వైపు దీనంగా దిక్కులు చూస్తున్నారు.

పంటకు ప్రాణం పోసే పనిలో..

రావిపాడులో నేలవాలిన మిరప మొక్కలను నిలబెడుతున్న కూలీలు

చేతికొస్తుందనుకున్న పంట వరదలో మునిగిపోవడంతో అన్నదాత నోట మాట రాని పరిస్థితి కనిపించింది. పత్తి పంట మొదటి తీతకు సిద్ధమవుతున్న వేళ ఈదురుగాలులకు నేల వాలిన మొక్కలు పత్తి రైతు వెన్నువిరిచేశాయి. రంగుమారి నలుపెక్కిన కాయ రైతు గుండెను మరింత బరువెక్కిస్తుంది. పడిపోయిన మొక్కలను పైకి లేపుకుంటూ వాటికి జీవం పోసే పనిలో రైతు తలమునకలవుతున్నాడు.

వైభవంగా నృసింహుని గ్రామోత్సవం

బంగారు గరుడ వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారు

మంగళగిరి టౌన్: మంగళగిరి నగర పరిధిలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో కార్తిక చిలుక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం బంగారు గరుడ వాహనంపై శ్రీ స్వామి వారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేతుడైన నృసింహుడిని బంగారు గరుడ వాహనంపై అధిష్టింపజేసి రంగురంగుల పూలమాలలతో శోభాయమానంగా అలంకరించారు. స్వామివారి గ్రామోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ గ్రామోత్సవం దేవస్థానం నుంచి ప్రారంభమై మెయిన్ బజారు మీదుగా మిద్దె సెంటర్ వరకు చేరుకుని తిరిగి పెదకోనేరు మీదుగా దేవస్థానం వరకు కొనసాగింది. పురవీధుల్లో శ్రీవారిని భక్తులు దర్శించుకుని టెంకాయలు కొట్టి కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఆలయ ఈవో కె. సునీల్‌కుమార్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

బిల్లులు చెల్లించాలని కమిషనర్‌ను నిలదీసిన కాంట్రాక్టర్లు

నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్టర్లు

- వాటి సంగతి తేల్చాకే కొత్త అభివృద్ధి పనుల గురించి మాట్లాడాలని హితవు
- సమావేశాన్ని బాయ్‌కాట్ చేసిన కాంట్రాక్టర్లు

నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్): నగరంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు శనివారం కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సదరు సమావేశంలో ముందుగా ఎన్ని వర్కులు పెండింగ్‌లో ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాటిని ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పాలని కాంట్రాక్టర్లను అడిగారు. ముందుగా తమకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లిస్తేనే వర్కులు చేస్తామని వారు పట్టుబట్టారు. కమిషనర్ ఎంతకీ బిల్లులు గురించి, వర్కుల గురించే మాట్లాడతుండటంతో చేసేదేమి కాంట్రాక్టర్లు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. ఇద్దరు, ముగ్గురు కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులతోనే సమావేశం నిర్వహించుకున్నారు. జనవరి నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉంటే ఇప్పుడు సమీక్షలు అంటే ఎలా అని వాకౌట్ చేసిన కాంట్రాక్టర్లు మండిపడ్డారు. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట వారు నిరసన వ్యక్తం చేశారు. బిల్లులు చేయకుండా రివ్యూ సమావేశం పెడితే ఎలాగని అసహనం వ్యక్తం చేశారు.

కోలుకున్నాకైనా... మేలుకుంటారా?

- భారీ వర్షాలు, వరదల వేళ గుంటూరులో సమస్యలు
- కొన్నిచోట్ల డ్రెయినేజీలు లేక, మరికొన్నిచోట్ల ఉన్నా పూడిక తీయక ఇబ్బందులు
- చినుకుపడితే రోడ్లు జలమయం కావడంతో ట్రాఫిక్ సమస్య
- మోంథా తుఫాన్ హెచ్చరిక వచ్చాక పూడిక తీసిన అధికారులు
- వేసవిలో చేయాల్సిన పనులు తూతూమంత్రంగా చేసిన వైనం
- ప్రజాప్రయోజనం మరిచి నిధులు వృథా చేస్తున్న యంత్రాంగం

స్వచ్ఛ సూపర్ లీగ్ నగరాల జాబితాలో చోటు దక్కించుకుని ఇటీవల అవార్డు దక్కించుకున్న గుంటూరు నగరపాలక సంస్థ.. వర్షం పడితే ఎటు చూసినా జలమయం అవుతోంది. వీధులన్నీ వర్షపు నీటితో నిండిపోతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో పాలకులు, అధికారులు విఫలం అయ్యారు. పైగా అడ్డగోలు పనులతో ప్రజాధనం వృథా చేయడంతో పాటు అవసరమైన పనులు చేపట్టకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

తుఫాన్ వచ్చే ముందు నల్లపాడు వద్ద డ్రెయిన్‌ను జేసీబీతో పూడికతీత పనులు చేస్తున్న దృశ్యం

జీటీ రోడ్డు వెంబడి డ్రెయిన్‌లో చెత్తను పరిశీలిస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు (ఫైల్)

నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్) : మోంథా తుఫాన్ ప్రభావం నగరంపై అంతగా లేకపోయినప్పటికీ జిల్లా వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉంటుందనే ఊహాగానాలతో నగరంలో డ్రెయిన్లపై ఉన్న ఆక్రమణలను హడావుడిగా పగలకొట్టించారు. దీంతోపాటు వర్షం పడిన ప్రతిసారి గుంటూరు మునిగిపోతున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ప్రధాన డ్రెయిన్లలో పూడికతీత పనులు చేపట్టారు. రాజధాని ప్రాంతమైన గుంటూరు నగరంలో వర్షం పడితే చాలు అన్ని ప్రాంతాల్లోని వీధులు జలమయంగా మారుతున్నాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రధాన రోడ్లన్నీ మోకాలి లోతు వరకు వర్షపు నీటితో నిండిపోయాయి. వాహనాల రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వేసవిలో చేయాల్సి ఉన్నా...

గుంటూరు నగరంలో పీకలవాగు, నంది వెలుగు రోడ్డులోని డ్రెయిన్, సుద్దపల్లిడొంక, పొన్నూరు రోడ్డులోని డ్రెయిన్, గొట్టాలబజార్‌లోని డ్రెయిన్, అంబేద్కర్ వాగులు ప్రధానమైనవి. ప్రధానంగా పీకలవాగు పశ్చిమ నియోజకవర్గంలోని పాటిబండ్ల సీతారామయ్య హై స్కూల్ నుంచి ప్రారంభమై నగరంలోని చిన్న కాలువలను, మిగతా పెద్ద డ్రైన్‌లను కలుపుకొంటూ బుడంపాడు వరకు ప్రవహిస్తుంది. దీంతోపాటు చుట్టుగుంట శ్రీనివాసరావుపేట నుంచి వచ్చే మురుగు, వర్షపు నీరు కూడా తూర్పు నియోజకవర్గం మీదుగా పొన్నూరు రోడ్డులోని ప్రధాన డ్రెయిన్‌లోకి కలుస్తుంది. నగరంలో 210 కిలోమీటర్ల మేర డ్రైన్లు విస్తరించి ఉన్నాయి. వీటిలో మేజర్‌వి 125.28 కిలోమీటర్లు, మధ్యస్థమైనవి 67.41, మైనర్ డ్రైన్లు 16.25 కిలోమీటర్లుగా ఉన్నాయి. వర్షకాలానికి ప్రారంభానికి ముందే మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ కింద డ్రైన్లలో పూడికతీత పనులు చేపడుతుంటారు ఇంజినీరింగ్ అధికారులు. అయితే ఈ పనులు పైపైన చేసుకుని రూ.4.78 కోట్ల బిల్లు పెట్టుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు మోంథా తుఫాన్ కారణంగా నగర పరిధిలో ఉన్న ప్రధాన డ్రెయిన్లలో పూడిక తీత పనులు చేపట్టారు. అదేదో ఎండకాలంలో సక్రమంగా పూడిక తీసి ఉంటే మరలా రెండో సారి పూడికతీత తీసే పని ఉండేది కాదు కదా అని నగరవాసులు అభిప్రాయపడుతున్నారు. మరి కొన్ని ప్రాంతాల్లో డ్రెయిన్లు సక్రమంగా లేకపోవడంతో పరిస్థితి అధ్వానంగా తయారవుతోంది. ముఖ్యంగా అరండల్‌పేటలో డ్రెయిన్లు లేకపోవడంతో చిన్న వర్షానికి కూడా రోడ్లు మునిగిపోతున్నాయి.

ఇకనైనా కళ్లు తెరుస్తారా..

గుంటూరు నగరంలో దాదాపు 10 లక్షలకుపైగా జనాభా ఉంది. రాజధాని ప్రాంతం కావడంతో జనాభా రోజు రోజుకి పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో నగరంలో వర్షం వస్తే నీట మునిగిపోతున్న దుస్థితి నెలకొంది. దీనికి శాశ్వత పరిష్కారం చూపడం లేదు. ముఖ్యంగా మూడు వంతెనల వద్ద ట్రాక్ కింద రూ.కోటి వ్యయంతో మరో డ్రైన్ నిర్మించాల్సి ఉంది. దానిని రైల్వే అధికారులు పట్టించుకోవడంలేదు. దీనిని సమన్వయం చేసుకోవాల్సిన ఇంజినీరింగ్ అధికారులు కూడా పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మొండిగేటు (నందివెలుగు రైల్వే గేటు)వద్ద డ్రైన్ చిన్నగా ఉంది. దానిని పెద్దగా చేస్తే నీట మునిగే సమస్య తగ్గుతుంది. ఆ దిశగా అధికారులు అడుగులు వేయడం లేదు. తూర్పు నియోజకవర్గం 14వ డివిజన్‌లో పీకలవాగుపై డ్రైన్ అసంపూర్తిగా నిలిచిపోయింది. దీనిని పూర్తి చేస్తే వరదలు, వర్షం పడినప్పుడు ముంపు సమస్య తగ్గుతుంది.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం

నగరంపాలెం (గుంటూరు వెస్ట్): రాష్ట్ర అవతరణ దినోత్సవం శనివారం బృందావన్ గార్డెన్స్‌లోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగింది. మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి రాంబాబు, పార్టీ పార్లమెంట్ పరిశీలకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి, పార్టీ నగర అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నూరిఫాతిమా, డిప్యూటీ మేయర్ బాలవజ్రబాబు, అనుబంధ విభాగాల నాయకులు అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్లమెంట్ పరిశీలకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ.. నవంబర్ ఒకటో తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనుబంధ విభాగాల నాయకులు యు.పిచ్చిరెడ్డి, బత్తుల దేవానంద్, పఠాన్ సైదాఖాన్, మద్దు జ్యోతిబాబు, నాయకులు పాల్గొన్నారు.

అండర్-14 జిల్లా స్థాయి క్రికెట్ సెలక్షన్స్

గుంటూరు రూరల్: ఇన్నర్ రింగ్‌రోడ్డులోగల శుభం క్రికెట్ అకాడమీలో పెదకాకాని జెడ్పీ హైస్కూల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్-14 బాలురు, అండర్-17 బాలలు, బాలికల జిల్లాస్థాయి క్రికెట్ సెలక్షన్స్ శనివారం నిర్వహించారు. ఈ సెలక్షన్స్‌లో జిల్లావ్యాప్తంగా సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అత్యంత ప్రతిభకలిగిన క్రీడాకారులను అండర్-14 బాయ్స్, అండర్-17 బాయ్స్, బాలికలు క్యాటగిరీలో సెలక్షన్ చేశారు. అండర్-14 బాయ్స్ ఈ నెలాఖరులో గుంటూరు జిల్లాలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని పెదకాకాని హైస్కూల్ హెచ్ ఎం భాస్కరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు భూపాల్ రెడ్డి, టి.లక్ష్మీపతిలు తెలిపారు.

రూ.10 కోట్లతో ఆర్థో అండ్ ట్రామా బ్లాక్

జీజీహెచ్‌లో ఒప్పంద పత్రాలు మార్చుకున్న అధికారులు

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌ను రాష్ట్రంలోనే మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని, కార్పొరేట్ ఆసుపత్రులకంటే దీటుగా పేదలకు వైద్య సేవలు అందించేలా చూస్తామని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు జీజీహెచ్‌లో రూ.10 కోట్లతో అజీజ్ ఖాన్ ఆర్థో అండ్ ట్రామా బ్లాక్ నిర్మాణ పనుల కోసం శనివారం ఒప్పంద పత్రాలను అధికారులు మార్చుకున్నారు. డెక్కన్ టుబాకో ఎక్స్‌పోర్ట్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ షఫీక్ ఖాన్ తన తండ్రి అజీజ్ ఖాన్ పేరు మీదుగా భవనిర్మాణం చేపట్టేందుకు రూ.10 కోట్లు విరాళంగా అందజేశారు. ఈనేపథ్యంలో శనివారం షఫీక్‌ఖాన్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, భవన నిర్మాణ దాత, కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ షఫీక్ ఖాన్ మాట్లాడారు. డీఎంఈ డాక్టర్ రఘునందన్, దాత షఫీక్‌ఖాన్‌లు భవన నిర్మాణ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యశశ్వి రమణ, డెప్యూటీ మేయర్ షేక్ షజీల, హెచ్‌డీఎస్ సభ్యులు, సీనియర్ ఐవీఎఫ్ స్పెషలిస్టు డాక్టర్ ఉమాశంకర్, కార్పొరేటర్ పోతురాజు సమత, బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, చిన్నం సుధారాణి పాల్గొన్నారు.

BELLAMKONDA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
(Pharmacy College)
PODILI - 523 240, Prakasam District. A.P.
FACULTY POSITIONS
Professor, Associate Professor & Assistant Professor
in All Departments of Pharmaceutical Sciences,
Lab Technicians and Lab Assistants are also required.
Date: 07-11-2025.
The Eligible candidates can Apply through
email on bitscollegeresumes@gmail.com
Eligibility: As Per PCI Norms,
Salary is not a constraint for deserving candidates.
Ph : 85010 03807, 98481 43770, 91212 14818.

ఈ ఫొటోలో కనిపిస్తున్న రైతు పేరు అరిమండ శ్రీనివాసరెడ్డి. నివాసం కొల్లిపర. ఆరెకరాల మాగాణిలో వరి, రెండెకరాల్లో అరటి, మరికొంత విస్తీర్ణంలో పసుపు వేశాడు. మోంథా తుఫాన్‌కు వరి ఆరెకరాల్లోనూ నేలవాలింది. గెలలు కొచ్చిన అరటి సగానికి సగం ధ్వంసమైంది. ఎకరాకు రూ.1.10 లక్షల పెట్టుబడి పెట్టారు. పంట నష్టం నమోదుకు ఎవరూ చేలోకి రాలేదు. పరిహారం వస్తుందా? రాదా? అనేది సందిగ్ధం. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు వరదలకు పంటలు దెబ్బతింటే పసుపునకు రూ.50 వేలు, అరటికి రూ.30 వేలు చొప్పున పరిహారం ఇచ్చారు. గతేడాది కూడా వరదలకు రెండు పంటలకు పదేసి వేలొచ్చాయి. అప్పట్లో ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లించింది. కూటమి ప్రభుత్వం బీమా ప్రీమియం చెల్లించలేదు. దీంతో ఈసారి పరిహారం ఇస్తారా? లేదా? అని ఆందోళన పడుతున్నాడు.

కంటిమీద కునుకు కరువు

- మోంథా తుఫాన్‌కు ధ్వంసమైన పంటలు
- నష్టం నమోదుకు రాని సిబ్బంది
- బీమా చెల్లించని ప్రభుత్వం
- పరిహారంపై సందిగ్ధం.. ఆందోళనలో రైంతాంగం

తెనాలి: పంటలను కకావికలం చేసిన మోంథా తుఫాన్ అదృశ్యమై మూడురోజులు గడచినా శ్రీనివాసరెడ్డి వంటి ఎందరో కర్షకులకు కంటిమీదకు కునుకు రావటంలేదు. పంట నష్టం అంచనా నమోదుకు చేనుకేసి వచ్చిన సిబ్బంది కనిపించటం లేదు. దీనికితోడు బీమా ప్రీమియం చెల్లించక పోవటంతో పరిహారం వస్తుందో రాదోనని మథనపడుతున్నారు. పంటల నష్టానికి ఎంతోకొంత పరిహారం రాకపోతే పెట్టుబడుల నిమిత్తం తీసుకున్న అప్పులు ఎలా తీరతాయని, వడ్డీల భారం ఎలా మోయాలనేది ఇప్పుడు అన్నదాతలకు కనుకుపట్టనీయటం లేదు. ఎవరికివారే రైతు సేవాకేంద్రాలకు వెళ్లి తమ పంట నష్టం వివరాలనే ఏకరువు పెడుతున్నారు.

ధాన్యం రైతుకు కోలుకోలేని దెబ్బ

తెనాలి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల పరిధిగా గల సబ్‌డివిజనులో వరి 50,586 ఎకరాల్లో సాగుచేశారు. అపరాలు 2,004 ఎకరాలు, మెట్టపొలాల్లో అరటి 1,456, పసుపు 1,921 ఎకరాల్లో వేశారు. మరో 597 ఎకరాల్లో కూరగాయలు సాగవుతున్నాయి. వ్యవసాయ పంటల విస్తీర్ణం 52,721 ఎకరాలు కాగా, ఉద్యాన పంటలు 6,721 ఎకరాల్లో ఉన్నాయి. వరి పైరు బిర్రుపొట్ట, పాలుపోసుకునే దశలో ఉన్నాయి. ముందుగా వెదజల్లిన కొల్లిపర మండలంలో మరో రెండు వారాల్లో పైరు కోతకు రానున్న దశలో మోంథా తుఫాన్ గత నెలాఖరులో

కొల్లిపరలో ధ్వంసమైన అరటి తోట

విరుచుకుపడింది. తుఫాన్ ధాటికి వరి పైరు భారీ విస్తీర్ణంలో నేలవాలింది. సబ్ డివిజనులోని మూడు మండలాల్లో 18,110 ఎకరాల్లో వరిపైరు పడిపోయింది. కొల్లిపర మండలంలో 4,500 ఎకరాలు, తెనాలిలో 6,880, దుగ్గిరాలలో 6,836 ఎకరాల్లో వరి నేలవాలిందని వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. చాలా వరకు బిర్రుపొట్ట, కంకి పాలుపోసుకునే దశలో ఉన్నందున, నేలపడిన పైరు పూర్తిస్థాయిలో పాలుపోసుకునే అవకాశం ఉండదనీ, గింజ పూర్తిగా తయారుకాదని రైతులు చెబుతున్నారు. నేలవాలిన ప్రతిచేలో కనీసం 20 శాతం పంట నష్టం వాటిల్లుతుందని అధికారులూ చెప్పారు.

తీవ్రంగా దెబ్బతిన్న ఉద్యాన పంటలు

ఉద్యాన పంటల విషయానికొస్తే, సబ్‌డివిజనులో దాదాపు సగానికి పైగా అంటే 802 ఎకరాల్లో అరటి పైరు ధ్వంసమైంది. 724 ఎకరాల పసుపు చేలల్లో నీరు నిలిచింది. 389 ఎకరాల్లో కూరగాయల తోటలు దెబ్బతిన్నాయి. మరో 65 ఎకరాల్లో కంద పంట దెబ్బతింది. వాణిజ్య పంటలైనందున ఆయా పంటలకు పెట్టుబడులు అధికమని తెలిసిందే. పసుపు చేలల్లో నిలిచిన నీరు త్వరితగతిన బయటకు వెళ్లకపోతే దుంపకుళ్లు సోకే ప్రమాదముంది.

రెండెకరాల్లో అరటి ధ్వంసమైంది

మేం సాగుచేస్తున్న రెండు ఎకరాల అరటి చేలో 5-10 శాతం మినహా మొత్తం ధ్వంసమైంది. మెట్ట చేలకు ఎకరాకు కౌలు రూ.60 వేల వరకు ఉంది. ఒక్కో ఎకరంలో సాగుకు రూ.లక్షకు పైగా పెట్టుబడులు పెట్టాల్సి వచ్చింది. ఇప్పుడు తుఫాన్ ధాటికి ఎకరానికి కనీసం రూ.80 వేల నష్టం వచ్చింది. నమోదుకు ఎవరూ రాలేదు. దీంతో నేను రైతు సేవాకేంద్రానికి వివరాలను పంపాను. గత ప్రభుత్వం బీమా ప్రీమియం చెల్లించటంతో అప్పట్లో పసుపునకు రూ.50 వేలు, అరటికి రూ.30 వేల పరిహారం వచ్చింది. కూటమి ప్రభుత్వం ప్రీమియం చెల్లించలేదు. పరిహారంపై సందేహంగా ఉంది. ఏం చేస్తారో చూడాలి.

– బొంతు నాగిరెడ్డి, రైతు, కొల్లిపర

రేసింగ్ క్లబ్‌లో చోరీకి పాల్పడిన ఇరువురి అరెస్టు

పెదకాకాని: హైదరాబాద్ హార్స్ రేసింగ్ క్లబ్‌లో చోరీకి పాల్పడిన ఇరువురు నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ టీపీ నారాయణస్వామి తెలిపారు. పెదకాకాని పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ.. గుంటూరు నుంచి పెదకాకాని వెళ్లే రోడ్డులో గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ రేసింగ్ క్లబ్ నిర్వహిస్తున్నారన్నారు. ఎప్పటి మాదిరిగానే ఈనెల 26 తేదీ సాయంత్రం కౌంటర్‌లో పనిచేస్తున్న తుమ్మా నాగలత క్యాష్ కౌంటర్‌కు తాళాలు వేసి ఇంటికి వెళ్లిందని, 27,28 తేదిల్లో మెంథా తుఫాన్ కారణంగా క్లబ్ తాళాలు తీయలేదన్నారు. ఈక్రమంలో 29వ తేదీన నాగలత క్లబ్ తాళాలు తీసి కౌంటర్‌లోని రూ.4లక్షలకు పైగా

చోరీ కేసులో నిందితులతో సీఐ టీపీ నారాయణస్వామి, సిబ్బంది

చోరీకి గురయ్యాయని గ్రహించి, అదేరోజు పోలీసులకు ఫిర్యాదు చేసిందన్నారు. తమ విచారణలో అక్టోబరు 27వ తేదీ రాత్రి గుంటూరుకు చెందిన ఆటో డ్రైవర్ సయ్యద్ ఖాజా, బత్తుల దిలీప్‌కుమార్‌లు క్లబ్ లోనికి ప్రవేశించి సేఫ్ లాకర్ తాళాలు పగలగొట్టి అందులో ఉన్న రూ.4,31,691 దొంగిలించారన్నారు. నాగలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చేపట్టిన దర్యాప్తులో నిందితులు నగదు చోరీ చేసినట్లు అంగీకరించారన్నారు. నిందితుల వద్ద నుంచి రూ.3 లక్షల నగదు, చోరీకి ఉపయోగించిన ఆటో స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని సీఐ తెలిపారు. ఈ కేసును త్వరితగతిన చేధించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, సుబ్బారావు, కానిస్టేబుళ్లు సుధాకర్, శ్రీనివాసులు, ఇర్ఫాన్‌లను సీఐ అభినందించారు.

స్వచ్ఛత, సమాజం మధ్య నర్సింగ్ విద్యార్థులే వారధి

సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏడీ రమేష్ చంద్ర

సాక్షి, అమరావతి: స్వచ్ఛత లక్ష్యాలను సాధించేందుకు ఆరోగ్య వృత్తి నిపుణులు మార్పునకు వారధులుగా వ్యవహరించాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ చంద్ర సూచించారు. నర్సింగ్ విద్యార్థులు స్వచ్ఛత, సమాజం మధ్య వారధిగా ఉండాలని పిలుపునిచ్చారు. బహిరంగ మల విసర్జన రహిత (ఓడీఎఫ్) దేశంగా భారత్ అవతరించడంలో గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీలు చేసిన కృషి అభినందనీయమన్నారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో స్వచ్ఛతే సేవ-2025 కార్యక్రమాన్ని గుంటూరులోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రమేష్ చంద్ర మాట్లాడుతూ.. పారిశుద్ధ్య మౌలిక వసతుల అభివృద్ధి, అవగాహన పెంపుతో పాటు, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, స్థిరత్వం, ఆరోగ్య అంశాలను మెరుగుపరిచి స్వచ్ఛత, సమాజ గౌరవాన్ని పెంచాలని సూచించారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేమూరి వసుంధర హాస్టళ్లలో, కళాశాల ఆవరణ పరిసరాలలో పరిశుభ్రత, ఆరోగ్యకర వాతావరణం కోసం చేపట్టిన చర్యలను వివరించారు. అక్టోబర్ 2 నుంచి ప్రారంభమైన స్వచ్ఛతే సేవా-2025 కార్యక్రమాలలో భాగంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆంధ్రప్రదేశ్ విభాగం రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థల్లో కార్యక్రమాలను నిర్వహించింది. గుంటూరులో రెండు రోజులపాటు సాగిన స్వచ్ఛతా ప్రచారంలో భాగంగా వివిధ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

చెరువు అభివృద్ధి పనుల పరిశీలన

గుంటూరు రూరల్: మండలంలోని వెంగళాయపాలెం గ్రామంలోగల చెరువు అభివృద్ధి పనులను రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ గ్రామీణాభివృద్ధి కమిషనర్ వీఆర్ కృష్ణతేజ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి కృషి సంబాయ్ యోజన కార్యక్రమంలో భాగంగా చెరువు అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. చెరువు కట్టలను బలోపేతం చేసి, వాకింగ్ ట్రాక్, సోలార్ లైట్స్ ఏర్పాటు, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్క్ వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు సంచాలకులు శివప్రసాద్, సంయుక్త సంచాలకులు సునీత, పనుల పర్యవేక్షణ అధికారి శాంతారామ్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి శంకర్, జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, డిప్యూటీ సీఈఓ శ్రీకృష్ణ, గ్రామ సర్పంచ్ లలితకుమారి పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలను సరిగా ఉపయోగించాలనే నోటీసులు

నగరంపాలెం (గుంటూరు వెస్ట్): వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారమవుతున్న సమాచారంపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. ఇటీవల జిల్లాలోని పది వాట్సాప్ గ్రూప్‌ల అడ్మిన్లకు జారీచేసిన నోటీసులపై శనివారం ఒక ప్రకటనలో ఆయన స్పందించారు. సామాజిక మాధ్యమాలను సరైన మార్గంలో ఉపయోగించాలని, తద్వారా అవగాహన కల్పించేందుకు మాత్రమే నోటీసులు జారీ చేశామని పేర్కొన్నారు. ఎవరిని కట్టడి చేయాలని/ భయపెట్టాలని లేదా బెదిరించేందుకు కాదనే విషయాన్ని ఆయా గ్రూప్ అడ్మిన్లు అర్థం చేసుకోవాలని కోరారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు
అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ : విశాఖపట్నం
డి.నెం.9-13-45/2/1/1, 5వ అంతస్తు, ... బ్రిడ్జ్ సెంటర్, ... విశాఖపట్నం-530003.
మొబైల్ నెం.: 9831200669, 9840933393

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు [illegible]

ఇ-వేలం తేది, సమయం: 26-11-2025
ఉ.గం. 11.00 నుండి సా.గం. 4.00 వరకు

[illegible]

https://BAANKNET.COM | www.pnbindia.in
తేది: 28-10-2025 | సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం | పంజాబ్ నేషనల్ బ్యాంక్

నష్టపోయిన రైతులందరినీ ఆదుకోవాలి

సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ

తాడేపల్లి రూరల్: మోంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతాంగాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం తాడేపల్లి రూరల్ పరిధిలోని కుంచనపల్లి, ప్రాతూరు గ్రామాల్లో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటపొలాలను నాయకులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో గుంటూరు, కృష్ణ, ఎన్టీఆర్, బాపట్ల, ఉభయ గోదావరి జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వరి, పండ్ల తోటలు, ఉల్లి, టమాటా, కంద, ఆకుకూరలు, అరటి రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం తక్షణం సహాయం అందించాలన్నారు. నష్టపోయిన మెట్ట ప్రాంత రైతులకు ఎకరాకు రూ.30 వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలో రెవెన్యూ మంత్రిని కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన పంట వివరాలు వారి దృష్టికి తీసుకువస్తామని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ముసునూరు సుహాన్, కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ (బ్రాంచ్), సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4డి, (రెండవ అంతస్తు), ... విజయవాడ
ఎపి-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: [illegible]@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు ... ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. ... తేది 20.11.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ ఉంది" ... [illegible]

ఇ-వేలం తేది & సమయం: 20.11.2025, మ. 2.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
(ప్రతిపాదిత బిడ్డరు/బిడ్డర్ల తనిఖీ తేదీ: 20.11.2025, మ. 12.00 గంటల లోపు)
[illegible]

క్ర. సం.	బుణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర	ఇ.ఎం.డి
1	[illegible]	[illegible]	[illegible]	[illegible]
2	[illegible]	[illegible]	[illegible]	[illegible]

[illegible] www.canarabank.com [illegible] https://baanknet.com/eauction-psb [illegible]
తేది: 30.10.2025, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

REAL ESTATE
■ Sale : Around 275Sq.Yds Vacant SITE very close to new Main Road of AT Agraharam, 14th Lane, Guntur. 8142438370
■ గుంటూరుసిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ, సంప్ర: జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. 9492770739

FLAT FOR SALE
■ ఏటి అగ్రహారం 7వలైనులో 1400Sft, 3BHK ఈస్ట్ వెస్ట్ ఫేసింగ్ మంచి సీటితో కట్టబడిన ఫ్లాట్స్ అమ్మబడును. 8142595888, 8142494888
■ గుంటూరు JKC కాలేజీ రోడ్ Orein Hotel దగ్గర Saravu అపార్ట్‌మెంట్ నందు 2nd ఫ్లోర్‌లో 2BHK Flat 1050 Sft. అమ్మకమునకు కలదు. పడమర ఫేసింగ్. సంప్ర: 91609 28861

HOUSE FOR SALE
■ తెనాలి ఐతానగర్ గోలి డొంక వాటర్ ప్లాంట్ రోడ్డు ఉత్తరం ఫేసు పూర్తి వాస్తు ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. రాఘవ: 91333 91224
■ పొన్నూరు రోడ్ పాత గుంటూరు పోలీస్‌స్టేషన్‌కు 200 మీ.ల దూరంలో తూర్పు ఫేస్ గల 272 చ॥ గ॥ ల 2 అంతస్తుల ఇల్లు అమ్మకానికి కలదు. అద్దె 45,000 వచ్చును. ఇంటిముందు 100 అ॥ల రోడ్ ఉంది. సంప్ర: 6302727534

OLD BUILDINGS
■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 97032 90782, 9700442419

PLOT FOR SALE
■ Guntur, Pattabhipuram 2nd lane, East Facing 3BHK Full Finished Flat Ready to Occupy. ✆96666 18459, 9440652119
■ ఓపెన్ ఫ్లాట్ 169గజాలు మంచి ప్రైమ్ లొకేషన్ రామలింగేశ్వర నగర్, బెంజ్ సర్కిల్ దగ్గర అతితక్కువ ధరకే కలదు. బ్యాంకులోన్ సదుపాయం కూడాలభించును. Ph:9177857001

TOLET COMMERCIAL
■ గుంటూరు అమరావతిరోడ్ హోసన్న మందిర్ ఎదురు పెట్రోలు బంక్ ప్రక్కన మెయిన్ రోడ్ ఫేస్ 100చ॥ స్థలము షాపులకు కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు కలదు. సంప్ర॥ 91387 20722

SERVICES
■ Leak Proof Work 100% గ్యారంటీ స్లాబ్ లీకేజీలు, వాష్ ఏరియా వాష్ రూమ్ లీకేజీలు అపార్ట్‌మెంట్‌లు రీమోడలింగ్ చేయబడును. 7075558363

BEAUTY & COSMETICS
■ TrimNCut - Book Your Nearby Saloon for Hair Style or Beauty Services. Download from Play Store.

GOLD FINANCE
■ Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nellore Dist. 9150011538, 9750497504

BOREWELLS
■ విజయ బోర్‌వెల్స్: 4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 9866222717, 9848183887

WANTED
■ గుంటూరు అరండల్‌పేట 18/1లోని షేర్స్ ఆఫీసు నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర॥ 8919584242, 9885992766
■ గుంటూరు, నగరంపాలెంలోని భారతీయ విద్యాభవన్ నందు పనిచేయుటకు Sanskrit (PGT / TGT) టీచర్ కావలెను. అనుభవమును బట్టి మంచి జీతం ఇవ్వబడును. సంప్ర॥ 9908520110
■ గుంటూరు, నగరంపాలెంలోని భారతీయ విద్యాభవన్ నందు పనిచేయుటకు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి అనుభవం ఉన్న కార్ డ్రైవర్ కావలెను. అనుభవమును బట్టి జీతం ఇవ్వబడును. సంప్ర॥ 9885237688
■ వేదం ఓల్డ్ ఏజ్ హోమ్ తక్కెళ్లపాడు వృద్ధులకు సేవ చేయుటకు అనుభవం కలిగిన వర్కర్ వంట మనిషి కావలెను. భార్యభర్తలు. 7780791297, 9642791297
■ Wanted Female Nurse for home patient. Exp: B.Sc Nursing & Food and Nutrition. Timings: Morning 6am to 6pm pls send ur Biodata with photo to following mail ID (staffbala5@gmail.com)
■ ప్రముఖ సంస్థ నందు వంట, శుభ్రం చేయుటకు 19.35సం॥ మధ్య వయస్సు గల స్త్రీలు కావలెను. వారి పిల్లలకు ఉచిత చదువు, భోజన వసతి కలదు. మాతృశ్రీ చిల్డ్రన్ హోమ్. 9390403143
■ డిస్ట్రిబ్యూటర్స్/ డీలర్స్ కావలెను. 200 రకాల పైబడిన వ్యాధులను నయం చేసే ఒకే ఔషదం/ సకలరోగ నివారిణిని మార్కెటింగ్ చేయుటకు 91823 57850
■ ఓల్డ్‌క్లబ్ రోడ్డులో ఆపిల్ డెంటల్ లో పనిచేయుటకు Male chair side Assistant గుంటూరు సిటీవారు కావలెను. 63022 43437
■ రామకృష్ణ గ్రూప్ (AP No-1), VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు, ఇంటి/ వంట పని, టీబీ కేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీ16-18వేలు. ఏజెంట్ల కమీషన్ 5000/- ✆ 9603203355, 8247500574.
■ రామకృష్ణ గ్రూప్ (AP No-1), HYD, VJA, Delhiకు టెలీకాలర్స్, కస్టమర్‌కేర్, అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ (స్త్రీ/పు) కావలెను. భో+వ+జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 9502501122, 9676901122
■ Wanted delivery Boys & Girls Shift : General, Koritepadu Main Road, Gnt, Sal:18000 to 20000/- Qul: 10th, Bike & Driving Licence must. 9246203075 / 7780230461
■ గుంటూరు ప్రముఖ హోటల్ నందు పని చేయుటకు రూమ్ బాయ్స్, హౌస్ కీపింగ్ వర్కర్స్ కావలెను. సంప్రదించండి. 8247814976, 9010042973
■ గుంటూరు ప్రముఖ సంస్థలో పని చేయుటకు అనుభవమున్న కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అర్హత: డిగ్రీ, కంప్యూటర్, M.S Office. 9121181888, 9010042973
■ తులసి ఫర్నిచర్ షాపు నందు పని చేయుటకు 2/3 సం॥ల అనుభవం గల సేల్స్ మ్యాన్ కావలెను. 8/1, అరండల్‌పేట, SBI BANK ప్రక్కన. సంప్ర॥ 9618936240
■ కొత్తగా ప్రారంభించిన బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు వెయిటర్స్ కావలెను. మంచి జీతం రూమ్+ భోజనం ఫ్రీ. గుంటూరు. సంప్ర: 8885557213
■ 7Hills ఆఫీసు నందు వర్క్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ లేడీ ఎంప్లాయిస్ కావలెను. మంచి జీతం, 35సం॥లోపు. గుంటూరు. సంప్ర॥ 7288877785
■ గుంటూరులో గల ప్రముఖ బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు సప్లయర్స్ కావలెను. రూమ్ + భోజనం ఫ్రీ. సంప్ర॥ 7075338338
■ గుంటూరు జిల్లా "వన్ లైఫ్ - వన్ కార్డ్" హెల్త్ కార్డు కంపెనీలో 1.డేటా ఎంట్రీ, టెలికాలింగ్, 2.హెల్త్ కార్డ్ ప్రమోషన్ కొరకు (కనోపిటెంట్/Canopy Tent), 3.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, 4.ప్రొక్యూర్మెంట్ మేనేజర్లు, 5.బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేయుట కొరకు (స్త్రీలు/ పురుషులు) ఉద్యోగులు కావలెను. అర్హత : 10th/ ఇంటర్ / డిగ్రీ. సంప్రదించగలరు : 9030150481, 9989785427
■ తెనాలి దగ్గర, దుగ్గిరాలలో ప్రముఖ కాఫీ పరిశ్రమకు ASO (Ex. Service Man & Civil), సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 80961 61777, 70939 24466.
■ రేపల్లె - సజ్జావారి పాలెం భారత్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు 50 సంవత్సరాల వయస్సు వారు కావలెను. మంచి జీతం + వసతి + పని నేర్పించబడును. 9246164672
■ కేర్ టేకర్స్ (జీతం: మగ 20 వేలు; ఆడ 18 వేలు), నర్సులు (25 వేలు). పేషంట్ ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు కావలెను. Eminence హోమ్ కేర్ విజయవాడ. ✆ 97018 57559, 78158 35561
■ Dip. Civ. Engg. to Work in Bank Valuers Office @ Guntur & Narsaraopeta. Send your Resume to 95057 99599
■ షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో రేడీవార్డెన్స్, లేడీ కేర్ టేకర్స్, నర్సులు, కాంపౌండర్స్, వాచ్ మేన్స్, సెక్యూరిటీ గార్డ్స్, భార్యా భర్తలు కావలెను. ఫోన్ : 8985114453, 9391036931
■ Immediate joining for banking collections dept, required Collection executives, Telecallers both fresher and experienced can apply. Location: Guntur Cont: 9100984265/ 9182826227

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ఎడిషన్ రూ.475/- మాత్రమే
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే | ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

వృథాగా తాగునీరు

తాడేపల్లి రూరల్ : మంగళగిరి ప్రకాశం బ్యారేజ్ పాత జాతీయ రహదారి పక్కనున్న ప్రకాష్ నగర్ ప్రధాన రహదారిలో తాగునీరు వృథాగా రోడ్డు వెంబడి పారుతోంది. నులకపేట పంప్ హౌస్ నుంచి డోలాస్‌నగర్ ఓవర్ హెడ్ ట్యాంక్‌కు నీరు పంపించే పైపులైన్ పగలడంతో ఈ లీకేజీ ఏర్పడింది. డ్రైనేజ్ పంపింగ్ కావడంతో భారీగా నీరు వృథాగా పోతోంది. ఇదే రహదారిలో డాల్ఫా కంపెనీ వద్ద కూడా పైప్ లైన్ లీక్ అయి తాగునీరు నేల పాలవుతోంది.

నేడు సీఐటీయూ మహాసభ

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో ఆదివారం నిర్వహించనున్న సీఐటీయూ మహాసభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని కృష్ణానగర్‌లో శనివారం సీఐటీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ నవంబర్ 2వ తేదీ ఆదివారం మధ్యాహ్నం మహాసభకు కార్మికులంతా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జె. వెంకటేశ్వర్లు, మేరీ, సతీష్, రాంబాబు, శ్రీను, కామాక్షి పాల్గొన్నారు.

పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండ

ఫిరంగిపురం: పేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే బి.శ్రావణ్‌కుమార్ అన్నారు. మండలంలోని వేమవరం, గొల్లపాలెం, ఫిరంగిపురం గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను శనివారం పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం.నరసింహారావు, కోటేశ్వరరావు, తహసీల్దార్ జె.ప్రసాదరావు, ఎంపీడీవో శివసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత

మంగళగిరి టౌన్: విద్యార్థి దశ నుంచే పరిసరాల పరిశుభ్రతపై సామాజిక బాధ్యత కలిగి ఉండాలని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ శకుంతల తెలిపారు. మంగళగిరి మండల పరిధిలోని ఆత్మకూరులో గల నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం 'పరిశుభ్ర గ్రామం – హరిత గ్రామం' కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన కిట్ గ్రామ ప్రజలను ఆకట్టుకుంది. స్వచ్ఛతపై ర్యాలీని శకుంతల జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ శకుంతల మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు పాటించాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంటీఎంసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, సచివాలయ శానిటరీ సెక్రటరీ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నరేష్‌బాబు, ఫార్మసీ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ పామల రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా పోటీలకు చిర్రావూరు విద్యార్థుల ఎంపిక

తాడేపల్లి రూరల్: ఖోఖో జిల్లా స్థాయి పోటీలకు తాడేపల్లి రూరల్‌లోని చిర్రావూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఈ. అరుణశ్రీ శనివారం పేర్కొన్నారు. తెనాలి డివిజన్ లెవల్‌లో అండర్ –14 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎంపికలను మంగళగిరిలోని డాన్ బాస్కో స్కూలులో నిర్వహించారని ఆమె తెలిపారు. ఈ పోటీల్లో ఖోఖో పోటీల్లో పాల్గొన్న తమ పాఠశాల విద్యార్థులు పి. సాత్విక్, అక్షయ్ బాబులు ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయికి ఎంపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థులను పీడీ సూర్యప్రకాశరావు, ఉపాధ్యాయులు హనుమంతరావు, మదన్ మోహన్, ఎస్ఎంసీ చైర్మన్ భవాని, గ్రామ పెద్దలు లాల్‌చంద్, సుబ్బారావు, టి. శ్రీనివాసరావు అభినందించారు.

యోగా పోటీలకు తొమ్మిది మంది విద్యార్థుల ఎంపిక



రావెల (తాడికొండ): జిల్లా స్థాయిలో నిర్వహించే యోగా పోటీలకు తమ పాఠశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు ఎంపికైనట్లు రావెల జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని అంజలీదేవి తెలిపారు. యోగా పోటీల జిల్లా కార్యదర్శి జి. నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో విద్యార్థులను జిల్లాకు ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను పీఈటీలు వై. రాజారెడ్డి, ఎస్.జగదీశ్వర్‌రెడ్డి, యోగా ట్రైనర్ రాకేష్ అభినందించారు.

కార్పొ'రేట్ల'కు కూటమి ధారాదత్తం

- పేదలకు వైద్యాన్ని దూరం చేస్తున్న ప్రభుత్వం
- వైఎస్సార్ సీపీ నాయకులు ధ్వజం

ఇప్పటంలో సంతకాలు సేకరిస్తున్న వివేకానందరెడ్డి తదితరులు

తాడేపల్లి రూరల్: కూటమి ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యం దూరం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తోందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మున్సిపాలిటీ విభాగం వైస్ ప్రెసిడెంట్ మున్నంగి వివేకానందరెడ్డి అన్నారు. శనివారం తాడేపల్లి రూరల్ పరిధిలోని ఇప్పటంలో పార్టీ మండల అధ్యక్షుడు అమరా నాగయ్య సూచనల మేరకు పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వివేకానంద రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందాలంటే మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం కాకుండా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉద్యమాన్ని ముందుకు నడిపేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డిలకు అండగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు లచ్చి వెంకటేశ్వరరావు, తులసీదాస్, వీరంకి హరిప్రసాద్ గౌడ్, బ్రహ్మారెడ్డి, ఉమామహేశ్వరరావు, సుబ్బారెడ్డి, రాజేశ్వరరావు, సాయి, గోపి, శ్రీహరి పాల్గొన్నారు.

తాడేపల్లి పట్టణ పరిధిలో....

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ నాయకులు 1వ వార్డు, 9వ వార్డు, 23వ వార్డుల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 1వ వార్డు అధ్యక్షులు మహేష్‌రెడ్డి, 9వ వార్డు అధ్యక్షులు నేలబల్లి ఆనంద్, 23వ వార్డు అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, పట్టణ అధ్యక్షులు, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు బుర్రముక్క వేణుగోపాల రెడ్డి ఆదేశాల మేరకు ఈ సంతకాల సేకరణ చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. 1వ వార్డులో తాడేపల్లి పట్టణ యువజన విభాగ అధ్యక్షులు భూపతి కిశోర్, ట్రేడ్ యూనియన్ పట్టణ విభాగ అధ్యక్షులు గుర్రం రాంబాబు, నాయకులు వి. రామచంద్రారెడ్డి, ఎన్. రవి పాల్గొన్నారు. 9వ వార్డులో జరిగిన కార్యక్రమంలో నాయకులు పెరవలి నాని, ఇమ్మానియేల్, నాసర్ కుమార్, మసిపోగు యాకోబు, సన్నీ, పెరవలి ప్రశాంత్ కుమార్, దార అబ్బు పాల్గొన్నారు. 23వ వార్డులో మంగళగిరి నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు వై. మల్లికార్జునరెడ్డి, వార్డు జనరల్ సెక్రటరీ నాగేంద్ర, యూత్ వింగ్స్ జనరల్ సెక్రటరీ ఆకిన శ్రావణ్‌కుమార్, యూత్ వింగ్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజవరపు గోవర్ధన్, వార్డు సెక్రటరీ గొల్ల రమణయ్య, పార్టీ నాయకులు కొండా రామకృష్ణారెడ్డి, పుల్లగూరల తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, భోగాని హరికృష్ణ, వేల్పుల నాగేశ్వరరావు, కొప్పుల తిరుమల, నరేంద్ర, వై. శ్రీనివాస్ రెడ్డి, సానుకొమ్ము శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

1వ వార్డులో ..

9వ వార్డులో..

23వ వార్డులో ..

చినకాకానిలో సంతకాల సేకరణ

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గం

మంగళగిరి టౌన్: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గమని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. మంగళగిరి మండల పరిధిలోని చినకాకానిలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శనివారం రాత్రి పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లవరపు కాంతారావు అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ చేపట్టారు. చినకాకానిలో వీధివీధిన తిరిగి సంతకాలు సేకరించారు. ప్రభుత్వానికి బుద్ధి చెప్పే వరకు ఈ సంతకాల సేకరణ కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో అనుయాయులకు అప్పగించి, కోట్ల రూపాయలు కొల్లగొట్టేందుకు కూటమి నేతలు సిద్ధమయ్యారని విమర్శించారు. పేద విద్యార్థులకు దక్కాల్సిన మెడికల్ సీట్లను అమ్ముకునేందుకు సిద్ధమయ్యారని, పేదలకు అన్యాయం జరిగితే ఊరుకోబోమని హెచ్చరించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు తన నిర్ణయాన్ని మార్చుకుని మెడికల్ కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడిపేలా చూడాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని విమర్శించారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి స్పందన వస్తోందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ ఉపాధ్యక్షులు కలాం రామనాథ్, సెక్రటరీ దేశబోయిన చిన్న, విద్యార్థి విభాగ మండల ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, యువజన విభాగ రాష్ట్ర నాయకులు నూతక్కి జోష్, గ్రామ యూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి దానబోయిన గోపి, నాయకులు నరేంద్ర, చలివేంద్రం రమేష్, కాటంరాజు, రామ్మోహన్, ప్రసాద్, చిన్నోడు, సాంబశివరావు, నాగేశ్వరరావు, శ్యామ్, రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వరరావు, యశ్వంత్, వెంకటేష్ పాల్గొన్నారు.

కమిటీల ఎంపికలో సమర్థులకు ప్రాధాన్యం

సమావేశంలో మాట్లాడుతున్న వనమా

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు

తాడికొండ: తాడికొండ నియోజకవర్గంలో మండల, గ్రామ కమిటీల ఎంపికలో సమర్థులకు ప్రాధాన్యం ఇచ్చినట్లు తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు తెలిపారు. గుంటూరు మల్లికార్జున పేటలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని అనుబంధ కమిటీల ఎంపిక ప్రక్రియ కూడా పూర్తయిందని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో హుషారుగా కొనసాగించాలని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టాలని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలందించడంలో పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి 2029లో నియోజకవర్గంలో విజయ బావుటా ఎగరేయాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీకి ప్రజల్లో ఆదరణ తగ్గలేదనేందుకు పార్టీ కార్యక్రమాలకు ప్రజల్లో నుంచి వస్తున్న ఆదరణే నిదర్శనమని తెలిపారు. అందరి మంచి కోరే ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా జగనన్న భారీ విజయంతో పీఠం ఎక్కడం ఖాయమని పేర్కొన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిరసిస్తూ నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులను ఆయన అభినందించారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ప్రజలకు మంచి జరిగే విషయాలను గుర్తించి వాటిపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో తుళ్లూరు, మేడికొండూరు, ఫిరంగిపురం మండలాల పార్టీ అధ్యక్షులు మైనేని నాగమల్లేశ్వరరావు, తాళ్లూరి వంశీకృష్ణ, మార్పుల శివరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ల మనోహర్, ఆరేపల్లి జోజి, కొప్పుల శేషగిరిరావు, బెజ్జం రాంబాబు, వల్లంరెడ్డి సుధాకర్ రెడ్డి, షేక్ అజీస్, గుంటి రఘువరన్, వలపర్ల కల్పన, హేమలతా రెడ్డి, చేవూరి రామ్మోహన రెడ్డి, ఉడుముల పిచ్చిరెడ్డి, రాయప్ప రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎం వర్సిటీకి ఐఐఆర్ఎఫ్ అవార్డు

ఇద్దరు ప్రొఫెసర్లకు ఉత్తమ అధ్యాపక అవార్డులు

మురళీ మనోహర్ జోషి నుంచి అవార్డు అందుకుంటున్న సునీత

మంగళగిరి టౌన్: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక ఐఐఆర్ఎఫ్ అవార్డు లభించిందని వర్సిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. పారిశ్రామిక వర్గాలతో బలమైన సంబంధాలు కలిగి ఉండడంతో పాటు విద్యార్థులకు దోహదపడే కేంద్రీకృత కార్యక్రమాలు నిర్వహించడంలో యూనివర్సిటీ కనబరుస్తున్న కృషిని ప్రామాణికంగా తీసుకుని ఇండియన్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఐఐఆర్ఎఫ్) కమిటీ ఎడ్యుకేషన్ ఇంపాక్ట్ అవార్డు 2026కు ఎంపిక చేసింది. ఇటీవల న్యూఢిల్లీలో ఐఐఆర్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 8వ వార్షిక ఇండస్ట్రీ అకాడమీ సమ్మేళనంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. వర్సిటీ ఇన్‌చార్జి ఆచార్య సీహెచ్ సతీష్‌కుమార్, కార్తీక్ రాజేంద్రన్‌లతో పాటు వర్సిటీ కమ్యూనికేషన్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియాలు ఈ కార్యక్రమానికి హాజరై నిర్వాహకుల నుంచి అవార్డును అందుకున్నారు. దీని వెనుక వర్సిటీ ప్రొఫెసర్లు, ఉద్యోగుల కృషి, సహకారం ఉందని డాక్టర్ సతీష్‌కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. వర్సిటీకి చెందిన ప్రొఫెసర్లు కె.ఎ. సునీత, తోసిఫ్‌ఖాన్‌లకు ఇదే వేదికపై పద్మభూషణ్ మురళీ మనోహర్ జోషి ఉత్తమ అధ్యాపక అవార్డులను ప్రదానం చేశారు. బోధన, పరిశోధనా రంగాల్లో కనబరుస్తున్న కృషి, ప్రత్యేక శ్రద్ధకు గాను వీరిని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. వర్సిటీ ప్రెసిడెంట్ పి. సత్యనారాయణన్ అభినందనలు తెలిపినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బాధితులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం

కౌలు రైతు రైతు సంఘం డిమాండ్

మేడికొండూరు: నడికుడి– గుంటూరు మార్గంమధ్యలో నూతన రైల్వే లైను ఏర్పాటులో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ విలువ ప్రకారం న్యాయమైన పరిహారం ఇవ్వాలని రైతు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. మేడికొండూరు మండలం మందపాడులో శనివారం రైల్వే లైన్ కింద భూములు కోల్పోతున్న బాధిత రైతులతో జరిపిన సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు బొట్ల రామకృష్ణ పాల్గొన్నారు. సమావేశానికి మందపాడు రైతు నాయకుడు సూర్యదేవర వెంకటేశ్వరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ తరతరాలుగా భూముల్లో పంటలు పండిస్తూ, జీవనం కొనసాగిస్తున్న రైతులు రైల్వే లైన్ కింద భూములు కోల్పోవాల్సి వస్తోందని తెలిపారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం గ్రామంలో ఎక్కువ మొత్తంలో రిజిస్ట్రేషన్లు పరిగణలో తీసుకోవాలని, దాని ప్రకారం రెండున్నర రెట్లు పరిహారం ఇవ్వాలని కోరారు. ఈ నిబంధనలకు భిన్నంగా ఆర్డీఓ శ్రీనివాసరావు గ్రామంలో సభ నిర్వహించకుండా మేడికొండూరులో ఏర్పాటు చేయడం చట్టానికి విరుద్ధమని అన్నారు. రేటుకి భూములు ఇవ్వకపోతే బలవంతంగా అయినా తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరిక చేయడం దారుణమని పేర్కొన్నారు.

'స్మార్ట్ ఆక్సిడెంట్ డిటెక్షన్ సిస్టం'కు ప్రథమ స్థానం

విద్యార్థులకు మెమెంటో అందజేస్తున్న రామకృష్ణ

ఫిరంగిపురం: గుంటూరులోని హిందూ ఇంజినీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో విజన్ ఎక్స్– 25 విజ్ఞాన ప్రదర్శన ఈనెల 30 నిర్వహించారు. ఇందులో మండలంలోని వేములూరిపాడు జెడ్పీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన స్మార్ట్ ఆక్సిడెంట్ డిటెక్షన్ సిస్టం ప్రాజెక్ట్‌కు ప్రథమ స్థానం లభించింది. విద్యార్థులు జ్యోతిర్మయి, ఆరిఫ్, సాహిత్యలకు కళాశాల చైర్మన్ సీహెచ్. రామకృష్ణ, ప్రిన్సిపాల్ బీఆర్ఎం ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి క్యాష్ అవార్డు, మెమెంటో, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం విద్యార్థులను హెచ్‌ఎం లింగిశెట్టి సాంబయ్య, ఉపాధ్యాయులు రాజు, తల్లిదండ్రులు అభినందించారు.

కేఎల్‌యూ ఆధ్వర్యంలో దానోత్సవం

సామగ్రిని అందజేస్తున్న కేఎల్‌యూ విద్యార్థులు

తాడేపల్లి రూరల్: వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో దానోత్సవంలో భాగంగా శనివారం ఎంటీఎంసీ పరిధిలోని గుండిమెడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా వర్సిటీ స్టూడెంట్ అఫైర్స్ డీన్ కె.ఆర్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని అధ్యాపకులు, విద్యార్థులు రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్, షార్ప్‌నర్స్, బిస్కెట్లు తదితర సామగ్రిని సేకరించి పాఠశాలకు వెళ్లి అందజేశారని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. రమేష్‌కుమార్ మాట్లాడుతూ వర్సిటీ సీఎస్ఈ అధ్యాపకులు, విద్యార్థుల సహకారంతో చినకాకానిలోని షైన్ అనాథాశ్రమంలోని పిల్లలకు బియ్యం, పప్పు దినుసులు, నూనె, సబ్బులు తదితర నిత్యావసర వస్తువులను అందజేశామని తెలిపారు. సీఎస్ఈ–2,4 ప్రోగ్రాం ఆఫీసర్స్ సీహెచ్ నాగమణి, జి. మోహనరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ తాడేపల్లిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించామని పేర్కొన్నారు.

మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవాలి

సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

తాడేపల్లి రూరల్ : మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలసి, ఇతర కమ్యూనిస్టులతో ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ తెలిపారు. రూరల్ పరిధిలోని కుంచనపల్లి, ప్రాతూరు గ్రామాల్లో మొంథా తుపానుతో దెబ్బతిన్న పంట పొలాలను శనివారం నాయకులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజల కోసం.. కష్టజీవుల కోసం నిలబడి పోరాడదామని సీపీఐ చెప్పిందని గుర్తు చేశారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. ప్రజల కోసం ఎంతో మంది మావోయిస్టులు ప్రాణాలను త్యాగం చేశారని, దానికి విలువ కట్టలేమని పేర్కొన్నారు. ప్రజల కోసం ఎన్నో కష్టాలు భరించారని, అడవులకు వెళ్లి అనేక విధాలా నష్టపోయారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం అసమానం

ఫిరంగిపురం: పొట్టి శ్రీరాములు త్యాగంతో ఆంధ్ర రాష్ట్రం అవతరించినట్లు పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస కార్తీక్ అన్నారు. మండలంలోని వేమవరం ఎంపీపీ పాఠశాలలో శనివారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి విద్యార్థులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు దివి, కమల్ మోహన్ పాల్గొన్నారు.

ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

మంగళగిరి టౌన్: ఇటీవల తుపాను వల్ల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకురాలు వల్లూరు భారతి డిమాండ్ చేశారు. స్థానిక రైతు సంఘం కార్యాలయంలో శనివారం మంగళగిరి మండల రైతు సంఘం కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ వరి రైతులకు ఎకరానికి రూ. 25 వేలు, వాణిజ్య పంటలకు ఎకరానికి రూ. 50 వేలు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు, సభ్యులు పాల్గొన్నారు.

విప్లవ వార్షికోత్సవం కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

తాడేపల్లి రూరల్: సోవియట్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 7న నిర్వహించనున్న సభను ప్రజలు జయప్రదం చేయాలని కోరుతూ ప్రచురించిన కరపత్రాలను సీపీఎం నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఎంటీఎంసీ పరిధిలోని ఉండవల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై. నేతాజీ మాట్లాడుతూ సోవియట్ విప్లవ వార్షికోత్సవ సభలో పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు పాల్గొంటారన్నారు. ప్రపంచానికి సోషలిస్ట్ వెలుగులు పంచిన సోవియట్ యూనియన్ ప్రపంచ ప్రజలకు కొత్త మార్గాన్ని చూపిందని పేర్కొన్నారు. 1917 నవంబర్ 7న సోవియట్ యూనియన్‌లో మొట్టమొదటి శ్రామిక వర్గ రాజ్యం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కార్మిక వర్గానికి ఎనిమిది గంటల పని విధానం, విద్య, వైద్యం, అందరికీ పని, గృహ వసతి, వృద్ధాప్యంలో ప్రజలకు భరోసా, రైతన్న శ్రమకు తగ్గ ఫలితం తదితర రంగాల్లో అభివృద్ధికి సోషలిస్ట్ ప్రభుత్వం పని చేసిందని పేర్కొన్నారు. గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఈనెల 7న జరిగే సభకు ప్రజలు పెద్దఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు, ఎం. రవి, ఈమని అప్పారావు, నళినికాంత్, బూరుగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్థలాలు చూపించకుండా ఇళ్లు తొలగిస్తే సహించం

తాడేపల్లి రూరల్: కేఎల్ రావు కాలనీవాసులకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపించకుండా ఇల్లు తొలగిస్తే సహించేది లేదని సీపీఎం నాయకులు స్పష్టం చేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం పేరుతో కేఎల్ రావు కాలనీలోని ప్రాథమిక పాఠశాల బజార్ నుంచి బకింగ్ హామ్ కెనాల్ కాలువ హెడ్ స్లూయిస్ వరకు 100 ఇళ్లను తొలగించడానికి సీఆర్‌డీఏ అధికారులు మార్కింగ్ చేశారని తెలిపారు. పేదలకు ప్రత్యామ్నాయ స్థలాలతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మోటార్ మరమ్మతులతో నీటి సరఫరాకు అంతరాయం

ఫిరంగిపురం: స్థానిక సీపీడబ్ల్యూఎస్ పంప్ హౌస్‌లో సబ్‌మెర్సిబుల్ మోటార్ మరమ్మతులతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లు గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజినీర్ కె.కల్యాణ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. 'అదిగో..ఇదిగో' శీర్షికన సాక్షి దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన 113 తాళ్లూరులో తాగునీటి సమస్యపై ఆయన స్పందించారు. గ్రామంలో పీడబ్ల్యూఎస్ స్కీం, హెడ్‌వర్క్ యర్రగుంట్లపాడురోడ్డులో ఉందని తెలిపారు. గ్రామంలో రెండు ట్యాంకులు ఉన్నాయని, 19 చేతి పంపులకు 17 పని చేస్తున్నాయని పేర్కొన్నారు. పీడబ్ల్యూఎస్ స్కీంకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ఉందని, కెనాల్ ద్వారా దీన్ని నింపుతామని తెలిపారు. రెండు స్లోశాండ్ ఫిల్టర్లు పని చేయడం లేదని, ప్రత్యామ్నాయం కోసం బోరు బావులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఫిరంగిపురంలో మోటార్ మరమ్మతుల కారణంగా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని పేర్కొన్నారు.

కార్మికుల సమస్యపై ప్రభుత్వం స్పందించాలి

శిబిరంలో కార్మికుల నినాదాలు

తాడేపల్లి రూరల్ : ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు అనుకూలంగా కోర్టులు ఇచ్చిన తీర్పులపై ప్రభుత్వం స్పందించాలని యూనియన్ నాయకులు కె. స్టీవెన్ అన్నారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో శనివారం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని నాయకులు సుభాని, అంకయ్య, సాంబశివరావు, నాగేశ్వరావులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టీవెన్ మాట్లాడుతూ గత 333 రోజులుగా కార్మికులు దీక్షలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమని తెలిపారు. ప్రభుత్వానికి పైసా ఖర్చు లేకుండా వందలాది కార్మిక కుటుంబాల సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉన్నా, ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు నారా లోకేష్ ఇచ్చిన వాగ్దానం మేరకు కార్మికుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం ద్వారా కార్మికులు తమ హక్కులను సాధించుకుంటారని హెచ్చరించారు. కార్యక్రమంలో సూర్యప్రకాష్, పిచ్చయ్య, ఇశ్రాయేల్, ఎం. ఆశీర్వాదం, నాగేశ్వరరావు, రహీముల్లా, మహిళా మండలి కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

ఎంపీపీఎస్ పాఠశాలలో సిలిండర్ లీక్

లచ్చన్నగుడిపూడి(తాడికొండ): లచ్చన్నగుడిపూడి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో శనివారం సిలిండర్ లీకై ప్రమాదం తప్పింది. ఉదయం 10:45 గంటల సమయంలో మధ్యాహ్న భోజనం వండుతుండగా కిచెన్‌లోని గ్యాస్ సిలిండర్ పైపు లీకై మంటలు ఎగసిపడ్డాయి. ఉపాధ్యాయులు వెంటనే స్పందించి కుక్ సంతోషమ్మను బయటకు తీసుకువచ్చి, సిలిండర్ ఆపడంతో మంటలు నిలిచిపోయాయి. విషయం జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆమె హుటాహుటిన పాఠశాలకు చేరుకొని ఘటనపై ఆరా తీశారు. సిలిండర్‌ను రెండు రోజుల కిందట మార్చారు. పైపును సక్రమంగా బిగించనందునే మంటలు ఎగసి పడినట్లు గుర్తించారు. ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వంట గ్యాస్ సిలిండర్ మార్చేప్పుడు, ట్యూబులను సక్రమంగా చూసుకోవాలని డీఈవో సూచించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో
మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

భవానీ మండల దీక్షలు ప్రారంభం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో భవానీ దీక్షల స్వీకరణ శనివారం ప్రారంభమైంది. మండల దీక్షల స్వీకరణ కార్తీక ఏకాదశి శనివారం నుంచి కార్తీక పౌర్ణమి 5వ తేదీ వరకు ఉంటుంది. ప్రధాన ఆలయంలోని అమ్మవారి మూలవిరాట్‌కు పూజా కార్యక్రమాలను నిర్వహించిన ఆలయ అర్చకులు పగడాల దండను అలంకరించడంతో భవానీ దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని మహా మండపం ఆరో అంతస్తులో ఉత్సవ మూర్తిని ప్రతిష్ఠించి అర్చకులు పూజలు చేశారు. అమ్మవారి ఆలయంతో పాటు ఆలయప్రాంగణంలోని రావిచెట్టు వద్ద, ఘాట్‌రోడ్డులోని కామధేను అమ్మవారి ఆలయం వద్ద భక్తులు తమ గురుభవానీలు, ఆలయ అర్చకుల చేతుల మీదుగా మాలాధారణ చేశారు.

బాలుడి దారుణ హత్య

మద్యం మత్తు.. బంధాలు చిత్తు

ఇంటి ఎదురుగా అర్ధరాత్రి సెల్‌ఫోన్‌లో గేమ్స్ ఆడుతున్నాడని ఆగ్రహం

వెళ్లిపోవాలని.. లేనిపక్షంలో నరికేస్తానని హెచ్చరిక

అన్నట్లుగానే కొద్దిసేపటికి వచ్చి దాడి

కాకినాడ జిల్లా యర్రంపాలెంలో దారుణం

దాడి జరిగిన ప్రదేశంలో ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం ఎస్సై ప్రశాంతి (ఇన్‌సెట్‌లో) హతుడు బాబీ (ఫైల్)

గండేపల్లి: పూటుగా తాగిన మద్యం మత్తు తలకెక్కి, విచక్షణ కోల్పోయి, ఏం చేస్తున్నాడో తెలియని పరిస్థితుల్లో ఓ కిరాతకుడు బాలుడిని కత్తితో నరికి చంపేశాడు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం యర్రంపాలెం గ్రామంలో జరిగిన ఈ సంఘటన తీవ్ర కలకలం రేపింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. యర్రంపాలేనికి చెందిన బుంగా బాబ్జీ అలియాస్ బాబీ (17), అతడి స్నేహితుడు ఇజ్జిన చందు శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో కొమ్ము సత్తిబాబుకు చెందిన ఇంటి పునాదిపై కూర్చుని సెల్‌ఫోన్‌లో ఆడుతున్నారు. దీనికి ఎదురుగా నివాసం ఉంటున్న కాకర చిన్ని (సుమారు 50 ఏళ్లు) వీళ్ల వద్దకు వచ్చాడు. అర్ధరాత్రి ఏం పని మీకు, వెళ్లిపోవాలని చెప్పాడు. అప్పటికే అతడు పూటుగా తాగి ఉన్నాడు. ఈ క్రమంలో బాబీ, చిన్ని మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకుంది. తీవ్ర ఆగ్రహానికి గురైన చిన్ని.. అక్కడే ఉంటే నరికేస్తానంటూ బాబీని బెదిరించి ఇంటికి వెళ్లిపోయాడు. కొద్దిసేపటికే తిరిగి కత్తి పట్టుకుని వచ్చి, బాబీ మెడపై ఒక్కసారిగా నరికాడు. తీవ్రంగా గాయపడిన బాబీ అక్కడి నుంచి ఇంటికెళ్తూ రోడ్డుపై కుప్పకూలిపోయాడు. స్థానికుల సహాయంతో కుటుంబ సభ్యులు అతడిని ఆటోలో పెద్దాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. చిన్నిని బంధువులు శనివారం పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. 'రాత్రి అన్నం తిని అందరం పడుకున్నాం. ఎప్పుడు బయటకెళ్లాడో తెలీదు. నా కొడుకుని తీసుకురండి' అంటూ హతుడు బాబీ తల్లి విజయకుమారి బోరున విలపిస్తోంది. ఘటన స్థలాన్ని పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, ఇన్‌చార్జి సీఐ బి. సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్సై యూవీ శివనాగబాబు, సిబ్బంది పరిశీలించారు.

కన్నతండ్రినే కడతేర్చాడు

తలనరికి.. గమేళాలో వేసి..

మొండెంను మంచంపైనే ఉంచేసిన వైనం

గమేళాలో తలభాగం

బాడంగి: మద్యం మత్తులో ఓ కుమారుడు విచక్షణ కోల్పోయి కత్తితో కన్నతండ్రి పీకకోసి తల, మొండెం వేరుచేసిన భయానక ఘటన విజయనగరం జిల్లా బాడంగి మండలం గొల్లాది గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ... గొల్లాది గ్రామానికి చెందిన మామిడి సత్యం (62) పక్షవాతం రోగి. ఆయనకు భార్య ఆదిలక్ష్మితో పాటు ముగ్గురు కుమారులున్నారు. మొదటి, రెండో కుమారుడు విశాఖపట్నంలో భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. చిన్నవాడైన నిందితుడు రాము తల్లిదండ్రులతో కలిసి గ్రామంలో ఉంటున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పక్షవాతం రోగి కావడంతో సత్యానికి నెల.15వేలు పింఛన్ వస్తోంది. ఆ డబ్బును మద్యం తాగేందుకు ఇవ్వాలంటూ రాము శనివారం పట్టుబట్టాడు. ఈ విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. డబ్బులు ఇవ్వకపోవడంతో ఆగ్రహంతో ఊగిపోయి కత్తితో తండ్రి పీకకోసి మొండెం, తల వేరుచేసినట్టు సమాచారం. తలను ఓ గమేళాలో వేస్తున్న దృశ్యాన్ని చూసిన హతుని భార్య ఆదిలక్ష్మి సొమ్మసిల్లిపడిపోయింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు. ఘటనా స్థలాన్ని డీఎస్పీ భవ్యరెడ్డి, సీఐ నారాయణరావు పరిశీలించారు. పోలీసులు రామును అదుపులోకి తీసుకున్నారు.

శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షుడిగా గుత్తా హరి

సాక్షి, అమరావతి: సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ 'శ్రీశ్రీ కళావేదిక' రాష్ట్ర అధ్యక్షుడిగా కవి గుత్తా హరి సర్వోత్తమనాయుడు రెండోసారి ఎన్నికయ్యారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఆదేశాల మేరకు రాష్ట్ర కమిటీని ప్రకటిస్తున్నట్టు జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీభూషణం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా నరహరి నారాయణరెడ్డి(కర్నూలు), ఉపాధ్యక్షుడిగా పి.రమేశ్‌నారాయణ(అనంతపురం), మహిళా విభాగం అధ్యక్షురాలిగా మలేకర్ నాగజ్యోతి(కర్నూలు) నియమితులయ్యారు.

MSME TECHNOLOGY DEVELOPMENT CENTRE CHENNAI
Government of India Autonomous Body
CFTI, 65/1, G.S.T Road, Guindy, Chennai - 600 032
Organises 4 days practical and theory training Program on
బంగారు ఆభరణాల వెలకట్టడం
తేదీ : 13-Nov-25 to 16-Nov-25 అర్హత : కనీసం 8th std
కోర్సు ఫీజు : Rs.15,000/- incl. GST సమయం : 9.00 am to 12.00 noon
Organises 3 Days Theory & Practical Training Program on
SOLAR POWER INSTALLATION
సోలార్ పవర్ ఇన్స్టాలేషన్
తేదీ : 14-Nov-25 to 16-Nov-25 అర్హత : కనీసం 8th std
కోర్సు ఫీజు : Rs.9000/- incl. GST సమయం : 12:00 noon to 6:00 pm
స్థలం : VIJAYAWADA Vijayawada Chamber of Commerce & Industry, Chamber road, Gandhinagar, Vijayawada - 520003
Lunch to be taken care by participants themselves and No cash payment is allowed
Fees to be paid by DD drawn in favour of "Director, MSME TDC" payable at CHENNAI
For more details contact Deputy Director, Room No.1, MSME TDC, Chennai - 32
Ph:044 22501529 Ext:27 Email: msmetdc@cftichennai.in-www.cftichennai.in
మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: 96526 11011 / 96526 11022 / 88077 00655
GOVT OF INDIA CERTIFICATE WILL BE ISSUED TO SUCCESSFUL CANDIDATES

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

ఇ-టెండరు ప్రకటన నం. 39-2025, తేది : 31.10.2025
PUB/1367

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఇంజినీర్/ కో-ఆర్డినేషన్ / గుంతకల్‌వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

ముగింపు తేది మరియు సమయం : 27.11.2025న 15.00 గం.లు.

క్ర.సం.1, టెండరు నం. : Engg-GTL-Co-Ord-1978. పని వివరణ : గుంతకల్ డివిజన్ : SW-I : గుంతకల్-గుంతకల్ వద్ద కిచెన్, డైనింగ్, శానిటరీ అరేంజ్‌మెంట్స్ మరియు క్యూబికల్స్‌కు అభివృద్ధి పనులు, TTEలు, జెంట్స్ రెస్ట్ రూమ్ వద్ద ఏసి సదుపాయం ఏర్పాటు. SW-II : గుంతకల్-గుంతకల్ వద్ద ఏసీ సదుపాయంతో లేడీస్ TTE రెస్ట్ రూమ్‌కు అభివృద్ధి పనులు, SW-III : గుంతకల్ : ఏసి, కిచెన్, డైనింగ్ రిక్రియేషన్ యాక్టివిటీస్ మొ॥వి మరియు ఫర్నిచర్ వంటి సదుపాయాలతో పాటు క్యూబికల్స్‌తో 30 పడకల సామర్థ్యం గల కొత్త TTE రెస్ట్ హౌస్ ఏర్పాటు. ప్రకటిత విలువ : రూ. 5,23,78,291.93. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ : రూ. 4,11,900.00.

క్ర.సం.2, టెండరు నం. : Engg-GTL-West-1979. పని వివరణ : గుంతకల్ డివిజన్ : CRS/TPTY - వర్క్‌షాప్‌లో CF షాప్, వీల్ షాప్ మరియు TL షాప్స్ వద్ద రూఫ్ గట్టర్స్‌కు అనుబంధ పనులు మరియు CF షాప్ రెండు వైపులా వాల్ క్లాడింగ్. ప్రకటిత విలువ : రూ. 81,59,185.83. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ : రూ. 1,63,200.00.

క్ర.సం.3, టెండరు నం. : Engg-GTL-West-1980. పని వివరణ : SW-I : గుంతకల్ డివిజన్ : ADEN/MPL సబ్ డివిజన్ : ADEN/MPL అధికార పరిధిలోని CCI TAT & KBA స్టేషన్ల వద్ద కూలిపోయిన PF ఫెన్సింగ్ వాల్‌కు మరమ్మతులు, అప్రోచ్ రోడ్‌కు మరమ్మతులు. ప్రకటిత విలువ : రూ. 2,29,71,936.99. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్: రూ. 2,64,900.00.

క్ర.సం.4, టెండరు నం.: Engg-GTL-Central-1981. పని వివరణ : గుంతకల్ డివిజన్ : జక్కలచెరువు (JKO) : గుత్తి (GY) - రేణిగుంట (RU) సెక్షన్‌లో UP లూప్ లైన్‌కు కామన్ లూప్ ఫెసిలిటీస్ కోసం క్రాస్ ఓవర్స్, కొండాపురం (KDP) - గుత్తి (GY) - రేణిగుంట (RU) సెక్షన్‌లో డౌన్ లూప్‌కు కామన్ లూప్ ఫెసిలిటీ కోసం క్రాస్‌ఓవర్స్. ప్రకటిత విలువ : రూ. 56,53,637.15. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ : రూ. 1,13,100.00.

క్ర.సం.5, టెండరు నం.: Engg-GTL-Central-1982. పని వివరణ : గుంతకల్ డివిజన్ : Sr.DEN/ సెంట్రల్ అధికార పరిధిలోని ADEN/DHNE సబ్-డివిజన్‌లోని DHNE, BMH & PDL స్టేషన్ల వద్ద కాలనీలు (క్వార్టర్లు / వాటర్ పైప్‌లైన్ / డ్రైనేజీ / రోడ్లు, పార్కులు మొ॥వి)కు అభివృద్ధి పనులు. ప్రకటిత విలువ : రూ. 2,03,23,203.54. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ : రూ. 2,51,600.00.

క్ర.సం.6, టెండరు నం. : Engg-GTL-North-1983. పని వివరణ : గుంతకల్ డివిజన్ : GY-WADI (UP/DN) : ADEN/AD సబ్-డివిజన్ పరిధిలోని SSE/P.Way/AD అధికార పరిధిలో ప్రతిపాదిత సెన్ మరమ్మతులు. (RWP 2025-26). ప్రకటిత విలువ : రూ. 97,68,282.16. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్: రూ. 1,95,400.00.

క్ర.సం.7, టెండరు నం. : Engg-GTL-North-1984. పని వివరణ : గుంతకల్ డివిజన్ : (i) GY-WADI (UP/DN/UP&DN) : ADEN/North సబ్-డివిజన్ పరిధిలో SSE/P.Way/BG/GTL అధికార పరిధిలో ప్రతిపాదిత సెన్ మరమ్మతులు. (RWP 2025-26). (ii) BAY-GTL (UP/DN) : ADEN/North సబ్-డివిజన్ పరిధిలోని SSE/P.Way/BAY అధికార పరిధిలో ప్రతిపాదిత సెన్ మరమ్మతులు. (RWP 2025-26).

ప్రకటిత విలువ : రూ. 1,76,19,668.92. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్: రూ. 2,38,100.00.

సవరణ ఏదైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.

No. G/W.496/TC/E-Notice-39-2025, Dt. : 31.10.2025.

డివిజనల్ రైల్వే మేనేజర్ / వర్క్స్ / గుంతకల్

ఇ-టెండరు ప్రకటన నం. 476/ DRM/W/GNT, తేది : 30.10.2025
PUB/1368

క్రింది సంతకందారు దిగువ తెలిపిన పనుల కోసం 25.11.2025న 15.30 గం.వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.1, టెండరు ఐడి : 2821, DEN సెక్షన్ : నార్త్, పనివివరణ : 1) గుంటూరు - నడికుడి సెక్షన్: TFTR-ADEN/North/GNT సెక్షన్‌లో మొత్తం 6.99 TKM పొడవు కోసం సెన్ వెడల్పు చేయుట/మరమ్మతులు (సెన్ వర్క్: 6643 cum & Toe బ్లాంక్ : 77148 cum), 2) గుంటూరు-తెనాలి సెక్షన్ : TFTR-ADEN/North/GNT సెక్షన్‌లో సెంట్రల్ డ్రెయిన్ (800m) ఏర్పాటుతో సహా మొత్తం 21.87 TKM పొడవు కోసం సెన్ వెడల్పు చేయుట / మరమ్మతులు (సెన్ వర్క్ : 72222 cum & Toe బ్యాంక్ : 60898 cum). 3) తెనాలి-రేపల్లె సెక్షన్ : TFTR-ADEN/North/GNT సెక్షన్‌లో మొత్తం 11.00 TKM పొడవు కోసం సెన్ వెడల్పు చేయుట / మరమ్మతులు (సెన్ వర్క్ : 28675 cum). సుమారు విలువ : రూ. 7,97,56,320.00. బయానా : రూ. 5,48,800.00.

1) ఇ-బిడ్స్ ఆన్‌లైన్‌లో దాఖలు చేసేందుకు ఆఖరి తేది : 25.11.2025న 15.30 గం. వరకు. వివరమైన సమాచారం కోసం వెబ్‌సైట్ www.ireps.gov.inకి లాగిన్ కావలెను.

2. ఏదేని తదుపరి సమాచారం / సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడును.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), గుంటూరు

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా)
PUB/1370

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరఫున CE/C-VI/SC కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, ద.మ. రైల్వే సికింద్రాబాద్ వారు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.:1, NIT No.: 28-CAO-C-SC-2025 తేది: 28-10-2025, పని పేరు: కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్: సికింద్రాబాద్ డివిజన్: సనత్‌నగర్ - మౌలాలి బైపాస్ లైన్ సెక్షన్. సివిల్ ఇంజినీరింగ్ పోర్షన్‌లో బ్రిడ్జి ప్రాపర్ కొరకు ఫోర్ లేన్ క్యారేజ్ వే కొరకు అమ్ముగూడ-మౌలాలి స్టేషన్ల మధ్య కి.మీ. 15/2-3 వద్ద ప్రస్తుతం గల లెవల్ క్రాసింగ్ నం.BP-8 స్పెషల్ క్లాస్(M) స్థానంలో కి.మీ. 15/1-2 వద్ద ప్రతిపాదిత స్పాన్ 2x9.00x5.00 m (కనీసం 5.0m స్పష్టమైన ఎత్తు) RCC బాక్సులుగా రోడ్ అండర్ బ్రిడ్జి (Br.No.44-A) ప్రతిపాదిత నిర్మాణం. వివరాలు: అంచనా వ్యయం: రూ.30,05,97,629.08, బయానా: రూ.16,53,000.00, పూర్తిచేయు కాలం: 18 (పద్దెనిమిది) నెలలు, తెరచు తేది: 20-11-2025, 15.00 గం.కు.

i) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ https://ireps.gov.in కు లాగిన్ కావలెను.

ii) టెండరుదార్లు తమ ఆఫర్లను టెండరు దాఖలు కాలంలో ఆన్‌లైన్‌లో దాఖలు చేయాలి. ఇది టెండరు ముగింపుకు ముందు పదిహేను రోజుల కాలవ్యవధిగా ఉంటుంది.

iii) టెండరుదార్లు టెండరు దాఖలు ప్రారంభ తేదీ వరకు ఏదైనా సవరణ (ఆన్‌లైన్‌లో జారీ చేసినవి మాత్రమే) కొరకు గమనించవలెను.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/ కన్‌స్ట్రక్షన్ / సికింద్రాబాద్
A1731

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

సాగర్ 10 క్రస్ట్‌గేట్ల నుంచి నీటి విడుదల

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద పెరగడంతో 10 క్రస్ట్‌గేట్లను ఎత్తి అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు 1,17,860 క్యూసెక్కులు వచ్చి చేరటంతో ఇక్కడి నుంచి అంతేమొత్తంలో వదులుతున్నారు. అందులో కుడికాలువకు 3,088, ప్రధాన జల విద్యుత్ కేంద్రానికి 33,982 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుతం సాగర్ జలాశయంలో 311.4474 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

ఉద్యోగి చేతిలో మేనేజర్ హతం

బెంగళూరులో ఘటన

నిందితుడు విజయవాడవాసి

బెంగళూరు (యశవంతపుర): ఆఫీసు రూంలో లైట్లు ఆఫ్ చేసినందుకు జరిగిన గొడవ హత్యకు దారి తీసింది. బెంగళూరు గోవిందరాజనగర పోలీసుస్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ప్రకారం.. సరస్వతి నగరలో సినిమాలు ఎడిటింగ్ చేసే ఆఫీసు ఉంది. చిత్రదుర్గకు చెందిన భీమేష్‌బాబు (41) మేనేజర్‌గా పని చేస్తూ ఆఫీసుకు సమీపంలో నివాసం ఉంటున్నారు. ఏపీలోని విజయవాడకు చెందిన సోమల వంశీ (24) ఎడిటర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి ఐదారుగురు కలిసి ఎడిటింగ్ పనులు చేస్తున్నారు. అర్ధరాత్రి 1:30 గంటల సమయంలో వంశీ లైట్లు ఆన్, ఆఫ్ చేశాడు. ఇలా ఎందుకు చేస్తావని భీమేష్‌బాబు ప్రశ్నించడంతో గొడవ జరిగింది. భీమేష్ ఇంటికెళ్లిపోయాడు. వెనుకనే వెంబడిస్తూ వెళ్లిన వంశీ.. ఇంట్లోకి వెళ్లగానే వంట గదిలోని కారం పొడిని చల్లి, తలపై రాడ్డుతో బాది భీమేష్‌ను హత్య చేశాడు. తరువాత వంశీ మరోచోట ఉన్న తన స్నేహితుని గదికి వెళ్లి జరిగిన విషయం చెప్పాడు. మళ్లీ గదికి వచ్చి చూడగా భీమేష్ శవం కనిపించింది. నిందితుడు వంశీ స్థానిక గోవిందరాజనగర పోలీసుస్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. నిందితుడిని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

తురకపాలెంలో మరో మరణం

గుంటూరు రూరల్: గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో జరిగిన మరణాలకు కారణాలేంటో కూటమి ప్రభుత్వం నేటికీ స్పష్టం చేయలేదు. మరణాల నివారణకు సరైన చర్యలు తీసుకోలేదు. ఈ క్రమంలో గ్రామంలో శనివారం మరో మరణం సంభవించింది. గ్రామానికి చెందిన బత్తుల బాలయోగయ్య (75) గత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో గ్రామంలోని ఆస్పత్రిలో చూపించగా అక్కడి వైద్యులు, ఏఎన్ఎమ్‌లు జీజీహెచ్‌కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా బాలయోగయ్య గుండెనొప్పిగా ఉందని చెప్పాడు. వైద్యులు చికిత్స అందిస్తుండగానే మృత్యువాతకు గురయ్యాడు. ఈ ఘటనతో గ్రామస్తులు మరోసారి ఉలిక్కిపడ్డారు.

ఉసురు తీసిన 'ఉచితం'

తూర్పు గోదావరి జిల్లా కొత్తపల్లిలో ఆర్టీసీ బస్సు కిందపడి వ్యక్తి మృతి

ద్వారకాతిరుమలలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు

బస్సు కిందపడి మృతి చెందిన షేక్ సాయిబాబా

ఘటనా స్థలంలో తీవ్ర గాయాలతో వీరమ్మ

గోకవరం/ద్వారకాతిరుమల: కూటమి సర్కారు అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం పథకం ఓ వ్యక్తి ఉసురు తీయగా.. మరో ఘటనలో కిక్కిరిసిన బస్సునుంచి వృద్ధురాలు జారిపడి తీవ్రంగా గాయపడింది. తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లిలో ఆర్టీసీ బస్సు చక్రాల కింద జారిపడి షేక్ సాయిబాబా మృతి చెందాడు. ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో మరో ఆర్టీసీ బస్సు నుంచి జారిపడి కొణతం వీరమ్మ అనే వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది. ఈ రెండు ఘటనల్లోనూ 108 అంబులెన్స్ సహాయ పడలేదు. కొత్తపల్లిలో 108 అంబులెన్స్ రావడానికి ఆలస్యం కాగా.. సాయిబాబు మృతి చెందాడు. ద్వారకాతిరుమల వద్ద ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలు వీరమ్మను 108 అంబులెన్స్‌లో తరలించేందుకు ఫోన్ చేయగా.. అరగంటకు పైగా సమయం పడుతుందని కాల్ సెంటర్ నుంచి సమాధానం రావడంతో ఆటోలో ఆమెను ఆస్పత్రికి తరలించాల్సి వచ్చింది.

అడ్డతీగల బస్సు కింద వృద్ధుడు దుర్మరణం

స్థానికుల కథనం ప్రకారం.. అల్లూరి సీతారామ రాజు జిల్లా గంగవరం మండలం జడేరు గ్రామానికి చెందిన షేక్ సాయిబాబా (55) శనివారం సాయంత్రం 5.30 సమయంలో తూర్పు గోదావరి జిల్లా గోకవరంలో అడ్డతీగల వెళుతున్న ఆర్టీసీ బస్సు ఎక్కాడు. ఆ సమయంలో బస్సు విపరీతమైన రద్దీగా ఉంది. బస్సులో 112 మంది ప్రయాణికులున్నారు. ఈ దృష్ట్యా గోకవరం నుంచి కొత్తపల్లి వరకూ ఫుట్‌బోర్డుపై ప్రయాణించిన సాయిబాబా కొత్తపల్లిలో వెనుక ఉన్న ప్రయాణికులు దిగేందుకు వీలుగా కిందకు దిగాడు. అనంతరం బస్సు కదులుతుండగా తిరిగి ఎక్కబోతూ కాలుజారి కింద పడిపోయాడు. బస్సు వెనుక చక్రాలు అతడిపై నుంచి ఎక్కడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు. అంబులెన్స్ వచ్చేసరికి జాప్యం కావడంతో సాయిబాబా మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సును గోకవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిపై ఆర్టీసీ డిపో మేనేజర్ సుచరిత మార్గరెట్‌ను సంప్రదించగా.. బస్సు గోకవరం డిపో నుంచి 112 మంది ప్రయాణికులతో బయలుదేరిందన్నారు. వీరిలో 26 మంది విద్యార్థులు, మిగిలిన వారు ప్రయాణికులు ఉన్నారని చెప్పారు. బస్సు రద్దీగా ఉండటంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. కాగా, ఈ బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్న వారు సుమారు 70 మంది ఉన్నట్టు తెలుస్తోంది.

తోపులాట వల్ల బస్సు కింద పడిపోయిన వృద్ధురాలు

కృష్ణా జిల్లా చల్లపల్లికి చెందిన వృద్ధురాలు కొణతం వీరమ్మ కుటుంబ సభ్యులు, బంధువులతో కలసి శనివారం ద్వారకా తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో ఏలూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎక్కారు. జనంతో నిండిపోయిన బస్సులో వీరమ్మ తన వారు ఎక్కడున్నారోనని వెతుకుతున్న సమయంలో ఆమె అకస్మాత్తుగా బస్సులోంచి కింద పడిపోయింది. ఆమె ఎడమ కాలి మీద నుంచి బస్సు వెనుక చక్రాలు వెళ్లిపోయాయి. ప్రమాదంలో వీరమ్మ కాలు నుజ్జునుజ్జయ్యింది. స్థానికులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా.. అరగంటకు పైగా సమయం పడుతుందని కాల్‌సెంటర్ నుంచి సమాధానం రావడంతో బాధితురాలిని హుటాహుటిన ఆటోలో లక్ష్మీపురంలోని విర్డ్ ఆస్పత్రికి, అక్కడి నుంచి ఏలూరులోని ఆస్పత్రికి తరలించారు. పరిమితికి మించిన ప్రయాణికులతో బస్సు గందరగోళంగా ఉండటంతో డ్రైవర్ ప్రమాదాన్ని సకాలంలో గుర్తించలేకపోయాడు. ప్రమాద స్థలికి 200 మీటర్ల దూరంలో బస్సును ఆపాడు. బాధితురాలు వీరమ్మ బస్సులో జరిగిన తోపులాట వల్లే జారి పడిపోయిందని డ్రైవర్ చెబుతున్నాడు. డోర్‌లో చాలామంది వేలాడుతున్నారని, ఆగమన్నా ఆగకపోతే ఏం చేస్తామని కండక్టర్ అన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 120 మంది వరకు ప్రయాణికులు ఉన్నారని తెలిపాడు. బాధితురాలిని ఆస్పత్రికి తరలించిన అనంతరం డ్రైవర్, కండక్టర్ బస్సుతో సహా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి, జరిగిన విషయాన్ని పోలీసులకు తెలిపారు. ఈ ఘటనపై తమకు ఇంకా ఫిర్యాదు అందలేదని ఎస్సై టి.సుధీర్ చెప్పారు.

పింఛన్ కోసం పడిగాపులు

తెనాలి: ఉదయం ఆరింటి నుంచే సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ కొన్నిచోట్ల పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఇంటికొచ్చి పింఛన్లు ఇచ్చే విధానానికి పలువురు సిబ్బంది తిలోదకాలిస్తున్నారు. సచివాలయానికి వచ్చి పింఛన్లు తీసుకోవాలని ఫోన్లు చేస్తున్నారు. అలా వచ్చిన ఫోను ప్రకారం గుంటూరు జిల్లా తెనాలి పట్టణం ముత్యంశెట్టిపాలెంలోని 20వ సచివాలయం వద్దకు 6 గంటలకే వచ్చిన పింఛను లబ్ధిదారులకు సచివాలయానికి తాళం వేసి కనిపించింది. ఏం చేయాలో పాలుపోని వృద్ధులు గంటల తరబడి వేచివున్నారు. నెలనెలా సచివాలయానికే వచ్చి పింఛను తీసుకుంటున్నామని, ఈరోజు తాళం వేసి ఉందని చెప్పారు. సంబంధిత క్లస్టర్ ఇన్‌ఛార్జి సెలవు పెట్టారని, దీంతో ఆ క్లస్టరును వేరేవారికి కేటాయించినట్టు తెలిసిందన్నారు. ఆ ఉద్యోగి తన పరిధిలోని పింఛన్లను పంపిణీ చేసిన తర్వాత, ఇక్కడ ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారని చెప్పారు. ఈ ప్రక్రియ ప్రారంభించే సమయానికి 12 గంటలైంది. అప్పటివరకు వేచివున్న వృద్ధులు, దివ్యాంగులు పింఛను తీసుకోవాల్సి వచ్చింది.

శ్రీవారి సన్నిధిలో కర్ణాటక హైకోర్టు జడ్జి

తిరుమల శ్రీవారిని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెఎస్ ముదుగల్ శనివారం దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించగా, అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

– తిరుమల

దుర్గమ్మ సేవలో సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు

ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహేశ్వరి శనివారం దర్శించుకున్నారు. ఆయనతోపాటు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రరాయ్ విచ్చేశారు. ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని న్యాయమూర్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనం, ఆలయ చైర్మన్ రాధాకృష్ణ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, పట్టువస్త్రాలను అందజేశారు.

– ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ)

జస్టిస్ మహేశ్వరికి అమ్మవారి ప్రసాదాలు అందజేస్తున్న దుర్గగుడి చైర్మన్ రాధాకృష్ణ, పక్కనే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రరాయ్

సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమణ

వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయంలో ఘనంగా 5వ స్నాతకోత్సవం

మాట్లాడుతున్న మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ

తాడికొండ: సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, పట్టభద్రులైన యువకులు దేశానికి ఉపయోగపడే ఆవిష్కరణలతో ప్రగతికి బాటలు వేయాలని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఉద్ఘాటించారు. శనివారం గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం నేలపాడులోని వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయం 5వ స్నాతకోత్సవాల్లో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి , సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో జూనియర్ కళాశాలలో చదివి మొదటి స్థానంలో నిలిచిన ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులకు వీఐటీ-ఏపీ విశ్వ విద్యాలయంలో ఉచిత విద్య, వసతి సౌకర్యాలను అందించే స్టార్స్ పథకం చాలా గొప్ప కార్యక్రమమని కితాబిచ్చారు. గౌరవ అతిథి రాజీవ్ వర్మ (సీనియర్ డైరెక్టర్, శ్యాంసంగ్ ఎలక్ట్రానిక్స్, బెంగళూరు) మాట్లాడుతూ.. కష్టపడి, అంకితభావంతో పనిచేసే విద్యార్థులు సవాళ్లు, సమస్యలు ఎదురైనా వాటినుంచి తమ విజయాలకు బాటలు వేసుకుని జీవితంలో అభివృద్ధి చెందుతారని చెప్పారు. స్నాతకోత్సవం అనేది అంతం కాదని అది నిరంతర అభ్యాసానికి నాంది అని అన్నారు. వీఐటీ ఫౌండర్ అండ్ చాన్సలర్ జి.విశ్వనాథన్ మాట్లాడుతూ.. తమ విశ్వ విద్యాలయం అకడమిక్ ఎక్సలెన్స్‌ను పెంపొందించడం, భవిష్యత్ నాయకులను రూపొందించడంలో అంకిత భావంతో ఉందన్నారు. స్నాతకోత్సవంలో క్లాస్ ఆఫ్ 2025కు చెందిన 3,117 మంది పట్టభద్రులు డిగ్రీ పట్టాలను ముఖ్యఅతిథుల చేతుల మీదుగా అందుకున్నారు. 28 మంది బంగారు పతకాలు, 126 మంది ర్యాంకులు సాధించారు. కార్యక్రమంలో వీఐటీ వైస్ ప్రెసిడెంట్ శంకర్ విశ్వనాథన్, జీవీ సెల్వం, వైస్ చాన్సలర్ ఎస్వీ కోటారెడ్డి, రిజిస్ట్రార్ జగదీష్ చంద్ర ముదిగంటి, అకడమిక్స్ డీన్ ఎన్.మధుసూదనరావు, డిప్యూటీ డైరెక్టర్ (స్టూడెంట్ వెల్ఫేర్) ఖాదీర్ పాషా పాల్గొన్నారు.

నేడే ఎల్‌వీఎం3-ఎం5 ప్రయోగం

ప్రారంభమైన కౌంట్‌డౌన్

నేటి సాయంత్రం 5.26 గంటలకు నింగిలోకి సీఎంఎస్-03 ఉపగ్రహం

ఎల్‌వీఎం3-ఎం5 ఉపగ్రహ వాహకనౌక

సూళ్లూరుపేట/తిరుమల: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లోని రెండో ప్రయోగవేదిక నుంచి ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ ద్వారా 4,400 కిలోల బరువు కలిగిన సీఎంఎస్-03 అనే సమాచార ఉపగ్రహాన్ని ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు ప్రయోగించనున్నారు. దీనికి సంబంధించి శనివారం సాయంత్రం 5.26 గంటలకు ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్ కౌంట్‌డౌన్ ప్రక్రియను ప్రారంభించారు. శనివారం ఉదయాన్నే షార్‌కు వచ్చిన ఆయన ప్రయోగవేదిక మీదున్న రాకెట్‌ను పరిశీలించిన అనంతరం సహచర శాస్త్రవేత్తలతో ప్రయోగంపై ప్రత్యేకంగా సమీక్షించారు. 4,400 కిలోల బరువు కలిగిన సీఎంఎస్-03 కమ్యూనికేషన్ ఉపగ్రహం బహుళ-బ్యాండ్ కమ్యూనికేషన్ ఉపగ్రహం కావడం విశేషం.

శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్: తిరుమల శ్రీవారిని ఇస్రో చైర్మన్ నారాయణన్ శనివారం దర్శించుకున్నారు. షార్ నుంచి ఆదివారం సీఎంఎస్-03 ఉపగ్రహాన్ని ప్రయోగించనున్న నేపథ్యంలో ఆయన శనివారం ఉదయం వీఐపీ విరామ సమయంలో ఇస్రో శాస్త్రవేత్తలతో కలిసి స్వామి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. సీఎంఎస్-03 ఉపగ్రహం నమూనాను శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు చేశారు.

మమ్మల్ని ప్రశ్నిస్తే చంపేస్తాం!

టీడీపీ దళిత సర్పంచ్‌కు సొంత పార్టీ నాయకుల బెదిరింపులు

కర్నూలు జిల్లా దొడ్డి బెళగల్‌లో ఘటన

కోసిగి: 'మమ్మల్నే ప్రశ్నిస్తావా?' అంటూ టీడీపీకి చెందిన దళిత మహిళా సర్పంచ్‌ను అదే పార్టీకి చెందిన నేతలు బెదిరించారు. వివరాలు.. కర్నూలు జిల్లా కోసిగి మండలం దొడ్డి బెళగల్ గ్రామంలో శనివారం పింఛన్ల పంపిణీకి మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ రాఘవేంద్రరెడ్డి హాజరయ్యారు. అదే సమయంలో గ్రామ సర్పంచ్ పద్మమ్మ, ఆమె భర్త రామయ్య అక్కడికి వచ్చారు. గ్రామంలో జరుగుతున్న కార్యక్రమానికి సర్పంచ్‌నైన తనను ఆహ్వానించలేదంటూ రాఘవేంద్రరెడ్డి ఎదుట పద్మమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కనీస సమాచారం ఇవ్వాలని మీకు కూడా అనిపించలేదా? అని నిలదీశారు. ఇంతలో గ్రామ టీడీపీ నాయకులు గడ్డం గోపాల్, నరసారెడ్డి.. సర్పంచ్ పద్మమ్మ, ఆమె భర్తపై విరుచుకుపడ్డారు. అతి మీరితే చంపేస్తామంటూ గోపాల్ హెచ్చరించాడు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు కలుగజేసుకుని వారిని శాంతింపజేశారు. దళితులమని చిన్న చూపు చూస్తున్నారా? అధికార పార్టీలో ఉన్నామా లేక ప్రతిపక్ష పార్టీలో ఉన్నామా? అంటూ రామయ్య ప్రశ్నించారు. దీంతో రాఘవేంద్రరెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయారు. టీడీపీ నాయకుల బెదిరింపులపై ఎస్ఐ రమేష్‌రెడ్డికి సర్పంచ్ ఫిర్యాదు చేశారు. ఈ ఘటనను టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి అనుచరవర్గమైన ఎంపీటీసీ రాజు, వీరారెడ్డి, మహాదేవా, హనుమంతు, వీరేష్, అంపయ్య, దేవన్న ఖండించారు.

జనవరిలో క్రెడాయ్ 'ప్రాపర్టీ షో

సాక్షి, అమరావతి : కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(క్రెడాయ్) విజయవాడ చాప్టర్ ఆధ్వర్యంలో జనవరిలో ప్రాపర్టీ షో నిర్వహించనున్నట్టు చాప్టర్ చైర్మన్ సి.సతీష్‌బాబు, అధ్యక్షుడు జీఎస్ఆర్ మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి కె.రఘురామ్ తెలిపారు. ప్రాపర్టీ షో బ్రోచర్‌ను శనివారం విజయవాడలో ఏపీ రెరా చైర్మన్ ఎ.శివారెడ్డి ఆవిష్కరించారు. జనవరి 9, 10, 11 తేదీల్లో ఈ షో నిర్వహించనున్నట్టు వారు వెల్లడించారు.

సాక్షి ఫ్యామిలీ
గుంటూరు
ఆదివారం ॥ 2-11-2025



'ఎప్పటికీ ఇలానే ఉంటావా... పెరగవా?'... మొక్కని ముద్దుగా విసుక్కున్నారు సీత. ఆశ్చర్యం... తర్వాత ఆ మొక్కలో పెరుగుదల కనిపించింది. ఆమె తాకితే గాలి లేకపోయినా మొక్క ఊగుతుంది. మొక్కల పట్ల సీత చూపించే మమకారం ఆ స్థాయిలో ఉంటుంది. 'ఏంటీ ఎవరైనా ఏమైనా అన్నారా... నాతో చెప్పు'... గిన్నె కోడిని దగ్గరకు తీసుకుని అడిగారు సీత.. 'అవును' అన్నట్లు మరో కోడి వైపు చూసింది గిన్నె కోడి. మూగ జీవాలతో సీత కమ్యూనికేట్ అయ్యే విధానం ఇలా ఉంటుంది. విచిత్రంగా ఉందా! సీత ఇన్‌స్టాగ్రామ్ చూడండి. ఆ ప్రేమ మనకూ అర్థమవుతుంది. సీత ఎంత గొప్పగా నటిస్తారో మనకు తెలుసు. తెరవెనక ఆమె మొక్కలను, చెట్లను, మూగజీవాలను ప్రేమిస్తారు. 'సీతావనం నేచురల్ ఫామ్'లోకి వెళ్లిపోతే, ఆమెది పూర్తిగా వేరే ప్రపంచం. అదొక ప్రేమవనం. ఆ ప్రపంచం ఎలా ఉంటుందో 'సాక్షి'తో నటి సీత ప్రత్యేకంగా పంచుకున్నారు.

సీత

సీతావనం

● నా చిన్నప్పుడు హాలిడేస్‌కి మా అమ్మమ్మవాళ్లింటికి వెళ్లేదాన్ని. మా అమ్మ తోడబుట్టినవాళ్లు మొత్తం పదకొండుమంది. మా పొలంలో పండించిన బియ్యం, కూరగాయలు అవీ చూసినప్పుడు నాకు భలే అనిపించేది. వంకాయలు, బెండకాయలు కోస్తున్నప్పుడు బాగా అనిపించేది. ఎప్పటికైనా ఫామింగ్ చేయాలనే ఆలోచన నాకు అప్పుడే మొదలైంది. అయితే అనుకోకుండా సినిమా హీరోయిన్‌ని కావడం, బిజీ కావడం, పెళ్లి, పిల్లల వల్ల ఆ ఇష్టాన్ని పక్కన పెట్టాల్సి వచ్చింది. కెరీర్ నుంచి కొంచెం బ్రేక్ కూడా తీసుకున్నాను. మళ్లీ నటించడం మొదలుపెట్టాను. ఫైనల్లీ కాస్త టైమ్ దొరకడంతో ముందు 'రూఫ్ టాప్' గార్డెనింగ్ మొదలుపెట్టాను. మొక్కలు పెరుగుతుంటే చాలా ఆనందంగా అనిపించింది. ఇక నెక్స్ట్ ఏంటి? అనుకుని ఒక 'ఫామ్' ఏర్పాటు చేసుకోవాలనుకున్నాను. కాంచీపురంలో ఫామ్ హౌస్‌ని ప్లాన్ చేసుకున్నాను.

● కాంచీపురంలోని నా 'సీతావనం ఫామ్'లో రకరకాల పండ్లు, కూరగాయలు పెంచడంతో పాటు గేదెలు, మేకలు, గాడిదలు, కోళ్లు... ఇలా చాలా ఉన్నాయి. ఫామ్ అనేది నా కల మాత్రమే కాదు... మా అమ్మగారిది కూడా. ఈ మధ్యే అమ్మ దూరమయ్యారు. అయితే తన కల నెరవేర్చగలిగినందుకు ఆనందంగా ఉంది. షూటింగ్ లేనప్పుడు కాంచీపురం వెళ్లిపోతాను. ఫామ్‌లో చిన్న ఇల్లు కట్టుకున్నాను. మొక్కలు, చెట్లు, మూగ జీవాల మధ్య ఉన్నప్పుడు నాకు 'దేవలోకం'లో ఉన్నట్లుగా అనిపిస్తుంటుంది.

● ఇప్పుడు మనం తింటున్న ఆహారం దాదాపు కలుషితమే. అయితే నేచురల్ ఫామింగ్ అనేది చాలా కష్టం. నేను కొంచెమే పండిస్తాను కాబట్టి ఓకే. కానీ పంట లార్జ్ స్కేల్‌లో ఉన్నప్పుడు కొన్ని 'ప్రిజర్వేటివ్స్' వాడతారు. మరి... పండించినవి పాడవ్వకుండా ఉండాలంటే వాళ్లకు తప్పదు. నేను నా ఫ్యామిలీ వరకే పండించుకుంటాను కాబట్టి ప్రిజర్వేటివ్స్‌తో నాకు పని లేదు. ఏడాదికి 20 నుంచి 25 మూటల బియ్యం వస్తే... మాకు, మా బంధువులకే సరిపోతుంది. కూరగాయలు, పండ్లు కూడా మావాళ్లకు పంపించేస్తాను. మనం పండించుకున్నవాటికి, బయట కొనుక్కున్న వాటికి తాజాదనం, రుచిలో చాలా తేడా ఉంటుంది.

● ఫామింగ్‌ని కమర్షియలైజ్ చేయాలనే ఆలోచన ప్రస్తుతానికి లేదు. కానీ అందరికీ నేచురల్ ఫుడ్ అందించాలనే లక్ష్యం ఉంది. లార్జ్‌స్కేల్‌లో అందివ్వాలనుకున్నప్పుడు ఉచితంగా ఇవ్వలేం కదా. అయితే ఎలాంటి కలుషితాలు లేకుండా ఆర్గానిక్ ఫుడ్ అందించడమంటే ఇతరుల ఆరోగ్యానికి మేలు చేసినట్లే.

● మంచి ఆహారం తీసుకున్నప్పుడు మన శారీరక ఆరోగ్యం బాగుంటుందనేది అందరికీ తెలిసిందే. ఫామింగ్ వల్ల 'మెంటల్ హెల్త్' కూడా బాగుంటుంది. నేను ఎప్పుడైతే 'రూఫ్ టాప్ గార్డెనింగ్' మొదలుపెట్టానో అప్పుడే మానసికంగా రిలాక్స్‌గా ఉంటున్న విషయం నాకు అర్థమైంది. ఫామింగ్ మొదలుపెట్టాక మనుషులతో కమ్యూనికేట్ కావడం తగ్గిపోయింది. మొక్కలు, చెట్లతో కమ్యూనికేట్ అవుతున్నాను.

● మొక్కలు, మూగజీవాలు మన ఫీలింగ్స్‌ని అర్థం చేసుకుంటాయి. మనం ఏడిస్తే అవీ ఏడుస్తాయి. ఈ మాటలు కొందరికి విచిత్రంగా అనిపించొచ్చు. కానీ స్వయంగా అనుభవించినవారికి అర్థం అవుతుంది. చెబితే పిచ్చి అనుకుంటారేమో కానీ నేను మాట్లాడినప్పుడు ఆ మూగ జీవాలు కూడా నాతో కమ్యూనికేట్ అవుతాయి. అది నాకు మాత్రమే అర్థం అవుతుంది. అలాగే మన 'టచ్' కూడా వాటికి ముఖ్యం. నేను ఒక్కో చెట్టుని తాకుతూ వెళుతుంటాను. అప్పుడు గాలి లేకపోయినా అవి ఊగుతాయి. మన స్పర్శ వాటిని అంత ఆనందపరుస్తుంది. నేను ఇన్‌స్టాగ్రామ్‌లో రెండు మూడు రీల్స్ పెట్టాను. అవి చూస్తే మీకు అర్థం అవుతుంది. ఓ రెండు మూడు నెలలు ఫామ్‌కి వెళ్లడానికి కుదరక, ఆ తర్వాత వెళ్లినప్పుడు గేదె పక్కన కూర్చుని, 'మునియన్ (వాచ్‌మేన్ పేరు) బాగా చూసుకుంటున్నాడా... సరిగ్గా తిండి పెడుతున్నాడా... మమ్మీ దగ్గర చెప్పు' అని అడిగితే 'ఇస్తున్నాడు' అన్నట్లు వేగంగా తలూపింది. ఆ రీల్ పోస్ట్ చేశాను. ఇంకోటి ఏంటంటే... చిన్నది చాలా నాటీ. నన్ను చూడగానే ఎగురుతుంది. నేను దాంతో 'ఏంటి ఇంత నాటీ'గా ఉంటావ్? అని అడిగితే, అమ్మకు తన బిడ్డను ఏదో అంటున్నానని అర్థం అయి, నా మీద మీదకు వచ్చింది (నవ్వుతూ). నాకే ఆశ్చర్యంగా ఉంటుంది. మనకీ, వాటికీ ఉన్న ఒకే ఒక్క తేడా... మనం మాట్లాడగలం... అవి మాట్లాడలేవు... అంతే.

● షూటింగ్ కోసం ఎక్కడికి వెళ్లినా నా మనసంతా నా ఫామ్‌లో ఉన్న నా పిల్లల పైనే ఉంటుంది. వాచ్‌మేన్ సరిగ్గా నీళ్లు పెట్టాడా? టైమ్‌కి ఆహారం పెట్టాడా... వంటివి కెమెరాలో చెక్ చేసుకుంటాను. ఇక రాత్రి నేను నిద్రపోయే ముందు ఫామ్‌ని ఓసారి కెమెరాలో చూస్తాను. నాలుగు గేదెలు, ఆ తర్వాత ఒక గాడిద, ఆ తర్వాత మేకలు వరుసగా నిద్రపోతుంటాయి. అవి అలా ఒకేచోట హ్యాపీగా నిద్రపోతుంటే నాకు చాలా హ్యాపీగా ఉంటుంది.

– డి.జి. భవాని

> మనం తింటున్న ఆహారాన్ని మనమే పండించుకోవాలనే ఆలోచన నాకు నా పెద్దవాళ్లని చూసి కలిగింది. సందర్భం, సమయం కుదిరినప్పుడు కచ్చితంగా చేయాలనే ధ్యేయంతో పెరిగాను. అనుకున్నట్లే చేయగలిగాను. సహజమైన పద్ధతిలో మన ఆహారాన్ని మనం పండించుకోవడంకన్నా మంచి బహుమతి ఇంకోటి ఉండదన్నది నా ఫీలింగ్. 'ఐయామ్ రియల్లీ ఎంజాయింగ్'.

తన 'సీతావనం నేచురల్ ఫామ్'లో మొక్కలు – మూగజీవాలతో సీత

> నేను పెట్టిన మొక్కకు పువ్వులు పూయలేదనుకోండి... అప్పుడు ఆ మొక్కతో 'నీకేం తక్కువ చేశాను... బాగానే చూసుకుంటున్నా' కదా అని మాట్లాడతాను. ఆ మాటలు దానికి అర్థం అవుతాయి. పువ్వులు పూయిస్తుంది. అలాగే చెట్టు పెరగనప్పుడు 'ఎప్పుడూ ఇలానే ఉండిపోతావా... పెరగనే పెరగవా' అని నా బాధనంతా వెళ్లగక్కుతాను. అది పెరుగుతుంది. వాటికి నీళ్లు మాత్రమే పోస్తే సరిపోదు... ప్రేమ కూడా ఇవ్వాలి. నేను ఫామ్ హౌస్‌లో లేనప్పుడు వాచ్‌మేన్ నీళ్లు పోస్తాడు. కానీ ప్రేమను ఇవ్వలేడు కదా. అందుకే నేను వెళ్లినప్పుడల్లా ప్రేమను పంచుతాను. నేను అక్కడ ఉన్నప్పుడు రెండు పూటలా నేనే నీళ్లు పోస్తాను. వాటితో మాట్లాడుతూ, తాకుతూ ప్రేమను పంచుతాను.

● నా ఫామ్‌లో గిన్ని కోళ్లు కూడా ఉన్నాయి. ఒకసారి నేను కూర్చుని ఉంటే... నా దగ్గరకు వచ్చి కాళ్లెత్తుతూ ఏదో చెప్పాలని ప్రయత్నం చేసింది. నాకేం అర్థం కాలేదు. బాధగా కనిపించింది. 'ఏంటమ్మా... ఎవరైనా గొడవపడ్డారా? ఏమైనా అన్నారా?' అంటే, వెనక్కి తిరిగి చూసింది. దూరంగా ఇంకో కోడి అలిగినట్లు మునగదీసుకుని కూర్చుని ఉంది. వెంటనే దాన్ని తీసుకొచ్చి, 'ఏంటీ తనతో ఎందుకు మాట్లాడటంలేదు. చూడు... ఎలా ఉందో' అన్నాను. 'అమ్మ దగ్గర చెబితే సాల్వ్ చేస్తుంది' అని దాని నమ్మకం. ఈ రీల్ కూడా నా ఇన్‌స్టాలో ఉంది. ఇక ఇదే గిన్ని కోడి గురించి ఇంకోటి చెబుతాను. నాతో మాట్లాడటానికి ఎవరైనా కొత్తవాళ్లు వస్తే... వాళ్లని పొడవడానికి వెళ్లిపోతుంది. నేను చాలా రోజుల తర్వాత వెళితే, నా మీదకు ఎగురుతుంది. దానికి బలం చాలా ఎక్కువ. ఇన్ని రోజులు ఎందుకు రాలేదు అని అలా ఎగురుతూ ఎక్స్‌ప్రెస్ చేస్తుంది. ఆ రోజు నా చేతిలో ఒక కర్ర ఉంటే, కోపంగా దాన్ని లాగి కిందపడేసింది. నాకైతే నవ్వాగలేదు. నేను ఫామ్‌హౌస్‌కి వెళ్లిపోతే బయటకు రానే రాను.

● రికార్డ్

స్వస్థ్ నారీ
ముచ్చటగా మూడు రికార్డులు

కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ ప్రచార కార్యక్రమం 'స్వస్థ్ నారి, సశక్త్ పరివార్ అభియాన్' (ఎస్ఎన్ఎస్పీఏ) మూడు గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లను సాధించింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం... ఈ ప్రచారం దేశంలోని ప్రతి జిల్లాకు చేరింది. 19.7 లక్షల ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఆరోగ్య వేదికలలో 11 కోట్ల మందికి పైగా పాల్గొన్నారు.

ఒకే నెలలో 3.21 కోట్ల మందికి పైగా హెల్త్‌కేర్ ప్లాట్‌ఫామ్‌లో పేర్లు నమోదు చేసుకోవడం, రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం ఒకేవారంలో అత్యధికంగా 9.94 లక్షల మంది పేర్లు నమోదు చేసుకోవడం, హెల్త్ స్క్రీనింగ్ కోసం రాష్ట్ర స్థాయిలో ఒకే వారంలో 1.25 లక్షల మంది ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవడానికి సంబంధించి 'ఎస్ఎన్ఎస్పీఏ' గిన్నిస్ రికార్డ్‌లు సొంతం చేసుకుంది.

'ఎస్ఎన్ఎస్పీఏ' ప్రచార కార్యక్రమాలలో భాగంగా 1.78 కోట్లమందికి పైగా రక్తపోటు, 1.73 కోట్ల మంది డయాబెటిస్, 69.5 లక్షల మందికి నోటి క్యాన్సర్ పరీక్షలు, 1.51 కోట్ల మందికి రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. 1.43 కోట్ల వ్యాక్సిన్ డోసులు ఇవ్వబడ్డాయి. క్షయవ్యాధికి సంబంధించి 85.9 లక్షలకు పైగా మహిళలకు పరీక్షలు నిర్వహించారు.

కౌన్సెలింగ్, వెల్‌నెస్ సెషన్‌లలో 2.14 కోట్ల మంది పాల్గొన్నారు.

'మై భారత్' వాలంటీర్ల క్రియాశీల భాగస్వామ్యంతో 2.68 లక్షల మందికి పైగా నిక్షయ్ మిత్ర ప్రచారం కోసం పేరు నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ జాతీయ టీబీ నిర్మూలన క్యాక్రమం (ఎన్‌టిఇపి) కింద క్షయ రోగులకు అండగా ఉండే వ్యక్తులకు 'నిక్షయ్ మిత్ర' బిరుదు ప్రదానం చేస్తారు.

● సమ్‌థింగ్ స్పెషల్

క్యాష్‌లెస్ సెలబ్రేషన్

పెళ్లి వేడుకలలో కట్నాలు చదివించే ప్రక్రియ ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదు. కొందరు కవర్‌లలో డబ్బులు పెట్టి ఇస్తారు. కట్నాల కోసం ఒక వ్యక్తి నోట్‌బుక్ పట్టుకొని ఒక మూల కూర్చోవడం కూడా చూస్తుంటాం. అయితే అసలు సిసలు ఆశ్చర్యం ఏమిటంటే... కేరళలోని ఒక పెళ్లి వేడుకలో వధువు తండ్రి క్యూఆర్ కోడ్ స్టిక్కర్ షర్ట్‌కు తగిలించుకొని కనిపించడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

పెళ్లికి వచ్చిన అతిథులు ఆయన దగ్గరకు వచ్చి క్యూఆర్ కోడ్ ద్వారా కానుకలను సమర్పించుకున్నారు. 'క్యాష్‌లెస్ సెలబ్రేషన్' అని ఈ వివాహానికి పేరు పెట్టారు కొందరు.

'ఇక ఎన్వలప్ కవర్‌లతో పనిలేదు'

'టెన్షన్ అక్కర్లేదు. డబ్బులన్నీ వైట్‌లోనే!'

'ఆధునిక భారతంలో ఆధునిక ఐడియాలు'... ఇలాంటి కామెంట్స్ ఒకవైపు...

'సాంకేతిక సౌలభ్యం సంగతేమిటో గానీ... ఇలాంటి వాటి వల్ల హుందాతనం మాత్రం కోల్పోతాం' లాంటి చురకలు కూడా కనిపించాయి.

● లాంగ్ కోవిడ్‌తో బాధపడ్డ మహిళల్లో

రుతుస్రావ బాధలు మరింత సుదీర్ఘంగా!

డాక్టర్
మాధురి మొవ్వ
సీనియర్ ఆబ్‌స్టెట్రీషియన్, గైనకాలజిస్ట్ & లాపరోస్కోపిక్ సర్జన్

అప్పట్లో కోవిడ్ బారినపడటంతో పాటు దాని లక్షణాలు చాలాకాలంపాటు కొనసాగిన లాంగ్ కోవిడ్‌తోనూ బాధపడ్డ మహిళల్లో రుతుస్రావకాలం మరింత సుదీర్ఘంగా ఉంటోందంటూ ఓ అధ్యయనంలో తేలింది. ఈ పరిశోధన అంశాలను సైన్స్ / మెడికల్ జర్నల్ అయిన 'నేచర్'లో ప్రచురితమయ్యాయి. కోవిడ్ అంటే ఏమిటో అందరికీ తెలిసిందే. ఇక లాంగ్ కోవిడ్ కూడా చాలామందికి గుర్తుండే ఉంటుంది. దాని గురించి పెద్దగా తెలియనివాళ్ల కోసం 'లాంగ్ కోవిడ్' అంటే ఏమిటో చూద్దాం.

లాంగ్ కోవిడ్ అంటే...

అప్పట్లో కోవిడ్ పాజిటివ్ సమయంలో బాధితుల్లో కొన్ని లక్షణాలు కనిపించేవి. ఉదాహరణకు జ్వరం వచ్చి తగ్గాక విపరీతమైన నీరసం, నిస్సత్తువలతో పాటు రుచి, వాసనలు తెలియకపోవడం వంటి లక్షణాలు కనిపించేవి. ఇక కొంతకాలం తర్వాత కరోనా వైరస్ తాలూకు చురుకుదనం దేహంలో బాగా తగ్గిపోయాక కోవిడ్–19 పరీక్షలు చేయిస్తే... వాటిల్లో నెగెటివ్ వచ్చిన తర్వాత కూడా కొందరిలో కోవిడ్ తాలూకు లక్షణాలు కొనసాగుతూ ఉండేవి. అలా కొనసాగుతున్న లక్షణాలను డాక్టర్లు 'లాంగ్ కోవిడ్'గా చెప్పేవారు.

కోవిడ్ ఇన్ఫెక్షన్ వచ్చి తగ్గిపోయిన తర్వాత కొందరిలో చాలా కాలం వరకు కొన్ని రకాల సమస్యలు బాధితులను వేధిస్తూ ఉండేవి. ఒక ఇన్ఫెక్షన్ వచ్చి తగ్గాక ఆ తర్వాత కూడా కొన్ని సమస్యలు కనిపిస్తూనే ఉంటాయనీ, అవన్నీ చాలా సాధారణమంటూ మొదట్లో వైద్యులు కొట్టిపారేసినా, తర్వాత్తర్వాత మాత్రం ఇవి ఒక కొత్తరకమైన జబ్బుని సూచిస్తున్నట్లు కనిపించాయంటూ డాక్టర్లలో చాలామంది పేర్కొన్నారు. అలా నెగెటివ్ ఫలితాలు వచ్చాక కూడా అనేక జబ్బుల తాలూకు లక్షణాలు కనిపించడాన్ని 'లాంగ్ కోవిడ్'గా వ్యవహరించారు.

మహిళా లాంగ్‌కోవిడ్ బాధితుల్లో రుతుస్రావ కాలమూ సుదీర్ఘమే...

లాంగ్‌కోవిడ్ బారినపడ్డ చాలామంది మహిళల్లో... (ఆ జబ్బు బారిన పడని మహిళలతో పోలిస్తే) రుతుస్రావ సమయం (మెన్‌స్ట్రువల్ సైకిల్స్) చాలా సుదీర్ఘకాలం పాటు కొనసాగుతున్నాయంటూ కొన్ని అధ్యయనాల్లో తేలింది. అంతేకాదు... కోవిడ్ బారిన పడని వాళ్లతో పోలిస్తే... లాంగ్‌కోవిడ్ బాధితుల్లో రుతుసమయంలో రక్తస్రావం కూడా చాలా ఎక్కువేనని తేలింది. ఇంకా చెప్పాలంటే పీరియడ్స్‌కీ, పీరియడ్స్‌కీ మధ్యకాలంలో కూడా వాళ్లలో రక్తస్రావం కనిపించిందని ఆ అధ్యయనంలో వెల్లడయ్యింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40 కోట్ల మంది మహిళలు లాంగ్‌కోవిడ్ బారిన పడి, తర్వాత నెమ్మదిగా కోలుకున్నారంటూ ఆ అధ్యయనంలోని గణాంకాలు వెల్లడించాయి.

లాంగ్‌కోవిడ్‌కు ఉన్న మరికొన్ని పేర్లు...

అమెరికన్ హెల్త్ సంస్థ అయిన ఎన్ఐహెచ్ వారు దీనికి 'పీఏఎస్‌సీ' అని పేరు పెట్టారు. అంటే 'పీఏఎస్‌సీ' అనే సంక్షిప్త నామానికి విస్తరణే 'పోస్ట్ అక్యూట్ సీక్వెల్ ఆఫ్ కోవిడ్ 19'. ఈ లక్షణాలతో బాధపడే వారిని 'లాంగ్ హాలర్స్' అని కూడా కొందరు పిలిచారు. మరి కొంతమంది దీన్ని 'ఆన్ గోయింగ్ సింప్టమాటిక్ కోవిడ్ 19' అనీ లేదా 'క్రానిక్ కోవిడ్–19 సిండ్రోమ్' అని కూడా పేర్కొన్నారు.

పేషెంట్లే కనిపెట్టిన జబ్బు...

సాధారణంగా ప్రపంచంలో అత్యధికమైన జబ్బులను డాక్టర్లు కనిపెడతారు. అయితే ఈ లాంగ్ కోవిడ్ మాత్రం పేషెంట్లు కనిపెట్టి వాళ్ల డాక్టర్లను అప్రమత్తం చేశారు. మొదట్లో చాలా మంది డాక్టర్లు ఈ విషయం చెప్పిన పేషెంట్ల వాదనను కొట్టిపడేశారు. వాస్తవానికి లాంగ్ కోవిడ్ అనే పేరుని 'ఎలీసా పెరెగో' అనే ఇటలీకి చెందిన బాధిత పేషెంట్ మొట్టమొదటిసారిగా వాడారు. లాంగ్ కోవిడ్ అనేది ఒక ప్రత్యేకమైన జబ్బు అనీ, దాన్ని అర్థం చేసుకోవడానికీ, చికిత్స చేయటానికి ప్రత్యేకమైన శ్రద్ధ అవసరమవుతోందని ప్రపంచ వ్యాప్తంగా చాలామంది డాక్టర్లు గుర్తించారు.



హెల్త్

గుండె రంధ్రాలా..? గుబులొద్దు!

ఎం.ఎస్.ఎస్. ముఖర్జీ
సీనియర్ కార్డియాలజిస్ట్

కొంతమంది చిన్నపిల్లల్లో వారి పసివయసులో కనిపించే గుండె రంధ్రాలు తల్లిదండ్రులను చాలా ఆందోళనలో ముంచెత్తుతాయి. ఇలా పిల్లల గుండెల్లో రంధ్రాలు కనిపించడానికి కారణముంది. మహిళ గర్భవతిగా ఉన్నప్పుడే ఒక పొడవాటి పైప్ వంటి నిర్మాణం నుంచి శిశువు గుండె రూపుదిద్దుకుంటుంది. ఈ క్రమంలో ఆ పైప్ లాంటి నిర్మాణం నుంచే గుండె తాలూకు వివిధ భాగాలు అభివృద్ధి చెందుతాయి. ఇలా అభివృద్ధి చెందే క్రమంలో కొన్ని రంధ్రాలు ఉండిపోతాయి.

రంధ్రాలకు కారణాలు...

దాదాపు పిల్లలందరిలోనూ గుండె అభివృద్ధి చెందే సమయంలో ముందుగా ఏర్పడ్డ రంధ్రాలు ఆ తర్వాతి కాలంలో పూర్తిగా పూడుకుంటాయి. అయితే కేవలం కొద్దిమంది చిన్నారుల్లో మాత్రం గుండె రూపొందే క్రమంలో ఏర్పడ్డ రంధ్రాలు వాటంతట అవే పూడుకుపోవు. కొన్ని సందర్భాల్లో జన్యుపరమైన అంశాలూ ఈ రంధ్రాలకు కారణమవుతాయి.

అప్పుడేమవుతుందంటే...

ఏట్రియల్ లేదా వెంట్రికల్ గదుల గోడల మధ్య పుట్టుకతో ఏర్పడే ఇలాంటి రంధ్రాల కారణంగా... రక్తం ఒక గది నుంచి మరొక గదిలోకి ప్రవహించి, తిరిగి ఆక్సిజన్ కోసం మళ్లీ మళ్లీ ఊపిరితిత్తుల్లోకి చేరుతుంటుంది. దాంతో ఊపిరితిత్తులపై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుంది.

చాలావరకు వాటంతట అవే పూడుకునేలా...

గుండెలో రంధ్రాలు కనిపించిన వెంటనే వాటికి సర్జరీ చేయాల్సిన అవసరం లేదు. మరీ ప్రమాదకరమని భావించిన కేసుల్లో తప్ప... చాలా సందర్భాల్లో డాక్టర్లు కొన్ని రకాల మందులు వాడుతూ కొంతకాలం వేచిచూస్తారు.

పుట్టుకతో గుండెలో రంధ్రాలతో జన్మించేవారిలో 25 – 30 శాతం మంది వీఎస్‌డీ లోపం అనే సమస్యతో బాధపడుతుంటారు. ఇలాంటి రంధ్రాలు పూడ్చటానికి మొదట్లో సర్జరీ మాత్రమే అందుబాటులో ఉండేది. ఇలా సర్జరీ చేయాల్సి వచ్చినప్పుడు ఆ పిల్లల్ని సర్జరీ తాలూకు గాయం బాధించడంతో పాటు శస్త్ర చికిత్స తాలూకు మచ్చలు కూడా శాశ్వతంగా మిగిలిపోయేవి. కానీ ఇప్పుడు వైద్యశాస్త్రంలో వచ్చిన అత్యాధునిక పురోగతి వల్ల ఇలాంటి పిల్లలకు అలాంటి అసౌకర్యం, నొప్పి లేకుండా గుండెలోని రంధ్రాలను పూడ్చటం చాలా సాధారణమైన వైద్య ప్రక్రియగా మారిపోయింది. ఇందుకోసం అప్పుడు సర్జరీ అవసరమే లేదు. మొదట గజ్జల్లో ఉండే రక్తనాళాల ద్వారా కార్డియాక్ కేథటర్‌ను సూది ద్వారా పంపి గుండె పనితీరును తెలుసుకుంటారు. అలాగే గుండె రంధ్రం పరిమాణంతో పాటు దాని తీరును రేడియోకాంట్రాస్ట్ ను ఇంజెక్ట్ చేసి తెలుసుకుంటారు. ఆ తర్వాత రంధ్రాన్ని మూసివేసే ప్రక్రియను చేపడతారు. ఈ చికిత్స పూర్తయ్యాక గుండెలోకి పంపిన కేథటర్స్ అన్నింటినీ తొలగిస్తారు. ఆ తర్వాత ఎకోకార్డియోగ్రామ్ పరీక్ష చేసి రంధ్రం పూడుకుందా లేదా అన్నది డాక్టర్లు నిర్ధారణ చేస్తారు. కాబట్టి ఇప్పుడు చిన్నపిల్లల్లో కనిపించే ఇలాంటి గుండెరంధ్రాల విషయంలో పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

అయితే ఏఎస్‌డీ, వీఎస్‌డీ మాత్రమే కాకుండా ఇంకా అనేక రకాలైన గుండెకు సంబంధించిన పుట్టుకతో వచ్చే సమస్యలు ఉంటాయి. వాటిలో కొన్నివాటికి (టీఏపీవీసీ, టీజీఏ వంటి వాటికి) చిన్నవయసులోనే ఆపరేషన్ అవసరం పడవచ్చు.

● ఫాస్ట్ ఎక్కువగా... పోస్ట్ తక్కువగా..?

మీరు బార్డర్‌లైన్‌లోకి వచ్చినట్టే!

డయాబెటిస్ నిర్ధారణ కోసం పొద్దున్నే పరగడుపున (ఫాస్టింగ్) ఒకసారి రక్తపరీక్షా, అలాగే ఏదైనా తిన్నాక దాదాపు రెండు గంటల తర్వాత మరోసారి రక్త పరీక్ష చేస్తారు. ఫాస్టింగ్, పోస్ట్ లంచ్ అని పిలిచే ఆ పరీక్షల్లో... ఫాస్టింగ్‌లో 100 పోస్ట్ లంచ్‌లో 140 ఉంటే అది నార్మల్‌గా పరిగణిస్తారు. ఒకవేళ ఫాస్టింగ్‌లో 126 వరకు వచ్చినా... అప్పుడే మందులు మొదలు పెట్టరు. కానీ... అలా వచ్చినవారికి వారు 'బార్డర్‌లైన్' కండిషన్‌లో ఉన్నారనీ... అంటే భవిష్యత్తులో డయాబెటిస్ వచ్చే అవకాశాలు ఎక్కువ అని, డయాబెటిస్ చాలాకాలం వరకు రాకూడదంటే ఆ టైమ్‌లో ఆరోగ్యకరమైన జీవనశైలి మార్పులు చేసుకోవలంటూ డాక్టర్లు సూచిస్తారు.

మరి... ఫాస్టింగ్ విలువలు ఎక్కువగానూ... పోస్ట్ లంచ్ మరీ తక్కువగానూ ఉంటే...?

కొందరిలో ఫాస్టింగ్ విలువలు నూరుకు బదులుగా 115 నుంచి 124 వరకు కనిపించవచ్చు. కానీ భోజనం తర్వాత చేసే పోస్ట్ లంచ్‌లో విలువలు మరీ తక్కువగా అంటే... 130, 135 రావచ్చు. ఇలా ఫాస్టింగ్‌లో ఉండాల్సిన దానికంటే ఎక్కువ, పోస్ట్ లంచ్‌లో మరీ తక్కువగా రావడాన్ని కూడా బార్డర్‌లైన్‌గానే పరిగణించాలి. అంతేతప్ప... పోస్ట్ లంచ్‌లో విలువలు మరీ తక్కువగా రావడాన్ని అంతా బాగున్నట్లుగా అనుకోడానికి వీల్లేదు.

ఇలా జరగడానికి కారణాలేమిటంటే...

రక్తంలో ఉన్న చక్కెర మోతాదును అదుపులో పెట్టేందుకు ఎంత అవసరమో తెలుసుకుని, దానికి తగ్గట్టుగా ప్యాంక్రియాస్ గ్రంథి తగినంత ఇన్సులిన్‌ని విడుదల చేస్తుంది. కానీ రక్తంలో ఎంత చక్కెర ఉందన్న అంచనా ఒక్కోసారి ప్యాంక్రియాస్‌కు తెలియదు. అలాంటి సందర్భాల్లో అది ఒక్కసారిగా ఎక్కువ మొత్తంలో ఇన్సులిన్‌ను స్రవిస్తుంది. దాంతో రక్తంలోని చక్కెర మోతాదులు బాగా పడిపోతాయి. ఇలా జరిగినప్పుడు పోస్ట్ లంచ్ విలువలు మరీ తక్కువగా వస్తుంటాయి.

ఇదీ ఓ ముందస్తు హెచ్చరికే...

డయాబెటిస్ వచ్చే ముందు ఇలా జరిగే అవకాశం ఉంది కాబట్టి... కాబట్టి దీన్ని కూడా డయాబెటిస్‌కు ముందు దశగా అంటే 'బార్డర్‌లైన్'గా పరిగణించాలి. డయాబెటిస్‌ను సాధ్యమైనంత ఆలస్యం చేసేందుకు లేదా చాలాకాలం పాటు నివారించేందుకు ఆహారంలో అన్నం (పిండిపదార్థాలు) తగ్గించి, అన్ని రకాల పోషకాలు అందేలా కూరలు ఎక్కువగా కలుపుకుని తింటుండాలి. వీలైనంతవరకు ఎక్కువగా ఆకుకూరలు ఉపయోగించడం మంచిది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఒత్తిళ్లకు దూరంగా ఉంటూ, బరువును అదుపులో పెట్టుకోవాలి. ఈ నియమాలు కేవలం బార్డర్‌లైన్ వారికి మాత్రమే కాకుండా డయాబెటిస్‌ను నివారించాలని కోరుకునే ఆరోగ్యవంతులకూ మేలు చేసేవే.

టెన్నిస్‌కు వీడ్కోలు పలికిన రోహన్ బోపన్న

భారత సీనియర్ టెన్నిస్ ప్లేయర్ రోహన్ బోపన్న ఆట నుంచి తప్పుకున్నాడు. రెండు దశాబ్దాలకు పైగా సాగిన కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు 45 ఏళ్ల బోపన్న శనివారం ప్రకటించాడు. అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) టూర్ పారిస్ మాస్టర్స్ టోర్నీలో చివరిసారిగా పాల్గొన్న బోపన్న 'ఎ గుడ్ బై... బట్ నాట్ ది ఎండ్' (ఇక సెలవు... కానీ ఇది ముగింపు మాత్రం కాదు) అంటూ వీడ్కోలు సందేశం విడుదల చేశాడు. 2003లో ప్రొఫెషనల్‌గా మారిన బోపన్న 22 ఏళ్లుగా ఎన్నో మరపురాని విజయాలు సాధించాడు. సింగిల్స్‌లో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయిన బోపన్న... డబుల్స్‌లో మాత్రం అనేక ఘనతలు ఖాతాలో వేసుకున్నాడు. 2017 ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ ద్వారా తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్ ఖాతాలో వేసుకున్న బోపన్న 2024లో ఆస్ట్రేలియా ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్ చేజిక్కించుకున్నాడు. దీంతో 43 ఏళ్ల వయసులో ప్రపంచ నంబర్‌వన్‌గా అవతరించి... అతి పెద్ద వయసులో ఈ ఘనత సాధించిన ప్లేయర్‌గా నిలిచాడు. ఓవరాల్‌గా బోపన్న కెరీర్‌లో 26 డబుల్స్ టైటిల్స్ గెలుచుకున్నాడు.

రోహన్ బోపన్న కెరీర్‌పై సమగ్ర కథనం సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో...

అభిషేక్ గిల్

సమం చేసేందుకు సమరం

- నేడు భారత్, ఆసీస్ మూడో టి20
- మ.గం. 1:45 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లలో ప్రసారం

హోబర్ట్: ఆతిథ్య ఆస్ట్రేలియా ఆధిక్యానికి ఆదిలోనే గండికొట్టాలని, ఈ మ్యాచ్‌తోనే సిరీస్‌ను సమం చేయాలనే పట్టుదలతో భారత జట్టు బరిలోకి దిగుతోంది. మరోవైపు వన్డే సిరీస్‌లాగే పొట్టి ఫార్మాట్‌లోనూ వరుస మ్యాచ్‌లు గెలవాలనే లక్ష్యంతో కంగారూ సేన ఉంది. ఈ నేపథ్యంలో ఇరు జట్ల మధ్య ఆదివారం జరిగే మూడో టి20 మ్యాచ్ హోరాహోరీగా జరగడం ఖాయం. ప్రధానంగా భారత టీమ్ మేనేజ్‌మెంట్ బ్యాటింగ్ లోపాలపైనే దృష్టిపెట్టింది. ఈ పర్యటన ఆరంభం నుంచే టెస్టు, వన్డే కెప్టెన్ శుబ్‌మన్ గిల్ తన లయను ఇప్పటికీ అందుకోలేకపోతున్నాడు. రద్దయిన తొలి టి20లో 30 పైచిలుకు పరుగులైతే చేశాడు కానీ... ఫలితం తేలిన నాలుగు మ్యాచ్‌ల్లో (మూడు వన్డేలు, రెండో టి20 కలిపి) గిల్ ఆట తీవ్రంగా నిరాశపరిచింది. గత పోరుతో పరుగుల జోరును అందుకున్న అభిషేక్‌తో పాటు గిల్, సంజు సామ్సన్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, తెలుగుతేజం ఠాకూర్ తిలక్‌వర్మ మూకుమ్మడిగా మెరుపులు మెరిపిస్తే ఆసీస్‌ను 20 ఓవర్ల మ్యాచ్‌లో ఓడించడం ఏమంత కష్టమేకాదు. వన్డే సిరీస్‌ను కోల్పోయిన టీమిండియా ఈ సిరీస్‌లో నిలవాలంటే ఈ మ్యాచ్ తప్పకుండా గెలవాల్సిందే. లేదంటే సూర్య సేన ఒత్తిడిలోకి కూరుకుపోతుంది. మరోవైపు ఆతిథ్య జట్టు వరుసగా ఈ మ్యాచ్ గెలవడం ద్వారా ఇక సిరీస్‌ను కోల్పోలేని పటిష్టస్థితిలో నిలవాలని చూస్తోంది. బ్యాటింగ్‌లో కెప్టెన్ మార్ష్, ట్రవిస్ హెడ్, ఇన్‌గ్లిస్ ఫామ్‌లో ఉన్నారు. బౌన్సీ పిచ్‌లపై నిప్పులు చెరిగే బార్ట్‌లెట్, ఎలిస్, స్టొయినిస్‌లు టీమిండియా ప్రధాన బ్యాటర్లను ఆదిలోనే పడేయాలని ఆశిస్తున్నారు.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

తొలిసారి ప్రపంచాన్ని గెలిచేందుకు...

నేడు మహిళల వన్డే వరల్డ్ కప్ ఫైనల్

- భారత్, దక్షిణాఫ్రికా మధ్య తుది పోరు
- జోరు మీదున్న టీమిండియా
- మ.గం.3:00 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లలో ప్రత్యక్ష ప్రసారం

ప్రపంచ కప్‌తో ఇరు జట్ల కెప్టెన్‌లు హర్మన్‌ప్రీత్, వోల్‌వార్ట్

ప్రపంచ కప్‌లో రెండు సార్లు ఫైనల్‌కు అర్హత సాధించినా నిరాశతో వెనుదిరిగిన జట్టు ఒక వైపు... సమష్టితత్వంలో మొదటి సారి తుది పోరుకు చేరిన టీమ్ ఒక వైపు... సొంతగడ్డపై పెద్ద ఎత్తున అభిమానుల ఆకాంక్షలు, మైదానంలో అండతో ఒక జట్టు కప్‌పై ఆశలు పెట్టుకోగా, తమ బలాన్నే నమ్ముకొని ప్రత్యర్థికి సవాల్ విసురుతున్న టీమ్ మరో వైపు... 12వ మహిళల వన్డే వరల్డ్ కప్ ఆఖరి సమరానికి రంగం సిద్ధమైంది. అన్ని అడ్డంకులను దాటి అగ్రగామిగా నిలిచిన రెండు టీమ్‌లు భారత్, దక్షిణాఫ్రికా ఫైనల్లో తలపడనున్నాయి. ఇప్పటికే టోర్నీని సాధించిన మూడు జట్లు ముందే నిష్క్రమించడంతో వరల్డ్ కప్‌లో కొత్త విజేత రావడం ఖాయమైంది. 2017 టోర్నీ ఫైనల్లో ఓడిన జట్టులో సభ్యులైన హర్మన్, స్మృతి, దీప్తి మాత్రమే ఈ సారి వరల్డ్ కప్ బరిలో నిలిచారు.

ముంబై: మహిళల వన్డే వరల్డ్ కప్ పలు ఆసక్తికర సమరాల తర్వాత తుది ఘట్టానికి చేరింది. నేడు డీవై పాటిల్ స్టేడియంలో జరిగే ఫైనల్లో ఆతిథ్య భారత జట్టు దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. ఇరు జట్ల లీగ్ దశలో జరిగిన మ్యాచ్‌లో సఫారీ టీమ్ గెలుపొందగా దానికి సరైన ప్రతీకారం తీర్చేందుకు హర్మన్ బృందం సిద్ధమైంది. సెమీస్‌లో రెండు జట్లూ అద్భుత విజయాలతో తుది పోరుకు అర్హత సాధించాయి. ఇప్పటి వరకు ఒక్క ఐసీసీ టోర్నీ కూడా గెలవని భారత్ అతి చేరువగా వచ్చిన ఈ అవకాశాన్ని వృథా చేసుకోరాదని పట్టుదలగా ఉండగా, బలబలాల పరంగా దక్షిణాఫ్రికా కూడా ఏమాత్రం తక్కువగా లేదు. ఈ మైదానంలో మన జట్టుకు బాగా అనుకూలమైంది కాగా...దక్షిణాఫ్రికా ఈ టోర్నీలో తొలిసారి ఇక్కడ మ్యాచ్ ఆడుతోంది. ఈ నేపథ్యంలో ఆదివారం క్రికెట్ అభిమానులకు అసలైన వినోదం ఖాయం.

మార్పుల్లేకుండా...

సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై సంచలన విజయం సాధించిన జట్టునే సహజంగా భారత్ కొనసాగించే అవకాశం ఉంది. గత మ్యాచ్‌లో విఫలమైన షఫాలీ దూకుడుగా ఆడి మెరుపు ఆరంభం ఇవ్వడంలో సమర్థురాలు. సెమీస్‌లో అనూహ్య రీతిలో వెనుదిరిగిన స్మృతి తన స్థాయికి తగ్గ ప్రదర్శన కనబరిస్తే మన జట్టు ఓపెనింగ్‌తో మంచి పునాది ఖాయం. జెమీమా, హర్మన్ బ్యాటింగ్ సామర్థ్యం ఏమిటో సెమీస్‌లో కనిపించింది. వీరిద్దరు దానిని కొనసాగిస్తే తిరుగుండదు. భారీ షాట్లకు పెట్టింది పేరైన రిచా ఘోష్‌తో పాటు మిడిల్ ఓవర్లలో సమర్థంగా ఆడే దీప్తి కూడా రాణిస్తే మన బ్యాటింగ్‌కు తిరుగుండదు. అదనపు బ్యాటింగ్ కోసం ఆఫ్ స్పిన్నర్ స్నేహ్ రాణాను తీసుకోవాలని భావిస్తున్నా... దక్షిణాఫ్రికా టీమ్‌లో అంతా కుడి చేతివాటం బ్యాటర్లే కావడంతో లెఫ్టార్మ్ స్పిన్నర్ రాధనే కొనసాగించే అవకాశం కనిపిస్తోంది. రేణుక, క్రాంతి తమ పేస్‌తో ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టగలరు.

అదనపు బ్యాటర్‌తో...

కెప్టెన్ లారా వోల్‌వార్ట్ అసాధారణ బ్యాటింగ్‌తో దూసుకుపోతుండటం దక్షిణాఫ్రికా ప్రధాన బలం. గత మ్యాచ్‌లో ఆమె మెరుపు సెంచరీతో చెలరేగింది. టోర్నీలో పెద్దగా ప్రభావం చూపకపోయినా మరో సీనియర్ ఓపెనర్ బ్రిట్స్ అసలు పోరులో సత్తా చాటాలని మేనేజ్‌మెంట్ కోరుకుంటోంది. లూస్, మరిజాన్ కాప్‌లతో మిడిలార్డర్ పటిష్టంగా ఉంది. వైజాగ్ మ్యాచ్‌లో భారత్‌పై చెలరేగి ఒక్కసారి స్టార్‌గా మారిన డిక్లెర్క్ లాంటి బ్యాటర్ 9వ స్థానంలో ఆడే అవకాశం ఉండటం సఫారీ టీమ్‌కు మరో సానుకూలాంశం. ఆల్‌రౌండర్ క్లో ట్రయాన్ కూడా మ్యాచ్ ఫలితాన్ని శాసించగలదు. సెమీస్‌లో దక్షిణాఫ్రికా ఒక బ్యాటర్‌ను తప్పించి బౌలర్ క్లాస్‌ను ఆడించింది. అయితే పిచ్‌ను దృష్టిలో ఉంచుకొని చూస్తే క్లాస్ స్థానంలో అనరీ డెర్క్‌సన్ రావచ్చు.

20 భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఇప్పటి వరకు 34 వన్డేలు జరగ్గా... భారత్ 20 గెలిచి 13 ఓడింది. మరో మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. వరల్డ్ కప్ మ్యాచ్‌లలో గత మూడు సార్లూ దక్షిణాఫ్రికానే నెగ్గింది.

పిచ్, వాతావరణం

బ్యాటింగ్‌కు బాగా అనుకూలం. సెమీస్‌లాగే భారీ స్కోరుకు అవకాశం ఉంది. మంచు ప్రభావం ఉండటంతో పాటు రాత్రి వేళ ఛేదన సులభం కాబట్టి టాస్ గెలిచిన జట్టు మరో ఆలోచన లేకుండా ఫీల్డింగ్ ఎంచుకోవచ్చు. మ్యాచ్ రోజున వర్ష సూచన ఉంది. అయితే సోమవారం రిజర్వ్ డే ఉంది. ఆట ఎక్కడ ఆగిపోతే అక్కడినుంచి మళ్లీ కొనసాగిస్తారు.

తుది జట్ల వివరాలు (అంచనా)

భారత్: హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), స్మృతి, షఫాలీ, జెమీమా, దీప్తి, రిచా, అమన్‌జోత్, రాధ, క్రాంతి, శ్రీచరణి, రేణుక.

దక్షిణాఫ్రికా: వోల్‌వార్ట్ (కెప్టెన్), బ్రిట్స్, అనెక్ బాష్, లూస్, కాప్, జాఫ్తా, డెర్క్‌సన్, ట్రయాన్, డిక్లెర్క్, ఖాకా, ఎంలాబా

పరాజయం ఎంతటి బాధ కలిగిస్తుందో మాకు అందరికీ బాగా తెలుసు. అయితే గెలుపు ఎంత ఆనందాన్ని ఇస్తుందో అనుభవించాలని చూస్తున్నాం. మాకు ఇది ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోతుందని ఆశిస్తున్నాం. ఇక్కడికి రావడానికి ఎంతో కష్టపడ్డాం. అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి గెలవాలని ప్రయత్నిస్తాం. ఫైనల్లో ఆడుతుండటం మా జట్టు సభ్యులతో పాటు అభిమానులు గర్వపడే క్షణం. ప్రపంచ కప్ ఫైనల్ ఆడటమే అన్నింటికంటే ఎక్కువ ప్రేరణ ఇచ్చే అంశం. ఆటగాళ్లు ఎంతో ఉత్సాహంగా ఈ పోరు కోసం ఎదురు చూస్తున్నారు. సుదీర్ఘ కాలంగా ఆటను శాసిస్తున్న ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ కాకుండా రెండు కొత్త జట్లు ఇక్కడ ఉండటం మంచి పరిణామం. మూడు మ్యాచ్‌లలో వరుసగా ఓడిన తర్వాత కూడా మేం సెమీస్ స్థానంపై నమ్మకంతో ఉన్నాం. ఎలాంటి పరిస్థితుల్లోనైనా బాగా ఆడేందుకు సిద్ధమయ్యాం. ఇప్పుడు సరైన సమయంలో లక్ష్యం చేరడమే మిగిలింది. -హర్మన్‌ప్రీత్ కౌర్, భారత కెప్టెన్

సాక్షి సినిమా

రిస్క్ తీసుకునేంతలా కథ నచ్చింది

- నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి

''కరోనా పరిస్థితుల తర్వాత ప్రేక్షకులను థియేటర్స్‌కు రప్పించాలంటే సినిమాలో మంచి కంటెంట్ ఉంటేనే సాధ్యమౌతోంది. దీంతో థియేట్రికల్‌గా బాగుంటాయనుకునే కథలనే ఎంపిక చేసుకుంటున్నాం. 'ది గర్ల్‌ఫ్రెండ్' థియేట్రికల్ మూవీ. ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది'' అని అన్నారు నిర్మాత ధీరజ్ మొగిలినేని. రష్మికా మందన్నా లీడ్ రోల్‌లో, దీక్షిత్ శెట్టి మరో లీడ్ రోల్‌లో నటించిన చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 7న తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఈ నెల 14న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ– ''రిస్క్ చేసినా ఫర్వాలేదు అనేంత బాగా 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా స్టోరీ నచ్చింది. ఈ చిత్రం హీరోయిన్ కోణంలో ఉంటుంది... అంతే. కన్నడ మార్కెట్ కోసం దీక్షిత్‌ను తీసుకోలేదు. అతను మంచి పెర్ఫార్మర్ అనే తీసుకున్నాం. రాహుల్ చేసిన గత సినిమాల గురించి మేం ఆలోచించలేదు. రాహుల్ రాసిన ఈ కథ నచ్చి, ఈ సినిమా చేశాం. పారితోషికం తీసుకోకుండానే రష్మిక ఈ సినిమా చేశారు. ఆ కృతజ్ఞతతో ఆమెకు రెట్టింపు పారితోషికం ఇస్తున్నాం. ఇక ఈ చిత్రంలో అను ఇమ్మాన్యుయేల్ ప్రాధాన్యం ఉన్న అతిథి పాత్ర చేశారు. నిర్మాత విద్య, నేను సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటాం. ఈ చిత్రాన్ని మేమే సొంతంగా రిలీజ్ చేస్తున్నాం. అల్లు అరవింద్‌గారు మాకు మంచి సపోర్ట్‌గా ఉంటారు'' అని అన్నారు. మరో నిర్మాత విద్య కొప్పినీడి మాట్లాడుతూ– ''కాలేజీ బ్యాక్‌డ్రాప్‌లో సాగే 'ది గర్ల్‌ఫ్రెండ్' రెగ్యులర్ సినిమా కాదు. వాస్తవ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమా తీశాం. దర్శకుడిగా రాహుల్‌కు జాతీయ అవార్డు రావొచ్చనే ప్రశంసలు సెన్సార్ వారి నుంచి వచ్చాయి. ఈ చిత్రంలోని నాలుగు పాటలు, రెండు బిట్ సాంగ్స్‌కి హేషమ్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నిర్మాతలు ఓ ప్రాజెక్ట్‌ను టేకప్ చేయడం అంత సులువైన పని కాదు. అందుకే ఒకటికి పదిసార్లు ఆలోచించి, సినిమాలు చేయాల్సి వస్తోంది. అరవింద్‌గారు ఇచ్చే సలహా కూడా ఇదే'' అని చెప్పారు.

బైకర్ నా కెరీర్‌లో టర్నింగ్ పాయింట్

- హీరో శర్వానంద్

వంశీ, రాజశేఖర్, శర్వానంద్, అభిలాష్ రెడ్డి

''బైకర్'లాంటి సినిమా చేయడం పెద్ద చాలెంజ్. ఈ టీజర్‌లో కనిపించినది ఏదీ సీజీ షాట్ కాదు. ఒరిజినల్ బైకర్స్‌తో తీసిన ఒరిజినల్ స్టంట్స్. ఇండోనేషియా వెళ్లి బైకర్స్‌తో అక్కడ షూటింగ్ చేశాం. చాలా రిస్కులు తీసుకున్నాం. ఇండియన్ సినిమాలో 'బైకర్' ఫస్ట్ మోటోక్రాస్ రేసింగ్ ఫిల్మ్ అని గర్వంగా చెప్పగలం'' అని శర్వానంద్ అన్నారు. శర్వానంద్ హీరోగా అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'బైకర్'. ఈ చిత్రంలో మాళవికా నాయర్, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటించారు. విక్రమ్ సమర్పణలో యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం డిసెంబరు 6న విడుదల కానుంది. శనివారం జరిగిన ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో శర్వానంద్ మాట్లాడుతూ– ''బైకర్' సినిమా నా కెరీర్‌లోనే టర్నింగ్ పాయింట్ అవుతుంది. ఎందుకు అనేది మరో స్టేజ్‌లో మాట్లాడతాను. రాజశేఖర్‌గారితో పని చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నాను. ఇలాంటి సినిమా తీయాలంటే నిర్మాతలకు గట్స్ ఉండాలి. వంశీకి థ్యాంక్స్. అభి ఫెంటాస్టిక్‌గా తీశాడు'' అని అన్నారు. రాజశేఖర్ మాట్లాడుతూ– ''హీరోగా చేస్తూనే మంచి క్యారెక్టర్స్ కూడా చేయాలని నిర్ణయించుకున్న తర్వాత చాలా కథలు విని, ఈ చిత్రం చేస్తే చాలా మంచి పేరు వస్తుందని 'బైకర్' ఒప్పుకున్నాను. ఈ సినిమా డబ్బింగ్ చూసి, శర్వాగారు నా దగ్గరకు వచ్చి, 'మీరు చాలా అద్భుతంగా చేశారు. ఈ క్యారెక్టర్ చేసినందుకు థ్యాంక్స్' అని చెప్పారు. అది నాకు పెద్ద అవార్డుతో సమానం'' అని తెలిపారు రాజశేఖర్. ''రేసింగ్ సినిమాలు చూసి, మీరు ఎంత ఎగ్జైట్ అయ్యారో అంతకుమించి ఈ సినిమా ఉంటుంది'' అన్నారు అభిలాష్ రెడ్డి. 'బైకర్ ఆడియన్స్‌కు మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుందని యాక్టర్ నిరూప్, సినిమాటోగ్రాఫర్ యువరాజ్ చెప్పారు.

అచ్చియ్యమ్మ వచ్చారమ్మా...

జాన్వీ కపూర్

ఇక్కడున్న ఫొటో చూస్తున్నారుగా..! ఈమె అచ్చియ్యమ్మ! అవును... 'పెద్ది' సినిమా కోసం ఇలా అచ్చియమ్మలా మారిపోయారు జాన్వీ కపూర్. రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న మల్టీ స్పోర్ట్స్ పీరియాడికల్ సినిమా 'పెద్ది'. ఈ రూరల్ యాక్షన్ డ్రామాను బుచ్చిబాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. మార్చి 27న ఈ సినిమా విడుదల కానుంది. శనివారం 'పెద్ది' చిత్రంలో అచ్చియ్యమ్మగా జాన్వీ కపూర్ నటిస్తున్నట్లుగా వెల్లడించి, ఫస్ట్ లుక్ పోస్టర్స్‌ను రిలీజ్ చేశారు. ఆత్మవిశ్వాసంతో, నిర్భయంగా ఉండే అచ్చియ్యమ్మగా స్క్రీన్‌పై జాన్వీ కపూర్ మెప్పిస్తుందని చిత్ర యూనిట్ పేర్కొంది. శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్.

ఇది సైన్స్ ఊహకే అందనిది

ఆది సాయికుమార్

'కొన్ని వేల సంవత్సరాల క్రితం పరమశివుడికి, అసురుడికి మధ్య జరిగిన ఓ భీకర యుద్ధం ఈ కథకి మూలం' అంటూ సాయికుమార్ వాయిస్ ఓవర్‌తో మొదలైంది 'శంబాల' సినిమా ట్రైలర్. ఈ మిస్టికల్ థ్రిల్లర్ చిత్రంలో ఆది సాయికుమార్ హీరోగా నటిస్తుండగా, అర్చన అయ్యర్, స్వశిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. యుగంధర్ ముని దర్శకత్వంలో రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా డిసెంబరు 25న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్‌ను హీరో ప్రభాస్ షేర్ చేసి, చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. 'వాళ్లేమో చీమ కుట్టినా శివుడి ఆజ్ఞ అని నమ్ముతారు... విక్రమ్ ఏమో చావులో సైతం సైన్స్ ఉందనే రకం', 'మీరు చెబుతున్న శాస్త్రం మితం.. మీరు తెలుసుకోవాల్సిన మా శాస్త్రం అనంతం', 'ప్రతి ప్రశ్నకి సైన్స్‌లో సమాధానం ఉంటుందనుకున్నాను... కానీ ఇది సైన్స్ ఊహకే అందనిది' అనే డైలాగ్స్ ఈ సినిమా ట్రైలర్‌లో ఉన్నాయి.

వసుదేవసుతం దేవం

మహేంద్రన్

బాలనటుడిగా పలు చిత్రాల్లో నటించిన మహేంద్రన్ హీరోగా నటించిన చిత్రం 'వసుదేవ సుతం'. వైకుంఠ్ బోను దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అంబికావాణి, జాన్ విజయ్, ఐశ్వర్య లక్ష్మి, తులసి, రాజీవ్ కనకాల, టార్జాన్ ఇతర పాత్రలు పోషించారు. బేబీ చైత్ర శ్రీ బాదర్ల, మాస్టర్ యువ్వాంశ్ కృష్ణ బాదర్ల సమర్పణలో ధనలక్ష్మి బాదర్ల నిర్మించారు. ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రం నుంచి 'వసుదేవసుతం దేవం...' అంటూ సాగే టైటిల్ సాంగ్‌ను హీరో ఆకాశ్ జగన్నాథ్ విడుదల చేశారు. ఈ పాటకి చైతన్య ప్రసాద్ సాహిత్యం అందించగా, పవన్–శ్రుతిక సముద్రాల పాడారు. ''పాట చాలా బాగుంది. మహేంద్రన్ మంచి నటుడు. ఈ సినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నాను'' అని ఆకాశ్ జగన్నాథ్ చెప్పారు. ఈ సినిమాకి కెమెరా: జిజ్జు సన్నీ.

ప్రేమ... యుద్ధం

రోషన్

రోషన్ హీరోగా నటిస్తున్న పీరియాడికల్ స్పోర్ట్స్ డ్రామా 'చాంపియన్'. అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వంలో జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ సినిమా డిసెంబరు 25న విడుదల కానుంది. శనివారం ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేశారు. ''భారత దేశానికి స్వాతంత్ర్యం రాక పూర్వం నేపథ్యంలో జరిగే ఈ చిత్రంలో హైదరాబాదీ ఫుట్‌బాల్ ప్లేయర్ మైఖేల్ సీ విలియమ్స్ పాత్ర చేస్తున్నారు రోషన్. ఇంగ్లాండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే చాన్స్ మైఖేల్‌కు వస్తుంది. దేశం కోసం ఆడే చాన్స్ వచ్చినా అతని మనసు ప్రేయసి వద్దే ఉంటుంది. అతనికి జీవితంలో మరిన్ని సవాళ్లు ఎదురవుతాయి. భావోద్వేగం, ప్రేమ, యుద్ధం ... ఇలా అన్ని అంశాలు కలిసిన 'చాంపియన్' ప్రేక్షకులను అలరిస్తుంది'' అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: మిక్కీ జే మేయర్.

క్రికెట్ నేపథ్యంలో...

'సుడిగాలి' సుధీర్, దివ్య భారతి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'గోట్ (జీ.వో.ఏ.టీ)'. క్రికెట్ నేపథ్యంలో మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మించిన ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. ''ప్రస్తుతం జరుగుతున్న పోస్ట్ ప్రొడక్షన్ పనులు తుది దశకు చేరుకున్నాయి. త్వరలోనే ఈ సినిమా టీజర్, పాటల వంటి అప్‌డేట్స్‌తో పాటు రిలీజ్ డేట్‌ని ప్రకటిస్తాం'' అని చిత్రయూనిట్ పేర్కొంది. మొట్ట రాజేంద్రన్, సర్వదమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, పృథ్వీ, 'ఆడుకలం' నరేన్, ఆనంద రామరాజు, పమ్మి సాయి, చమ్మక్ చంద్ర, నవీన్ నేని ఈ చిత్రంలోని ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు.

బాలల దినోత్సవం సందర్భంగా...

పులివెందుల మహేశ్ హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'స్కూల్ లైఫ్'. సావిత్రి, షన్ను హీరోయిన్లుగా నటించారు. సుమన్, ఆమని, మురళీధర్ గౌడ్ కీలక పాత్రలు పోషించారు. గంగాభవాని నిర్మించిన ఈ సినిమా బాలల దినోత్సవం సందర్భంగా ఈ నెల 14న విడుదల కానుంది. హైదరాబాద్‌లో నిర్వహించిన 'స్కూల్ లైఫ్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సుమన్ మాట్లాడుతూ– ''ఈ సినిమాలో నేను పోషించిన రైతు పాత్ర నా మనసుకు దగ్గరగా అనిపించింది. రైతులకు అండగా నిలబడేలా నా పాత్ర ఉంటుంది. ఈ సినిమా షూటింగ్ కోసం పులివెందుల వెళ్లినప్పుడు అక్కడి ప్రజలు ఎంతగానో అభిమానం చూపించారు'' అని తెలిపారు. పులివెందుల మహేశ్ మాట్లాడుతూ– ''ఓ సినిమాలో కథే హీరో. బడ్జెట్ కాదు... క్రౌడ్ ఫండింగ్‌తో ఈ చిత్రం తీశాం. మా సినిమా టికెట్ వంద రూపాయలు మాత్రమే ఉంటుంది'' అని చెప్పారు. ''ఈ చిత్రంలో మాకు చాన్స్ ఇచ్చిన మహేశ్‌గారికి ధన్యవాదాలు'' అని షన్ను, సావిత్రి పేర్కొన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను

SC Mala (కుల పట్టింపు లేదు) 49 సం.లు, ప్రైవేట్ జాబ్ చేస్తున్న వరునికి లేటు, డైవర్సీ, విడో, మంచి సంప్రదాయపు వధువు కావలెను. Ph: 9391728497 [H-783650]

SC హిందూ మాల / కట్న ప్రసక్తి లేదు / B.Tech/C.Govt.Jr.DME/రైల్వే /90,000/-PM/6'ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph 9908222406 [HA-15539]

SC హిందూ మాదిగ / కట్న ప్రసక్తి లేదు/ B.Tech/Govt. ఇంజినీర్/R&B/9.2 Lakhs. PA/5'10"ఎత్తు /30 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph 9618008271 [HA-15539]

విశ్వబ్రాహ్మణ/B.Tech, IIT/C. Govt. A.E/ రైల్వే/98000/-PM/5'10"ఎత్తు/28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7780299703 [HA-15539]

మాదిగ/కట్న ప్రసక్తి లేదు/ M.Tech (IIT) / C.Govt.A.E./R&B Dept/ 92000/-PM/5'10" ఎత్తు/28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 7780299703 [HA-15539]

రజక/కట్న ప్రసక్తి లేదు/B.Tech/Govt. మేనేజర్/ యూనియన్ బ్యాంక్/80,000/-PM/5'10"ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 7075953400 [HA-15539]

SC మాల & క్రిస్టియన్ /కట్న ప్రసక్తి లేదు /B.Tech, IIT/Govt.A.E.E/ ట్రాన్స్‌కో/ 18 Lakhs. PA/5'8" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph 9676995093 [HA-16122]

గౌడ / కట్న ప్రసక్తి లేదు / C.A/ అకౌంటెంట్ /80,000/-PM / 5'10" ఎత్తు /29 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 7075953400 [HA-16122]

రెడ్డి/కట్న ప్రసక్తి లేదు/గుడ్ లుకింగ్/ 30 yrs/5'11"/ బీటెక్ / సాఫ్ట్‌వేర్ జాబ్/2 లక్షలు Per Month కోట్ల ఆస్తి గల వరుడికి వధువు కావలెను. Ph: 6303596149 [HA-1814]

కుల పట్టింపు లేదు / 2వ పెళ్లి / 42yrs/ 5'10" / PG / జాబ్ /2 లక్షలు Per Month కోట్ల ఆస్తి గల వరుడికి వధువు కావలెను. Ph:6303596149 [HA-1814]

కాపు/గుడ్ లుకింగ్/29yrs/5'9"/బిటెక్/ జాబ్/ సాఫ్ట్‌వేర్ జాబ్ / 2 లక్షలు నెలకి / గుడ్ ఫ్యామిలీ/కోట్ల ఆస్తి గల వరుడికి వధువు కావలెను. Ph: 6303596149 [HA-1814]

2వ పెళ్ళి కుల ప్రసక్తి లేదు 40yr M.Sc సెంట్రల్ Govt.ఆఫీసర్ 2 లక్షలు PM, పిల్లలు లేని వెల్ సెటిల్డ్ వరుడికి వధువు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్ర : 8125176300 [H-821217]

38 సం॥ / B.Tech. / సాఫ్ట్ వేర్ ఇంజనీర్ / Good Salary తగిన వధువు కావలెను. Direct Contact : 7337586682. [SCA25009463]

32M, 5'9", S/W @ MNC, Ldn/ UK/USA. Hindu Setibalija. Only Son Rs. 10Cr+, RS. 85L/Y. Seeks edu, good looking bride. Email. matriadvnky@gmail.com [WB-28139]

★★

Goa, Engineer, H-5'8", వధువు కావలెను. Exp: Orphan/F/S, Any Caste, కట్నం లేదు. ఫోన్ : 6304751936 [WB-28200]

డైరెక్ట్ కాంటాక్ట్: ఆర్యవైశ్య/ 43 Yrs/ 5'.5"/ బిజినెస్, జాబ్/ 30 కోట్ల స్థిరాస్తి గల అబ్బాయికి అందమైన 1వ, 2వ అమ్మాయి కావలెను (నో బ్రోకర్స్). 7995585722, 9848817137. [T-2602]

(తెలగ) M.Tech, Structural Engineer 85 వేలు, 30సం. వరునికి హైదరాబాద్‌లో జాబ్ చేసే వధువు కావలెను. డైరెక్ట్. 9849129328 [SCA25009476]

SC మాల/M.Tech, Civil, Pvt. Job + బిజినెస్ ఎత్తు 5'6",33 సం॥ అందమైన వరునికి తగిన వధువు కావలెను. నో బ్రోకర్స్ డైరెక్ట్ సంప్రదించండి. 9441286029 [H-783645]

వరుడు కావలెను



రెడ్డి/విడో/45y/కుల పట్టింపు లేదు/Govt.Job & మంచి ప్రాపర్టీస్/సొంత ఇల్లు గల అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికము ఓకే) అన్ని వయస్సుల వారికి 1st &2nd మ్యారేజ్‌లు మా వద్ద కలవు. Ph: 8143226625. [H-783650]

రెడ్డి/విడో/కుల, ఆస్తి ప్రసక్తి లేదు/Age: 35 / Qly: Degree. Pvt. Job గల అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం అయినా OK) Ph: 8074131208. [H-783650]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Contact : K.C. Reddy, Hyderabad. Ph : 9849321309 / 9347807015. Please Check my Whatsapp Status. Email: kcreddy43@gmail.com, Facebook.com / Subscribe Telegram Channel - kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/BS.MBA, USA - Citizen / 1995/ 5'10"/230K/100Cr. * Cont: K.C. Reddy-Mar - Bureau - Pvt - Ltd- Hyd. Ph: 9347807015 /9849321309

Reddy/B.Tech / MS/H1/USA/1991/ 5'11"/140K/200Cr. *Cont: K.C. Reddy - Mar-Bureau - Pvt - Ltd- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/USA - Doctor / MBBS / MD/ 1997/ 5'11"/Rich Family. * Cont : K.C. Reddy-Mar-Bureau-Pvt- Ltd- Hyd. Ph : 9347807015

Reddy/Govt. Officer / V.Fair Boy/ B.Tech/1998/5'11"/100Cr. * Cont : K.C. Reddy-Mar-Bureau-Pvt- Ltd- Hyd. Ph : 9849321309 / 9347807015

Reddy/Divorcee / Rich-Family/B.Tech/ MS/1993/5'10"/400Cr *1981/5'8/1500Cr *B.Tech/MS/H1/USA/1995/6'/360K/30Cr. *Cont:K.C. Reddy -Hyd. Ph:9849321309

Reddy/B.Tech/MS/H1/USA/ 1993/ 6'/100K/40Cr *Cont : K.C. Reddy - Mar-Bureau-Pvt. Ltd- Hyd. Ph: 9347807015 / 9849321309

Reddy/B.Tech (CBIT Merit)/MS/ H1/ USA / 1995/5'10"/170K/20Cr *1997/ 5'7"/ 500K/20Cr. * Cont: K.C. Reddy- Hyd-Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/USA/1993/5'11"/ 400K/100Cr. * Cont : K.C. Reddy - Mar-Bureau-Pvt. Ltd- Hyd. Ph: 9347807015 / 9849321309

Reddy/B.Tech/MS/H1/USA / 1999/ 5'10"/ 170K / 50Cr. *Cont: K.C. Reddy - Mar-Bureau-Pvt.Ltd-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/Job-Hyd/ 1997/ 5'9" / 60L/yr/100Cr. * Cont: K.C. Reddy - Mar-Bureau-Pvt.Ltd-Hyd- Ph: 9347807015/9849321309

వరుడు కావలెను

Reddy / BA/MA/Most Beautiful/ 1997/5'6"/Very Rich. *Cont: K.C. Reddy-Mar - Bureau - Pvt - Ltd- Hyd. Ph:9347807015 /9849321309

Reddy/B.Tech/NIT / MBA (ISB) / Job - Hyd/1998/5'5" / 31L/yr/Rich Family. * Cont : K.C. Reddy -Hyd- Ph:9849321309/9347807015

Reddy/Divorcee / B.Tech / MS/Job- Hyd/1988/5'5"/1.5L/yr/15Cr. * Cont: K.C. Reddy-Mar - Bureau - Pvt - Ltd- Hyd. Ph:9347807015 /9849321309

Reddy/B.Tech/MS/H1 / USA/1997/ 5'4"/100Cr. * Cont: K.C. Reddy- Hyd- Ph : 9849321309 / 9347807015

Reddy/ B.Tech / MBA(IIM)/1997/ 5'4"/34L/yr/16Cr. *Cont: K.C. Reddy -Mar - Bureau - Pvt - Ltd- Hyd. Ph:9347807015 /9849321309

Reddy/Canada-Citizen / 1989/ 5'4"/ USA-Nurse/Rich Family. * *Cont: K.C. Reddy -Mar - Bureau - Pvt - Ltd- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/MD / Ilyr/1998/5'7"/ 80Cr * 1997/5'6"/500Cr. * Cont: K.C. Reddy - Hyd - Ph: 9347807015/ 9849321309

Reddy/B.Tech / MS / Own Business / 1995/5'5"/100Cr. * Cont: K.C. Reddy - Hyd - Ph: 9849321309/9347807015

Reddy/UG-/2003/5'/100Cr * 2000-MS /USA/5'3"/V.Rich. *2001/ 5'4"/ MS/ USA. *Cont:K.C. Reddy -Mar - Bureau - Hyd - Ph: 9347807015 / 9849321309

Reddy/IIT/B.Tech/M.Tech / 2000/ 5'7"/45L/yr/10Cr. * Cont: K.C. Reddy -Mar-Bureau-Pvt-Ltd-Hyd- Ph: 9849321309/9347807015

[D-583]

రెడ్డి / 2nd/(కుల-ఆస్తి) పట్టింపు లేదు/Age: 32, Q: Pharmacy / Own House Business & Well Property's గల వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం) OK. అన్ని వయస్సుల వారికి 1వ, 2వ సంబంధాలు కలవు. Ph:9704782370 [H-783650]

పద్మశాలి / విడో / 48y/MA.B.Ed/Govt.Job/VRS/70PM/Garment Business Own House, ల్యాండ్/20ఎ 4 Lax PM కోట్ల ప్రాపర్టీ గల పూర్తి ఫ్యామిలీ కోల్పోయిన వధువుకు FC/BC/ఇల్లరికం, పిల్లలు OK, 6309480414 [H-783650]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

D. V. Koti Reddy, 690, Road No : 3, Banjara Hills (TV - 9, Opp: Colony) (Near The Leela Hotel) Hyderabad. (Tuesday & Wednesday Holiday) Timings: 10 AM - 5 PM. www.avinashreddy.com + 91 98480 11818 , + 91 93933 11818

వధువు కావలెను

రెడ్డి Business, BS, MBA (ISB), 30, 5' 7", Very Rich Family, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE (IIT), 27, 6', Product Engineer, 24 L P/A, 20 Crores. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 33, 6' 1", Software, 180 K, 10 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 35, 5' 8", 20 L P/A, 25 Crores, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, MS, 29, 5' 6", 70 Crores, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, Residency Doctor, 31, 5' 7", USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, MS, 33, 5' 8", Engineer, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Business, MS, 29, 5' 4", Very Rich Family, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Singapore, BE, MS, 28, 5' 7", Data Analyst, 120 K, 20 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, MS, 27, 5' 8", Sr. SWE, 25 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BPT, MS, 26, 5' 6", Doctor, USA, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 3", Engineer, 250 K, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, 29, 5' 8", Doctor, Hyderabad, Fair Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BBA, MBA, 26, 5' 7", Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

క్రిస్టియన్ మాదిగ/M.Tech/C.Govt. వెరిఫికేషన్ ఇంజనీర్/ ఇస్రో/9 Lakhs. PA/ 5'4"ఎత్తు/25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271. [HA-15539]

2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/B.Tech/ Govt. Asst. ఇంజనీర్ / ట్రాన్స్‌కో/85000/-PM/ 5'4" ఎత్తు/29 సం॥ల పిల్లలులేని వధువుకు వరుడు కావలెను. Ph: 9550166072 [HA-15539]

క్రిస్టియన్ మాల/B.Tech, IIST/C.Govt. సైంటిస్ట్ –ఇస్రో/1.5 Lakhs PM/5'5" ఎత్తు/26 సం॥ అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-15539]

రజక/B.Tech/C.Govt. Asst. మేనేజర్/ ఆంధ్రాబ్యాంక్ /55000/-PM / 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-15539]

యాదవ/B.Tech /SWE /60,000/-PM/ 5'4"ఎత్తు / 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7075953400 [HA-15539]

ఆర్యవైశ్య/21y&22y&23y&25y&26y&27y&28y &29y&30y&31y&33y&35y&36y&39y&40y&41y& 42y&43y&45y&47y&48y&49y&50y/జి. సుప్రజా గుప్తా "మా సేవ" (Since 1998): Ph: 9291503949 [HA-16122]

మాదిగ/B.Tech /SWE / 60,000/-PM/ 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8790016395 [HA-16122]

కమ్మ/కుల పట్టింపు లేదు/2వ పెళ్లి /40yrs/5'5"/MBA/గుడ్ జాబ్/వెల్ సెటిల్ ఫ్యామిలీ వధువుకి వరుడు కావలెను. Ph: 9959501399 [HA-1813]

వైశ్య/ఫెయిర్ / 24yrs/5'4" / B.Tech/ సాఫ్ట్‌వేర్ జాబ్/వెల్ సెటిల్ ఫ్యామిలీ గల వధువుకు వరుడు కావలెను. Ph: 6303596149 [HA-1813]

కమ్మ/25yrs/5'5" / B.Tech / సాఫ్ట్‌వేర్ జాబ్ /వెల్ సెటిల్ ఫ్యామిలీ గల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9959501399 [HA-1813]

రెడ్డి/గుడ్‌లుకింగ్/26yrs/5'4"/B.Tech/ స్టాఫ్‌వేర్ జాబ్/కోట్ల ఆస్తి/గుడ్ ఫ్యామిలీ గల వధువుకు వరుడు కావలెను. Ph: 6303596149 [HA-1813]

విశ్వబ్రాహ్మణ/ 25yrs /5'4" / PG/గుడ్ జాబ్/వెల్ సెటిల్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. Ph: 6303596149 [HA-1813]

కాపు/అందమైన /24yrs / 5'4"/MBA/ గుడ్ ఫ్యామిలీ కోట్ల ఆస్తి గల వధువుకి వరుడు కావలెను. Ph: 9959501399 [HA-1814]

SC/గుడ్ లుకింగ్ / 30yrs/ డిగ్రీ / జాబ్ / సొంతిల్లు/ గుడ్ ఫ్యామిలీ గల వధువుకు వరుడు కావలెను. Ph: 6303596149 [HA-1814]

కుల ప్రసక్తి లేదు/50/విడో/ గవర్నమెంట్ జాబ్/సొంత ఇల్లు & రెంట్స్/1.50L/-PM/ కోట్ల ప్రాపర్టీ కలిగిన ఏ బాధరబందీలేని వధువుకు కుల ఆస్తి ప్రసక్తిలేని వధువుకు వరుడు కావలెను. 9603364029 [H-821217]

కమ్మ/విడో/49/Govt. పెన్షనర్/సొంత ఇల్లు రెంట్స్/30 ఎకరాల పొలం/5L/-PM /బిజినెస్ పిల్లలులేని వధువుకి వరుడు కావలెను. కుల ఆస్తి ప్రసక్తి లేదు. 7732054195 [H-821217]

రెండో పెళ్లి/విడో/50y/గుంటూరు/ లెక్చరర్ / Own House(రెంట్స్), Well సెటిల్డ్ పిల్లలు లేని బాధరబందీ లేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. (సపోర్ట్ ఉండును) 8519803423 [H-821217]

దేవాంగ, పద్మశాలి, పట్టుశాలి, మొదటి సంబంధం. వయస్సు 26 to 35 సం॥లు, సొంత ఇల్లు, కుల వృత్తి ఉన్న అమ్మాయిలకి సాంప్రదాయ వరులు కావలెను. 8374364076. [A-1700]

బలిజ, శెట్టిబలిజ, లింగబలిజ, 1st మ్యారేజ్, 10th to డిగ్రీ, వయస్సు 25 to 34 సం॥లు. ఉన్న అమ్మాయికి ఆంధ్ర, తెలంగాణలో ఏదయినా జాబ్ లేదా బిజినెస్ వరులు కావలెను. సెల్ : 8374364076. [A-1700]

చౌదరి, కమ్మ, నాయుడు, కాపునాయుడు, 1st మ్యారేజ్, వయస్సు 25 సం॥లు, అలాగే 30 to 40 ఉన్న వారికి సాంప్రదాయ కుటుంబ వారు కావలెను. సెల్ : 8374364076. [A-1700]

ఆచారులు, విశ్వబ్రాహ్మిన్స్, Age: 25 to 34 సం॥లు, సొంత ఇల్లు, 10th to డిగ్రీ, టైలరింగ్, టీచర్‌గా ఉన్న అమ్మాయిలకి సాంప్రదాయ కుటుంబ వరులు కావలెను. సెల్ : 8374364076. [A-1700]

రెడ్డి, కాపు, గౌడ్స్, 1st మ్యారేజ్, రెండవ పెళ్లి కొరకు Age: 27 to 45 సం॥లు వారికి ఏదయిన జాబ్ లేక బిజినెస్ వరులు కావలెను. సెల్: 8374364076. [A-1700]

వేదికలు

కాకతీయ మ్యారేజస్ వారి అన్ని బ్రాంచెస్‌లో పేదలకు ఫీజు లేకుండా అన్ని కులాల వారికి సంబంధాలు చూడబడును. Ph: 9391 999 999 / 709 3200 333 [H-821108]

Free Registration-Reddy మరియు అన్ని కులాల MNC, Govt, SWE, Doctors Matches కొరకు సంప్రదించండి. Ph: 6303580419 [HA-16122]

ఓన్లీ సూర్ భాషా ముస్లిం (దూదేకుల) దేశ విదేశాలలో జాబ్ చేయు 1వ, 2వ, SWE, డాక్టర్, B.Tech, M.Tech, MBA, MCA, CA, MBBS, MS, BDS, MDS, BAMS, BHMS Any Govt, C.Govt.వధూవరుల సంబంధాలకై 7337413827/9948820402 [H-821217]

జై శ్రీరామ్–సాఫ్ట్ వేర్స్, డాక్టర్స్, బిజినెస్, VIP అబ్రాడ్ వారికి 1, 2 వ పెళ్ళి సంబంధాలు వ్యక్తిగత శ్రద్ధతో కుదర్చబడును. పూర్ణ మ్యాట్రిమోని,తిరుపతి,సంప్ర: 7093722724. [T-3295]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు

3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

AP+TS+Metros: (Chennai + Bengaluru + Delhi + Mumbai) 1800/- for 4 Lines 485/- Extra Line

Telangana: (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line

Andhra Pradesh: (Incl. Hyd) 1350/- for 4 Lines 375/- Extra Line

* Color 25% Extra

గమనిక: ప్రకటనలపై 5% GST అదనం

అనంతపురం-9912220718	గుంటూరు-9912220356
కర్నూలు-9010825556	విజయవాడ-7995554534
YSR కడప-9951602932	తాడేపల్లిగూడెం-9912220558
తిరుపతి-9912220586	రాజమండ్రి-9912220358
నెల్లూరు-9951602861	విశాఖపట్నం-9912220550
ఒంగోలు-9912225431	శ్రీకాకుళం-9912220343

నేను పోయే వరకూ మార్గదర్శి కేసు వదిలేది లేదు..

మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్

సాక్షి, రాజమహేంద్రవరం: మార్గదర్శి కేసును వదిలేది లేదని మాజీ ఎంపీ ఉండవల్లి అన్నారు. 'రామోజీరావు పోయారు.. నేను పోయేవరకూ కేసును వదిలే ప్రసక్తే లేదు' అని అన్నారు. మార్గదర్శి కేసు విషయంలో ఆర్బీఐ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఆయన ప్రస్తావించారు. ప్రజల వద్ద సేకరించిన డబ్బును ఇతర వ్యాపారాలకు మళ్లించి సొమ్ము చేసుకున్నారని చెప్పారు. ఈ విషయాన్ని న్యాయస్థానం కూడా ప్రస్తావించిందన్నారు. 'మార్గదర్శి హెచ్‌యూఎఫ్ విషయంలో రామోజీరావు, కుటుంబ సభ్యులపై ఆరోపణలున్నాయి. ఇందులో రామోజీరావుతో పాటు ఆయన కుటుంబ సభ్యులు కూడా భాగస్వాములు అయినా, రిజర్వ్‌బ్యాంక్ నిబంధనలు ఉల్లంఘించిన రామోజీరావుకు ఆయన కుటుంబం సహకరించినా.. తాము రామోజీ కుటుంబంపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా లేమని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు ప్రకటించాయి. కేసులో ఉన్న రామోజీరావు మృతి చెందారు. సంస్థలో తర్వాతి వారైన రామోజీ కుటుంబ సభ్యులను కేసులో పార్టీగా చేర్చాలని ప్రభుత్వాలు పిటిషన్ వేయలేదు. రామోజీరావు చనిపోయినందున చనిపోయిన వారిపై విచారణ జరపలేమని, కేసును కొట్టేస్తున్నట్లు న్యాయస్థానం తీర్పు వెలువరించింది' అని ఉండవల్లి తెలిపారు. దీనిపై రిజర్వ్ బ్యాంక్ చాలెంజ్ చేయాల్సి ఉందని, వారు స్పందించే తీరును బట్టి తాను స్పందిస్తానని ఉండవల్లి స్పష్టం చేశారు. ఏ రాష్ట్రానికైనా అవతరణ దినోత్సవం ఉంటుంది. కానీ ఏపీకి లేకుండా పోయిందన్నారు.

ఈ నెల 15 వరకు బిర్సా ముండా జయంతి ఉత్సవాలు

సాక్షి, అమరావతి: స్వాతంత్ర్య పోరాట యోధుడు బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని శనివారం నుంచి ఈ నెల 15వ తేదీ వరకు జన్ జాతీయ గౌరవ్ దివస్ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు ఏపీ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో 15 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు శనివారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)లు, గిరిజన గురుకులాలు, విద్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

ప్రైవేటు ఆలయాలైతే భక్తులకు రక్షణ కల్పించరా?

- కాశీబుగ్గ ఘటనలో ప్రభుత్వం తప్పించుకునేందుకు యత్నిస్తోంది
- భక్తుల మరణానికి బాధ్యత సర్కారుదే
- మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ నేత వెలంపల్లి శ్రీనివాస్

సాక్షి, అమరావతి: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఘటన ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ నేత వెలంపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. అది ప్రైవేటు దేవాలయం, ప్రభుత్వానికి సంబంధంలేదంటూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సహా మంత్రులందరూ బాధ్యతారాహిత్యంగా మాట్లాడ్డంపై వెలంపల్లి తీవ్రంగా ఆక్షేపించారు. ప్రైవేటు ఆలయాలైతే భక్తులకు రక్షణ కల్పించరా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం వెలంపల్లి మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు హిందూ ధర్మ వ్యతిరేకి అన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. హిందూ దేవాలయాలకు, భక్తులకు రక్షణ కల్పించడంలో చంద్రబాబు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లో దేవాలయాల్లో అనేక అపచారాలు చోటుచేసుకున్నాయి. ప్రధానంగా టీటీడీలో గతంలో ఎప్పుడూ భక్తులు మృతిచెందిన దాఖలాల్లేవు. ముక్కోటి ఏకాదశి నాడు ఆరుగురు చనిపోయారు. సింహాచలం చరిత్రలోనూ భక్తులు చనిపోయిన ఘటనలు లేవు. కానీ, కూటమి పాలనలో ఇటీవల అక్కడ గోడ కూలిన ఘటనలో ఏడుగురు చనిపోయారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి హిందువులన్నా.. హిందూ దేవాలయాలన్నా ప్రేమలేదు. చంద్రబాబు, కూటమి నేతలకు ప్రచారం మీద ఉన్న యావ భక్తుల మీద లేదు. ఇదే ప్రచార పిచ్చితో 2015లో రాజమండ్రి పుష్కరాల్లో 29 మంది భక్తుల ప్రాణాలను బలిగొన్నారు. ఇంతమంది చనిపోతున్నా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేశ్‌తో పాటు దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి, హోంశాఖ మంత్రి అనితలకు బాధ్యత లేకుండా పోయింది.

ఎందుకు పసిగట్టలేకపోయాయి?

కార్తీక మాసంలో శివకేశవ ఆలయాల్లో విపరీతంగా రద్దీ ఉంటుందని తెలిసి కూడా ఆ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న ఆలయాల వద్ద భద్రత కల్పించలేదు. బాధ్యత హోంశాఖది లేదా? హోం, దేవదాయ శాఖలు ఎవరికి వారు తమకు సంబంధంలేదంటూ తప్పించుకుంటున్నారు. ఇక పవన్‌కళ్యాణ్ అయితే భక్తులు చనిపోవడం దురదృష్టకరమంటూనే ప్రభుత్వానికి సంబంధం లేదని ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు మరో అడుగు ముందుకేసి.. కొంతమంది వ్యక్తులు ప్రభుత్వానికి చెడ్డపేరు తేవడానికే ఇలాంటి దేవాలయాలు కడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. హోంమంత్రి వంగలపూడి అనిత కూడా మాకు సంబంధంలేదంటూ మాట్లాడుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం? కార్తీక మాసంలో ఏకాదశి రోజు ఎంతమంది భక్తులు వస్తారన్న విషయాన్ని పోలీసు, ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఎందుకు అంచనా వేయలేకపోయింది? టీడీపీ కూటమి ప్రభుత్వం కనీస మానవత్వం లేకుండా ప్రవర్తిస్తోంది. తొక్కిసలాటలో మృతిచెందిన భక్తులవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే.

రైతులకు పరిహారంపై నోరు మెదపరేం బాబూ!

- రైతుల్ని గాలికొదిలి అంతా చేశామంటూ విపరీత ప్రచారమా
- ప్రచార పిచ్చితో రైతులను గాలికొదిలేస్తారా
- రైతుల కోసం ప్రశ్నిస్తే అచ్చెన్నాయుడు ఎందుకు నోరు పారేసుకుంటున్నారు
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): మోంథా తుపాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే విషయంలో సీఎం చంద్రబాబు నోరు మెదపడం లేదని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. నెల్లూరులోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం మీడియాతో ఆయన మాట్లాడారు. నష్టపోయిన రైతులను ఆదుకునే సాయంపై ఒక్క మాటకూడా మాట్లాడని చంద్రబాబు తుపానుపై అంతా బాగా చేశామని సిగ్గు లేకుండా ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. నష్టపోయిన రైతులను, తుపాను బాధితులను గాలికొదిలేసి చంద్రబాబు, ఆయన కొడుకు లోకేశ్ విదేశీ పర్యటనలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తుపాను సాయంపై చంద్రబాబు మాటలు కోటలు దాటుతుంటే.. చేతలు మాత్రం గడప కూడా దాటడం లేదన్నారు. మోంథా తుపాను చంద్రబాబు ముందు మోకరిల్లిందంటూ సిగ్గు, లజ్జ లేకుండా ప్రచారం చేసుకుంటున్నారని, ప్రజలు నవ్వుతున్నారన్న జ్ఞానం కూడా లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సిగ్గు లేకుండా నోరుపారేసుకోవడం దుర్మార్గమన్నారు.

ఐదేళ్లలో రైతులకు రూ.7,802 కోట్లు పరిహారం చెల్లించాం

వైఎస్సార్‌సీపీ హయాంలో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుభరోసా కేంద్రాలను తీసుకొచ్చి విత్తనం నుంచి విక్రయం వరకు రైతులను చేయిపట్టుకుని నడిపించారని కాకాణి గుర్తుచేశారు. ఆర్బీకేల సాయంతో ఈక్రాప్ తీసుకొచ్చామని, రైతులు ప్రకృతి వైపరీత్యాలతో ఏ సీజన్‌లో పంట నష్టపోతే ఆ సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చామని గుర్తు చేశారు. కనీసం రైతులకు ఉచిత పంటల బీమా కూడా లేకుండా చేశారని మండిపడ్డారు. ఉచిత పంటల బీమా ద్వారా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పంటలు నష్టపోయిన రైతులకు రూ.7,802 కోట్లు పరిహారం చెల్లించామని గుర్తు చేశారు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామని, సీఎం యాప్ పేరుతో వ్యవసాయ ఉత్పత్తులు, వాటి మద్దతు ధరల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశామని, ఏ రోజు రైతుల పంటలకు గిట్టుబాటు ధర తగ్గితే అదే రోజు ప్రభుత్వమే ప్రొక్యూర్‌మెంట్ చేసేలా ఉత్తర్వులిచ్చామని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో పొగాకు 4 లక్షల టన్నుల పంట పండితే.. కేవలం 6 వేల క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారన్నారు. ఆ డబ్బులు కూడా రైతులకు చెల్లించలేదన్నారు. రూ.17 కోట్లు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.2.11 కోట్లు మాత్రమే చెల్లించారని, రెండు నెలలుగా రైతులు తమ బకాయిల కోసం మార్కెట్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. ఈ విషయం చంద్రబాబుకు బాకా ఊదే పత్రికే రాసిందని, దీనికేం సమాధానం చెబుతారని నిలదీశారు. తుపానుతో నష్టపోయిన వారికి రాజకీయాలకు అతీతంగా పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్నదాతల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

మనం నిమిత్తమాత్రులం..!

- ఒక్కోసారి ఇలా జరుగుతుంటాయ్
- నేను చాలా బాధపడుతున్నా
- కాశీబుగ్గ ఘటనపై సీఎం చంద్రబాబు

సాక్షి, పుట్టపర్తి, సాక్షి, అమరావతి: 'మనమందరం నిమిత్తమాత్రులం... ఒక్కోసారి ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయ్.. కాశీబుగ్గ ఘటనపై నేను చాలా బాధపడుతున్నా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. జరక్కూడదని ఎన్ని ప్రయత్నాలు చేసినా కొన్ని సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం తలుపుల మండలం పెద్దన్నవారిపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ప్రసంగించారు. కాశీబుగ్గ ఘటనపై రెండు నిమిషాలు మౌనం పాటించాలని సూచించిన చంద్రబాబు, ఘటనపై ప్రభుత్వం ఏ విధంగా బాధ్యత తీసుకుంటోంది? భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు జరక్కుండా ఏ చర్యలు తీసుకుంటారు? అన్న అంశాల గురించి ప్రస్తావించకపోవడం గమనార్హం.

రాయలసీమలో ఫ్యాక్షన్‌ను అణచి వేస్తున్నాం: ప్రజల గురించే తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమ ప్రభుత్వంపై విశ్వాసంతో రాష్ట్రంలోకి భారీ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. రాయలసీమలో ఫ్యాక్షన్‌ను అణచివేసినట్లు చెప్పారు. ఈనెల 13 నుంచి 23వ తేదీ వరకు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మంత్రుల కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ప్రతిపక్షం ఫేక్ ప్రచారాలు చేస్తోందని ఆరోపించారు.

సమస్యల తోరణం: పెద్దన్నవారిపల్లిలో 80 ఏళ్ల లబ్ధిదారుడు మేడ మల్లయ్య ఇంటికి వెళ్లి కళాకారుల పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా పక్షవాతంతో బాధపడుతున్న తన భార్యను ఆదుకోవాలని సీఎంను లబ్ధిదారుడు కోరాడు. అనంతరం మేడ రెడ్డమ్మ ఇంటి వద్దకు వెళ్లి ఆమెకు వితంతు పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా తనకు ఇంటి స్థలం కేటాయించి ఇల్లు మంజూరు చేయాలని సీఎంను ఆమె కోరింది. గ్రామంలో బంగారు కుటుంబం కింద ఎంపికైన మేడ మహేశ్వరిని సీఎం కలిశారు. ఈ సందర్భంగా మహేశ్వరి మాట్లాడుతూ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, తమ ముగ్గురు పిల్లలు ఉన్నత చదువులు చదివేందుకు సహాయం చేయాలని, తమ తల్లికి గుండె సమస్య ఉందని, సహాయం చేయాలని సీఎంకు విన్నవించారు. అదే గ్రామంలో బంగారు కుటుంబం కింద ఎంపికైన వ్యవసాయ కూలీ డి.చైతన్యతో సీఎం మాట్లాడారు. మాట్లాడుతూ తనకు ఇంటి స్థలం, ఇల్లు మంజూరు చేయాలని, తన ముగ్గురు పిల్లలకు ఉన్నత చదువులు చదివేందుకు సహాయం చేయాలని చైతన్య కోరారు.

మోంథాను టీమ్ స్పిరిట్‌తో ఎదుర్కొన్నాం

మోంథా తుపానును టీమ్ స్పిరిట్‌తో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. క్యాంపు కార్యా లయంలో శనివారం మోంథా ఫైటర్ల అభినందన కార్యక్రమం జరిగింది. తుపాను సమయంలో విశేష ప్రతిభ కనబరిచిన 137 మందికి మెమెంటోలు, సర్టిఫికెట్లను సీఎం ఈ కార్యక్రమంలో ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ, 'ఈ సైక్లోన్ అనుభవాన్ని మున్ముందు విపత్తుల కార్యాచరణ కోసం మాన్యువల్‌గా రూపొందిద్దాం. ఏఐ మోడల్స్‌సహా సాంకేతికత సాయంతో తుపాను సవాళ్లను అధిగమించాం. తుపానును ఎదుర్కొనేందుకు నిపుణులైన అధికారులతో ఏర్పాటు చేసిన టీమ్ అద్భుతంగా పనిచేసింది. త్వరలో రాజధాని నుంచి గ్రామ స్థాయి వరకు హెచ్చరికల వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ సందర్భంగా తెలిపారు.

పొట్టి శ్రీరాములు త్యాగఫలితమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ

- ప్రభుత్వమే పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
- వైఎస్సార్‌సీపీ నేతల డిమాండ్

పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

సాక్షి, అమరావతి: పొట్టి శ్రీరాములు త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగిందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత వెలంపల్లి శ్రీనివాస్ అన్నారు. కానీ దురదృష్టవశాత్తూ రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు ప్రభుత్వం అవతరణ దినోత్సవాన్ని పక్కన పెట్టిందన్నారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెలంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. వైఎస్ జగన్ సీఎం అయిన తర్వాత నవంబర్ 1న అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారన్నారు. ఈ కూటమి ప్రభుత్వం పొట్టి శ్రీరాములుని కూడా రోడ్డు మీదకు తీసుకొచ్చిందని విమర్శించారు. పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు రాష్ట్రంలోని ఆర్యవైశ్యులందరి చందాలతో కట్టాలని చంద్రబాబు, లోకేశ్ చెబుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే పొట్టిశ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి, ఎంప్లాయీస్ వింగ్ ప్రెసిడెంట్ నలమూరు చంద్రశేఖర్‌రెడ్డి, కొమ్మూరి కనకారావు, నారాయణమూర్తి, అంజిరెడ్డి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అలసత్వాన్ని కప్పిపుచ్చి 'ప్రైవేట్ దేవాలయమా'!

భక్తులు చనిపోతే.. అది ప్రైవేట్ గుడి అంటూ సర్కారు తప్పించుకునే యత్నం

- దేవదాయశాఖ చట్టంలో ప్రైవేట్, ప్రభుత్వ గుడి అనేదే లేదంటున్న నిపుణులు
- దేవదాయ శాఖలో నమోదైనవి 27 వేల ఆలయాలు.. పర్యవేక్షణలో ఉన్నది ఏడు వేలే
- భక్తులు ఇచ్చే కానుకల డబ్బులతోనే దేవదాయ శాఖ ఉద్యోగులకు జీతాలు
- ఎక్కడ ఉత్సవం జరిగినా పర్యవేక్షించాల్సింది పోలీసు, రెవెన్యూ, దేవదాయ శాఖలే

సాక్షి, అమరావతి: కాశీబుగ్గ శ్రీవెంకటేశ్వర దేవాలయంలో తొక్కిసలాట జరిగి భక్తులు మరణిస్తే అది ఓ ప్రైవేట్ గుడి అంటూ టీడీపీ కూటమి సర్కారు తన వైఫల్యాన్ని, అసమర్థతను కప్పిపుచ్చుకునే యత్నం చేయడంపై సర్వత్రా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. వినాయక ఉత్సవాల సమయంలో వీధిలో చిన్న విగ్రహం ఏర్పాటు చేసుకున్నా పోలీసులు పర్యవేక్షించి అనుమతి ఇస్తారని, అలాంటిది కాశీబుగ్గలో వేల మంది భక్తులు పాల్గొంటున్న కార్యక్రమంతో ప్రభుత్వానికి సంబంధం లేదని మంత్రులు చెప్పడం ఏమిటి? ప్రైవేట్ ఆలయమని బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించడం ఏమిటని మండిపడుతున్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ వ్యత్యాసం ఉండదు..

దేవదాయశాఖ చట్టం ప్రకారం ప్రభుత్వ గుడి, ప్రైవేట్ గుడి అనే వ్యత్యాసం ఉండదని, ఆయా ఆలయాల పర్యవేక్షణ శాఖ పరిధిలోనే ఉంటుందని పేర్కొంటున్నారు. దేవదాయ శాఖ పరిధిలో 26,968 ఆలయాలు ఉండగా దాదాపు 20 వేల ఆలయాలకు ఈవోలే లేరని చెబుతున్నారు. దేవదాయ శాఖ పరిధిలో పనిచేసే ఏ ఉద్యోగికీ ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు చెల్లించదు. ఆలయాల్లో పనిచేసే ఉద్యోగులకు అక్కడి ఆదాయం నుంచే చెల్లింపులు చేస్తారు. భక్తులు ఇచ్చే కానుకల నుంచే జీతాలు చెల్లిస్తున్నప్పుడు ప్రైవేట్, ప్రభుత్వం అనే ప్రస్తావన ఉండదని స్పష్టం చేస్తున్నారు.

భద్రత బాధ్యత ప్రభుత్వానిదే

దేవదాయ శాఖ పరిధిలో నమోదు కాని ఆలయాలలో ఉత్సవాలు జరిగినప్పుడు కూడా ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంటున్నారు. అందుకే ఎంత పెద్ద ఉత్సవం జరిగినా పోలీసులు, రెవెన్యూ, దేవదాయ శాఖ అధికారులతో ఉమ్మడిగా కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని నిబంధన ఉందని ప్రస్తావిస్తున్నారు. గత ప్రభుత్వం అన్ని ఆలయాలతో పాటు దేవదాయ శాఖ పరిధిలో నమోదు కాని ఆలయాలలో సైతం సీసీ కెమేరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టిందని గుర్తు చేస్తున్నారు.

ప్రమాదం జరిగిన వేంకటేశ్వరస్వామి ఆలయం (ఇన్‌సెట్‌లో) ప్రైవేట్ ఆలయాన్ని నిర్మించిన హరిముకుందాపండా

రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు కేంద్రం రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల నష్ట పరిహారం

సాక్షి, న్యూఢిల్లీ: ఏపీలోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున నష్ట పరిహారం అందిస్తామని ప్రధాన మంత్రి కార్యాలయం శనివారం పేర్కొంది.

'ఈ విషాద ఘటనలో ప్రాణ నష్టం జరిగిందని తెలిసి దిగ్భ్రాంతి చెందాను. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా'

– ద్రౌపది ముర్ము, రాష్ట్రపతి

'వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట నన్ను బాధించింది. తమ సన్నిహితులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనలు అన్నీ. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా'

– నరేంద్రమోదీ, ప్రధానమంత్రి



తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం దిగ్భ్రాంతిని కలిగించింది. మరణించిన భక్తుల కుటుంబాలకు నా సానుభూతిని వ్యక్తం చేస్తున్నా.

– అమిత్‌షా, కేంద్ర హోం శాఖ మంత్రి

'తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నా. మృతుల కుటుంబాలకు సహాయ సహకారాలు అందించి, బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా.

– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

'తొక్కిసలాటలో జరిగిన ప్రాణ నష్టం ఆవేదనకు గురిచేసింది. ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబ సభ్యులకు నా సంతాపం.'.

– మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అధ్యక్షుడు

తొక్కిసలాట జరిగి 9 మంది చనిపోవడం బాధాకరం. పండగ రోజుల్లో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వారికి మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలన్న ఇంగితజ్ఞానం కూడా కూటమి ప్రభుత్వానికి లేదు. మృతుల కుటుంబాలను ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలి.

– టీటీడీ మాజీ చైర్మెన్ భూమన కరుణాకరరెడ్డి

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేవాలయాలకు వచ్చే భక్తులకు రక్షణ కల్పించడంలేదు. ముందుజాగ్రత్త చర్యలు తీసుకోకుండా దుర్ఘటనలు జరిగాక ఏర్పాట్లు చేస్తున్నారు.

– బుసినే విరూపాక్షి, ఆలూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే

పది మంది మరణించడం దిగ్భ్రాంతి కలిగించింది. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

– జి.ఈశ్వరయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

శనివారం ఏకాదశి కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని తెలిసినా ముందస్తు ఏర్పాట్లుచేయడంలో నిర్వాహకుల వైఫల్యం, ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఆలయాల్లో భక్తుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

– వి.శ్రీనివాసరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి

అసంతృప్తితో బీజం.. ఉత్తరాంధ్ర చిన్నతిరుపతిగా ఖ్యాతి

12 ఎకరాల్లో తిరుపతిని పోలిన ఆలయ నిర్మాణం..

- రూ.5కోట్లతో తీర్చిదిద్దిన హరిముకుందాపండా
- అనతికాలంలోనే ప్రాచుర్యం
- అయినా ఆ గుడి తెలియదని మంత్రి ఆనం, టీడీపీ నేతల వితండవాదం

పలాస: కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అసంతృప్తితో బీజం పడింది. ఈ గ్రామానికి చెందిన హరిముకుందాపండా చాలా ఏళ్ల కిందట తిరుమల దర్శనానికి వెళ్లారు. దర్శనం సరిగా కాకపోవడంతో తీవ్రంగా కలత చెందాడు. తనకు మిగిలిన అసంతృప్తి ఇంకెవరికీ కలగకూడదని భావించాడు. వీరిది ఒడిశా రాజకుటుంబం. హరిముకుందా తపనను గుర్తించిన ఆయన తల్లి హరివిష్ణుప్రియపండా సొంతంగా మనమే ఆలయం కట్టుకుంటే సరిపోతుందని ప్రోత్సహించింది. తల్లి మాటతో హరిముకుందా ఆలయ నిర్మాణానికి ఉపక్రమించారు. తిరుమల వేంకటేశ్వరస్వామిని పోలిన ఏకశిలా విగ్రహాన్ని తిరుమలలోనే తయారు చేయించి తీసుకొచ్చి ప్రతిష్ఠించారు. ఆలయాన్ని సుందరంగా నిర్మించారు. ఈ ఏడాది ప్రథమార్థంలోనే ప్రారంభించారు. ప్రతి శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయి. భక్తులు భారీగా తరలివస్తుండడంతో అనతికాలంలోనే ఈ ఆలయం విశేష ప్రాచుర్యం పొందింది. సోషల్ మీడియాలోనూ ఆలయ వీడియోలు వైరల్ అయి ట్రెండింగ్ అయ్యాయి. ఉత్తరాంధ్ర చిన్న తిరుపతిగా ఖ్యాతికెక్కింది. ప్రతీ శనివారం వేలల్లో భక్తులు వస్తుంటారని పర్వ దినాల్లో 10 వేల నుంచి 15వేల మంది వరకు వస్తుంటారని అంచనా. ఈ శనివారం ఏకాదశి కావడంతో 25వేల మందివరకు వచ్చి ఉంటారని తెలుస్తోంది. ఈ విషయాలన్నీ తెలిసినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే తొక్కిసలాట జరిగిందని చెబుతున్నారు.

మంత్రి ఆనం, మంత్రుల వితండ వాదన

ఇంతటి ప్రాచుర్యం పొందిన ఆలయం గురించి తమకు తెలియదని దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వ్యాఖ్యానించడం అందరినీ విస్తుగొలుపుతోంది. ఇతర మంత్రులు, టీడీపీ నేతలూ ఇది ప్రైవేటు ఆలయం అని, అక్కడ తొక్కిసలాట జరిగితే ప్రభుత్వానికి ఏం సంబంధమని వితండ వాదన చేయడంపై అందరూ ముక్కునవేలేసుకుంటున్నారు. ఈ ఆలయం తమ దృష్టిలో లేదని, ప్రభుత్వం వద్ద ఎక్కడా సమాచారం లేదని అబద్ధాలు వల్లె వేస్తున్నారు. బందోబస్తు కావాలని నిర్వాహకుడు అడగలేదని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ఆలయం ఎవరిదైనా.. భక్తుల భద్రత, బాధ్యత సర్కారుదే

- తొక్కిసలాటకు ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణం
- సరైన ఏర్పాట్లు చేయకపోవడంవల్లే పది మంది బలి
- రాష్ట్రంలో ఎన్ని ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వంలో చలనం లేదు
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి
- మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ నేత ధర్మాన ప్రసాదరావు

పలాస: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటకు ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ నేత ధర్మాన ప్రసాదరావు స్పష్టంచేశారు. స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చినా, అక్కడ తగిన ఏర్పాట్లుచేయలేదని, భద్రతా చర్యలపై ప్రభుత్వం ఏమాత్రం దృష్టిపెట్టలేదని మండిపడ్డారు. పైగా.. ఆ ఆలయం దేవదాయ శాఖ అధీనంలో లేదని చెప్పడం హేయమని, ఆలయం ఎవరిదైనా ప్రజలు, భక్తుల భద్రత, బాధ్యత కచ్చితంగా ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పారు. పలాసలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే..

కచ్చితంగా ప్రభుత్వ నిర్లక్ష్యమే..

పవిత్ర దినాల్లో దేవాలయాలకు భక్తులు వెళ్లడం సహజం. కొన్ని ముఖ్యమైన దేవాలయాలకు భారీఎత్తున భక్తులు వచ్చే సంప్రదాయం ఉంది కాబట్టి, ఆయా చోట్ల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తగిన ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది. దేవాలయం ప్రైవేట్ ఆధీనంలో ఉందా? ప్రభుత్వ ఆధీనంలో ఉందా అనేది అసలు ప్రశ్నేకాదు. ఆలయాల్లో తగిన ఏర్పాట్లుచేసి భక్తుల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత కచ్చితంగా ప్రభుత్వానిదే. కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. అక్కడికి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చినా, కేవలం ఇద్దరు కానిస్టేబుళ్లు మాత్రమే బందోబస్తుకి వెళ్లారని తెలుస్తోంది. ఆ ఆలయానికి భక్తులు విపరీతంగా వస్తారని, రద్దీ ఉంటుందన్న విషయం దృష్టిలో ఉన్నా, ప్రభుత్వం సరైన ఏర్పాట్లుచేయకపోవడంవల్లే తొమ్మిది మంది మరణానికి దారితీసింది.

రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి..

సింహాచలంలో పవిత్ర చందనోత్సవం రోజున గోడ కూలి ఏడుగురు భక్తులు మరణించారు. అంతకుముందు.. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి రోజున శ్రీవారి దర్శనం టోకెన్ల జారీ కేంద్రం వద్ద తొక్కిసలాట జరిగింది. అక్కడా ప్రభుత్వ నిర్లక్ష్యమే స్పష్టంగా కనిపించింది. ఇకనైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుని ప్రజలు, భక్తుల ప్రాణాలు కాపాడాలి. కాశీబుగ్గ దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. క్షతగాత్రులకు కూడా పరిహారం ఇవ్వాలి.

- ల్యాండింగ్ అయ్యే విమానాన్ని పేల్చివేయనున్నట్లు హైదరాబాద్ విమానాశ్రయం కస్టమర్ సపోర్ట్‌కు అందిన ఈ మెయిల్ బెదిరింపు సందేశం కలకలం రేపింది. దీంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ కావాల్సిన విమానాన్ని దారి మళ్లించారు. శనివారం తెల్లవారుజామున 5.25 గంటలకు పఫైటారజన్ అనే ఐడీ ద్వారా ఆర్‌జీఐఏ కస్టమర్ సపోర్ట్‌కు సందేశం వచ్చింది. అప్రమత్తమైన అధికారులు వెంటనే బాంబ్ థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేశారు. విమానాన్ని శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ కాకుండా ఏటీసీ ద్వారా సమాచారం అందించి ముంబై విమానాశ్రయానికి మళ్లించారు. ఉదయం 8.25 గంటలకు జెడ్డా విమానం ముంబై ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండైంది. అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

సోషల్ టాక్

ప్రైవేట్ ఆలయాల్లో భక్తుల భరోసా తమ బాధ్యత కాదన్నట్లు చెబుతున్నారు.
ఇక ఆస్పత్రులను ప్రైవేట్ పరం చేసేస్తే ప్రజారోగ్యం తమ బాధ్యత కాదని చేతులు దులుపుకోరా?

Like Comment Share
358 63 shares

Show translation

బాబు గారు అంటేనే విజినరీ అంటారు కదా....
మరి కార్తీకమాసంలో పూజలు దేవుడు దర్శనాలు ఎక్కువగా ఉంటాయి అని పోలీస్ వాళ్ళతో భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలియదా???? విజనరీ ఎక్కడ???



వచ్చే ఏడాది నుంచి ఏపీలో వినాయక చవితి, నవరాత్రి ఉత్సవాలు జరుపుకొనేవాళ్లు జాగ్రత్తగా ఉండాలి భయ్యో. వీలైతే ప్రైవేటుగా సెక్యూరిటీ పెట్టుకోండి భయ్యా. మన ఖర్మకాలి ఏదైనా ప్రమాదం జరిగితే 'అది ప్రైవేటు కార్యక్రమం.. ప్రభుత్వానికి సంబంధం లేదు' అని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటిస్తారేమో.

జనవరి 21 నుంచి జేఈఈ మెయిన్

- మొదటి సెషన్ ఎంట్రన్స్ షెడ్యూల్ విడుదల చేసిన ఎన్‌టీఏ
- ఈ నెల 27 వరకు దరఖాస్తుల సమర్పణకు అవకాశం
- ఫిబ్రవరి 12న ఫలితాల విడుదలకు ప్రాథమిక తేదీ ఖరారు

సాక్షి, హైదరాబాద్: కేంద్రీయ విద్యాసంస్థల్లోని యూజీ కోర్సుల్లో 2026–27 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ జేఈఈ (మెయిన్–2026 షెడ్యూల్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) శనివారం విడుదల చేసింది. మొదటి సెషన్ పరీక్షలు వచ్చే ఏడాది జనవరి 21 నుంచి 30 మధ్య నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్, బీఆర్క్, బీప్లానింగ్ కోర్సుల్లో అడ్మిషన్లకు జేఈఈ మెయిన్‌లో సాధించే పర్సంటైల్ కీలకం. విద్యార్థుల సౌకర్యార్థం జేఈఈ మెయిన్‌ను ఏటా రెండు సెషన్లలో నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలకు హాజరు కావాలనుకున్న విద్యార్థులు ఈ నెల 27న రాత్రి 9 గంటలకల్లా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అదేరోజు రాత్రి 11: 50 గంటల్లోగా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాలని పేర్కొంది. ఏయే నగరాల్లో పరీక్ష కేంద్రాలు కేటాయించేదీ జనవరి మొదటి వారంలో ప్రకటిస్తామని ఎన్‌టీఏ తెలిపింది. అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ వివరాలను వెబ్‌సైట్ ద్వారా తెలియజేయనుంది. మొదటి సెషన్ జేఈఈ మెయిన్ ఫలితాలను ఫిబ్రవరి 12న విడుదల చేస్తామని ఎన్‌టీఏ ప్రాథమిక తేదీని ఖరారు చేసింది.

13 భాషల్లో పరీక్ష...

జేఈఈ మెయిన్ పరీక్షలను 13 భాషల్లో నిర్వహించనున్నట్లు ఎన్టీఏ వెల్లడించింది. ఆంగ్లంతోపాటు హిందీ, తెలుగు, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, ఉర్దూ భాషల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. మొదటి సెషన్‌లో పరీక్షలు రాసిన విద్యార్థులు రెండో సెషన్ పరీక్షలు కూడా రాసే అవకాశం ఉంటుంది. మొదటి సెషన్ దరఖాస్తు ఆధారంగా ఫీజు చెల్లించి రెండో సెషన్ పరీక్షలు కూడా రాయొచ్చు. రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్‌లో జరగనున్నాయి. జేఈఈ మెయిన్ సిలబస్‌ను ఎన్‌టీఏ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.

బాధితులకు వైఎస్సార్‌సీపీ నేతల పరామర్శ

వజ్రపుకొత్తూరు రూరల్/పలాస: కాశీబుగ్గ చినతిరుపతిలో శనివారం జరిగిన తోపులాట ఘటనలో గాయపడి పలాస ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని వైఎస్సార్‌సీపీ నేతలు శనివారం పరామర్శించి వారిలో మనోధైర్యాన్ని నింపారు. అలాగే, సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును భక్తులను అడిగి తెలుసుకున్నారు. బాధితులను పరామర్శించిన వారిలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, పార్టీ కాళింగ కుల బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దుంపల లక్ష్మణరావు, సంతబొమ్మాళి జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ.. కాశీబుగ్గ దుర్ఘటన చాలా బాధాకరమన్నారు. ఈ ప్రమాదం పూర్తిగా ప్రభుత్వ, పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటే కనీస భద్రత కల్పించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని తమ్మినేని ఆరోపించారు.

క్షతగాత్రులను పరామర్శిస్తున్న పార్టీ నేతలు

ఘటన బాధాకరం

- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం
- టీడీపీ కుటుంబాలకు పార్టీ తరఫున సాయం
- క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వానివే
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

సాక్షి ప్రతినిధి విజయనగరం/శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట బాధాకరమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. శనివారం సాయంత్రం ఆయన తొక్కిసలాట ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అనంతరం పలాస ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తొమ్మిది మంది మృతిచెందడం, పది మంది క్షతగాత్రులు కావడం బాధాకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 లక్షలు, క్షతగాత్రులకు రూ. 3 లక్షలు చొప్పున పరిహారంగా ఇవ్వనున్నట్లు చెప్పారు. ఘటన గురించి తెలుసుకున్న ప్రధాని మోదీ కూడా పరిహారాన్ని ప్రకటించారని అన్నారు. మృతుల్లో ముగ్గురు తెలుగుదేశం పార్టీ వారు ఉన్నారని, వారికి పార్టీ తరఫున సాయం అందిస్తామని చెప్పారు. ప్రైవేటు ఆలయం కావడం వల్ల నిర్మాణంలో లోటుపాట్లు, నిర్వహణలో అనుభవ రాహిత్యం కనిపిస్తోందని, ఇవే ప్రమాదానికి కారణాలని వ్యాఖ్యానించారు. దుర్ఘటనపై విచారణ జరుపుతామని చెప్పారు. ఇకపై ప్రైవేటు ఆలయాల సమాచారాన్ని సేకరిస్తామని చెప్పారు.

దేశ సార్వభౌమత్వమే ముఖ్యం

యూఎన్‌వో సమావేశంలో భారత్ వాదనలను బలంగా వినిపించిన ఎంపీ మిథున్‌రెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: ఐక్యరాజ్యసమితి (యూఎన్‌వో) వేదికగా వైఎస్సార్‌సీపీ ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి భారతదేశ వాదనలను బలంగా వినిపించారు. యూఎన్‌వో 6వ కమిటీ(లీగల్) సమావేశంలో అంతర్జాతీయ న్యాయ కమిషన్ నివేదికపై చర్చ సందర్భంగా మిథున్‌రెడ్డి భారత్ తరఫున అధికారిక ప్రకటన చేశారు. ప్రభుత్వ అధికారులకు ఉండే మినహాయింపులకు సంబంధించిన ముసాయిదా నిబంధనలపై భారత్‌కు ఉన్న అభ్యంతరాలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. తమకు దేశ సార్వభౌమత్వమే ముఖ్యమని స్పష్టం చేశారు. 'ప్రభుత్వ అధికారులకు మినహాయింపు అనేది వ్యక్తిగతమైనది కాదు. అది దేశ సార్వభౌమత్వానికి సంబంధించినది. ఈ మినహాయింపు అధికారులకు కాదు... దేశానికి చెందింది. వారు దేశ అధికారం కింద నిర్వహించే అధికారిక చర్యలకు మాత్రమే ఇది వర్తిస్తుంది.' అని స్పష్టంచేశారు. ఒక దేశం మరో దేశ అధికారిపై క్రిమినల్ చర్యలు తీసుకునే సమయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడటం, రాజకీయం చేయడం వంటి వాటికి వ్యతిరేకంగా బలమైన రక్షణలు ఉండాలని భారత్ తరఫున డిమాండ్ చేశారు.

సముద్రపు దొంగల కట్టడికి కొత్త టెక్నాలజీ

సముద్రాల్లో దొంగతనాలు, సాయుధ దోపిడీల నివారణపై మిథున్‌రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలు ఉండాలని సూచించారు. ముఖ్యంగా 'నూతన సాంకేతిక పరిజ్ఞానాల ఉపయోగం, ప్రైవేట్ సాయుధ భద్రత పాత్ర' వంటి అభివృద్ధి చెందుతున్న సవాళ్లపై అంతర్జాతీయ న్యాయ కమిషన్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. అయితే, నూతన చర్యలు ఏవీ కూడా ఇప్పటికే సముద్రాల్లో నేరాల నియంత్రణ కోసం ఉన్న చట్టం 'యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ద లా ఆఫ్ ద సీ'ని బలహీనపరచకూడదని ఆయన స్పష్టం చేశారు.

9 శాతం పడిపోయిన జీఎస్టీ వసూళ్లు

- నిరుడు అక్టోబరులో రూ.3,815 కోట్లు
- ఈ ఏడాది రూ.3,490 కోట్లకు పరిమితం
- దేశవ్యాప్తంగా రెండు శాతం పెరుగుదల

సాక్షి, అమరావతి, న్యూఢిల్లీ: రాష్ట్రంలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు అక్టోబరు నెలలో తొమ్మిది శాతం క్షీణించాయి. శ్లాబ్ రేట్ల సవరణ తర్వాత దేశవ్యాప్తంగా రెండు శాతం వృద్ధి నమోదవగా ఏపీలో మాత్రం భిన్నమైన పరిస్థితి నెలకొంది. ఇదే సమయంలో కర్ణాటక, తెలంగాణలో 10 శాతం చొప్పున, తమిళనాడులో 4 శాతం పెరుగుదల ఉండడం గమనార్హం.

రాష్ట్రంలో అక్టోబరు జీఎస్టీ వసూళ్లు గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే రూ.3,815 కోట్ల నుంచి రూ.3,490 కోట్లకు పడిపోయాయి. నికర వసూళ్లు కూడా వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న 2023తో పోలిస్తే తగ్గాయి. 2023 అక్టోబరులో రూ.3,098 కోట్లుండగా... ఈ ఏడాది అక్టోబరులో రూ.3,021 కోట్లకే పరిమితమయ్యాయి.

- శ్లాబుల సవరణ తర్వాత పొరుగు రాష్ట్రాల్లో జీఎస్టీ వసూళ్లు గణనీయంగా పెరగ్గా ఒక్క ఏపీలోనే తగ్గాయి. అక్టోబరులో తెలంగాణ గ్రాస్ జీఎస్టీ వసూళ్లలో 10 శాతం వృద్ధి (రూ.5,211 కోట్ల నుంచి రూ.5,726 కోట్లకు) కనిపించింది. కర్ణాటకలో రూ.13,030 కోట్ల నుంచి రూ.14,395 కోట్లకు పెరిగాయి. ఇక దేశవ్యాప్తంగా గ్రాస్ జీఎస్టీ వసూళ్లు రూ.1.42 లక్షల కోట్ల నుంచి రూ.1.45 లక్షల కోట్లకు పెరిగాయి.
- ఏప్రిల్–అక్టోబరు మధ్య ఏపీలో జీఎస్టీ వసూళ్లు గత ఏడాది కంటే కేవలం 2.7 శాతం పెరిగి రూ.27,059 కోట్లకు పరిమితమయ్యాయి. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా 7.8 శాతం వృద్ధి నమోదైంది.

దైవ సన్నిధిలోనూ శవ రాజకీయమే!

- లోకేశ్ రాకముందే హడావుడిగా మృతదేహాల తరలింపు
- ఆగమేఘాలపై పోస్టుమార్టం పూర్తి చేయించిన వైనం
- కుటుంబ సభ్యులు నిలదీస్తారనే భయంతో హడావుడి

చీపురుపల్లి/విజయనగరం/పలాస/పోలాకి: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో జరిగిన తొక్కిసలాటకు సంబంధించి చంద్రబాబు కూటమి ప్రభుత్వం తమకే మాత్రం సంబంధం లేదని.. అసలు ఆ ఆలయం రాష్ట్రంలో ఉన్నట్లు తెలీనే తెలియదని తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ ఘోర ఘటనలో ఏకంగా తొమ్మిది మంది మృతి చెందడం, 20 మంది గాయపడటంతో ఉలిక్కి పడిన ప్రభుత్వ పెద్దలు.. ఇది పూర్తిగా ప్రైవేటు వ్యవహారమన్నట్లు ఒకటికి పదిసార్లు వల్లె వేస్తూ బాధ్యత నుంచి తప్పించుకోజూస్తున్నారు. ఇంత పెద్ద ఘటన జరిగితే ప్రభుత్వం తరఫున ఎవరూ రాకపోతే బావుండదన్నట్లు మంత్రి లోకేశ్ వస్తున్నట్లు ప్రకటించింది. అయితే లోకేశ్ వచ్చే లోగానే మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి చేసి, కుటుంబ సభ్యులకు అప్పగించాలని స్థానిక అధికారులను ఆదేశించింది. దీంతో పలాస కమ్యూనిటీ హాస్పిటల్లో మృతదేహాలకు హడావుడిగా పోస్టుమార్టం చేశారు. అనంతరం వారి స్వగ్రామాలకు హుటాహుటిన తరలించే కార్యక్రమాన్ని మంత్రి అచ్చెన్నాయుడు దగ్గరుండి నిర్వహించారు. మంత్రి లోకేశ్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, హోం మంత్రి అనిత వస్తున్నారని.. వారిని గట్టిగా నిలదీయాలనుకున్న బాధిత కుటుంబాలను అడ్డుకున్నారు. పలాస కమ్యూనిటీ ఆసుపత్రి వద్దకు మంత్రి లోకేశ్ వస్తే బాధిత కుటుంబాలు మృతదేహాలతో ఆందోళనకు దిగుతాయనే ఇంటెలిజెన్స్ సమాచారంతో ఇలా శవ రాజకీయం చేసినట్లు చర్చ జరుగుతోంది. ఇంత పెద్ద ఆలయం ఉన్నట్లు స్థానిక ఎమ్మెల్యే శిరీషకు కూడా తెలియదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి ఈ ఆలయం ఆమె సొంత నియోజకవర్గ కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ ఆ ఆలయం అక్కడ ఉందనేది తమకు తెలియదని చెప్పడంపై ప్రజలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. సొంత నియోజకవర్గంలో ఓ పుణ్యక్షేత్రం ఉందన్న సంగతి తెలియకుండా ఆమె ఎలా ఎమ్మెల్యే అయ్యారంటూ నిలదీస్తున్నారు. మంత్రి ఆనం సహా టీడీపీ నేతలంతా ఆ ఆలయం ప్రైవేట్ ఆధీనంలో ఉందని పదే పదే చెబుతుండటం ప్రభుత్వ బాధ్యతారాహిత్యమేనని విమర్శిస్తున్నారు. వాస్తవానికి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ యంత్రాంగం ఈ ఆలయానికి ప్రత్యేక బస్సులు కూడా నడిపింది. దీనిపై ఏమంటారో మరి!

సమాచారం ఇచ్చినా బుకాయింపేనా?

ఆలయానికి శనివారం భక్తజనం పోటెత్తారు. దీంతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. ఇంత జనం వెళ్తున్నా ఆలయం గురించి సమాచారం లేదని ప్రభుత్వ పెద్దలు చెబుతుండడం స్థానికులను విస్మయపరుస్తోంది. పోలీసులకు ముందస్తుగా సమాచారం ఇచ్చామని ఆలయ ధర్మకర్త హరిముకుంద పండా చెబుతుండగా.. ఎలాంటి సమాచారం లేదని ప్రభుత్వం చెప్పడం విడ్డూరం.

ఆస్పత్రిలో వసతుల లోపం

ఘోర ఘటన నేపథ్యంలో పలాస ప్రభుత్వాస్పత్రిలో వసతుల లోపం తేటతెల్లమైంది. 50 పడకల కమ్యూనిటీ ఆస్పత్రిలో క్షతగాత్రులకు సరైన సమయంలో వైద్యం అందక అవస్థలు పడ్డారు. చాలా చోట్ల ఫ్యాన్లు కూడా తిరగలేదు. అవుట్ గేట్ పూర్తిగా మూసేయడంతో గందరగోళం చోటు చేసుకుంది. సత్యసాయి సేవా సమితి సభ్యులు కొంత మంది క్షతగాత్రులు, వారి బంధువులకు మంచి నీరు, పండ్లు, మజ్జిగ అందించారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

కొత్త కబురెప్పుడు

చిత్ర పరిశ్రమ ఎప్పుడూ విజయాల వెంట పరిగెడుతూ ఉంటుంది. అది హీరోలు అయినా, హీరోయిన్లు అయినా, దర్శకులైనా... ఓ హిట్ మూవీ వచ్చిందంటే చాలు హీరో హీరోయిన్లకు అవకాశాలు వెల్లువలా వస్తుంటాయి. అలాగే ఓ సినిమా విజయం అనేది దర్శకుల కెరీర్‌ని నిర్ణయిస్తుందంటారు. ఓ సినిమా విజయం లేదా పరాజయం క్రెడిట్ అంతా డైరెక్టర్లదే అనే నానుడి ఇండస్ట్రీలో ఎప్పటి నుంచో ఉంటోంది. హిట్టు పడితే వరుస ఆఫర్లు వస్తాయి. అదే ఫ్లాపులొస్తే... కెరీర్‌లో స్పీడ్ బ్రేకర్స్ ఉన్నట్లే. ఫ్లాప్‌ల తర్వాత కూడా కొందరికి కొన్ని అవకాశాలు వచ్చినా... ఎక్కువ మంది కెరీర్‌కి మాత్రం బ్రేకులు పడుతుంటాయి. ఫ్లాపుల్లో ఉన్న దర్శకుడితో పని చేసేందుకు ఇటు హీరోలు, అటు నిర్మాతలు ఆలోచిస్తుంటారు. అంతేకాదు.. హిట్ ఇచ్చినప్పటికీ మరికొందరు దర్శకులకు కొత్త ప్రాజెక్ట్ కోసం నిరీక్షణ తప్పడం లేదు. అలా చిత్ర పరిశ్రమలోని పలువురు దర్శకుల నుంచి కొత్త కబురు ఎప్పుడు? అనే చర్చ ఇటు మూవీ లవర్స్‌లో అటు ప్రేక్షకుల్లో నడుస్తోంది. మరి... 'కొత్త కబురు' వినిపించని ఆ దర్శకులు ఎవరో ఓ లుక్కేద్దాం.

కృష్ణవంశీ

వీవీ వినాయక్

శేఖర్ కమ్ముల

సురేందర్ రెడ్డి

వంశీ పైడిపల్లి

మెహర్ రమేశ్

పరశురాం

శ్రీకాంత్ అడ్డాల

శశికిరణ్ తిక్క

శ్రీరామ్ ఆదిత్య

శివ నిర్వాణ

అజయ్ భూపతి

రెండున్నరేళ్లు దాటినా...

కృష్ణవంశీ... ఈ పేరు చెప్పగానే క్రియేటివ్ డైరెక్టర్‌గా, కుటుంబ కథా చిత్రాల దర్శకుడిగా ప్రేక్షకులకు గుర్తొస్తారు. బంధాలు, బంధుత్వాలు, అనురాగం, ఆప్యాయతలు, భావోద్వేగాలను మిళితం చేసి వెండితెరపై తనదైన శైలిలో అద్భుతంగా ఆవిష్కరిస్తుంటారు. సమాజంలోని ప్రస్తుత పరిస్థితులు, వాస్తవ ఘటనల నేపథ్యంలోనూ సినిమాలు తెరకెక్కించి, సమాజానికి సందేశం ఇస్తుంటారు. కుటుంబ కథా చిత్రాలతో టాలీవుడ్‌లో తనకంటూ ఓ మార్క్ క్రియేట్ చేసుకున్నారు. ఈ క్రమంలో ఎన్నో ఘన విజయాలు సాధించారు. కాగా నవదీప్, శివబాలాజీ, కాజల్ అగర్వాల్, సింధు మీనన్ ముఖ్య తారలుగా ఆయన దర్శకత్వం వహించిన 'చందమామ' చిత్రం 2007లో విడుదలై హిట్‌గా నిలిచింది. ఆ సినిమా తర్వాత ఆయన ఏడు సినిమాలు తెరకెక్కించారు. 2017లో వచ్చిన 'నక్షత్రం' తర్వాత దాదాపు ఆరేళ్ల గ్యాప్ తీసుకున్న కృష్ణవంశీ తెరకెక్కించిన చిత్రం 'రంగమార్తాండ'. ప్రకాశ్‌రాజ్, బ్రహ్మానందం, రమ్యకృష్ణ ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ మూవీ 2023 మార్చి 22న విడుదలైంది. ఆ చిత్రంలోని భావోద్వేగాలు ప్రేక్షకులచేత కన్నీరు పెట్టించాయి. ఇక ఆ సినిమా విడుదలై రెండున్నరేళ్లు దాటినప్పటికీ కృష్ణవంశీ తర్వాతి చిత్రం ఏంటి? అనే ప్రశ్నకు ఇప్పటివరకూ సమాధానం లేదు. అయితే ఇటీవల ట్విట్టర్ వేదికగా అభిమానులు అడిగిన ఓ ప్రశ్నకు కృష్ణవంశీ బదులిస్తూ... 'నాకు ఓ హారర్ ఫిల్మ్ చేయాలనే ఆసక్తి ఉంది. అయితే రెగ్యులర్ హారర్ మూవీస్‌లా కాకుండా వేరే లెవల్‌లో ట్రై చేద్దాం. ఇందుకు కొంచం సమయం పడుతుంది' అని తెలిపారు. మరి... ఆయన కొత్త సినిమా కబురు ఎప్పుడు? అంటే వేచి చూడాలి.

లాంగ్ గ్యాప్...

వీవీ వినాయక్ పేరు చెప్పగానే కమర్షియల్ మాస్ సినిమాలు గుర్తొస్తాయి. హీరోలకు మాస్ ఎలివేషన్స్ ఇవ్వడంలో ఆయన శైలి ప్రత్యేకం. 'ఆది, దిల్, ఠాగూర్, బన్ని, లక్ష్మి, యోగి, కృష్ణ, అదుర్స్, నాయక్, ఖైదీ నంబర్ 150' వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలు తెరకెక్కించిన ఆయనకి తెలుగులో చాలా లాంగ్ గ్యాప్ వచ్చింది. టాలీవుడ్‌లో ఆయన దర్శకత్వంలో వచ్చిన చివరి చిత్రం 'ఇంటిలిజెంట్'. సాయిదుర్గా తేజ్ హీరోగా నటించిన ఈ మూవీ 2018 ఫిబ్రవరి 9న విడుదలైంది. ఆ చిత్రం తర్వాత తెలుగులో మరో తెలుగు సినిమా చేయలేదు వినాయక్. అయితే ప్రభాస్ హీరోగా రాజమౌళి దర్శకత్వం వహించిన హిట్ మూవీ 'ఛత్రపతి' సినిమాని బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌తో హిందీలో 'ఛత్రపతి' (2023) పేరుతోనే రీమేక్ చేశారు. ఆ తర్వాత వినాయక్ నుంచి కొత్త సినిమా ప్రకటన ఏదీ రాలేదు. అయితే తనకు 'దిల్' వంటి హిట్ సినిమా ఇచ్చిన వినాయక్ హీరోగా ఓ సినిమా చేయనున్నట్లు 'దిల్' రాజు ప్రకటించారు. అయితే ఆ సినిమా ఎందుకో సెట్స్‌కి వెళ్ల లేదు. ఇదిలా ఉంటే... 'లక్ష్మి' (2006) వంటి హిట్ చిత్రం తర్వాత హీరో వెంకటేశ్, డైరెక్టర్ వీవీ వినాయక్ మరోసారి కలిసి పని చేయబోతున్నారని టాలీవుడ్‌లో చర్చ జరుగుతోంది. 'లక్ష్మి'కి కథ అందించిన ఆకుల శివ.. వెంకటేశ్ కోసం వినాయక్ శైలికి తగ్గట్టుగా కామెడీ, మాస్ ఎలిమెంట్స్‌తో కూడిన యాక్షన్‌ఎంటర్‌టైనర్‌గా ఈ కథని సిద్ధం చేస్తున్నారట. నిర్మాత నల్లమలుపు బుజ్జి ఈ సినిమాని నిర్మించనున్నారని టాక్. ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు వెంకటేశ్. ఆ ప్రాజెక్టు పూర్తయ్యాక వినాయక్ సినిమాని సెట్స్‌కి తీసుకెళతారట ఆయన. అయితే ఈ సినిమాపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

● అందమైన ప్రేమకథలకు సున్నితమైన భావోద్వేగాలు కలగలిపి తనదైన శైలిలో తెరకెక్కిస్తుంటారు శేఖర్ కమ్ముల. 'డాలర్ డ్రీమ్స్'(2000) అనే మూవీతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన ఆయన 25 ఏళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్నారు. 'ఫిదా'(2017), 'లవ్ స్టోరీ'(2021) వంటి వరుస విజయాల తర్వాత ఆయన దర్శకత్వం వహించిన చిత్రం 'కుబేర'. అక్కినేని నాగార్జున, ధనుష్, రష్మికా మందన్నా లీడ్ రోల్స్‌లో నటించిన ఈ చిత్రం ఈ ఏడాది జూన్ 20న విడుదల అయింది. ఈ సినిమా రిలీజై ఐదు నెలలు కావొస్తున్నా శేఖర్ కమ్ముల తర్వాతి సినిమాపై ఎలాంటి ప్రకటన వెలువడలేదు. అయితే తన తర్వాతి మూవీ కూడా తన అమిగోస్ క్రియేషన్స్, ఎస్ వీసీ ఎల్‌ఎల్‌పీ బ్యానర్‌లో ఉంటుందని ఆయన ప్రకటించినప్పటికీ హీరో ఎవరు? ఎలాంటి కథ? అనే వివరాలు మాత్రం తెలియరాలేదు. అయితే తనకు బాగా అచ్చొచ్చిన ప్రేమకథని తెరకెక్కించేందుకు ఆయన స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారని టాక్.

వెయిటింగ్...

కల్యాణ్‌రామ్ హీరోగా రూపొందిన 'అతనొక్కడే' (2005) సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు సురేందర్ రెడ్డి. మాస్ సినిమాలు తీయడంలో, హీరోలకు మాస్ ఎలివేషన్స్ ఇవ్వడంలోనూ ఆయన శైలి ప్రత్యేకమనే చెప్పాలి. 'అతనొక్కడే, కిక్, రేసుగుర్రం, ధృవ, సైరా నరసింహారెడ్డి' వంటి విజయవంతమైన సినిమాలను తన ఖాతాలో వేసుకున్నారాయన. చేసింది తక్కువ సినిమాలే అయినా ఇటు ఇండస్ట్రీలో అటు ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేక శైలి, గుర్తింపును సొంతం చేసుకున్నారు. తెలుగులో 'ఏజెంట్' మూవీ తర్వాత మరో సినిమా ప్రకటన ఏదీ ఆయన నుంచి రాలేదు. అఖిల్ హీరోగా సురేందర్ రెడ్డి తెరకెక్కించిన 'ఏజెంట్' సినిమా 2023 ఏప్రిల్ 28న రిలీజైంది. ఈ చిత్రం రిలీజై రెండున్నరేళ్లు దాటినప్పటికీ సురేందర్ తెరకెక్కించబోయే న్యూ మూవీపై ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటన వెలువడలేదు. అయితే పవన్ కల్యాణ్ హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమా రానుందనే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి ఈ మూవీ నిర్మిస్తారని కూడా ప్రచారం అయింది. అదే విధంగా 'కిక్' వంటి హిట్ మూవీ తర్వాత హీరో రవితేజ–డైరెక్టర్ సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో మరో సినిమా రానున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ రెండు సినిమాలపై ఇప్పటివరకూ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరి... సురేందర్ రెడ్డి తర్వాతి సినిమా పవన్ కల్యాణ్‌తోనా? లేకుంటే రవితేజతోనా? అనే విషయాలపై స్పష్టత రావాలంటే మరికొద్ది రోజులు వెయిటింగ్ తప్పదు.

హిట్ ఇచ్చినా నిరీక్షణ...

తెలుగు చిత్ర పరిశ్రమలో దర్శకుడిగా పద్దెనిమిదేళ్ల ప్రయాణం వంశీ పైడిపల్లిది. ప్రభాస్ హీరోగా నటించిన 'మున్నా' (2007) మూవీతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చారాయన. ఇన్నేళ్ల కెరీర్‌లో తెలుగులో ఇప్పటి వరకూ ఆయన తీసింది ఐదు చిత్రాలే (మున్నా, బృందావనం, ఎవడు, ఊపిరి, మహర్షి) అయినా అన్నీ విజయాలు అందుకున్నాయి. తమిళ స్టార్ హీరోల్లో ఒకరైన విజయ్‌తో తమిళంలో 'వారిసు' (తెలుగులో వారసుడు) సినిమా చేశారు. ఈ చిత్రం 2023 సంక్రాంతి కానుకగా జనవరి 11న రిలీజై తమిళంలో సూపర్ హిట్‌గా నిలిచింది. మహేశ్‌బాబు హీరోగా నటించిన 'మహర్షి' (2019) వంటి హిట్ సినిమా తర్వాత వంశీ పైడిపల్లి మరో తెలుగు సినిమా చేయలేదు. అలాగే తమిళంలోనూ 'వారిసు' తర్వాత అక్కడ కూడా ఏ మూవీ కమిట్ కాలేదు. తెలుగులో ఆయన సినిమా విడుదలై దాదాపు ఆరేళ్లు కావస్తున్నా తర్వాతి ప్రాజెక్టుపై ఇప్పటివరకూ క్లారిటీ లేదు. ఆ మధ్య మహేశ్‌బాబుతో మరో సినిమా చేయనున్నారనే వార్తలు వచ్చినా ఎలాంటి ప్రకటన లేదు. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్నారు మహేశ్ బాబు. అదేవిధంగా షాహిద్ కపూర్, సల్మాన్ ఖాన్, ఆమిర్ ఖాన్, షారుక్ ఖాన్ వంటి బాలీవుడ్ హీరోలకు వంశీ పైడిపల్లి కథలు వినిపించారనే వార్తలు బాలీవుడ్‌లో వినిపించినా ఏ ప్రాజెక్టు కూడా ఇప్పటివరకూ పట్టాలెక్కలేదు. అయితే తాజాగా పవన్ కల్యాణ్ హీరోగా వంశీ పైడిపల్లి దర్శకత్వంలో ఒక సినిమా తెరకెక్కనుందని, 'దిల్' రాజు నిర్మించనున్నారనే వార్తలు ఫిల్మ్‌నగర్‌లో వినిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్టుకి ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందని టాక్. మరి వంశీ పైడిపల్లి–పవన్ కల్యాణ్ సినిమా ఉంటుందా? లేదా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది.

రెండేళ్లయినా...

'భోళా శంకర్' సినిమా తర్వాత మెహర్ రమేశ్ దర్శకత్వం వహించనున్న సినిమా ఏంటి? అనే ప్రశ్నకు సమాధానం లేదు. 'ఆంధ్రావాలా' (వీర కన్నడిగ), 'ఒక్కడు' (అజయ్) వంటి తెలుగు సినిమాల కన్నడ రీమేక్‌తో దర్శకుడిగా పరిచయమయ్యారు మెహర్ రమేశ్. తెలుగులో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కిన 'కంత్రీ' (2008) చిత్రం ద్వారా ఎంట్రీ ఇచ్చారాయన. ఆ తర్వాత ప్రభాస్ హీరోగా రూపొందిన 'బిల్లా' (2009) మూవీతో హిట్ అందుకున్నారు మెహర్ రమేశ్. ఆ తర్వాత తెలుగులో 'శక్తి, షాడో, భోళా శంకర్' వంటి సినిమాలు, కన్నడలో 'వీర రణచండి' (2017) మూవీ తెరకెక్కించారు. చిరంజీవితో 'భోళా శంకర్' (2023) సినిమా చేసే అవకాశం అందుకున్నారు మెహర్ రమేశ్. ఇరవయ్యేళ్ల ప్రయాణంలో ఏడు సినిమాలు తీశారాయన. వాటిలోనూ రెండు కన్నడ సినిమాలున్నాయి. అయితే 'భోళా శంకర్' సినిమా విడుదలై రెండేళ్లకు పైగా అయినప్పటికీ ఆయన తర్వాతి సినిమాపై ఎలాంటి ప్రకటన రాలేదు. కాగా రామ్‌చరణ్ హీరోగా ఓ సినిమా చేసేందుకు మెహర్ రమేశ్ కథ సిద్ధం చేస్తున్నారని ఫిల్మ్ నగర్ టాక్. అదే విధంగా పవన్ కల్యాణ్‌తో తాను ఓ సినిమా చేస్తానంటూ మెహర్ రమేశ్ ప్రకటించడం కూడా హాట్ టాపిక్ అయింది. మరి.. ఈ వార్తల్లో ఏది నిజమవుతుందో తెలియాలంటే మరికొద్ది రోజులు నిరీక్షణ తప్పదు.

● 'పెదకాపు 1' చిత్రం తర్వాత శ్రీకాంత్ అడ్డాల తర్వాతి చిత్రంపై ఎలాంటి ప్రకటన వెలువడలేదు. విరాట్ కర్ణ హీరోగా ఆయన తీసిన 'పెదకాపు 1' చిత్రం 2023 సెప్టెంబరు 29న రిలీజైంది. ఈ మూవీకి సీక్వెల్‌గా 'పెద కాపు 2' ఉంటుందని చిత్రయూనిట్ గతంలో ప్రకటించింది. అయితే ఆ తర్వాత రెండో భాగంపై ఇప్పటి వరకూ ఎలాంటి అప్‌డేట్ లేదు. అయితే కిరణ్ అబ్బవరం హీరోగా ఓ సినిమా చేయనున్నారని టాక్. దీని గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

నెక్ట్స్ ఏంటి?...

తెలుగు చిత్ర పరిశ్రమలో 17ఏళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్నారు పరశురాం. నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా వచ్చిన 'యువత' (2008) సినిమాతో డైరెక్టర్‌గా పరిచయం అయ్యారాయన. ఆ తర్వాత 'ఆంజనేయులు, సోలో, సారొచ్చారు, శ్రీరస్తు శుభమస్తు, గీత గోవిందం, సర్కారువారి పాట, ది ఫ్యామిలీ స్టార్' వంటి సినిమాలు తీసి, మంచి విజయాలు అందుకున్నారు. 'గీత గోవిందం' (2018) సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకోవడంతో పాటు హీరో విజయ్ దేవరకొండని వంద కోట్ల క్లబ్‌లోకి తీసుకెళ్లారు పరశురాం. 'గీత గోవిందం' వంటి హిట్ మూవీ తర్వాత విజయ్–పరశురాం కాంబోలో రూపొందిన చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. 2024 ఏప్రిల్ 5న విడుదలైన ఈ సినిమా హిట్‌గా నిలిచినప్పటికీ తన తర్వాతి సినిమాపై ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదు పరశురాం. 'ది ఫ్యామిలీ స్టార్' నిర్మాత 'దిల్' రాజు బ్యానర్‌లోనే పరశురామ్ మరో సినిమా చేసే అవకాశం ఉందని వార్తలు వచ్చినా ఎలాంటి ప్రకటన లేదు. 'ది ఫ్యామిలీ స్టార్' తర్వాత పరశురాం దర్శకత్వం వహించనున్న హీరోల లిస్టులో నాగ చైతన్య, రామ్ పోతినేని, సిద్ధు జొన్నలగడ్డ వంటి వారి పేర్లు వినిపించినప్పటికీ ఈ ప్రాజెక్ట్స్‌పై ఎలాంటి ప్రకటన వెలువడలేదు. మరి పరశురాం చేయబోయే నెక్ట్స్ మూవీ ఏంటి? అనే విషయంపై క్లారిటీ రావాలంటే వెయిట్ అండ్ సీ.

● 'గూఢచారి, మేజర్' చిత్రాల ఫేమ్ డైరెక్టర్ శశికిరణ్ తిక్క నెక్ట్స్ మూవీ ఏంటి? అనే విషయంపైనా ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటన రాలేదు. అడివి శేష్ హీరోగా ఆయన తెరకెక్కించిన 'మేజర్' చిత్రం 2022 జూన్ 3న విడుదలై, సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ మూవీ విజయం తర్వాత కూడా ఆయన నెక్ట్స్ ప్రాజెక్ట్ ఏంటి? అనే విషయంపై స్పష్టత లేకపోవడం విశేషం.

● 'ఖుషి' సినిమా తర్వాత డైరెక్టర్ శివ నిర్వాణ తెరకెక్కించనున్న సినిమా ఏంటి? అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం లేదు. విజయ్ దేవరకొండ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వం వహించిన 'ఖుషి' సినిమా 2023 సెప్టెంబరు 1న విడుదలైంది. ఆ చిత్రం రిలీజై రెండేళ్లు దాటిపోయినా ఆయన నెక్ట్స్ ప్రాజెక్ట్‌పై స్పష్టత లేదు. అయితే రవితేజ హీరోగా ఆయన ఓ మాస్ మూవీ తీసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారనే వార్తలొచ్చాయి. ఈ సినిమాకి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ కూడా పూర్తయిందని తెలుస్తోంది. హీరో నాగచైతన్యకి కూడా ఓ అందమైన ప్రేమకథ వినిపించారట శివ నిర్వాణ. మరి... ఆయన తర్వాతి చిత్రం రవితేజతోనా? నాగచైతన్యతోనా? లేకుంటే మరో హీరోతోనా? అన్నది తెలియాలంటే వేచి చూడాలి.

● 'మంగళవారం' (2023) వంటి హిట్ మూవీ తర్వాత అజయ్ భూపతి దర్శకత్వం వహించనున్న సినిమాపై ఇప్పటివరకూ ఓ స్పష్టమైన ప్రకటన రాలేదు. 'మంగళవారం' సినిమాకి సీక్వెల్ ఉంటుందని ప్రకటించినప్పటికీ ఆ తర్వాత ఎలాంటి అప్‌డేట్ లేదు. ఇదిలా ఉంటే... సూపర్ స్టార్ కృష్ణ మనవడు, దివంగత హీరో రమేశ్‌బాబు తనయుడు జయకృష్ణని హీరోగా పరిచయం చేస్తున్నారట అజయ్ భూపతి. అయితే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన రాలేదు.

● 'భలే మంచి రోజు, శమంతకమణి, దేవ దాస్, హీరో, మనమే' చిత్రాల ఫేమ్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహించనున్న తర్వాతి సినిమాపైనా ఎలాంటి ప్రకటన లేదు. శర్వానంద్ హీరోగా, కృతీ శెట్టి హీరోయిన్‌గా శ్రీరామ్ ఆదిత్య దర్శకతం వహించిన 'మనమే' చిత్రం 2024 జూన్ 7న విడుదలైంది. ఈ మూవీ తర్వాత శ్రీరామ్ ఆదిత్య తర్వాతి సినిమా ఎంటి? అనే విషయంపై క్లారిటీ లేదు.

ఇదిలా ఉంటే... పైన పేర్కొన్న దర్శకులే కాదు.. చంద్రశేఖర్ ఏలేటి, క్రిష్‌తో పాటు మరికొందరు డైరెక్టర్స్ కొత్త సినిమాల కబురు కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు.

- దేరంగుల జగన్ మోహన్

డేట్ ఫిక్స్


పూజా హెగ్డే, వరుణ్ ధావన్

లక్ష్య, అనన్యా పాండే

బాలీవుడ్‌లో రెండు చిత్రాలకు సంబంధించిన రిలీజ్ అప్‌డేట్ అందింది. 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' ఒకటి. రెండోది 'చాంద్ మేరా దిల్'. ఈ రెండు చిత్రాలు ఎప్పుడు విడుదల అవుతాయో తెలుసుకుందాం.

● వరుణ్ ధావన్ హీరోగా డేవిడ్ ధావన్ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ 'హై జవానీ తో ఇష్క్ హోనా హై'. ఈ చిత్రంలో పూజా హెగ్డే, మృణాల్ ఠాకూర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రమేష్ తౌరాని నిర్మిస్తున్నారు. ఈ సినిమాను 2026 జూన్ 5న విడుదల చేయనున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. ''ఈ సినిమాలో లవ్, డ్రామా, కామెడీ... ఇలా ప్రేక్షకులను అలరించే అన్ని అంశాలు ఉన్నాయి'' అని చిత్రయూనిట్ పేర్కొంది.

● లక్ష్య, అనన్యా పాండే హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న లవ్ అండ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మూవీ 'చాంద్ మేరా దిల్' రిలీజ్ డేట్ ఫిక్స్ అయింది. ఈ చిత్రంలో కాలేజ్ స్టూడెంట్స్‌గా లక్ష్య, అనన్య నటిస్తున్నారు. వివేక్ సోని దర్శకత్వంలో ఈ చిత్రాన్ని కరణ్ జోహార్, అదార్ పూనావాలా, అపూర్వా మెహతా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2026 ఏప్రిల్ 10న రిలీజ్ చేయనున్నట్లుగా చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది.

లోకేశ్ కనగరాజ్ డీసీ

'ఖైదీ, విక్రమ్, కూలీ' వంటి సినిమాలతో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా పేరు సంపాదించుకున్నారు దర్శకుడు లోకేశ్ కనగరాజ్. ఇప్పుడు ఆయన హీరోగా కొత్త జర్నీని ప్రారంభించారు. లోకేశ్ కనగరాజ్ హీరోగా 'కెప్టెన్ మిల్లర్' ఫేమ్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో 'డీసీ' అనే సినిమా రానుంది. ఇందులో బాలీవుడ్ నటి వామికా గబ్బి హీరోయిన్‌గా నటిస్తున్నారు. శనివారం ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేశ్, చంద్రిక పాత్రలో వామికా కనిపిస్తారు. 'దేవదాస్' పేరులోని తొలి అక్షరం 'డి', చంద్రిక పేరులోని 'సి'లను కలిపి ఈ సినిమాకు 'డీసీ' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లుగా తెలుస్తోంది. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే వేసవిలో విడుదల కానుంది. ఇక దర్శకుడిగా లోకేశ్ కనగరాజ్ 'ఖైదీ' (2019) సినిమా సీక్వెల్‌ను తెరకెక్కించనున్నారనే టాక్ ప్రజెంట్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. 'ఖైదీ' సినిమాలో హీరోగా నటించిన, కార్తియే సీక్వెల్‌లోనూ హీరోగా నటిస్తారు. వచ్చే ఏడాది ఈ సినిమా సెట్స్‌కు వెళ్లనుంది.

టాప్ గేర్‌లో వాహన విక్రయాలు

- కలిసొచ్చిన పండుగ సీజన్
- జీఎస్‌టీ 2.0 సంస్కరణల అమలు దన్ను
- అక్టోబర్‌లో మారుతీ, హ్యుందాయ్, ఎంఅండ్‌ఎం అమ్మకాల జోరు

న్యూఢిల్లీ: పండుగ సీజన్‌కు తోడు జీఎస్‌టీ 2.0 సంస్కరణలు కలిసిరావడంతో అక్టోబర్‌లో రిటైల్ వాహన విక్రయాలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, కియా మోటార్స్ ఆటో కంపెనీల విక్రయాల్లో రెండంకెల వృద్ధి నమోదైంది. స్కోడా ఆటో, టయోటా కిర్లోస్కర్ మోటార్‌లు సైతం చెప్పుదగ్గ స్థాయిలో వాహనాలను విక్రయించాయి. దేశీయ అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ అక్టోబర్‌లో 1,80,675 వాహనాలు విక్రయించింది. గత ఏడాదిలో అమ్ముడైన 1,63,130 వాహనాలతో పోలిస్తే ఇది 11% అధికం. విదేశాలకు చేసిన ఎగుమతులు(31,304), ఇతర సంస్థలకు అమ్మకాలు(8,915) కలిపి మొత్తం విక్రయాలు 2,20,894 యూనిట్లుగా నమోదయ్యాయి. ''మునుపెన్నడూ లేనంతగా ఒక్క అక్టోబర్‌లోనే 2,42,096 యూనిట్లు రిటైల్ అమ్మకాలు జరిపాయి. గతేడాదితో పోలిస్తే ఇవి 20% అధికం. నవరాత్రుల ప్రారంభం నుంచి పండగ సీజన్ 40 రోజుల్లో 5 లక్షల బుకింగ్స్, 4.1 లక్షల రిటైల్ వాహనాలు విక్రయించాము. గతేడాది మొత్తం అమ్మకాలతో పోలిస్తే ఇవి రెట్టింపు.

జీఎస్‌టీ సంస్కరణలకు ముందు తొలిసారిగా కార్లు కొనే కస్టమర్లకు కొన్ని సవాళ్లు ఉండేవి. సంస్కరణల అమలు తర్వాత అధిక సంఖ్యలో వినియోగదారలు షోరూంలను సందర్శిస్తున్నారు'' అని మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు.

- మహీంద్రా అండ్ మహీంద్రా దేశీయంగా రికార్డు స్థాయిలో 71,624 ఎస్‌యూవీలను విక్రయించింది. గతేడాది అక్టోబర్‌లో అమ్మకాలు 54,504 యూనిట్లతో పోలిస్తే ఇవి 31% అధికం. ఎస్‌యూవీలు ఒక నెలలో ఈ స్థాయిలో అమ్ముడుపోవడం ఇదే తొలిసారి అని కంపెనీ నళినికాంత్ గొల్లగుంట తెలిపారు.
- టాటా ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ మొత్తం 61,295 యూనిట్లను విక్రయించింది. గతేడాది ఇదే నెలలో 48,423 యూనిట్లతో పోలిస్తే విక్రయాల్లో 26.6% వృద్ధి నమోదైంది. ఇందులో 47 వేల యూనిట్లు ఎస్‌యూవీలున్నాయి.
- హ్యుందాయ్ మోటార్ ఇండియా మొత్తం 69,894 వాహనాలను విక్రయించింది. గతేడాది అక్టోబర్‌లో అమ్మిన 53,792 యూనిట్లతో పోలిస్తే ఇవి 30% అధికం. దేశీయ విక్రయాలు మాత్రం 3% క్షీణించి 55,568 నుంచి 53,792 యూనిట్లకు దిగివచ్చాయి. అయితే మార్కెట్లోని డిమాండ్‌కు తగ్గట్లు క్రెటా, వెన్యూ విభాగంలో 30,119 ఎస్‌యూవీలను విక్రయించింది. ''దసరా, ధన్‌తేరాస్, దీపావళి పండుగలతో డిమాండ్ నెలకొంది. జీఎస్‌టీ 2.0 సంస్కరణలు అమలు కూడా వీటికి తోడు కావడంతో అక్టోబర్‌లో భారతీయ ఆటోమోటివ్ పరిశ్రమ మరింత కాంతులీనింది'' అని హెచ్ఎంఐఎల్ సీఓఓ తరుణ్ గార్గ్ తెలిపారు.
- కియా ఇండియా కూడా మెరుగైన అమ్మకాలను నమోదు చేసింది. గతేడాదితో పోలిస్తే 30 శాతం వృద్ధితో 29,556 పాసింజర్ వాహనాలను విక్రయించింది. సోనెట్, కారెన్స్ క్లావిస్, కారెన్స్ క్లావిస్ ఈవీ, సెల్టోస్ మెరుగైన విక్రయాలకు దోహదపడ్డాయి. ''కియా ఇండియా ప్రయాణంలో 2025 అక్టోబర్ ఒక చారిత్రాత్మక మైలురాయి. కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా మా ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియో ఉంటుంది'' అని కంపెనీ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సోద్ తెలిపారు.
- స్కోడా ఆటో ఇండియా 8,252 యూనిట్ల కార్లను విక్రయించింది. ఈ ఏడాది తొలి పదినెలల్లో (జనవరి–అక్టోబర్) 61,607 యూనిట్లను అమ్మింది. కంపెనీ ఒక ఏడాదిలో అత్యధిక అమ్మకాలు (2022లో) 53,721 యూనిట్లను అధిగమించడం విశేషం.

అక్టోబర్‌లో అమ్మకాలు (ఎగుమతులు కలిపి)...

కంపెనీ	2025	2024	వృద్ధి/క్షీణత (%ల్లో)
మారుతీ	2,20,894	2,06,434	7
హ్యుందాయ్	69,894	53,792	30
ఎంఅండ్‌ఎం	1,20,142	71,624	26
టాటా మోటార్స్	61,295	48,423	27
టయోటా కిర్లోస్కర్	42,892	30,845	39
స్కోడా ఆటో	8,252	4079	102
కియా ఇండియా	29,556	22,735	30
నిస్సాన్ మోటార్	9,675	5570	74
హోండా కార్స్	10,518	10,080	4
టీవీఎస్ మోటార్స్	5,43,557	4,89,015	11
అశోక్ లేలాండ్	17,820	15,310	16
ఎస్కార్ట్స్	18,798	18,110	4

బిజినెస్ రీల్

ఏటీఎఫ్ ధర పెంపు

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు విమాన ఇంధన (ఏటీఎఫ్) ధరని దాదాపు ఒక్క శాతం పెంచాయి. దీనితో ఢిల్లీలో ఏటీఎఫ్ రేటు 0.8% పెరిగి కిలోలీటర్‌కు రూ.94,543.02కి, ముంబయిలో రూ.87,714.39 నుంచి 88,44.87కి పెరిగింది. ఏటీఎఫ్ రేట్లు పెరగడం ఇది వరుసగా రెండో నెల. మరోవైపు 19 కేజీల వాణిజ్య సిలిండర్ల ధర రూ. 5 మేర తగ్గింది. ప్రతి నెల ఒకటో తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి.

ప్రామిసింగ్ స్టార్టప్‌లలో ట్రైడ్

హైదరాబాద్: ఏఐ, ఐవోటీ సంస్థ ట్రైడ్ తాజాగా ప్రతిష్టాత్మక టై50 'మోస్ట్ ప్రామిసింగ్ స్టార్టప్స్' జాబితాలో చోటు దక్కించుకుంది. విమానయాన, ఇంధన, మొబిలిటీ రంగాల్లో వినూత్న ఆవిష్కరణలకు గాను ఈ గుర్తింపు లభించింది. విమానయాన రంగంలో ఏర్పడే సవాళ్లను డేటా సాంకేతికతతో పరిష్కరించేందుకు తమ సొల్యూషన్స్ ఉపయోగపడతాయని సంస్థ తెలిపింది. విమానాశ్రయాల డిజిటలైజేషన్, ఏఐ ద్వారా లోపాలను సరిచేయడం మొదలైన అవసరాలకు ఇవి సహాయకరంగా ఉంటాయని పేర్కొంది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

2-11-2025

విశాఖ	570–00
చిత్తూరు	593–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	580–00
విజయవాడ	575–00
రిటైల్ ధర (డజను)	78.00
హైదరాబాద్	570–00
వరంగల్	572–00
రిటైల్ ధర	6.30

మెరుగ్గా రిటైర్మెంట్ సన్నద్ధత

- ఆరోగ్యం, ఆర్థికాంశాలపై పెరుగుతున్న అవగాహన
- 48కి ఇండియా రిటైర్మెంట్ ఇండెక్స్ స్కోర్
- యాక్సిస్ మ్యాక్స్ – కాంటార్ సర్వేలో వెల్లడి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: దేశీయంగా రిటైర్మెంట్ సన్నద్ధతపై ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. ఇందుకు సంబంధించిన ఇండియా రిటైర్మెంట్ ఇండెక్స్ స్కోరు 2022లో 44గా ఉండగా 2025లో 48కి పెరగడం దీనికి నిదర్శనం. భారతీయుల్లో ఆరోగ్యం, ఆర్థికాంశాలపై అవగాహన పెరుగుతుండటం ఇందుకు కారణంగా నిలుస్తోంది. డేటా అనలిటిక్స్ కంపెనీ కాంటార్‌తో కలిసి యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ నిర్వహించిన సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం పట్టణ ప్రాంతాల్లోని సగం మంది ప్రజలు రిటైర్మెంట్ ప్లానింగ్‌ను సాధ్యమైనంత ముందుగా, 35 ఏళ్ల లోపు నుంచే ప్రారంభించాలని విశ్వసిస్తున్నారు. ఇందుకోసం ఫిట్‌నెస్ అలవాట్లను పెంపొందించుకోవడం, తరచుగా హెల్త్ చెకప్‌లు చేయించుకోవడం వంటివి చేస్తున్నారు. సర్వే ప్రకారం ఆరోగ్య బీమాను తీసుకునే వారి సంఖ్య కూడా పెరిగింది. అయితే, సరిపోయేంత స్థాయిలో ఆర్థికంగా బలంగా ఉండే విషయంలోనే సవాళ్లు ఉంటున్నాయి. తాము దాచుకున్న సొమ్ము రిటైర్మెంట్ తర్వాత పదేళ్ల లోపే అయిపోవచ్చేమోనని 63 శాతం మంది భావిస్తున్నారు. 37 శాతం మంది మాత్రమే రిటైర్మెంట్ పొదుపు లక్ష్యాల్లో కనీసం 25 శాతాన్ని సాధించారు.

ముందు వరుసలో మహిళలు..

రిటైర్మెంట్ సన్నద్ధతలో మహిళలు, గిగ్ వర్కర్లు ముందువరుసలో ఉంటున్నారు. అయితే, ఒంటరితనం, కుటుంబంపై ఆర్థికంగా ఆధారపడాల్సి రావడంలాంటి విషయాల్లో ప్రజల్లో ఆందోళన ఉంటోంది. ఈ అంశాలపై వరుసగా 71 శాతం, 72 శాతం మంది ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాంతీయంగా చూస్తే పూర్తి స్థాయి సన్నద్ధతలో తూర్పు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉండగా, కోవిడ్ తర్వాత ఆరోగ్యపరమైన రికవరీలో ఉత్తరాది మెరుగ్గా ఉంది. ఆర్థిక విషయాల్లో పశ్చిమ రాష్ట్రాలు పటిష్టంగా ఉన్నాయి. అవగాహన పెరుగుతున్నప్పటికీ, సన్నద్ధత విషయంలో మాత్రం వెనుకబాటుతనం ఉంటోందని సర్వే పేర్కొంది. ఈ నేపథ్యంలో గిగ్ వర్కర్లు, మహిళలు, తిరిగి వచ్చిన వలసదార్లలాంటి వివిధ వర్గాల కోసం తగిన విధమైన రిటైర్మెంట్ సొల్యూషన్స్, సలహా సేవలు అవసరమని సర్వే పేర్కొంది.

ఆర్‌బీఐకి చేరిన 98% రూ. 2 వేల నోట్లు

ముంబై: ప్రస్తుతం రూ. 5,817 కోట్ల విలువ చేసే రూ. 2,000 కరెన్సీ నోట్లు చలామణీలో ఉన్నట్లు రిజర్వ్ బ్యాంక్ డేటాలో వెల్లడైంది. ఈ నోట్లను ఉపసంహరిస్తున్నట్లు 2023 మే 19న ఆర్‌బీఐ ప్రకటించింది. అప్పట్లో రూ. 3.56 లక్షల కోట్ల విలువ చేసే రూ. 2,000 బ్యాంక్ నోట్లు ఉండగా.. 2025 అక్టోబర్ 31 నాటికి రూ. 5,817 కోట్లకు తగ్గినట్లు ఆర్‌బీఐ శనివారం తెలిపింది. 2023 మే 19 నుంచి చూస్తే 98.37 శాతం పెద్ద నోట్లు వెనక్కి వచ్చినట్లు పేర్కొంది. రిజర్వ్ బ్యాంక్ ఉపసంహరించినప్పటికీ రూ. 2,000 నోట్లు చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతున్నాయి.

ఐపీవో స్ట్రీట్..

పబ్లిక్ ఇష్యూకి పైన్ ల్యాబ్స్

రూ. 2,080 కోట్ల సమీకరణ

న్యూఢిల్లీ: ఫిన్‌టెక్ దిగ్గజం పైన్ ల్యాబ్స్ తమ పబ్లిక్ ఇష్యూ (ఐపీవో) కోసం సిద్ధమైంది. ఈ ఇష్యూ నవంబర్ 7న ప్రారంభమై 11న ముగియనుంది. దీని ద్వారా కంపెనీ రూ. 2,080 కోట్లు సమీకరించనుంది. డీఆర్‌హెచ్‌పీ ప్రకారం ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) కింద 8.23 కోట్ల షేర్లను పీక్ ఫిఫ్టీన్ పార్ట్‌నర్స్, పేపాల్, మాస్టర్‌కార్డ్ ఏషియా/పసిఫిక్, ఇన్వెస్కో మొదలైన ఇన్వెస్టర్లు, సహ వ్యవస్థాపకుడు లోక్‌వీర్ కపూర్ విక్రయించనున్నారు. ఫ్రెష్ ఇష్యూ ద్వారా సమీకరించి నిధులను రుణాల చెల్లింపు, ఐటీ అసెట్స్‌లో పెట్టుబడులకు, క్లౌడ్ మౌలిక సదుపాయాల ఏర్పాటు మొదలైన వాటికి కంపెనీ వినియోగించుకోనుంది. తాజా ఇష్యూ ద్వారా కంపెనీ ముందుగా రూ. 2,600 కోట్లు సమీకరించాలని భావించింది. డిజిటల్ చెల్లింపుల ప్రాసెసింగ్ సేవలందించే పైన్ ల్యాబ్స్‌కి భారత్‌తో పాటు మలేషియా, యూఏఈ, సింగపూర్, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో కూడా కార్యకలాపాలు ఉన్నాయి.

సెబీకి షాడోఫ్యాక్స్ టెక్నాలజీస్ ప్రాస్పెక్టస్..

లాజిస్టిక్స్ సేవల సంస్థ షాడోఫ్యాక్స్ టెక్నాలజీ సస్తమ పబ్లిక్ ఇష్యూకి సంబంధించి అప్‌డేట్ చేసిన ముసాయిదా ప్రాస్పెక్ట్‌స్‌ను మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. దీని ప్రకారం ఐపీవో ద్వారా కంపెనీ రూ. 2,000 కోట్లు సమీకరించనుంది. ఆఫర్ కింద రూ. 1,000 కోట్లు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, మరో రూ. 1,000 కోట్ల విలువ చేసే షేర్లను ప్రస్తుత షేర్‌హోల్డర్లు.. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనున్నారు. తాజా ఇష్యూ ద్వారా సమీకరించే నిధులను నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చుకుంటుంది.

నెమ్మదించిన జీఎస్‌టీ వసూళ్లు

- అక్టోబర్‌లో రూ.1.96 లక్షల కోట్లు
- వృద్ధి 4.6 శాతానికి పరిమితం

న్యూఢిల్లీ: అక్టోబర్‌లో స్థూల జీఎస్‌టీ వసూళ్లు రూ. 1.96 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. వార్షిక ప్రాతిపదికన వృద్ధి 4.6 శాతానికి పరిమితమైంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఇదే అత్యల్ప వృద్ధి కావడం గమనార్హం. నిత్యావసరాల నుంచి ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్ వరకు దాదాపు 375 ఉత్పత్తులపై వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) రేట్లను తగ్గించడం దీనికి నేపథ్యం. శనివారం కేంద్రం విడుదల చేసిన డేటా ప్రకారం గతేడాది అక్టోబర్‌లో నమోదైన రూ. 1.87 లక్షల కోట్ల వసూళ్లతో పోలిస్తే ఈసారి అక్టోబర్‌లో జీఎస్‌టీ వసూళ్లు 4.6 శాతం వృద్ధితో రూ. 1.96 లక్షల కోట్లకు చేరాయి. స్థానిక అమ్మకాల తీరుతెన్నులను సూచించే స్థూల దేశీ ఆదాయం 2 శాతం పెరిగి రూ. 1.45 లక్షల కోట్లకు చేరగా, దిగుమతులపై పన్నులు 13 శాతం పెరిగి రూ. 50,884 కోట్లకు ఎగిశాయి. జీఎస్‌టీ రిఫండ్‌లు వార్షికంగా 39.6% పెరిగి రూ. 26,934 కోట్లుగా నమోదయ్యాయి. రిఫండ్లను కూడా సర్దుబాటు చేయగా నికర జీఎస్‌టీ ఆదాయం 0.2 % వృద్ధితో రూ. 1.69 లక్షల కోట్లుగా నమోదైంది.

పండగ సీజన్ దన్ను..

పండగ సీజన్ అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించి పేరుకుపోయిన డిమాండ్‌ను అక్టోబర్ జీఎస్‌టీ గణాంకాలు ప్రతిబింబించాయి. దీపావళికి ముందు జీఎస్‌టీ రేట్లను తగ్గించనున్నట్లు స్వాతంత్ర్య దినోత్సవం నాటి ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనతో, రేట్లు తగ్గే వరకు వేచి చూద్దామనే ఉద్దేశంతో వినియోగదారులు కొనుగోళ్లను వాయిదా వేసుకుంటూ వచ్చారు. దసరా నవరాత్రుల సందర్భంగా జీఎస్‌టీ రేట్లను తగ్గించడంతో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు జీఎస్‌టీ వసూళ్ల సగటు వృద్ధి సుమారు 9 శాతంగా నమోదైంది. ఆగస్టులో వసూళ్లు 6.5 శాతం పెరిగి రూ. 1.86 లక్షల కోట్లుగా, సెప్టెంబర్‌లో 9.1 శాతం వృద్ధితో రూ. 1.89 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

క్రమంగా పెరుగుతున్న డిమాండ్..

దేశీయ జీఎస్‌టీ వసూళ్లు స్వల్పంగా పెరగడాన్ని బట్టి చూస్తే, డిమాండ్ క్రమంగా పెరుగుతున్నట్లు తెలుస్తోందని ప్రైస్ వాటర్‌హౌస్ అండ్ కో పార్ట్‌నర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జీఎస్‌టీ రిఫండ్లు నిలకడగా పెరగడాన్ని చూస్తే, భవిష్యత్తులో కూడా జీఎస్‌టీ వసూళ్ల వృద్ధి సానుకూలంగా ఉంటుందని ఆదాయ పన్ను శాఖ విశ్వసిస్తోన్నట్లుగా భావించవచ్చని ఆయన పేర్కొన్నారు.

రేట్ల క్రమబద్ధీకరణ, పండగ సీజన్‌కి ముందు వినియోగదారులు ఖర్చులను వాయిదా వేసుకోవడమనేది జీఎస్‌టీ వసూళ్ల వేగం నెమ్మదించడంలో ప్రతిఫలించినట్లు ఈవై ఇండియా ట్యాక్స్ పార్ట్‌నర్ సౌరభ్ అగర్వాల్ తెలిపారు. ఇది ముందుగా ఊహించినదేనని, తదుపరి నెలలో మళ్లీ పుంజుకోవచ్చని పేర్కొన్నారు. నిబంధనలను పాటించడంలో (కాంప్లియెన్స్) క్రమశిక్షణ మెరుగుపడుతుండటాన్ని, వ్యాపారాలకు రుణలభ్యత సులభతరం కావడాన్ని రీఫండ్ల పెరుగుదల సూచిస్తోందని ట్యాక్స్ కనెక్ట్ అడ్వైజరీ సర్వీసెస్ పార్ట్‌నర్ వివేక్ జలాన్ తెలిపారు. దిగుమతి ఆధారిత ఐజీఎస్‌టీ వసూళ్లు సుమారు 12 శాతం పెరగడమనేది ముడి వస్తువులు, క్యాపిటల్ గూడ్స్‌కి ఆరోగ్యకరమైన డిమాండ్ నెలకొనడాన్ని, పారిశ్రామికోత్పత్తి పటిష్టతను సూచిస్తోందని చెప్పారు. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, హర్యానా, ఉత్తర్‌ప్రదేశ్‌లాంటి పెద్ద రాష్ట్రాలు ఈ వృద్ధికి దన్నుగా నిల్చాయని వివరించారు.

చిన్న వ్యాపారాలకు 3 రోజుల్లోనే రిజిస్ట్రేషన్..

తక్కువ రిస్కులు ఉండేవి, చిన్న వ్యాపారాలు 3 పని దినాల్లోనే జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ పొందే విధంగా జీఎస్‌టీ విభాగం నవంబర్ 1 నుంచి సరళతర విధానాన్ని అమల్లోకి తెచ్చింది. డేటా అనాలిసిస్ ఆధారంగా జీఎస్‌టీ సిస్టం గుర్తించిన చిన్న వ్యాపారులు, తమ ఔట్‌పుట్ ట్యాక్స్ లయబిలిటీ నెలకు రూ. 2.5 లక్షలకు మించదని సెల్ఫ్–అసెస్‌మెంట్ చేసుకున్నవారు ఈ స్కీమ్‌ని ఎంచుకోవచ్చు. స్వచ్ఛందంగానే దీన్ని ఎంచుకోవచ్చు. దీన్నుంచి వైదొలగవచ్చు. సరళతరమైన కొత్త జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ స్కీముతో 96 శాతం మంది దరఖాస్తుదారులకు ప్రయోజనం చేకూరుతుందని ఇటీవల కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రస్తుతం జీఎస్‌టీ కింద 1.54 కోట్ల వ్యాపారాలు నమోదు చేసుకున్నాయి.

కార్పొరేట్ ఆర్థిక ఫలితాలు

డీఎల్‌ఎఫ్ పనితీరు బలహీనం

రూ.1,180 కోట్లకు తగ్గిన లాభం

న్యూఢిల్లీ: రియల్టీ సంస్థ డీఎల్‌ఎఫ్ సెప్టెంబర్ త్రైమాసికంలో పనితీరు పరంగా ఇన్వెస్టర్లను మెప్పించలేకపోయింది. కన్సాలిడేటెడ్ లాభం రూ.1,180 కోట్లుగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ.1,381 కోట్లుగా ఉండడం గమనార్హం. అంటే లాభం 15 శాతం తగ్గింది. ఆదాయం సైతం ఇదే కాలంలో రూ.1,975 కోట్ల నుంచి రూ.1,643 కోట్లకు పరిమితమైంది. రూ.4,332 కోట్ల మేర సేల్స్ బుకింగ్‌లు (విక్రయాలు) నమోదైనట్టు కంపెనీ ప్రకటించింది. క్రితం ఏడాది ఇదే కాలంలో సేల్స్ బుకింగ్‌లు రూ.692 కోట్లతో పోల్చి చూస్తే ఆరు రెట్లు పెరిగాయి. ముంబైలోని వెస్ట్‌పార్క్ ప్రాజెక్టు ప్రారంభించడం ఇందుకు అనుకూలించింది. కంపెనీ పుస్తకాల్లో నికర నగదు నిల్వలు రూ.7,717 కోట్లుగా ఉన్నాయి. రూ.963 కోట్ల మేర రుణాలకు చెల్లింపులు చేసి, ఇన్వెస్టర్లకు రూ.1,485 కోట్లు డివిడెండ్ పంపిణీ చేసిన తర్వాత కూడా ఈ స్థాయి నగదు నిల్వలు ఉన్నట్టు కంపెనీ తెలిపింది.

రాడికో ఖైతాన్ లాభం జూమ్

రూ. 140 కోట్లు



న్యూఢిల్లీ: లిక్కర్ తయారీ కంపెనీ రాడికో ఖైతాన్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) రెండో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జూలై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 73 శాతం జంప్‌చేసి రూ. 140 కోట్లకు చేరింది. అమ్మకాలు పుంజుకోవడం ఇందుకు సహకరించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో కేవలం రూ. 81 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 3,907 కోట్ల నుంచి రూ. 5,057 కోట్లకు బలపడింది. అయితే మొత్తం వ్యయాలు రూ. 3,796 కోట్ల నుంచి రూ. 4,873 కోట్లకు పెరిగాయి. ఐఎంఎఫ్ అమ్మకాల పరిమాణం 38 శాతం ఎగసి 9.34 మిలియన్ కేసులకు చేరింది.

ఎంఫసిస్ లాభం ప్లస్

క్యూ2లో రూ. 469 కోట్లు

న్యూఢిల్లీ: ఐటీ సేవల కంపెనీ ఎంఫసిస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) రెండో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జూలై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 11 శాతం ఎగసి రూ. 469 కోట్లను తాకింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 423 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం 10 శాతం పుంజుకుని రూ. 3,901 కోట్లకు చేరింది. గత క్యూ2లో రూ. 3,536 కోట్ల టర్నోవర్ అందుకుంది.

కల్పతరు ప్రాజెక్ట్స్ లాభం హైజంప్

క్యూ2లో రూ. 237 కోట్లు

న్యూఢిల్లీ: మౌలిక రంగ దిగ్గజం కల్పతరు ప్రాజెక్ట్స్ ఇంటర్నేషనల్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) రెండో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జూలై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 89 శాతం జంప్‌చేసి రూ. 237 కోట్లను దాటింది. ఆదాయం పుంజుకోవడం ఇందుకు సహకరించింది. గతేడాది(2024–25)దే కాలంలో రూ. 126 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 4,947 కోట్ల నుంచి రూ. 6,552 కోట్లకు బలపడింది. 2025 సెప్టెంబర్ చివరికల్లా 26 శాతం అధికంగా రూ. 14,951 కోట్ల విలువైన కొత్త ఆర్డర్లు లభించినట్లు కంపెనీ పేర్కొంది. దీంతో మొత్తం ఆర్డర్‌బుక్ విలువ రూ. 64,682 కోట్లను తాకినట్లు వెల్లడించింది.

స్ట్రైడ్స్ ఫార్మా లాభం దూకుడు

క్యూ2లో రూ. 132 కోట్లు

న్యూఢిల్లీ: ఫార్మా రంగ కంపెనీ స్ట్రైడ్స్ ఫార్మా సైన్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) రెండో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జూలై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 82 శాతం జంప్‌చేసి రూ. 132 కోట్లకు చేరింది. ఆదాయం పుంజుకోవడం, వ్యయాలు తగ్గడం ఇందుకు సహకరించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 72 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 1,167 కోట్ల నుంచి రూ. 1,221 కోట్లకు బలపడింది. మొత్తం వ్యయాలు మాత్రం రూ. 1,105కోట్ల నుంచి రూ. 1,085కోట్లకు తగ్గాయి. యూఎస్ నుంచి 2 శాతం వృద్ధితో 7.3 కోట్ల డాలర్ల ఆదాయం అందుకోగా.. ఇతర రెగ్యులేటెడ్ మార్కెట్ల నుంచి 16 శాతం అధికంగా 4.4 కోట్ల డాలర్లు లభించినట్లు కంపెనీ వెల్లడించింది.

ఆదిత్య బిర్లా క్యాపిటల్ స్థిరమైన పనితీరు

క్యూ2లో రూ.855 కోట్ల లాభం



న్యూఢిల్లీ: ఆదిత్య బిర్లా క్యాపిటల్ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి రూ.855 కోట్ల లాభాన్ని ప్రకటించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ.834 కోట్లతో పోల్చితే 3 శాతం పెరిగింది. ఆదాయం క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఉన్న రూ.10,362 కోట్ల నుంచి రూ.10,609 కోట్లకు వృద్ధి చెందింది. వడ్డీ ఆదాయం రూ.5,003 కోట్లకు దూసుకుపోయింది. క్రితం ఏడాది ఇదే కాలంలో వడ్డీ ఆదాయం రూ.4,141 కోట్లుగా ఉంది. మొత్తం వ్యయాలు సైతం రూ.9,034 కోట్ల నుంచి రూ.9,475 కోట్లకు ఎగిశాయి. కంపెనీ నిర్వహణలోని ఆస్తుల విలువ (ఏఎంసీ, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ సహా) 10 శాతం పెరిగి రూ.5,50,240 కోట్లకు చేరింది.

టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్.. ఫర్వాలేదు

20 శాతం వృద్ధి



న్యూఢిల్లీ: టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ సెప్టెంబర్ త్రైమాసికంలో పనితీరు పరంగా రాణించింది. క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూసినప్పుడు లాభం 20 శాతం పెరిగి రూ.148 కోట్లుగా నమోదైంది. ఆదాయం 8 శాతం పెరిగి రూ.154 కోట్లకు చేరింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ.123 కోట్లు, ఆదాయం రూ.142 కోట్ల చొప్పున ఉండడం గమనార్హం. డివిడెండ్ రూపంలో రూ.116 కోట్ల ఆదాయం వచ్చింది. క్రితం ఏడాది ఇదే కాలంలో డివిడెండ్ ఆదాయం రూ.102 కోట్లుగా ఉంది. టాటా గ్రూప్‌లో భాగమైన ఈ సంస్థ ప్రధానంగా గ్రూపు కంపెనీల్లో, ఇతర సంస్థల్లో పెట్టుబడుల కార్యకలాపాలు నిర్వహిస్తుంటుంది.

కోరమాండల్ ఇంటర్నేషనల్ లాభం రూ. 793 కోట్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లాభం 20 శాతం పెరిగి రూ. 793 కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరం క్యూ2లో ఇది రూ. 659 కోట్లు. మరోవైపు ఆదాయం 30 శాతం పెరిగి రూ. 7,432 కోట్ల నుంచి రూ. 9654 కోట్లకు చేరింది. వ్యయాలు సైతం రూ. 6,593 కోట్ల నుంచి రూ. 8,711 కోట్లకు పెరిగాయి.

రోహన్ బోపన్న గుడ్‌బై

- టెన్నిస్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన వెటరన్
- రెండు గ్రాండ్‌స్లామ్ డబుల్స్ టైటిల్స్

డబుల్స్ మిస్టెల్స్ లియాండర్ పేస్, మహేశ్ భూపతిల తర్వాత భారత టెన్నిస్‌లో ఎవరనే ఎదురుచూపులకు రోహన్ బోపన్న తన ఆట తీరుతో తెరదించాడు. ఆ డబుల్స్ దిగ్గజ ద్వయం గెలిచినన్ని గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ గెలవకపోయినా... వాళ్లిద్దరిలా సుదీర్ఘ అంతర్జాతీయ టెన్నిస్‌లో భారత జెండాను రెపరెపలాడించిన ఘనత మాత్రం బోపన్నకు దక్కుతుంది. రెండు దశాబ్దాలకుపైబడిన కెరీర్‌లో రాకెట్‌తో ప్రత్యర్థి జోడీలను రఫ్ఫాడించిన రోహన్ తాజాగా టెన్నిస్‌కు బైబై చెప్పాడు.

న్యూఢిల్లీ: భారత వెటరన్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న తన సుదీర్ఘ కెరీర్‌కు గుడ్‌బై చెప్పాడు. గ్రాండ్‌స్లామ్ డబుల్స్ సాధించిన నలుగురు భారత దిగ్గజాల్లో (పేస్, భూపతి, సానియా మీర్జా) ఒకడిగా ఎదిగిన ఈ ఆరడుగుల రాకెట్... ప్రొఫెషనల్ టెన్నిస్‌కు శనివారం రిటైర్మెంట్ ప్రకటించాడు. 45 ఏళ్ల ఈ సీనియర్ ఆటగాడు చివరి సారిగా అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) టూర్‌లో పారిస్ మాస్టర్స్ టోర్నీలో పాల్గొన్నాడు. ఈ వారమే జరిగిన టోర్నీలో కజకిస్తాన్ భాగస్వామి అలెగ్జాండర్ బబ్లిక్‌తో కలిసి పోటీపడ్డాడు. కానీ తొలి రౌండ్లోనే ఈ జోడీ ఓడిపోయింది. ఇప్పుడు అదే రౌండ్ తన కెరీర్‌కు ఆఖరి రౌండ్ అయ్యింది. 'ఎ గుడ్‌బై... బట్ నాట్ ద ఎండ్' (ఇక సెలవ్... కానీ ముగింపు మాత్రం కాదు సుమా) అనే టైటిల్‌తో భావోద్వేగ సందేశాన్ని బోపన్న విడుదల చేశాడు. 'మీ జీవితానికి సరిపడా సాఫల్యమిచ్చిన దానికి మీరెలా వీడ్కోలు పలుకుతారు చెప్పండి? కానీ ఇరవై వసంతాల మరుపురాని ఈ పయనానికి బైబై చెప్పే సమయం ఆసన్నమైంది. అందుకే ఈ రిటైర్మెంట్. భారత్‌లోని కూర్గ్‌లాంటి ఓ చిన్న పట్టణంలో మొదలైన నా ప్రయాణం... కూర్గ్ కాఫీ తోటల్లో పడిన నా అడుగులు అంతర్జాతీయ టెన్నిస్ సర్క్యూట్‌లో నా కలల్ని సాకారం చేసే దాకా తీసుకొస్తాయని నేనెప్పుడూ అనుకోలేదు. ప్రపంచంలోని పెద్ద పెద్ద టెన్నిస్ ఎరెనా వెలుగుజిలుగుల్లో నా ఏస్‌లు పడుతుంటే నా జీవితానికి ఇంతకు మించిన సాఫల్యమేముంటుంది' అని బోపన్న తన రిటైర్మెంట్ సందేశంలో పేర్కొన్నాడు. తన విజయవంతమైన కెరీర్‌కు అన్ని రకాలుగా సహకరించిన కుటుంబానికి, ఇన్నేళ్ల పాటు తనతో జోడీకట్టిన భాగస్వాములకు, కోచింగ్ బృందానికి, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపాడు. 'ముఖ్యంగా తల్లిదండ్రుల తోడ్పాటు మరువలేనిది. సోదరి రష్మి భుజం తట్టి ప్రోత్సహించింది. నా భార్య సుప్రియా వెన్నంటే నిలిచింది. కోర్టుల్లో విజయాలకు నాతో జతకట్టిన ప్లేయర్లు కారణమైతే, కోర్టు వెలుపల ఉన్న గ్రేటెస్ట్ భాగస్వామి ఎవరైన ఉంటే అది సుప్రియానే. నా కుమార్తె త్రిద నా ఆనందాన్ని రెట్టింపు చేసే ఆయుధం' అని కుటుంబసభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపాడు. 2023లోనే అతను డేవిస్ కప్ నుంచి తప్పుకున్నాడు. చివరగా లక్నోలో మొరాకోతో జరిగిన డేవిస్ కప్ టైలో భారత జట్టు తరపున బరిలోకి దిగాడు. 2000లో ప్రొఫెషనల్ ఆటగాడిగా మారిన బోపన్న 2003 నుంచి 2025 వరకు 22 ఏళ్లపాటు టెన్నిస్ కోర్టుల్లో టైటిల్స్ కోసం అలుపెరగని పోరాటం చేశాడు. డేవిస్ కప్ ఆసియా ఓసియానియా మ్యాచ్‌లు, చెప్పలేనన్ని గ్రాండ్‌స్లామ్ టోర్నీలు, పలు ఒలింపిక్స్‌లో ఫలితాలతో సంబంధం లేకుండా చెమట చిందించాడు. ఎట్టకేలకు 2017లో 'ఫ్రెంచ్ ఓపెన్' మిక్స్‌డ్ డబుల్స్‌తో తన గ్రాండ్‌స్లామ్ కలను నెరవేర్చుకున్నాడు. కెనడాకు చెందిన గాబ్రియెలా దబ్రోస్కీతో విజేతగా నిలిచాడు. ఇక ఏకైక పురుషుల డబుల్స్ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను మాత్రం కెరీర్ చరమాంకంలో గతేడాదే అందుకున్నాడు. మాథ్యూ ఎబ్డెన్ (ఆసీస్)తో కలిసి ఆస్ట్రేలియన్ ఓపెన్–2024లో బోపన్న తన కెరీర్‌కు లోటుగా ఉన్న పురుషుల డబుల్స్‌ను సాకారం చేసుకున్నాడు. ఈ టైటిల్‌తోనే బోపన్న లేటు వయసులో (43) ప్రపంచ నంబర్‌వన్‌గా నిలిచిన ఆటగాడిగా ఘనతకెక్కాడు.

పేరు	రోహన్ బోపన్న
వయసు	45 సంవత్సరాలు
ప్రొ కెరీర్ ప్రారంభం	2003
గ్రాండ్‌స్లామ్ డబుల్స్ టైటిల్స్	2 (2024 ఆస్ట్రేలియా ఓపెన్ పురుషుల డబుల్స్, 2017 ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్)
కెరీర్ డబుల్స్ బెస్ట్ ర్యాంక్	1
కెరీర్ డబుల్స్ రికార్డు	539-410
కెరీర్ డబుల్స్ టైటిల్స్	26

అయ్యర్ డిశ్చార్జి

కోలుకుంటున్న భారత బ్యాటర్

సిడ్నీ: టీమిండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ సిడ్నీ హాస్పిటల్ నుంచి శనివారం డిశ్చార్జి అయ్యాడు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి పూర్తి నిలకడగా ఉందని, చక్కగా కోలుకుంటున్నాడని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఒక ప్రకటనలో తెలిపింది. ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డే సందర్భంగా ఫీల్డింగ్ చేస్తున్న అయ్యర్ క్యాచ్ అందుకునే క్రమంలో గాయపడ్డాడు. అతని పక్కటెముకలకు తీవ్రమైన గాయం కావడంతో మైదానంలో విలవిల్లాడిన అతన్ని ఆలస్యం చేయకుండా సిడ్నీ ఆసుపత్రికి తరలించారు. స్కానింగ్‌లో అంతర్గత రక్తస్రావం గుర్తించిన వైద్యబృందం వెంటనే ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయూ)లో ఉంచి చికిత్స అందించడంతో శ్రేయస్ కోలుకున్నాడు. తర్వాత ప్రత్యేక రూమ్‌కు మార్చి అవసరమైన చికిత్సను కొనసాగించారు. 'ప్రస్తుతం అయ్యర్ ఆరోగ్యం మరింత నిలకడగా మారింది. దీంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. డిశ్చార్జి అయినప్పటికీ బీసీసీఐ వైద్యబృందంతో పాటు, సిడ్నీ స్పెషలిస్టు వైద్యులు శ్రేయస్‌ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు' అని బోర్డు కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. సిడ్నీలోని స్పెషలిస్టు వైద్యుడు కౌరాష్ హగీగీ, భారత్‌లోని స్పెషలిస్టు స్పోర్ట్స్' డాక్టర్ దిన్‌షా పర్దివాలా శ్రేయస్ కోలుకునేందుకు చర్యలు చేపట్టారని, డిశ్చార్జి తదుపరి వైద్యం (ఫాలోఅప్‌ల) కోసం అయ్యర్ కొన్నాళ్లు సిడ్నీలోనే ఉంటాడని, పూర్తిగా ఫిట్‌నెస్ సంతరించుకున్నాకే భారత్‌కు చేరుకుంటాడని సైకియా తెలిపారు.

కరుణ్ నాయర్ శతకం

- కర్ణాటక తొలి ఇన్నింగ్స్ 319/3
- కేరళతో రంజీ మ్యాచ్

న్యూఢిల్లీ: టీమిండియా బ్యాటర్ కరుణ్ నాయర్ (251 బంతుల్లో 142 బ్యాటింగ్; 14 ఫోర్లు, 2 సిక్సలు) దేశవాళీల్లో జోరు కొనసాగిస్తున్నాడు. ఎనిమిదేళ్ల విరామం తర్వాత టీమిండియాకు ఎంపికైన కరుణ్ ఇంగ్లండ్ పర్యటనలో పెద్దగా ఆకట్టుకోలేకపోయినా... రంజీ ట్రోఫీలో మాత్రం పరుగుల వరద పారిస్తున్నాడు. ఎలైట్ గ్రూప్ 'బి'లో భాగంగా కేరళతో జరుగుతున్న మ్యాచ్‌లో కరుణ్ నాయర్ అజేయ సెంచరీతో చెలరేగడంతో కర్ణాటక జట్టు భారీ స్కోరు దిశగా సాగుతోంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన కర్ణాటక జట్టు శనివారం తొలి రోజు ఆట ముగిసే సమయానికి 90 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 319 పరుగులు చేసింది. కరుణ్ నాయర్ ఈ సీజన్‌లో రెండో శతకం ఖాతాలో వేసుకోగా... కృష్ణన్ శ్రీజిత్ (110 బంతుల్లో 65; 10 ఫోర్లు), రవిచంద్రన్ స్మరణ్ (143 బంతుల్లో 88 బ్యాటింగ్; 8 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీలతో రాణించారు. కెప్టెన్ మయాంక్ అగర్వాల్ (5), కేవీ అనీశ్ (8) విఫలమయ్యారు. దీంతో ఒక దశలో 13 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన జట్టును... కరుణ్ ఆదుకున్నాడు. శ్రీజిత్‌తో కలిసి రెండో వికెట్‌కు 123 పరుగులు జోడించిన అతడు... అబేధ్యమైన మూడో వికెట్‌కు 183 పరుగులు జతచేశాడు. కేరళ బౌలర్లలో నిధీశ్, బాసిల్, అపరజిత్ తలా ఒక వికెట్ పడగొట్టారు.

ప్రదోశ్ రంజన్ సెంచరీ

ఎలైట్ గ్రూప్ 'ఎ'లో భాగంగా డిఫెండింగ్ చాంపియన్ విదర్భతో జరుగుతున్న మ్యాచ్‌లో తమిళనాడు మంచి స్కోరు దిశగా సాగుతోంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న తమిళనాడు శనివారం తొలి రోజు ఆట ముగిసే సమయానికి 88 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 252 పరుగులు చేసింది. ప్రదోశ్ రంజన్ పాల్ (275 బంతుల్లో 113; 13 ఫోర్లు) సెంచరీతో చెలరేగగా... బాబా ఇంద్రజిత్ (149 బంతుల్లో 94 బ్యాటింగ్; 10 ఫోర్లు) మూడంకెల స్కోరుకు సమీపించాడు. అతీశ్ (3), విమల్ కుమార్ (2) విఫలమయ్యారు. యువ ఆటగాడు ఆంద్రె సిద్ధార్థ్ (33; 4 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. ఒక దశలో 18 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన జట్టును ప్రదోశ్ ఆదుకున్నాడు. విదర్భ బౌలర్లలో నిచికేత్ భుటే 2 వికెట్లు పడగొట్టగా... ప్రఫుల్, అక్షయ్ చెరో వికెట్ తీశారు.

సనత్ సెంచరీ మిస్

ఢిల్లీ ఓపెనర్ సనత్ సాంగ్వాన్ (230 బంతుల్లో 99; 9 ఫోర్లు) పరుగు తేడాతో సెంచరీ చేజార్చుకున్నాడు. ఎలైట్ గ్రూప్ 'డి'లో భాగంగా పాండిచ్చేరితో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు తొలి రోజు ఆట ముగిసే సమయానికి 80 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 248 పరుగులు చేసింది. సనత్ సాంగ్వాన్ చక్కటి ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా... ప్రియాన్ష్ ఆర్య (30 బంతుల్లో 40; 4 ఫోర్లు, 2 సిక్సలు) తనకు అలవాటైన శైలిలో దూకుడుగా ఆడాడు. సుమిత్ మాథుర్ (100 బంతుల్లో 49 బ్యాటింగ్; 7 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. అర్పిత్ రాణా (0), కెప్టెన్ యశ్ ధుల్ (19), ఆయుశ్ డొసెజా (17), అనూజ్ రావత్ (5) విఫలమయ్యారు. పాండిచ్చేరి బౌలర్లలో అబిన్ మాథ్యూ 3 వికెట్లు పడగొట్టాడు.

ముంబై 254 ఆలౌట్

టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ (97 బంతుల్లో 67; 8 ఫోర్లు, 1 సిక్స్) రంజీ ట్రోఫీలో హాఫ్ సెంచరీతో మెరిశాడు. స్వదేశంలో దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు ముందు యశస్వి చక్కటి ఆటతీరు కనబర్చాడు. ఎలైట్ గ్రూప్ 'డి'లో భాగంగా రాజస్తాన్‌తో మ్యాచ్‌లో ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 76.3 ఓవర్లలో 254 పరుగులకు ఆలౌటైంది. యశస్వి టాప్ స్కోరర్ కాగా... ముషీర్ ఖాన్ (131 బంతుల్లో 49; 3 ఫోర్లు), షమ్స్ ములానీ (42 బంతుల్లో 32; 3 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. ఓపెనర్లు రాణించడంతో వికెట్ నష్టపోకుండా 100 పరుగులు చేసిన ముంబై జట్టు ఆ తర్వాత అదే జోరు కొనసాగించడంలో విఫలమైంది. గత మ్యాచ్ సెంచరీ హీరో అజింక్యా రహానే (3), సిద్ధేశ్ లాడ్ (8), సర్ఫరాజ్ ఖాన్ (15), ఆకాశ్ ఆనంద్ (5), కెప్టెన్ శార్దుల్ ఠాకూర్ (18) విఫలమయ్యారు. రాజస్తాన్ బౌలర్లలో అజయ్ సింగ్ 4, అశోక్ శర్మ 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన రాజస్తాన్ 4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 10 పరుగులు చేసింది.

రాణించిన రిషబ్ పంత్

- భారత్ 'ఎ' లక్ష్యం 275; ప్రస్తుతం 119/4
- దక్షిణాఫ్రికా 'ఎ'తో తొలి అనధికారిక టెస్టు

బెంగళూరు: గాయం నుంచి కోలుకొని తిరిగి మైదానంలో అడుగు పెట్టిన భారత స్టార్ రిషబ్ పంత్ (81 బంతుల్లో 64 బ్యాటింగ్; 8 ఫోర్లు, 2 సిక్సలు) అజేయ అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా గాయపడిన పంత్ దాదాపు మూడు నెలల తర్వాత పోటీ క్రికెట్‌లో అడుగుపెట్టగా... తొలి ఇన్నింగ్స్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన అతడు... రెండో ఇన్నింగ్స్‌లో అదరగొట్టాడు. కీలక దశలో క్రీజులోకి వచ్చిన పంత్... తనదైన శైలిలో రెచ్చిపోయాడు. వన్డే తరహా ఆటతీరుతో సఫారీ బౌలర్లను ఎదుర్కొన్నాడు. ఫలితంగా దక్షిణాఫ్రికా 'ఎ' జట్టుతో జరుగుతున్న తొలి అనధికారిక టెస్టులో భారత 'ఎ' జట్టు విజయంపై కన్నేసింది. 275 పరుగుల లక్ష్యఛేదనకు బరిలోకి దిగిన భారత 'ఎ' జట్టు మూడో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 39 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 119 పరుగులు చేసింది. టీమిండియా ఆటగాడు సాయి సుదర్శన్ (12), ఆయుశ్ మాత్రే (6), దేవదత్ పడిక్కల్ (5) వెంటవెంటనే ఔట్ కావడంతో ఒక దశలో భారత 'ఎ' జట్టు 32/3తో కష్టాల్లో పడింది. ఈ దశలో రజత్ పాటీదార్ (87 బంతుల్లో 28; 5 ఫోర్లు)తో కలిసి పంత్ జట్టును ఆదుకున్నాడు. ఒక ఎండ్‌లో పాటీదార్ క్రీజులో పాతుకుపోయి వికెట్ల పతనాన్ని అడ్డుకుంటే... మరో ఎండ్‌లో పంత్ ఫటాఫట్ ఆటతీరుతో పరుగులు రాబట్టాడు. నాలుగో వికెట్‌కు 87 పరుగులు జోడించిన అనంతరం రజత్ అవుటయ్యాడు. పంత్‌తో పాటు ఆయుశ్ బదోనీ (0 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. నేడు ఆటకు ఆఖరి రోజు కాగా... చేతిలో 6 వికెట్లు ఉన్న భారత జట్టు విజయానికి ఇంకా 156 పరుగుల దూరంలో ఉంది. తనుశ్ కొటియాన్, మానవ్ సుతార్, అన్షుల్ కంబోజ్ బ్యాటింగ్ చేయగల సమర్థులే.

దక్షిణాఫ్రికా 'ఎ' 199 ఆలౌట్

అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 30/0తో శనివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా 'ఎ' జట్టు 48.1 ఓవర్లలో 199 పరుగులకు ఆలౌటైంది. జుబేర్ హమ్జా (30 బంతుల్లో 37; 8 ఫోర్లు), సెనొక్వానె (83 బంతుల్లో 37; 7 ఫోర్లు) కాస్త పోరాడారు. తొలి ఇన్నింగ్స్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయిన భారత బౌలర్లు... రెండో ఇన్నింగ్స్‌లో వరుస విరామాల్లో వికెట్లు పడగొట్టారు. కెప్టెన్ అకెర్‌మన్ (5), జోర్డాన్ హెర్మాన్ (12), రుబిన్ హెర్మాన్ (15), మూన్‌సామి (6), టియాన్ వాన్ వురెన్ (3) విఫలమయ్యారు. భారత 'ఎ' జట్టు బౌలర్లలో తనుశ్ కొటియాన్ 4 వికెట్లు పడగొట్టగా... అన్షుల్ కంబోజ్ 3, గుర్‌నూర్ బ్రార్ 2 వికెట్లు తీశారు. అంతకుముందు దక్షిణాఫ్రికా 'ఎ' జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 309 పరుగులు చేయగా... భారత 'ఎ'జట్టు 234 పరుగులకు పరిమితమైంది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 75 పరుగులతో కలుపుకొని భారత జట్టు ముందు 275 పరుగుల విజయలక్ష్యం నిలిచింది.

రాజా రిత్విక్ తొలి గేమ్ డ్రా

పనాజి (గోవా): తెలంగాణ ఆటగాడు రాజా రిత్విక్ చెస్ ప్రపంచకప్‌ను డ్రాతో మొదలు పెట్టాడు. మిగతా భారత ఆటగాళ్లలో వి ప్రణవ్, ప్రాణేశ్, సూర్యశేఖర గంగూలీ శుభారంభం చేశారు. మహిళల చాంపియన్ దివ్య దేశ్‌ముఖ్‌కు పరాజయం ఎదురైంది. శనివారం జరిగిన తొలి రౌండ్ మొదటి గేముల్లో ఈ ముగ్గురు విజయం సాధించారు. ఇటీవల నిలకడగా రాణిస్తున్న తెలంగాణ చెస్ ప్లేయర్ రాజా రిత్విక్... కజకిస్తాన్ ఆటగాడు నోజర్బెక్ కజిబెక్‌తో డ్రా చేసుకున్నాడు. నేడు తొలిరౌండ్‌కు సంబంధించిన రెండో గేమ్ జరుగుతుంది. ఇందులోనూ రిత్విక్‌కు డ్రా ఫలితమే ఎదురైతే ర్యాపిడ్, బ్లిట్జ్‌లతో నిర్వహించే టైబ్రేకర్‌తో విజేతను ఖరారు చేస్తారు. ఇతర గేముల్లో సూర్యశేఖర గంగూలీ అజర్‌బైజాన్‌కు చెందిన అహ్మదజదాపై, వి.ప్రణవ్ అల్జీరియాకు చెందిన బౌల్‌రెన్స్‌పై గెలుపొందారు. రౌనక్... డానియెల్ బారిష్ (దక్షిణాఫ్రికా)తో, కార్తీక్... గార్సియా పంటొజా రాబర్ట్ (కొలంబియా)తో గేమ్‌లను డ్రా చేసుకున్నారు. ప్రాణేశ్... కజకిస్తాన్ అంతర్జాతీయ మాస్టర్ సత్బెక్ అక్మెదినోవ్‌పై గెలుపొందాడు. దివ్య దేశ్‌ముఖ్‌కు గ్రీసు గ్రాండ్‌మాస్టర్ స్టామటిస్ కౌర్కొలస్ చేతిలో పరాజయం ఎదురైంది. టాప్–50 ర్యాంకర్లకు నేరుగా రెండో రౌండ్ గేముల నుంచి ప్రపంచకప్ పోరు ప్రారంభమవుతుంది. దీంతో ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్ సహా భారత స్టార్ గ్రాండ్‌మాస్టర్లు అర్జున్ ఇరిగేశి, ఆర్. ప్రజ్ఞానంద, పెంటేల హరికృష్ణ తదితరుల మ్యాచ్‌లు జరగలేదు.

వినూ మన్కడ్ చాంప్ హైదరాబాద్

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ అండర్–19 బాలుర జట్టు చరిత్ర సృష్టించింది. దేశవాళీ అండర్–19 క్రికెట్ టోర్నమెంట్ వినూ మన్కడ్ ట్రోఫీలో హైదరాబాద్ జట్టు తొలిసారి విజేతగా నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్లో హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో పంజాబ్‌పై గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ 28.2 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ ఆర్యాన్ యాదవ్ (29), విహాన్ (28) కాస్త పోరాడారు. హైదరాబాద్ బౌలర్లలో యశ్‌వీర్ 3 వికెట్లు పడగొట్టగా... మలిక్, నిపుణ్ రెడ్డి, ఉజైర్ అహ్మద్ తలా రెండు వికెట్లు తీశారు. అనంతరం హైదరాబాద్ 29.3 ఓవర్లలో 5 వికెట్లకు 112 పరుగులు చేసి గెలిచింది. అలంకృత్ రాపోల్ (70 బంతుల్లో 58 నాటౌట్; 5 ఫోర్లు, 2 సిక్సలు) హాఫ్ సెంచరీతో రాణించగా... అవేజ్ అహ్మద్ (85 బంతుల్లో 35 నాటౌట్; 4 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. వినూ మన్కడ్ ట్రోఫీ గెలిచిన జట్టు సభ్యులకు హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) రూ. 2 లక్షల చొప్పున నజరానా ప్రకటించింది. సహాయక సిబ్బందికి రూ. 1.50 లక్షలు అందించనుంది.

న్యూజిలాండ్ 'క్లీన్ స్వీప్'

వెల్లింగ్టన్: న్యూజిలాండ్ పర్యటనలో పేలవ ఆటతీరు కొనసాగించిన ఇంగ్లండ్... మూడో వన్డేలోనూ పరాజయం పాలైంది. ఇటీవలి కాలంలో వన్డే ఫార్మాట్‌లో స్థాయికి తగ్గ ప్రదర్శన చేయడంలో విఫలమవుతున్న ఇంగ్లండ్... శనివారం కివీస్‌తో జరిగిన ఆఖరి పోరులో 2 వికెట్ల తేడాతో ఓడింది. ఫలితంగా సొంతగడ్డపై టి20 సిరీస్ కోల్పోయిన న్యూజిలాండ్... వన్డే సిరీస్‌ను 3–0తో 'క్లీన్ స్వీప్' చేసింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్... 40.2 ఓవర్లలో 222 పరుగులకు ఆలౌటైంది. ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లోనూ ఇంగ్లండ్ పూర్తి ఓవర్లు ఆడకుండానే ఆలౌటైంది. జేమీ ఓవర్టన్ (62 బంతుల్లో 68; 10 ఫోర్లు, 2 సిక్సలు) హాఫ్ సెంచరీతో సత్తా చాటగా... జోస్ బట్లర్ (56 బంతుల్లో 38; 7 ఫోర్లు), బ్రైడన్ కార్స్ (30 బంతుల్లో 36; 1 ఫోర్, 4 సిక్సలు) ఫర్వాలేదనిపించారు. బౌలర్లలో బ్లెయిర్ టిక్నెర్ 4 వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో న్యూజిలాండ్ 44.4 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 226 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర (46; 7 ఫోర్లు), డారిల్ మిచెల్ (44; 4 ఫోర్లు, 1 సిక్స్), డెవాన్ కాన్వే (34; 2 ఫోర్లు, 2 సిక్సలు) తలా కొన్ని పరుగులు చేశారు. టిక్నెర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', డారిల్ మిచెల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు దక్కాయి.

శ్రీకర్ 93; ఆంధ్ర 222/3

ఒడిశాతో రంజీ మ్యాచ్

శ్రీకర్ భరత్

కటక్: ఆంధ్ర ఓపెనర్ శ్రీకర్ భరత్ (129 బంతుల్లో 93; 10 ఫోర్లు, 3 సిక్సలు) త్రుటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్ 'ఎ'లో భాగంగా ఒడిశాతో జరుగుతున్న మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు తొలి ఇన్నింగ్స్‌లో మంచి స్కోరు దిశగా సాగుతోంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆంధ్ర శనివారం తొలి రోజు ఆట ముగిసే సమయానికి 68 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. భరత్‌తో పాటు అభిషేక్ రెడ్డి (195 బంతుల్లో 76; 9 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీలు చేశారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 161 పరుగులు జోడించడంతో ఆంధ్ర జట్టుకు శుభారంభం దక్కింది. సెంచరీకి సమీపించిన తర్వాత భరత్ అవుట్ కాగా... కెప్టెన్ రికీ భుయ్ (0) విఫలమయ్యాడు. షేక్ రషీద్ (25 బ్యాటింగ్; 2 ఫోర్లు), కరణ్ షిండే (16 బ్యాటింగ్; 3 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. ఒడిశా బౌలర్లలో సంబిత్ బరల్ 2 వికెట్లు పడగొట్టాడు.

సత్తాచాటిన రోహిత్ రాయుడు

గత రెండు మ్యాచ్‌లను 'డ్రా'తో సరిపెట్టుకున్న హైదరాబాద్ జట్టు... మూడో మ్యాచ్‌లో ఫర్వాలేదనిపించింది. ఎలైట్ గ్రూప్ 'డి'లో భాగంగా జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న హిమాచల్ ప్రదేశ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 90 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 293 పరుగులు చేసింది. ఆకాశ్ వశిష్ట్ (156 బంతుల్లో 114 బ్యాటింగ్; 14 ఫోర్లు, 1 సిక్స్) అజేయ శతకంతో కదంతొక్కగా... సిద్ధార్థ్ పురోహిత్ (37), అంకుశ్ (30), పుఖ్‌రాజ్ మాన్ (30), మయాంక్ డాగర్ (36) తలాకొన్ని పరుగులు చేశారు. హైదరాబాద్ బౌలర్లలో రోహిత్ రాయుడు 3 వికెట్లు పడగొట్టగా... తనయ్ త్యాగరాజన్ 2 వికెట్లు తీశాడు. చామా మిలింద్, నిశాంత్ చెరో వికెట్ ఖాతాలో వేసుకున్నారు.

శనివారం నవ రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ నూతన అసెంబ్లీ భవనాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ.. కార్యక్రమంలో రాష్ట్ర కేబినెట్ సభ్యులు, ఎమ్మెల్యేలు

అటల్ విగ్రహం వద్ద ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, సీఎం విష్ణుదేవ్ సాయి

నవ రాయ్‌పూర్‌లోని గిరిజన స్వాతంత్ర్య పోరాట యోధుల మ్యూజియంలో వివరాలను తెలుసుకుంటున్న ప్రధాని మోదీ

శ్రీ సత్యసాయి సంజీవని చైల్డ్ హార్ట్ ఆస్పత్రిలో వైద్య చికిత్సలు విజయవంతంగా పూర్తయిన బాలలతో ముచ్చటిస్తున్న ప్రధాని మోదీ

పారాచూట్ నేతలతో పరేషాన్..!

వనం దుర్గాప్రసాద్
(బిహార్ నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి)

పారాచూట్ నేతలు ఏమేరకు విజయాన్ని అందిస్తారనేది బిహార్‌లోని అన్ని పార్టీల్లో ఇప్పుడు చర్చనీయాంశమైంది. దాదాపు అన్ని పార్టీల నేతలూ దీన్నో సమస్యగానే భావిస్తున్నారు. రాష్ట్రంలోని రాజకీయ పక్షాలన్నీ ఎన్నికలకు కొద్ది రోజులు ముందుగా అకస్మాత్తుగా పార్టీలో చేరిన వారికి(పారాచూట్ నేతలకు), టిక్కెట్ ఇచ్చి బరిలో దించడం చకచకా చేసేశాయి. దీంతో ఆ పార్టీలు జనంలోకి వెళ్లలేక, అప్పటి వరకూ జనంలోనే ఉన్న అసంతృప్తి నేతలకు సమాధానం ఇచ్చుకోలేక ఇబ్బందులు పడుతున్నాయి. ఈ పరిస్థితులు విజయావకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని విశ్లేషకులు అంటున్నారు. బిహార్ పీఠం చేజిక్కించుకోవడానికి ప్రతీ నియోజకవర్గమూ కీలకంగా మారింది. అందుకే ప్రతీ సీటుపైనా పార్టీలు ప్రత్యేక దృష్టి పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆఖరి నిమిషంలో టిక్కెట్ చేజిక్కించుకున్న స్థానాల్లో విజయం సాధించాలంటే ప్రత్యేక వ్యూహ రచన తప్పదని భావిస్తున్నాయి.

టిక్కెట్ ఆశించి భంగపడిన వారికి అసంతృప్తి
- దక్కించుకున్న వారిలో సమన్వయ లోపం
- మారిన సీట్లలో మారుతున్న పొలిటికల్ సీన్
- వ్యూహమంటున్నా పార్టీలను వీడని ఆందోళన

ఎవరిపై 'జాలి'?

దర్భంగా జిల్లా జాలి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా రిషి మిశ్రా అనూహ్యంగా తెరపైకి వచ్చారు. ఆయన తాత లలిత్ నారాయణ్ మిశ్రా రాజకీయ వారసత్వం టిక్కెట్ విషయంలో మలుపు తిప్పింది. దీంతో తాజాగా పార్టీలో చేరిన వెంటనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. ఆర్‌జేడీ అభ్యర్థి జబీర్ అన్సారీ ఇక్కడ ఎమ్మెల్యే. ముస్లిం, యాదవ ఓటర్లు ఎక్కువగా ఉన్న ఈ స్థానంలో అభ్యర్థి మార్పు కారణంగా ఓటు బదలాయింపు ఏమేర ఉంటుందనేది కాంగ్రెస్ వర్గాల్లోనూ సందేహంగానే ఉంది.

అలీనగర్‌లో అల్లుకుపోతారా?

గాయకుడు మైథిలీ ఠాకూర్‌ను బీజేపీ అలీనగర్ నుంచి పోటీకి దింపింది. ఇది బీజేపీ వర్గాల్లో కలకలం రేపుతోంది. ఈసారి ఇక్కడ బీజేపీ గెలుస్తుందనే నమ్మకం ఇంతకాలం కేడర్‌లో ఉంది. బ్రాహ్మణ ఓటర్లు ఎన్‌డీయే పక్షం వైపు ఉన్నారనే విశ్వాసమే దీనికి కారణం. వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీకి చెందిన మిశ్రీలాల్ యాదవ్ 2020లో కేవలం 10 వేల ఓట్ల తేడాతో గెలిచారు. ఈయన ఎన్‌డీయే అభ్యర్థి అయినప్పటికీ ఈసారి బీజేపీ ఒంటరిగా బరిలోకి దిగింది. ఓట్లు చీలిపోతే కష్టమని, కొత్త అభ్యర్థి గెలుపు జాతీయ నాయకుల ప్రచారంపై ఆధారపడి ఉంటుందని బీజేపీ వర్గాలు అంటున్నాయి. ఆఖరి నిమిషంలో ఈ ప్రయోగం సరికాదనే వాదన ఆ పార్టీ నుంచి విన్పిస్తోంది.

'ఔరా'అన్పించేదెవరు?

ముజఫర్‌పూర్ జిల్లా ఔరై నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ ప్రాంతం. బీజేపీ అభ్యర్థి రామ్ సూరత్ కుమార్ ఇక్కడ ఎమ్మెల్యే. 47 వేల ఓట్ల మెజారిటీతో గతంలో గెలిచారు. ఇప్పుడీ స్థానాన్ని రమా నిషాద్‌కు కేటాయించింది పార్టీ. ఇప్పటి వరకూ ఆమె పార్టీలో కూడా లేరు. ఇంకా చెప్పాలంటే రాజకీయాలకూ ఆమె దూరంగానే ఉన్నారు. కేవలం ఇంటి పనులు మాత్రమే చేసుకుంటున్నారు. పార్టీలో చేరడం, టిక్కెట్ ఇవ్వడం అన్నీ నాలుగు రోజుల్లోనే జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఓటర్లను ఆమె ఎలా ప్రభావితం చేస్తారన్నది ప్రశ్నగానే మిగిలిపోయిందని బీజేపీ వర్గాలు అంటున్నాయి.

ఆకట్టుకునేదెలా?

పైన పేర్కొన్న చోట్లనే కాదు.. అనేక సీట్లలో ఇదే ప్రయోగం. దీన్ని మార్పు అని పార్టీలు చెప్పుకుంటున్నాయి. స్థానిక అంశాలపై ప్రస్తుత అభ్యర్థిని ప్రజల అసంతృప్తికి దూరం చేయడమే వ్యూహమంటున్నాయి. టిక్కెట్ ఇవ్వడానికి ముందు జేడీయూలో ఉన్న కౌశల్ యాదవ్, పూర్ణిమ యాదవ్‌ను నవాడ, గోవింద్‌పూర్ స్థానాలకు ఎంపిక చేయడం వ్యూహమేనని ఆర్‌జేడీ తెలిపింది. యాదవ్ ఓట్లకు గాలం వేయడమే దీని ఉద్దేశంగా పేర్కొంది. శివహర్ నుంచి ఆర్జేడీ ఎమ్మెల్యేగా ఉన్న చేతన్ ఆనంద్‌ను జేడీయూ నైన్బీనగర్ నుంచి బరిలోకి దింపింది. రాజ్‌పుత్‌లను ఆకర్షించడానికి జేడీయూ కోమల్ సింగ్‌ను నామినేట్ చేసింది, ఆయన తల్లి వీణా దేవి ఎల్‌జేపీ ఎంపీ. బీజేపీకి చెందిన అజయ్ కుష్వాహా జేడీయూ కండువా కప్పుకున్న వెంటనే ఆ పార్టీ ఆయనకు టిక్కెట్ ఇచ్చింది. ఎల్జేపీ సీటు సాధించడంలో విఫలమైన సరితా పాశ్వాన్ జేడీయూలో చేరారు. దీంతో, ఆమె ఆ పార్టీ అభ్యర్థి అయిపోయారు. ఇలాంటి వ్యూహ ప్రతివ్యూహాలు అన్ని పార్టీల్లో ఉన్నా విజయావకాశాలపై అనుమానాలు మాత్రం వెంటాడుతూనే ఉన్నాయి.

అభివృద్ధి కావాలా? అరాచకం కావాలా?

బిహార్ ప్రజలే తేల్చుకోవాలి

- ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

గోపాల్‌గంజ్: మోదీ-నితీశ్ కుమార్‌ల అభివృద్ధి అజెండా కావాలో లేక రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) జంగిల్‌రాజ్ కావాలో తేల్చుకోవాలని బిహార్ ప్రజలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టంచేశారు. అభివృద్ధి పట్టం కట్టాలా? లేక ఆటవిక రాజ్యం కావాలా? అనేది మన చేతుల్లోనే ఉందన్నారు. శనివారం బిహార్‌లో గోపాల్‌గంజ్, సమస్తీపూర్, వైశాలి జిల్లాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో అమిత్ షా వర్చువల్‌గా ప్రసంగించారు. వాతవరణం అనుకూలించకపోవడంతో ఆయా ప్రాంతాలకు ఆయన చేరుకోలేకపోయారు. బిహార్ అభివృద్ధి బాధ్యతను ఎవరికి అప్పగించాలో నిర్ణయించడానికి ఈ ఎన్నికలు ఒక సువర్ణావకాశమని అమిత్ షా చెప్పారు. గతంలో ఆర్జేడీ పాలనలో ఎన్నో అకృత్యాలు జరిగాయని వెల్లడించారు. అప్పట్లో నక్సలైట్లు పెట్రేగిపోయారని, రక్తం ఏరులై పారిందని అన్నారు. భూస్వాముల ప్రైవేట్ సైన్యాలు ప్రజలపై పెత్తనం చెలాయించాయని గుర్తుచేశారు. ఆనాటి రాక్షస రాజ్యం మళ్లీ రావొద్దంటే ఆర్జేడీని చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

రైతులు, మహిళల సంక్షేమానికి పెద్దపీట

రాష్ట్రంలో ఎన్డీయేకు మరోసారి అధికారం కట్టబెడితే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. రైతులు, మహిళల సంక్షేమానికి ఎన్డీయే మేనిఫెస్టోలో పెద్దపీట వేసినట్లు తెలిపారు. 1.41 కోట్ల మంది జీవికా దీదీల ఖాతాల్లోకి ఇటీవల ప్రభుత్వం రూ.10 వేల చొప్పున జమ చేసినట్లు చెప్పారు. మళ్లీ అధికారంలోకి వస్తే వారికి రూ.2 లక్షల దాకా ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. 27 లక్షల మంది రైతులకు ప్రతి ఏటా రూ.9,000 చొప్పున అందజేస్తామన్నారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలోని అన్ని చక్కెర కర్మాగారాలను మళ్లీ తెరిపిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అమిత్ షా ఆగ్రహం వ్యక్తంచేశారు. చొరబాటుదారులను కాపాడేందుకు రాహుల్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ చేసిన ఓటర్ అధికార్ యాత్రను తప్పుపట్టారు. ఎవరు ఎన్ని యాత్రలు చేసినా చొరబాటుదారులను బయటకు పంపించడం తథ్యమని అమిత్ షా తేల్చిచెప్పారు.

బిహారీనని చెప్పుకోవడం గర్వకారణం

బిహార్ సీఎం నితీశ్ కుమార్ స్పష్టీకరణ

తమకు మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి

పాట్నా: బిహారీగా ఉండడం, బిహారీనని చెప్పుకోవడం ఇప్పుడు గర్వకారణమని బిహార్ ముఖ్యమంత్రి, జేడీ(యూ) అధినేత నితీశ్ కుమార్ అన్నారు. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందాలంటే మరోసారి ఎన్డీయేను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ మేరకు నితీశ్ కుమార్ శనివారం సోషల్ మీడియాలో ఒక వీడియో సందేశం విడుదల చేశారు. తాను అధికారంలో ఉన్నప్పటికీ తన కుటుంబం కోసం ఏమీ చేయలేదని, ఎల్లప్పుడూ రాష్ట్ర అభివృద్ధి కోసమే కృషి చేశానని తెలిపారు. బిహార్ ప్రగతే ధ్యేయమని స్పష్టం చేశారు. 2005 నవంబర్‌లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, తమ పాలనలో శాంతి భద్రతలు చాలావరకు మెరుగుపడ్డాయని వివరించారు. చట్టబద్ధ పాలన తీసుకొచ్చామని, ప్రజలు ఇప్పుడు తాము బిహారీలమని గర్వంగా చెప్పుకోగలుగుతున్నారని ఉద్ఘాటించారు. మహిళలు, హిందువులు, ఉన్నత కులాలు, దళితులు, వెనుకబడిన తరగతులు.. ఇలా సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో చర్యలు చేపట్టామని గుర్తుచేశారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తే అభివృద్ధి, సంక్షేమ పథకాలు యథాతథంగా కొనసాగుతాయని వెల్లడించారు. ఆర్జేడీకి అధికారం అప్పగిస్తే అరాచయ పాలన వస్తుందని నితీశ్ కుమార్ ఆందోళన వ్యక్తంచేశారు. తమకు మరో అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. 'వికసిత్ బిహార్' తమ ధ్యేయమని అన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా మారుస్తామని హామీ ఇచ్చారు. బిహార్‌లో ఈ నెల 6, 11న అసెంబ్లీ ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ నెల 14న ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు.

బిహార్ బాతాఖాని

బిహార్ పాలన ఢిల్లీ నుంచే: ప్రియాంక

పట్నా: బిహార్‌లోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఢిల్లీ నుంచి నడుస్తోందని కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా ఆరోపించారు. అందుకే, సీఎం నితీశ్ కుమార్‌కు గానీ, బిహార్ ప్రజలకు గానీ ఎటువంటి గౌరవం లేకుండా పోయాయని ఆమె వ్యాఖ్యానించారు. ఆమె ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఖగారియాలో అననుకూల వాతావరణం కారణంగా ల్యాండయ్యేందుకు వీల్లేకపోవడంతో అక్కడి ఎన్నికల ర్యాలీ రద్దయింది. దీంతో, ఆమె పట్నా నుంచి బెగుసరాయ్ వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వ పాలన అంటూ ప్రధాని మోదీ ప్రజలను మూర్ఖులను చేసి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇది ఒకే ఒక ఇంజిన్ ఉన్న ప్రభుత్వం, అది కూడా ఢిల్లీ నుంచే పనిచేస్తోంది. బిహార్ ప్రజలు తమ డిమాండ్ల వాణిని వినిపించే వేదికే లేదు. సీఎం నితీశ్‌కూ ఎలాంటి గౌరవం లేదు'అని ఆమె ఎద్దేవా చేశారు.

జంగిల్ రాజ్ తేవడమే ఆర్జేడీ లక్ష్యం: నడ్డా

సివాన్: మళ్లీ అధికారంలోకి వస్తే జంగిల్ రాజ్‌ను తిరిగి తేవాలని ఆర్జేడీ కోరుకుంటోందని బీజేపీ చీఫ్ జేపీ నడ్డా ఆరోపించారు. అందులో భాగంగానే గ్యాంగ్‌స్టర్–రాజకీయ నేత మహ్మద్ షాహబుద్దీన్ కుమారుడికి ఈ ఎన్నికల్లో టిక్కెట్ ఇచ్చిందన్నారు. ఆర్జేడీ పాలనలో శాంతిభద్రతలు క్షీణించగా కిడ్నాప్‌లు ఒక పెద్ద పరిశ్రమగా అవతరించాయన్నారు. ఆ పార్టీ సంస్కృతి అప్పటికీ ఇప్పటికే ఒకేలా ఉన్నాయన్నారు. వివిధ కుంభకోణాల్లో ఇరుక్కుని, బెయిల్‌పై ఉన్న ఆర్జేడీ నేతలు లాలు, రబ్డీ, తేజస్వీ, మిసా భారతిలకు ఓటేయవద్దంటూ ప్రజలకు నడ్డా పిలుపునిచ్చారు. అప్పటి పాలన చూసిన వారెవరైనా, సీఎం నితీశ్ సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఎన్డీయేకే ఓటేస్తారని పేర్కొన్నారు. నడ్డా శనివారం ముజఫర్‌పూర్, శివాన్‌లలో జరిగిన బీజేపీ ఎన్నికల ర్యాలీలకు ప్రత్యక్షంగా హాజరయ్యేందుకు వీలు కాకపోవడంతో వర్చువల్‌గా మాట్లాడారు.

సీపీఎం మేనిఫెస్టో విడుదల

పట్నా: బిహార్ ఎన్నికలకు గాను ప్రతిపక్ష ఇండియా కూటమి భాగస్వామి పార్టీ సీపీఎం శనివారం మేనిఫెస్టో విడుదల చేసింది. పట్నాలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత బృందా కారత్ పాల్గొన్నారు. రాష్ట్రంలో తీవ్రంగా ఉన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా ఆమె ఎన్డీయేపై విరుచుకుపడ్డారు. 'ఎన్‌డీఏ ప్రతికూల ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రతిపక్షం వైపు వేలెత్తి చూపుతోంది. బిహార్‌లో రెండు దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పటికీ, సాధించిన విజయాలను చెప్పుకోవడానికి ఏమీ లేదు కాబట్టే ఇలా చేస్తోంది'అని ఆరోపించారు.

పట్నా ఎస్పీపై ఈసీ బదిలీ వేటు

న్యూఢిల్లీ: బిహార్‌లోని మొకామాలో గ్యాంగ్‌స్టర్– రాజకీయ నేత దులార్ చంద్ యాదవ్ ఎన్నికల ప్రచార సమయంలో హత్యకు గురవడంపై ఈసీ తీవ్రంగా స్పందించింది. పట్నా రూరల్ ఎస్పీ, మరో ముగ్గురు అధికారులపై బదిలీ వేటువేసింది. వీరిపై క్రమ శిక్షణ చర్యలకు ఆదేశించింది. మరో అధికారిని సస్పెండ్ చేసింది. తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయంది.

న్యాయ నియామకాల్లో సంస్కరణలు తేవాలి

- న్యాయ వ్యవస్థ పరిధి దాటుతోంది
- సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: దేశంలో న్యాయవ్యవస్థపై సీనియర్ లాయర్ హరీశ్ సాల్వే సంచలనాత్మక వ్యాఖ్యలు చేశారు. న్యాయ వ్యవస్థలో నియామకాలపై ప్రభుత్వాలకు పూర్తిస్థాయి నియంత్రణ ఉన్నప్పటికీ ఉత్తమైన జడ్జీలు కొందరైనా నియమితులయ్యే వారని తెలిపారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. ప్రస్తుత వ్యవస్థను తరిచి చూసుకుని, లోపాన్ని సరిచేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందని చెప్పారు. న్యాయ నియామకాల్లో పారదర్శకత తప్పని సరి చేయాలన్నారు. ఢిల్లీ యూనివర్సిటీలోని క్యాంపస్ లా సెంటర్ రాజ్యాంగంపై ఏర్పాటు చేసిన ఉపన్యాస కార్యక్రమం 'కర్తవ్యమ్'లో ఆయన మాట్లాడారు. న్యాయమూర్తుల నియామకాల ప్రక్రియలో చోటుచేసుకున్న మార్పులు, కొలీజియం వ్యవస్థ ఎదిగిన తీరును వివరించారు. ప్రభుత్వానికి న్యాయమూర్తుల నియామకంపై అధికారం లేకుండా చేయాలని పోరాడిన న్యాయ వ్యవస్థలో తానూ భాగస్వామిగా ఉన్నట్లు చెప్పారు. కానీ అది తాత్కాలిక పరిష్కారం మాత్రమేనన్నారు. వెనక్కి తిరిగి చూస్తే, తాము చేసిన తప్పును సరిదిద్దుకోవాల్సిన సమయం ఆసన్నమైందని భావిస్తున్నారు. న్యాయ సంస్కరణలు, సివిల్ సర్వీస్ స్వతంత్రతను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పార్లమెంట్, ఎన్నికల కమిషన్‌లను సమాన వ్యవస్థలుగా గౌరవించాలన్నారు. ఈసీ అధికారులకు సుప్రీంకోర్టు సమన్లు జారీ చేయడం, పరుష వ్యాఖ్యలు చేయడం తనకు బాధ కలిగించిందని సాల్వే పేర్కొన్నారు. సుప్రీంకోర్టు అలా అగౌరవపర్చడం సరికాదని సాల్వే అభిప్రాయపడ్డారు.

ప్రపంచంలోనే అతిపెద్ద 'ఈజిప్ట్' మ్యూజియం ప్రారంభం

- ఘన చరితను కళ్లకు కట్టినట్లు చూపుతున్న గ్రాండ్ ఈజిప్షియన్ మ్యూజియం
- శనివారం నుంచి సందర్శకులకు అందుబాటులోకి
- 2.58లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో లక్షకుపైగా వస్తువుల ప్రదర్శన

కైరో: పిరమిడ్లు మొదలు మమ్మీలు, ఫారో చక్రవర్తుల దాకా ఎన్నో ప్రత్యేకతలున్న ఈజిప్ట్ మరోసారి అంతర్జాతీయ పురావస్తు ప్రపంచంలో తనదైన ముద్ర వేసేందుకు బయల్దేరింది. ప్రపంచంలోనే అతిపెద్దదైన 'గ్రాండ్ ఈజిప్షియన్ మ్యూజియం'ను దేశాధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ అల్-సిసీ ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో పలు దేశాల అగ్రనేతలు, రాజకుటుంబీకులు పాల్గొన్నారు. వేల సంవత్సరాల ఈజిప్ట్ ఘన చరిత్రను అందరికీ తెలియజేసేలా ఆనాటి రాజరిక సంబంధ అన్ని రకాల పురాతన వస్తువులను ఈ మ్యూజియంలో ప్రదర్శించనున్నారు. ఈజిప్ట్‌ను పరిపాలించిన 30 రాజవంశాలకు సంబంధించిన ప్రాచీన వస్తుసంపదను సందర్శకులు ఈ మ్యూజియంలో చూడొచ్చు. దేశ పర్యాటక రంగానికి పునర్వైభవ తేవడంతోపాటు ఆర్థికాభివృద్ధికి ఊతమిస్తుందనే ఉద్దేశంతో ఈ మ్యూజియంను నిర్మించారు. ఈ మ్యూజియం నిర్మాణం 2005లో మొదలైంది. అయితే దేశంలో నెలకొన్న రాజకీయ అస్థిరత ఈ మ్యూజియం నిర్మాణం ముందుకు సాగనివ్వలేదు. పాక్షికంగా పనులు జరగడం, తర్వాత ఆగడం పరిపాటిగా మారింది. ఎట్టకేలకు ఇటీవలే మ్యూజియం నిర్మాణం పూర్తయింది. కైరో నగర శివారులో లక్షలాది మంది సందర్శకులకు అనువుగా సకల సదుపాయాలతో దీనిని కట్టారు. నవంబర్ 4వ తేదీ నుంచి సాధారణ పర్యాటకులను లోపలికి అనుమతిస్తారు. ఈజిప్ట్ నాగరికత విశిష్టతన కళ్లకు కట్టేలా 1,00,000కుపైగా పురాతన వస్తువులను ప్రదర్శిస్తున్నారు. కేవలం ఒక్క దేశ నాగరికతను చూపే ప్రపంచంలోనే అతిపెద్ద మ్యూజియంగా ఇది రికార్డ్‌లకెక్కనుంది. ది గ్రేట్ గిజా పిరమిడ్‌కు అత్యంత సమీపంలో దీనిని కట్టారు. గాజు పలకలతో పిరమిడ్ ఆకృతిలో నిర్మించారు.

ఫారో విగ్రహం వద్ద గ్రూప్ ఫొటో దిగుతున్న సందర్శకులు

వేల కోట్ల రూపాయల వ్యయంతో..

పిరమిడ్ ఆకృతిలో 2,58,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో దాదాపు రూ.8,878 కోట్ల వ్యయంతో ఈ మ్యూజియం కట్టారు. మలేరియా, ఎముక వ్యాధితో వేల ఏళ్ల క్రితం కన్నుమూసిన, శాపాలకు ప్రసిద్ధిచెందిన ఈజిప్ట్ యువరాజు కింగ్ టుటెంక్‌మెన్ మమ్మీ సహా ఎన్నో వస్తువులు ఈ మ్యూజియంలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

భారత్-రష్యా సంబంధాలను దెబ్బతీసే ఆదేశాలివ్వలేం

దంపతుల వివాదం.. చిన్నారి కస్టడీపై సుప్రీంకోర్టు వ్యాఖ్య

న్యూఢిల్లీ: భారత్–రష్యాల మధ్య సంబంధాలను దెబ్బతీసే ఎలాంటి ఆదేశాలను తాము ఇవ్వాలనుకోవడం లేదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. భారత్‌కు చెందిన భర్త నుంచి విడిపోయి తమ చిన్నారి సహా దొంగచాటుగా సొంత దేశం రష్యా వెళ్లిపోయిన మహిళ జాడ కోసం అధికారులు అన్వేషణ కొనసాగిస్తున్న వేళ ఈ మేరకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిల ధర్మాసనం పేర్కొంది. ఈ అంశాన్ని విదేశాంగ శాఖ అక్టోబర్ 17వ తేదీన మాస్కోలోని భారత రాయబార కార్యాలయం ద్వారా అక్కడి అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. రష్యా మహిళ తప్పించుకుపోవడంపై నేపాల్‌కు చెందిన వారిని కూడా ఢిల్లీ పోలీసులు విచారిస్తున్నారని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి చెప్పారు. నేపాల్, యూఏఈల మీదుగా ఆ మహిళ సొంత దేశం వెళ్లేందుకు ఢిల్లీలోని రష్యా ఎంబసీ అధికారులు సాయపడినట్లు ధర్మాసనం గుర్తించింది. ఈ విషయంలో రష్యా అధికారులకు ఢిల్లీ పోలీసులు నోటీసులు పంపినా సరైన ఫలితం రాలేదని సమాచారం. ఈ నేపథ్యంలో భారత్, రష్యా మధ్య సంబంధాలను దెబ్బతీసే ఏ ఉత్తర్వునూ మేం ఇవ్వదలుచుకోలేదు. కానీ, ఇది ఒక బిడ్డకు సంబంధించిన విషయం. తల్లితో ఉన్న ఆ చిన్నారి క్షేమంగా, ఆరోగ్యంగా ఉన్నాడని మాత్రమే మేం ఆశించగలం. ఇది మానవ అక్రమ రవాణా కేసు కాకూడదని ఆశిస్తున్నాం'అని ధర్మాసనం తెలిపింది. ఈ విషయంలో విదేశాంగ శాఖ, ఢిల్లీ పోలీసులతో చర్చలు జరిపి తీసుకోవాల్సిన చర్యలను సూచించాలని అదనపు సొలిసిటర్ జనరల్‌కు ధర్మాసనం రెండు వారాల గడువిచ్చింది. దేశంలో 2019 నుంచి ఉంటున్న ఆ మహిళ ఎక్స్–1వీసా గడువు ఎప్పుడో తీరిపోయింది. చిన్నారి కస్టడీ కేసు కోర్టులో ఉండటంతో ఎప్పటికప్పుడు వీసా కాలపరిమితిని పొడిగిస్తూ వచ్చారు. అయితే, ఆమె అధికారుల కళ్లుగప్పి రష్యా వెళ్లిపోయినట్లు గుర్తించారు. ఆ చిన్నారిని వారంలో మూడు రోజులపాటు తల్లి వద్ద, మిగతా రోజుల్లో తండ్రి కస్టడీలో ఉండేలా మే 22న కోర్టు ఆదేశాలిచ్చింది. అయితే, కుమారుడిని తల్లి తన కస్టడీకి అప్పగించలేదని, వారిద్దరి జాడ తెలియడం లేదని తండ్రి కోర్టును ఆశ్రయించగా వెంటనే వారి ఆచూకీ కనుగొనాలని కోర్టు జూలై 17వ తేదీన ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. అయితే, ఆమె దేశం విడిచి వెళ్లినట్లు జూలై 21వ తేదీన సమాచారమివ్వగా, ఇది తీవ్రమైన ధిక్కరణ అంటూ పోలీసుల తీరును సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుబట్టడం తెల్సిందే.

శబరిమల బంగారం చోరీ కేసు

మాజీ అధికారి సుధీశ్ అరెస్ట్

పత్తనంతిట్ట: శబరిమల ఆలయంలో బంగార మాయం కావడంపై దర్యాప్తు చేపట్టిన సిట్(ప్రత్యేక దర్యాప్తు బృందం)శనివారం ఆలయ మాజీ ఎగ్జిక్యూటివ్ అధికారి సుధీశ్ కుమార్‌ను అరెస్ట్ చేసింది. 2019 వరకు పనిచేసిన సుధీశ్ కుమార్‌ను తిరువనంతపురంలో ప్రశ్నించిన అనంతరం అదుపులోకి తీసుకున్నారు. బంగారు పూత కలిగిన ద్వారపాలకుల విగ్రహాలను ఈయన రాగి షీట్లుగా ఆలయ పత్రాల్లో నమోదు చేసినట్లు సిట్ గుర్తించింది. అలా నమోదు చేసిన విగ్రహాలను ప్రధాన నిందితుడైన ఉన్ని కృష్ణన్ పొట్టికి అందజేయగా 2019లో అతడు అందులోని బంగారు పూతను తొలగించినట్లు తేల్చింది.

తోర్ఖామ్ క్రాసింగ్ పాక్షిక పునరుద్ధరణ

పెషావర్: పాకిస్తాన్–అఫ్గానిస్తాన్‌లు సరిహద్దుల్లో తోర్ఖామ్ క్రాసింగ్‌పాయింట్‌ను శనివారం పాక్షికంగా తెరిచాయి. పాకిస్తాన్‌లోని అఫ్గాన్ శరణార్థులు స్వదేశానికి తిరిగి వెళ్లిపోయేందుకు ఈ ఏర్పాటు చేశాయి. పాక్, అఫ్గాన్‌ల మధ్య ఘర్షణలు మొదలవడంతో అక్టోబర్ 11వ తేదీన ఖైబర్ ప్రావిన్స్‌లోని ఈ బోర్డర్ క్రాసింగ్‌ను మూసివేశారు. సరైన ధ్రువపత్రాలున్నా లేకున్నా స్వదేశానికి వెళ్లిపోవచ్చని అధికారులు చెప్పారు.

నేపాల్ విమానం అత్యవసర ల్యాండింగ్

కఠ్మాండు: నేపాల్‌లో ప్రైవేట్ ఎయిర్ లైన్స్‌కు చెందిన ఓ విమానం సాంకేతిక లోపం కారణంగా అత్యవసరంగా ల్యాండయ్యింది. సుదూర్ పశ్చిమ్ ప్రావిన్స్‌లోని ధన్‌గఢీ నుంచి శనివారం ఉదయం 10 గంటలకు 82 మంది ప్రయాణికులతో టేకాఫ్ తీసుకున్న శ్రీ ఎయిర్‌లైన్స్ విమానంలో హైడ్రాలిక్ వ్యవస్థ ఫెయిలైనట్లు పైలట్ గుర్తించాడు. అధికారుల సూచనల మేరకు విమానాన్ని భైరహవాకు మళ్లించి, గౌతమ్‌బుద్ధ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశాడు. ప్రయాణికులు, సిబ్బంది క్షేమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక విమానంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రయాణికులను కఠ్మాండుకు తీసుకువచ్చారు.

రష్యా బలగాలకు ఇంధనం సరఫరా చేసే పైప్‌లైన్ ధ్వంసం

కీవ్: రష్యా రాజధాని మాస్కోలోని సైన్యానికి ఇంధనాన్ని సరఫరా చేసే కీలకమైన పైప్‌లైన్‌ను ధ్వంసం చేసినట్లు ఉక్రెయిన్ శనివారం ప్రకటించింది. డ్రోన్లు, క్షిపణులతో ఉక్రెయిన్ ఇంధన వనరులను రష్యా తీవ్రంగా నష్టపర్చిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌తో రష్యా మిలటరీ ఇంధన రవాణాకు కోలుకోలేని దెబ్బతగలిందని తెలిపింది. నిజ్నీ నొవ్‌గొరోడ్, ర్యాజాన్‌లలోని రిఫైనరీల నుంచి 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న మాస్కోలోని మిలటరీ గ్యాసొలిన్, డీజిల్, జెట్ ఇంధనం సరఫరా చేసే కోల్ట్‌సెవోయ్ పైప్‌లైన్ ధ్వంసమైందని ఉక్రెయిన్ ఆర్మీ వివరించింది. రామెన్స్కీ ప్రాంతంలో జరిగిన దాడిలో మొత్తం మూడు ఇంధన పైపులు పగిలిపోయినట్లు తెలిపింది. ఆ దేశంపై అమెరికా పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలకు మించిన ప్రభావం తమ దాడితో ఉంటుందని సైన్యం వ్యాఖ్యానించింది.

తెలంగాణలో 'కొలనుపాక' దేనికి ప్రసిద్ధి?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

కాకతీయుల అనంతర రాజ్యాలు

ముసునూరి వంశం:

కాకతీయుల పతనం తర్వాత అరాచక పరిస్థితుల నుంచి త్రిలింగ దేశాన్ని రక్షించడానికి ముసునూరి ప్రోలయ నాయకుడు, అతడి తమ్ముడి కుమారుడైన ముసునూరి కాపయ నాయకుడు నాయకత్వం వహించారు.

ముసునూరి ప్రోలయ నాయకుడు (క్రీ.శ. 1325–1332):

ముసునూరి వంశస్థుల తొలి చరిత్ర గురించి అంతగా ఆధారాలు లభించడం లేదు. వీరు కమ్మ వర్గానికి చెందినవారని అత్యధిక మంది చరిత్రకారుల అభిప్రాయం. వీరి వంశకర్త పోతన నాయకుడు. అతడికి పోచ, దేవ, కాయ అనే ముగ్గురు కుమారులు. వేంగి విషయానికి (మండలానికి) నాయకుడైన పోచ నాయకుని కుమారుడు ప్రోలయ నాయకుడు. ఇతడు అతి పరాక్రమశాలి. గోదావరి తీరంలో మన్యప్రాంతమైన 'రేకపల్లి దుర్గం' ఇతడి కార్యక్రమాలకు ముఖ్య కేంద్రం. విదేశీయుల దాడులను ఎదుర్కోవడానికి కాకతీయ ప్రతాపరుద్రుడి కాలంలో 75 మంది నాయంకర్ల సంతతికి చెందినవారు కృషి చేశారు. వీరిలో ప్రధానంగా అద్దంకి వేమారెడ్డి, రేచర్ల సింగమనాయుడు, కొప్పుల వెలమ ప్రోలయ నాయకుడు, ముసునూరి కాపయ నాయకుడు తదితరులు ఉన్నారు. వీరందరూ మహమ్మదీయులకు వ్యతిరేకంగా ప్రోలయ నాయకుడు చేసిన పోరాటానికి సహకారం అందించారు. ప్రోలయ నాయకుడు 'రేకపల్లి దుర్గాన్ని' రాజధానిగా చేసుకొని కోస్తాంధ్ర, త్రిలింగ మండలాల్లో మహమ్మదీయుల పాలన నుంచి తెలుగువారికి విముక్తి కల్పించాడు. అందువల్ల ప్రోలయనాయకుడికి 'అవక్రవిక్రమ యశస్వంభావ్య బాహార్గలుడు' అనే బిరుదు ఉన్నట్లు కాపయ నాయకుడు వేయించిన పోలవరం శాసనం వివరిస్తోంది. దుర్గాలన్నింటిని తిరిగి స్వాధీనం చేసుకున్నాడు. త్రిలింగ దేశాన్ని సముద్ధరించాడు.

ముసునూరి కాపయ నాయకుడు (క్రీ.శ.1332–1368):

ప్రోలయ నాయకుడి మరణానంతరం అతడి తమ్ముడి కుమారుడు కాపయ నాయ కుడు క్రీ.శ.1332లో యుద్ధానికి నాయకత్వం వహించాడు. కర్ణాటక హోయసాల పాలకుడైన మూడో వీరభల్లాలుడి సహాయంతో మహమ్మదీయుల ఆధీనంలో ఉన్న ఓరుగల్లు దుర్గాన్ని చేజిక్కించుకున్నాడు. దీని పాలకుడైన మాలిక్ మక్బుల్ యుద్ధం నుంచి పారిపోయాడు. కాపయ నాయకుడు క్రీ.శ. 1337లో ఓరుగల్లును ఆక్రమించాడు. తెలంగాణలోని మెదక్ సీమ, ఇందూరు (నిజామాబాద్)లోని కౌలాస కోట, నల్గొండ, పానగల్లు, దేవరకొండ, భువనగిరి ప్రాంతాలతో పాటు కృష్ణా, గోదావరి ప్రదేశాలను కూడా ఇతడు తన రాజ్యంలో కలుపుకున్నాడు. ఇతడిని 'అరుమనగంటి పురవరాధీశ్వరుడు' అని గణపేశ్వర శాసనంలో పేర్కొన్నారు. ఈ శాసనం ఇతడిని సమస్త రాజాశ్రయుడని, సమస్త జనపరివృతాలంకృతుడని కూడా వర్ణించింది. అరుమనగల్లే కాలక్రమంలో 'ఆమనగల్లు'గా వ్యవహారంలోకి వచ్చింది. కాపయ నాయకుడిని కలువచేరు శాసనంలో కాపావనీశ్వరుడిగా, పిల్లలమర్రి శాసనంలో ఆంధ్ర దేశాధీశ్వరుడిగా, ముమ్మిడినాయకుడి ఆర్యావటి శాసనంలో ప్రఖ్యాతాంధ్ర సురత్రాణుడిగా వర్ణించారు. ఆంధ్రదేశాన్ని రాజకీయంగా ఐక్యం చేసిన కాపయ నాయకుడి ఆశలు కొద్దికాలంలోనే భగ్నమయ్యాయి. ఇతడిని ధిక్కరించి అద్దంకిలో ప్రోలయ వేమారెడ్డి, రాచకొండలో రేచర్ల పద్మనాయకులు, కొండవీడులో రెడ్డి రాజులు, పిఠాపురంలో కొప్పుల వెలమలు చిన్న చిన్న స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేశారు. దీంతో ఆంధ్రదేశం మరోసారి ముక్కలైంది.

బహమనీ, విజయనగర రాజ్యాలతో సంబంధాలు:

క్రీ.శ. 1347లో అల్లా ఉద్దీన్ హసన్ గంగూ స్థాపించిన బహమనీ రాజ్యానికి కాపయ నాయకుడు సహాయం చేసినట్టు ఫెరిస్తా రచనల ద్వారా తెలుస్తోంది. ఢిల్లీ సుల్తానులు దండయాత్రలు చేస్తే బహమనీ రాజ్యం తమకు రక్షణగా ఉంటుందనే ఆలోచనతో కాపయ నాయకుడు వారికి సహాయం చేసి ఉండొచ్చని చరిత్రకారుల అభిప్రాయం. అల్లా ఉద్దీన్ హసన్ గంగూ రాజ్య విస్తరణలో భాగంగా ఓరుగల్లుపై దండెత్తి కాపయ నాయకుడిని ఓడించాడు. కాపయ నాయకుడు గత్యంతరం లేక నిజామాబాద్‌లో కౌలస దుర్గాన్ని హసన్ గంగూకు ఇచ్చి సంధి కుదుర్చుకున్నాడు. గంగూ మరణానంతరం (1359) అతడి కుమారుడు మొదటి మహ్మద్‌షా రాజ్యానికి వచ్చాడు. హసన్ గంగూ ఆక్రమించిన తమ భూ భాగాలను తిరిగి అప్పగించాలని విజయనగర రాజులు, కాపయ నాయకుడు మహమ్మద్‌షా ఆస్థానానికి రాయబారం నడిపినట్లు ఫెరిస్తా రచనల ద్వారా తెలుస్తోంది. ఈ రాయబారం విఫలమైనందువల్ల విజయనగర మొదటి బుక్కరాయల సహాయంతో కాపయ నాయకుడి కుమారుడు వినాయకదేవుడు కౌలస కోట (నిజామాబాద్)ను ముట్టడించారు. ఈ యుద్ధంలో బహమనీలు వినాయకదేవుడిని క్రూరంగా వధించారు. దీంతో కాపయనాయకుడు విజయనగర రాజులతో కలిసి బహమనీ రాజ్యాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో ఢిల్లీ సుల్తాన్ ఫిరోజ్‌షా తుగ్లక్ సహాయాన్ని అర్థించారు. దీన్ని ఢిల్లీ సుల్తాన్ తిరస్కరించాడు. దీంతో బహమనీ మహమ్మద్ షా కోపోద్రిక్తుడై ఓరుగల్లుపై దండెత్తాడు. ఈ విధ్వంసకాండ నుంచి ప్రజలను రక్షించడానికి కాపయ నాయకుడు తన ఆధీనంలోని గోల్కొండ కోటను మహ్మద్‌షాకు ఇచ్చి సంధి చేసుకున్నాడు. ఇదే అదనుగా రేచర్ల అనపోతనాయకుడు కాపయ నాయకుడిపై దండెత్తాడు. వీరిద్దరికి భీమవరం వద్ద జరిగిన యుద్ధం(1367–68)లో కాపయ నాయకుడు మరణించాడు.

రాచకొండ–దేవరకొండ వెలమలు (పద్మ నాయకులు)

క్రీ.శ. 1368లో భీమవరం యుద్ధంలో రేచర్ల వెలమ నాయకుడైన అనపోత నాయకుడు ఓరుగల్లును స్వాధీనం చేసుకున్నాడు. రేచర్ల పద్మనాయకుల వంశ చరిత్రను తెలిపే 'వెలుగోటి వారి వంశావళి' గ్రంథం ప్రకారం అనపోత నాయకుడికి ఖడ్గ నారాయణ, గాయ గోవాళ, హిందూ రాయసురత్రాణ లాంటి బిరుదులు ఉన్నట్లు తెలుస్తోంది. ముసునూరి వంశపాలన తెలంగాణాలో అంతమైన తర్వాత రేచర్ల పద్మనాయకులు, కొండవీటి రెడ్డి రాజుల మధ్య కృష్ణా–గోదావరి పరిసర ప్రాంతాలపై ఆధిపత్యం కోసం సుమారు 50 ఏళ్లు భీకర యుద్ధాలు జరిగాయి.

ముసునూరి నాయకుల పాలన తర్వాత రేచర్ల వెలమలు మహమ్మదీయులను ఎదుర్కొని తెలంగాణలో రాజకొండ (రాచకొండ) రాజ్యాన్ని స్థాపించారు. వీరు రాచకొండ, దేవరకొండ రాజధానులుగా త్రిలింగదేశాన్ని పాలించారు. వీరిది రేచర్ల గోత్రం. రాచకొండ నల్గొండ జిల్లాలో, దేవరకొండ మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నాయి. రేచర్ల వంశ మూలపురుషుడు బేతాళరెడ్డి. వీరి జన్మస్థానం పిల్లలమర్రి (ఆమనగల్లు). ఈ వంశంలో సింగమనేడు ప్రసిద్ధుడు. రేచర్ల రుద్రుడు, రేచర్ల ప్రసాదిత్యుడు కాకతీయ గణపతిదేవుడి కాలంలో సైన్యాధిపతులుగా సేవలందించారు. రేచర్ల ప్రసాదిత్యునికి 'కాకతీయ రాజ్యస్థాపనాచార్య' బిరుదు ఉంది.

సింగమనాయకుడు:

రేచర్ల ప్రసాదిత్యుడి మనవడు దాచానేడు ప్రతాపరుద్రునికి సేనానిగా పనిచేశాడు. దాచానేడు కుమారుడు సింగమనాయకుడు. ఇతడు ముసునూరి కాపయ నాయకత్వంలో విదేశీయులను ఎదుర్కొన్నాడు. సింగమనాయుడు అనపోతానాయుడితో కలిసి భీమవరం యుద్ధంలో కాపయనాయకుడిని ఓడించాడు. సింగమనాయకుడు జల్లిపల్లి కోటను ముట్టడించిన సందర్భంలో సోమ వంశ క్షత్రియుల చేతిలో హతమయ్యాడు.

అనపోతానాయకుడు:

సింగమనేని కుమారుడు అనపోతానాయకుడు. ఇతడు రాచకొండ రాజ్య నిర్మాత. తండ్రి మరణానికి కారణమైన జల్లిపల్లి సోమ క్షత్రి యులను ఓడించాడు. రెడ్డి రాజులతో పోరాడి శ్రీశైలం వరకు రాజ్యాన్ని విస్తరించాడు. బహ మనీ సుల్తాన్లతో స్నేహం చేశాడు. 1368లో భీమవరంలో యుద్ధంలో కాపయనాయకుడిని వధించి ఓరుగల్లును ఆక్రమించాడు. ఇతడు భువనగిరి, రాజకొండ, సింగపురాలను జయించాడు. సోదరుడైన మదానాయకుడిని దేవరకొండ పాలకుడిగా నియమించాడు.

కుమార సింగభూపాలుడు:

అనపోతానాయకుడి కుమారుడు సింగభూపాలుడు క్రీ.శ.1383–1399 మధ్య పాలించాడు. కల్యాణదుర్గాన్ని జయించి 'కల్యాణభూపతి' బిరుదు పొందాడు. ఇతని తర్వాత రెండో అనపోతానాయకుడు, మాదానేడు బహమనీ సుల్తాన్లకు సాయం చేశాడు.

ముమ్మడి సింగ భూపాలుడు (క్రీ.శ 1430–1475):

ఇతడు కళింగ గజపతుల సహాయంతో బహమనీ సుల్తాన్లను ఎదిరించాడు. కానీ విజయం సాధించలేకపోయాడు. చివరికి రేచర్ల వెలమలు రాజ్యాన్ని పోగొట్టుకొని విజయనగర రాజులను ఆశ్రయించి, వారి ఆస్థానంలో ఉద్యోగులుగా చేరారు.

రేచర్ల వెలమల సాహిత్య సేవ

సింగభూపాలుడు 'అక్కలపూడి' గ్రామానికి 'ముమ్మిడిసింగవరం'గా పేరు మార్చి ఆయుర్వేద వైద్యుడు పరహితాచార్యుడికి అగ్రహారంగా దానమిచ్చాడు.

కుమార సింగభూపాలునికి 'సర్వజ్ఞ' అనే బిరుదు ఉంది. ఇతడు రచయిత, గొప్ప సాహిత్య పోషకుడు. ఇతడిని రెండో సింగభూపాలుడిగా పిలుస్తారు. రెడ్డి–వెలమ రాజుల మధ్య అనుసంధానకర్తగా మహాకవి శ్రీనాథుడు వ్యవహరించాడు. ఇతడు రేచర్ల సర్వజ్ఞ సింగభూపాలుడి ఆస్థానాన్ని సందర్శించాడు. ఆంధ్రమహాభాగవత రచయిత బమ్మెరపోతన. సింహాసన ద్వాత్రింశక రాసిన కొరవిగోపరాజు, నవనాథ చరిత్ర రాసిన గౌరన లాంటి పండితులు ఈ కాలంవారే. 'అమరకోశానికి' వ్యాఖ్యానం రాసిన బొమ్మకంటి అప్పయామాత్యుడు, 'చమత్కార చంద్రిక' రచయిత విశ్వేశ్వరుడు ఈ కాలం నాటి గొప్ప సంస్కృత కవులు. రేచర్ల పద్మనాయకులు నాయంకర్లుగా కాకతీయుల కాలంలో సేవలందించారు. వీరు గొప్ప వీరులే కాకుండా సాహిత్య పోషకులుగా ఆంధ్ర భాషా సాహిత్యానికి సేవలందించారు.

మాదిరి ప్రశ్నలు

1. ముసునూరి ప్రోలయ నాయకుడి రాజధాని ఏది?
   1) అద్దంకి 2) చందవోలు
   3) రేకపల్లి దుర్గం 4) ఆమనగల్లు
2. తెలంగాణలో మహమ్మదీయుల దురాగతాలను ఏ శాసనం తెలియజేస్తుంది?
   1) ఆర్యావట శాసనం
   2) అనమకొండ శాసనం
   3) గణపేశ్వర శాసనం
   4) విలస తామ్ర శాసనం
3. తెలుగు దేశాన్ని 'త్రిలింగ దేశమని' ఏ గ్రంథంలో పేర్కొన్నారు?
   1) భీమసేన జాతకం
   2) శక్తి సంగమ తంత్రం
   3) శెరివణిజ జాతకం
   4) మెగస్తనీస్ ఇండికా
4. తెలంగాణలో 'కొలనుపాక' దేనికి ప్రసిద్ధి?
   1) బౌద్ధ చైత్యగృహం
   2) జైన దేవాలయం
   3) వైష్ణవ దేవాలయం
   4) శైవ దేవాలయం
5. కాకతీయుల'రాజభాష','లాంఛనం' ఏది?
   1) తెలుగు – సింహం
   2) సంస్కృతం – వరాహం
   3) ప్రాకృతం – వృషభం
   4) కన్నడం – చేప
6. 'తలారి' అనేది దేన్ని సూచిస్తుంది?
   1) గ్రామాధికారి 2) కరణం
   3) వ్యాపారి 4) గ్రామ రక్షక భటుడు
7. కింది ప్రదేశాల్లో విభిన్నమైంది ఏది?
   1) అలంపురం 2) ఫణిగిరి
   3) గాజుల బండ 4) కొండాపూర్
8. 'ఓరుగల్లు' పేరును 'సుల్తాన్‌పూర్'గా మార్చిన వారెవరు?
   1) ఘియాసుద్దీన్ తుగ్లక్
   2) అల్లావుద్దీన్ ఖిల్జీ
   3) మహ్మద్ బిన్ తుగ్లక్
   4) మాలిక్ కాపూర్

సమాధానాలు

1) 3 2) 4 3) 2 4) 2 5) 2
6) 4 7) 1 8) 3

విద్య, ఉద్యోగ సమాచారం

హెచ్ఏఎల్, నాసిక్‌లో ఫిజియోథెరపిస్ట్ పోస్టులు

నాసిక్‌లోని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్) ఒప్పంద ప్రాతిపదికన ఫిజియోథెరపిస్ట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీలో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
» **వయసు:** 50 ఏళ్లు ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును మేనేజర్(హెచ్ఆర్), హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, ఎయిర్‌క్రాఫ్ట్ డివిజన్, ఓజర్ టౌన్‌షిప్(పోస్ట్), నాసిక్–422207 చిరునామకు పంపించాలి.
» **దరఖాస్తులకు చివరితేది:** 05.11.2025.
» **వెబ్‌సైట్:** https://hal-india.co.in

ఐఐఎస్ఈఆర్ తిరువనంతపురంలో జేఆర్ఎఫ్‌లు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐఐఎస్ఈఆర్) తిరువనంతపురంలో ఒప్పంద ప్రాతిపదికన జూనియర్ రీసెర్చ్ ఫెలోలు(జేఆర్ఎఫ్) ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. » **మొత్తం ఖాళీల సంఖ్య:** 01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి పీజీ(బేసిక్ సైన్స్)లో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు నెట్/గేట్‌లో అర్హత సాధించి ఉండాలి. » **వయసు:** 35ఏళ్లు మించకూడదు.
» **ఫెలోషిప్:** నెలకు రూ.37,000.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 05.11.2025
» **వెబ్‌సైట్:** www.iisertvm.ac.in

ఐఐటీ రోపర్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్ పోస్టులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) రోపర్ ప్రాజెక్ట్ స్టాఫ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. » **మొత్తం పోస్టుల సంఖ్య:** 03.
» **పోస్టుల వివరాలు:** సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్–01, సైంటిఫిక్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్–01, టెక్నికల్ అసిస్టెంట్–01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ, పీజీలో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
» **ఫెలోషిప్:** నెలకు సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్‌కు రూ.57,000, సైంటిఫిక్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్‌కు రూ.24,000, టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.27,000.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 12.11.2025
» **వెబ్‌సైట్:** https://www.iitrpr.ac.in

అన్ని సబ్జెక్టుల బోధనకు అనుకూలమైన విధానం?

ఫలవంతమైన బోధనా ప్రణాళిక

1. బోధన ఎలా ఉండాలి, ఏ అంశాలు ఏ విధంగా బోధించాలి లాంటి విషయాల గురించి ఉపాధ్యాయుడు దేన్ని తయారు చేసుకోవాలి?
   1) బ్లూ ప్రింట్ 2) పాఠ్య పథకం
   3) మూల్యాంకనం 4) టీచర్స్ డైరీ
2. విద్యా సంవత్సరం ఆరంభంలోనే ఉపాధ్యాయుడు బోధించే తరగతికి లక్ష్యసాధన దిశగా తయారు చేసుకునేది?
   1) వార్షిక పథకం 2) యూనిట్ పథకం
   3) వార్షిక పరీక్షలు 4) బ్లూ ప్రింట్
3. ఉపాధ్యాయుడు తాను తీసుకోబోయే సెలవులను కూడా పరిగణనలోకి తీసుకొని కింది వాటిలో దేన్ని రూపొందించుకోవాలి?
   1) వార్షిక పథకం 2) యూనిట్ పథకం
   3) వార్షిక పరీక్షలు 4) బ్లూ ప్రింట్
4. వార్షిక పథకం వల్ల కలిగే ఒక ప్రయోజనం?
   1) సెలవులను వాడుకోవచ్చు
   2) సమయాన్ని ఇష్టానుసారంగా వాడుకోవచ్చు
   3) రుతువులను, సహజ వనరులను ఉపయోగించి బోధించవచ్చు
   4) బోధన కష్టతరంగా పూర్తి చేయవచ్చు
5. ఒక కేంద్రీయ ఇతివృత్తం లేదా ప్రయోజనం చుట్టూ వ్యవస్థీకరించిన కృత్యాలు, అనుభవాల అభ్యసనానికి తోడ్పడే పాఠ్య విషయ భాగం?
   1) పాఠ్య పుస్తకం 2) పాఠ్య ప్రణాళిక
   3) యూనిట్ 4) సబ్జెక్ట్
6. పరస్పర సంబంధం ఉన్న ఒక సుదీర్ఘమైన సబ్జెక్ట్ విషయాన్ని యూనిట్ లేదా ప్రమా ణం అంటారని తెలిపినవారు?
   1) వెస్లవే 2) కిల్‌ప్యాట్రిక్
   3) బ్లూమ్స్ 4) ప్రెస్టన్
7. బోధనా యూనిట్‌లో విషయం, పద్ధతి రెం డూ ఉంటాయని తెలిపిందెవరు?
   1) థర్బర్, కొల్లెట్ 2) ప్రెస్టన్
   3) వెస్లవే 4) థామస్
8. మంచి యూనిట్ లక్షణాల్లో లేనిది?
   1) కృత్య అనుభవం
   2) త్వరగా పూర్తి చేసేది
   3) భవిష్యత్ అవసరాలు
   4) నిత్యజీవితంలో సంబంధం
9. యూనిట్ భావనలో సమగ్రమైన విషయ భావంలో ఏ సూత్రాన్ని కలిగి ఉండాలి?
   1) బహు సందేశ సూత్రం
   2) ద్వి సందేశ సూత్రం
   3) ఏక సందేశ సూత్రం
   4) పైవేవీకాదు
10. యూనిట్ పథకాన్ని తయారు చేసేటప్పుడు ఎవరిని సంప్రదించాలి?
    1) ప్రధానోపాధ్యాయుడు
    2) అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు
    3) జిల్లా విద్యాశాఖాధికారి
    4) తెలివి కలిగిన విద్యార్థి
11. విద్యార్థి సాధనను కొలవవచ్చు అని తెలియజేసిన వారెవరు?
    1) బ్లూమ్స్ 2) జాన్ డ్యూయి
    3) ప్రెస్టన్ 4) గ్లేసెస్
12. యూనిట్ దశల్లో ప్రేరణ కలిగించడం ఏ దశకు సంబంధించింది?
    1) సంగ్రహపరచడం
    2) పునఃశ్చరణ
    3) ప్రారంభక సోపానం
    4) అభివృద్ధి పరిచే సోపానం
13. యూనిట్ పథకం అమలు దశల్లో మూ ల్యాంకన పద్ధతులు ఉండే సోపానం?
    1) అభివృద్ధి పరిచే సోపానం
    2) ఉప సంహారక సోపానం
    3) ప్రారంభక సోపానం
    4) సంగ్రహపరచడం
14. యూనిట్ పథకం వల్ల కలిగే ప్రయోజనం:
    1) విద్యార్థి కేంద్రీకృతం
    2) బోధనతో పరీక్షలకు తయారీ
    3) విద్యార్థులు స్తబ్దతతో ఉన్నా బోధించవచ్చు
    4) పైవన్నీ
15. ఉపాధ్యాయుడు పనిచేసే తత్వం, విద్యార్థుల గురించి అతనికున్న సమాచారం,విద్యా లక్ష్యాలపై అతనికి ఉన్న అవగాహన, బోధించాల్సిన విషయం గురించి జ్ఞానం, ఫలితమైన పద్ధతులను ఉపయోగించడంలో అతని సామర్థ్యం 'పాఠ్యపథకం'లో ఉంటాయని తెలిపిన వారెవరు?
    1) థర్బర్ 2) గ్లేసెస్
    3) ప్రెస్టెస్ 4) లెస్టర్ బి. పెండ్స్
16. సమీప భవిష్యత్తులో ఉపాధ్యాయుడు బోధించబోయే చర్య కోసం రూపొందించిన పథకం?
    1) వార్షిక పథకం 2) యూనిట్ పథకం
    3) పాఠ్య పథకం 4) ఏదీకాదు
17. కిందివాటిలో ఉత్తమ పాఠ్య పథకానికి ఉండాల్సిన లక్షణం కానిది?
    1) లక్ష్యాలను స్పష్టంగా చూపాలి
    2) ఉపాధ్యాయునికి సులభతరంగా ఉండాలి
    3) మూల్యాంక సాధనలను పొందుపరచాలి
    4) బోధనా కృత్యాలను సూచించాలి
18. హెర్బార్షియన్ విధానంలో బోధనా ప్రమాణ కృత్యాలను ఎన్ని దశలుగా రూపొందించారు?
    1) 4 2) 3 3) 5 4) 2
19. ఉపాధ్యాయుడు విషయాన్ని హాజరు పరచడం అనే ప్రక్రియకు ప్రాధాన్యం ఇచ్చిన విధానం?
    1) బ్లూమ్స్ మూల్యాంకన విధానం
    2) హెర్బార్షియన్ విధానం
    3) RCEM విధానం
    4) పైవన్నీ
20. అప్రిసెప్టల్ మాస్ థియరీ ఆఫ్ లెర్నింగ్‌పై ఆధారపడి క్లాసికల్ హ్యూమన్ ఆర్గనైజేషన్ థియరీ ప్రభావం కలిగిన విధానం?
    1) హెర్బార్షియన్ విధానం
    2) బ్లూమ్స్ మూల్యాంకన విధానం
    3) RCEM విధానం
    4) పైవన్నీ
21. కిందివాటిలో హెర్బార్షియన్ విధానంలోని దశ ఏది?
    1) వివరించడం 2) పరిశీలించడం
    3) భేదాలు గుర్తించడం
    4) పోలిక లేదా సంసర్గం
22. హెర్బార్షియన్ విధానంలో బోధించబోయే పాఠ్యాంశానికి సంబంధించిన విద్యార్థి పూర్వ జ్ఞానాన్ని ఏ దశలో తెలుసుకుంటారు?
    1) సాధారణీకరం 2) అన్వయం
    3) సన్నాహం 4) హాజరుపరచడం
23. పాఠ్యపథక నిర్మాణంలో సమ్మిళిత కృత్యాలు అంటే?
    1) ఉన్ముఖీకరణ
    2) అభ్యసించిన విషయ జ్ఞానంతో సాధారణీకరణ, నియోజన
    3) బోధనా విషయాన్ని హాజరు పరచడం
    4) శీర్షికా ప్రకటన
24. అన్ని సబ్జెక్టుల బోధనకు అనుకూలమైన విధానం?
    1) హెర్బార్షియన్ విధానం
    2) బ్లూమ్స్ విధానం
    3) RCEM విధానం
    4) ఏదీకాదు
25. బ్లూమ్స్ విధానంలో ఎన్ని సోపానాలు ఉన్నాయి?
    1) 5 2) 3 3) 4 4) 2
26. కిందివాటిలో బ్లూమ్స్ విధానంలో లేని దశ లేదా మూల్యాంకన ఉపగమం పాఠ్యపథక దశ కానిది?
    1) విద్యా లక్ష్యాల రూపకల్పన
    2) అభ్యసన అనుభవాల కల్పన
    3) పునఃశ్చరణ
    4) ప్రవర్తనా మార్పును మూల్యాంకనం చేయడం
27. హెర్బార్ట్ విధానంలో విషయ వ్యవస్థీకరణ లేదా హాజరుపరచడానికి ప్రాముఖ్యం ఇచ్చారు. బ్లూమ్స్ విధానంలో దేనికి ప్రాధాన్యం ఇచ్చారు?
    1) బోధనోపకరణ 2) అభ్యసనం
    3) బోధన 4) లక్ష్యాధార కృత్యాలు
28. 'ఫలవంతమైన బోధన అంటే తాను పనిచేసే వాతావరణంలోని వ్యక్తుల చేత మెప్పు పొందేలా, నిర్ధారిత ఫలితాల సాధనకు ప్రత్యేక రీతిలోని ఉపాధ్యాయుని సామర్థ్యం' అని తెలిపిన వారెవరు?
    1) బిడిల్ 2) హెర్బార్ట్
    3) బ్లూమ్స్ 4) ప్రెస్టన్
29. 'సూక్ష్మంగా చెప్పాలంటే ఒక వ్యక్తి జ్ఞానం, నైపుణ్యాలు, వైఖరులు, చింతనా పద్ధతులను సంపాదిస్తూ, ధారణ చేస్తూ వినియోగిస్తున్నప్పుడు అతడి ప్రవర్తన ఏ ప్రక్రియ ద్వారా సంస్కరితమవుతుందో ఆ ప్రక్రియే అభ్యసనం' అని నిర్వచించినవారు?
    1) మన్ 2) కొలిస్నిక్
    3) గ్లేసెస్ 4) ప్రెస్టన్
30. 'చుట్టూ ఉన్న ప్రపంచంలో మనం చేసే పనులు, పరిశీలనల వల్ల ఇంచుమించు శాశ్వతంగా సంస్కరితమయ్యే ప్రక్రియే అభ్యసనం' అని నిర్వచించిన వారు?
    1) మన్ 2) కొలిస్నిక్
    3) గ్లేసెస్ 4) ప్రెస్టన్

సమాధానాలు

1) 2; 2) 1; 3) 1; 4) 3; 5) 3;
6) 4; 7) 1; 8) 2; 9) 3; 10) 2;
11) 4; 12) 3; 13) 2; 14) 1; 15) 4;
16) 3; 17) 2; 18) 2; 19) 2; 20) 1;
21) 4; 22) 3; 23) 2; 24) 1; 25) 3;
26) 3; 27) 4; 28) 1; 29) 2; 30) 1.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. అభ్యసన అనుభవాల జ్ఞానాత్మక, భౌతిక, స్వాభావిక వనరుల ప్రధాన వనరు? (డీఎస్సీ–2012)
   1) తరగతి గది
   2) ప్రసార మాధ్యమాలు
   3) సమాజం 4) పాఠశాల
2. వార్షిక ప్రణాళికను ఎప్పుడు, ఎవరు రూపొందించాలి? (డీఎస్సీ–2012)
   1) నూతన సంవత్సరానికి, ఉపాధ్యాయుడు
   2) సంవత్సర ఆరంభంలో, ఉపాధ్యాయుడు
   3) విద్యా సంవత్సర ఆరంభంలో, ఉపాధ్యాయుడు
   4) విద్యా సంవత్సరాంతంలో నూతన విద్యాసంవత్సరానికి, ఉపాధ్యాయుడు
3. ఫలవంతమైన బోధన అంటే? (డీఎస్సీ–2004)
   1) తాను పనిచేసే ప్రదేశంలోని వ్యక్తుల మెప్పు పొందేలా, నిర్ధారిత ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయుడు ప్రత్యేక రీతిలో ప్రదర్శించే సామర్థ్యం
   2) విద్యార్థుల్లో పఠన, లేఖన శక్తులను పెంపొందించడం
   3) పాఠ్య ప్రణాళిక పూర్తి చేసి, పరీక్షలు నిర్వహించడం
   4) బోధన తన విధి అన్నట్లుగా పాఠాలు చెప్పడం
4. విద్యార్థిలో అతి ప్రధాన ఫలితాలు కనిపించేటట్లు రూపొందిన సమాచారాలు అనుభవాల సవ్యవస్థిత కేంద్రరాశి? (డీఎస్సీ–2004)
   1) పాఠం 2) సబ్ యూనిట్
   3) యూనిట్ 4) పాఠ్య పుస్తకం
5. డాక్టర్ మారిషస్ విధానంలో యూనిట్‌లో ఉండే దశల సంఖ్య? (డీఎస్సీ–2004)
   1) 5 2) 4 3) 3 4) 2
6. పాఠ్యపథక రచనలో తొలిసారిగా ఒక క్రమబద్ధమైన విధానాన్ని ప్రవేశ పెట్టింది? (డీఎస్సీ–2002)
   1) మోరిసన్ 2) జె.ఎస్. హెర్బర్ట్
   3) బ్లూమ్స్ 4) గెగ్నే

సమాధానాలు

1) 3; 2) 4; 3) 1; 4) 3; 5) 1;
6) 2.

సహజ ఉద్భిజ సంపద

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ జాగ్రఫీ

ఆవరణ శాస్త్ర రీత్యా దట్టమైన వృక్షాలు ఆవరించి ఉన్న ప్రాంతాలనే అడవులు అంటారు. అడవులు పునర్వినియోగ వనరులు. ఇవి దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి. అందువల్ల అడవులను జాతీయ సంపదగా పరిగణిస్తారు.

- వర్షపాతం, నేలలు, ఉష్ణోగ్రత, ఎత్తు మొదలైన అంశాల ఆధారంగా దేశంలోని అడవులను 5 రకాలుగా వర్గీకరించొచ్చు. అవి...
  1. సతతహరితారణ్యాలు
  2. ఆకురాల్చు అరణ్యాలు
  3. ముళ్లజాతి అరణ్యాలు/చిట్టడవులు
  4. క్షార జలారణ్యాలు/టైడల్ అరణ్యాలు
  5. పర్వతీయ అరణ్యాలు/హిమాలయ అరణ్యాలు

1. సతతహరితారణ్యాలు: (Evergreen Forests) ఇవి ప్రధానంగా 26^{0}C - 27^{0}C ఉష్ణోగ్రత, 200 సెం.మీ – 250 సెం.మీ. వర్షపాతం, 500–1500 మీ. ఎత్తుగల ప్రాంతాల్లో పెరుగుతాయి. వీటిలో రెండు రకాలున్నాయి. అవి..

ఎ)ఆర్ద్ర సతతహరితారణ్యాలు: 250 సెం.మీ.ల కంటే ఎక్కువ వర్షపాతం గల ప్రాంతాల్లో ఇవి పెరుగుతాయి.

బి) శుష్క సతతహరితారణ్యాలు: 200 -250 సెం.మీ.ల మధ్య వర్షపాతం గల ప్రాంతాల్లో పెరుగుతాయి.

- ఇవి పశ్చిమ కనుమల దక్షిణ భాగం (కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో), ఈశాన్య రాష్ట్రాల్లో (ప్రధానంగా అస్సాం, మేఘాలయ, త్రిపుర, మణిపూర్, నాగాలాండ్), అండమాన్ నికోబార్ దీవుల్లో విస్తరించి ఉన్నాయి. పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లోని మైదానాల్లో కూడా కనిపిస్తాయి.
- ఈ వృక్షాలు చాలా దట్టంగా ఉండి 45 మీ. – 60 మీ. ఎత్తు వరకు పెరుగుతాయి. వీటి కలప చాలా గట్టిగా ఉండటం వల్ల వీటిని కఠిన దారు వృక్షాలు అంటారు. వీటిని వినియోగించడం చాలా కష్టతరం. కాబట్టి వీటి వాణిజ్య విలువ చాలా తక్కువ. వీటిని ఎక్కువగా కలప, కాగితం, అగ్గిపెట్టెల తయారీలో ఉపయోగిస్తారు.
- నీలగిరి, అన్నామలై పర్వతాల్లో పెరిగే తేమతో కూడిన సమశీతోష్ణ అరణ్యాలను 'షోలాస్' అంటారు. వీటిలో పెరిగే వృక్షజాతులు మహాగని, ఎబోని, రోజ్‌వుడ్, ఐరన్ వుడ్, గురుజాన్, టూన్, అయిని, తెల్సూర్, సిమార్, లారెల్ మొదలైనవి.

2. ఆకురాల్చు అడవులు: (Deciduous Forests) భారతదేశంలో అత్యధికంగా ఈ అరణ్యాలే విస్తరించి ఉన్నాయి. ఇవి మొత్తం ద్వీపకల్ప భారతదేశంలో (పశ్చిమ కనుమలు మినహా) ఉన్నాయి. వీటిని రుతుపవన/ఆయన రేఖా మండల అరణ్యాలు లేదా ఉష్ణ మండలపు ఆకురాల్చే అరణ్యాలు అని కూడా అంటారు.

- ఈ చెట్లు వసంత కాలంలో లేదా వేసవి ఆరంభంలో వర్షాభావ పరిస్థితులను తట్టుకొనేందుకు ఆకులు రాలుస్తాయి.
- వాణిజ్య పరంగా ఈ అరణ్యాలు అతి ముఖ్యమైనవి. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజిస్తారు. అవి:

ఎ) ఆర్ద్ర ఆకురాల్చు అరణ్యాలు: ఇవి 100–200 సెం.మీ వర్షపాతం గల కొండ ప్రాంతాలు, పీఠభూమి ఉపరితలాల్లో పెరుగుతాయి. ఇవి ముఖ్యంగా ఒడిశా, తూర్పు మధ్యప్రదేశ్, ఛోటా నాగపూర్, శివాలిక్ పర్వత సానువులు, బాబర్, టెరాయి నేలలు, సహ్యాద్రి పర్వతాల్లో విస్తరించి ఉన్నాయి. ఈ అడవుల్లోని వృక్షాలు 25-60 మీ. ఎత్తు వరకు పెరుగుతాయి. ఇవి వేడి, శుష్క వాతావరణ కాలంలో 6–8 వారాల పాటు ఆకులను రాలుస్తాయి. ఈ అరణ్యాల్లోని వృక్షాలు సాల్, టేకు, గుగ్గిలం (శివాలిక్ కొండల్లో), మంచి గంధం (కర్ణాటక), వెదురు మొదలైనవి. కలప, కొయ్య సామగ్రి, సబ్బులు, కాగితం పరిశ్రమల్లో వీటిని ఉపయోగిస్తారు. ఇవి భారత ఆర్థిక వ్యవస్థలో చాలా ముఖ్యమైనవి.

బి) అనార్ద్ర/ఉష్ణ మండల శుష్క ఆకురాల్చు అడవులు: ఇవి 70–100 సెం.మీ. వర్షపాతం గల పీఠభూములు, మైదానాల్లో ఎక్కువగా పెరుగుతాయి. ద్వీపకల్ప పీఠభూమిలో అధిక భాగం, గంగా మైదానం, పశ్చిమాన థార్ ఎడారి వరకు, హిమాలయాలకు పశ్చిమ కనుమలకు మధ్య గల విశాల భాగంలో విస్తరించి ఉన్నాయి. శుష్క (వేసవి) రుతువుల్లో ఆకులను విస్తారంగా రాల్చటం, వృక్షాలు బోడిగా కనపడటం ఈ అడవుల ముఖ్య లక్షణం. వీటిలోని వృక్షాలు టేకు, సాల్, ఎర్ర చందనం, గంధం, వెదురు మొదలైనవి.

3. ముళ్ల జాతి అరణ్యాలు/చిట్టడవులు (Thorny Forests): ఇవి ముఖ్యంగా 70 సెం.మీ. కంటే తక్కువ వర్షపాతం ఉండే శుష్క ప్రాంతాల్లో పెరుగుతాయి. ఇవి ప్రధానంగా రాజస్థాన్‌లో ఉన్నాయి. అలాగే పంజాబ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, గుజరాత్, పశ్చిమ కనుమల వర్షచ్ఛాయ ప్రాంతాల్లో విస్తరించి ఉన్నాయి. ఈ అరణ్యాల్లో ముఖ్యమైన చెట్లు బాబుల్, ఈత, తాటి, తుమ్మ, మొదలైనవి. ఈ చెట్ల వేళ్లు చాలా పొడవుగా ఉంటాయి. ఇవి అకేషియా వంశానికి చెందినవి. ఇవి 6 –10 మీ. ఎత్తు వరకు పెరిగి, ముళ్ల పొదలుగా, గిడస బారి ఉంటాయి. ఈ అడవుల్లో నాగ జెముడు, బ్రహ్మజెముడు వంటివి సాధారణంగా అన్నిచోట్లా ఉంటాయి.

4. మడ అరణ్యాలు (Tidal Forests):

- ఇవి ముఖ్యంగా బురద, ఒండ్రుతో కూడిన సముద్ర తరంగాలు, పోటు పాట్లకు గురయ్యే ఉప్పునీటి, మంచినీటి ప్రాంతాల్లో పెరుగుతాయి. ప్రధానంగా తీరాంచల్ ప్రాంతాలు, గంగా, మహానది, గోదావరి, కృష్ణా డెల్టాల్లోని ఏరులు, దీవుల్లో పెరుగుతాయి.
- ఇవి 30 మీ. వరకు ఎత్తు పెరుగుతాయి. వీటికి శ్వాస వేర్లు ఉంటాయి. ఇవి బురద నుంచి పైకి చొచ్చుకొని వస్తాయి. ఈ అడవుల్లో మడ చెట్లు ఎక్కువగా ఉండటం వల్ల వీటిని మడ అడవులు అంటారు. బెంగాల్ డెల్టా ప్రాంతంలో సుందరి వృక్షాలు ఎక్కువగా పెరుగుతాయి. అందువల్ల వీటిని సుందర వనాలు అంటారు. వీటిని క్షారజల, మాంగ్రూవ్ అడవులు అని కూడా పిలుస్తారు.
- తీర మైదానం, సారవంతమైన వ్యవసాయ భూముల్లోకి లవణీయత ప్రవేశించకుండా ఈ అడవులు నిరోధిస్తాయి. ఎత్తయిన వేలా తరంగాలు, సునామీ తరంగాలు, చక్రవాతాలు తీరాన్ని దాటే సమయంలో తీర ప్రాంతాల్లో ఎక్కువ నష్టం వాటిల్లకుండా కాపాడతాయి.
- ఈ అరణ్యాల్లో పెరిగే ప్రధాన వృక్షాలు ఉప్పుపొన్న, బొడ్డుపొన్న, రైజోపోరా, అవిసీనియా, సుందరి, పిండార్ మొదలైనవి.
- ఇవి ఎక్కువగా పశ్చిమ బెంగాల్, గుజరాత్, అండమాన్ నికోబార్ ప్రాంతాల్లో విస్తరించి ఉన్నాయి. నౌకలు, న్యూస్ పేపర్ తయారీలో వీటి కలపను ఉపయోగిస్తారు.

5. పర్వతీయ అరణ్యాలు(Mountain Forests) ఎత్తును బట్టి వీటిని హిమాలయాల్లోని సమశీతోష్ణ అడవులు (శృంగాకార అరణ్యాలు), ఆల్పైన్ అడవులుగా విభజిస్తారు.

మనదేశంలో ముఖ్యమైన మాంగ్రూవ్ అడవులుతూర్పు తీరంలో..

రాష్ట్రం	మాంగ్రూవ్ అడవులు
పశ్చిమ బెంగాల్	సుందర్‌బన్స్ అడవులు
ఒడిశా	మహానది, భిత్తర్‌కానిక
ఆంధ్రప్రదేశ్	కృష్ణా – గోదావరి డెల్టాలోని కోరింగ
తమిళనాడు	పాయింట్ కాలిమోర్, పిచ్చవరం
పశ్చిమ తీరంలో	
గుజరాత్	గల్ఫ్ ఆఫ్ కచ్
కర్ణాటక	కుందాపూర్
మహారాష్ట్ర	రత్నగిరి
కేరళ	వెంబనాడ్

జాతీయ అటవీ విధానం

- భారతదేశంలో 1894లో బ్రిటిష్‌వారు తొలి సారిగా అటవీ విధానాన్ని ప్రకటించారు. తర్వాత 1952లో భారత ప్రభుత్వం తొలిసారిగా జాతీయ అటవీ విధానం ప్రకటించింది. దీని ప్రకారం దేశం మొత్తం భూభాగంలో 1/3 వంతు అంటే 33.3%, పర్వతాలు, పీఠభూముల్లో 60%, మైదానాల్లో 20% అడవులు ఉండాలి.
- 1988లో 2వ అటవీ విధానాన్ని ప్రకటించారు. దీని ప్రకారం కొండ ప్రాంతాల్లో 66%, మొత్తం విస్తీర్ణంలో 33% అడవులు ఉండాలి.
- 2006లో నూతన పర్యావరణ విధానాన్ని ప్రకటించారు.
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం–జూన్ 5.
- భారతదేశంలో అడవుల శాతం 21.23.
- దేశంలో విస్తీర్ణం పరంగా అడవులు అత్యధికంగా ఉన్న రాష్ట్రాలు 1) మధ్యప్రదేశ్ 2) అరుణాచల్ ప్రదేశ్.
- విస్తీర్ణం పరంగా అడవులు స్వల్పంగా ఉన్న రాష్ట్రాలు 1) హర్యానా 2) పంజాబ్.
- దేశంలో శాతం పరంగా అధికంగా అడవులు ఉన్న రాష్ట్రాలు 1) మిజోరాం 2) అరుణాచల్ ప్రదేశ్. శాతం పరంగా తక్కువ అడవులు ఉన్న రాష్ట్రాలు 1) పంజాబ్ 2) హర్యానా

అటవీ సంపద

1. **సాల్ చెట్లు:** ఇవి హిమాలయాల్లో కాంగ్రా నుంచి దరాంగ్ వరకు, ఈశాన్య రాష్ట్రాల్లోని గారోహిల్స్, ఉత్తర తమిళనాడులో ఎక్కువగా విస్తరించి ఉన్నాయి. వీటిని బీమ్స్, రైల్వే స్లీపర్లు, పడవలు మొదలైన వాటి తయారీలో ఉపయోగిస్తారు. వీటి కలప చాలా గట్టిగా ఉంటుంది.
2. **ఎర్ర చందనం:** జంత్ర వాయిద్యాల తయారీలో ఉపయోగిస్తారు. ఈ వృక్షాలు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో పెరుగుతాయి. వీటిని దిగుమతి చేసుకునే దేశాలు జపాన్, జర్మనీ.
3. **గంధం:** దీనికి ప్రసిద్ధి చెందిన రాష్ట్రం కర్ణాటక. పరిమళ ద్రవ్యాలు (కాస్మోటిక్స్) తయారీలో ఉపయోగిస్తారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, ఒడిశా రాష్ట్రాల్లో కూడా ఇవి విస్తారంగా పెరుగుతాయి.
4. **ఎబోని:** కర్ణాటక, తమిళనాడు, మలబార్ తీరంలో ఎక్కువగా పెరుగుతాయి. దీనితో సంగీత పరికరాలు ముఖ్యంగా పియానో కిట్స్, క్యాస్కెట్లు తయారు చేస్తారు.
5. **బిర్చ్:** హిమాలయాల్లో ఎత్తయిన వాలు ప్రాంతాల్లో పెరుగుతాయి. దీన్ని ప్లైవుడ్, రేడియో క్యాబినెట్ల తయారీలో ఉపయోగిస్తారు.
6. **వెదురు:** పేదలు గృహ అవసరాలకు ఎక్కువగా ఉపయోగిస్తారు. అందువల్ల దీన్ని పేదవాని కలప (పూర్‌మ్యాన్ టింబర్) అంటారు.
7. **టేకు:** ఇది ఆకురాల్చు అడవుల్లో ముఖ్యమైన అటవీ ఉత్పత్తి. గృహోపకరణాల తయారీలో ఉపయోగిస్తారు.
8. **హల్దా:** దువ్వెనలు, రూళ్లకర్రల తయారీలో ఉపయోగిస్తారు. చిత్తడి నేలల్లో పెరుగుతుంది. కుర్చీలు, బుట్టలు, ఊయలల తయారీలో కూడా వాడతారు.
9. **లక్క:** ఇది ఆకురాల్చు అరణ్యాల్లో ముఖ్యమైన జంతు సంబంధ ఉత్పత్తి. దీన్ని లాక్సిఫర్ లక్క అనే కీటకం నుంచి తయారు చేస్తారు. లక్కను ఎక్కువగా ఉత్పత్తి చేసే రాష్ట్రాలు జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్. విద్యుత్ నిరోధకంగా, సీల్స్ వేయడానికి దీన్ని ఉపయోగిస్తారు.
10. **రెజిన్స్:** కృత్రిమ జిగుర్లు, దారాల తయారీలో ఉపయోగిస్తారు. వీటికి ప్రసిద్ధి చెందిన రాష్ట్రం అరుణాచల్‌ప్రదేశ్.
11. **కుష్ – కుష్ గడ్డి:** రాజస్థాన్‌లోని భరత్‌పూర్, మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో లభిస్తుంది. కూలర్లలో కూలింగ్ స్క్రీన్స్‌గా ఉపయోగిస్తారు.
    i) రూసా లెమన్, జింజర్ గడ్డి: మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, దక్షిణ భారతదేశంలో లభిస్తుంది. సుగంధ నూనెల తయారీకి ఉపయోగిస్తారు. రూసా గడ్డి తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో లభిస్తుంది. బన్ని, నల్, సర్‌కందా, సుకలు లాంటి గడ్డిని ఇళ్ల పై కప్పులకు ఉపయోగిస్తారు. సబాయి, ఎలిపెంటా, స్పీర్, పన్నీ లాంటివి పేపర్ తయారీలో ఉపయోగిస్తారు.
12. **తెండు/తునికి:** బీడీల తయారీలో ఉపయోగిస్తారు.
13. **తంగేడు:** తోళ్ల పదును, శుభ్రతలో ఉపయోగిస్తారు.
14. **ఫర్:** భారతదేశంలో దీన్ని 'సిల్వర్‌ఫర్' అంటారు. అగ్గిపుల్లలు, ప్యాకింగ్ పెట్టెల తయారీలో ఉపయోగిస్తారు.
15. **పైన్:** కర్పూర తైలం తయారీలో ఉపయోగిస్తారు.
16. **విల్లోస్:** వాయవ్య హిమాలయాలు, కశ్మీర్ లోయలో ఎక్కువగా ఉన్నాయి. క్రికెట్ బ్యాట్‌ల తయారీలో ఉపయోగిస్తారు.
17. **సేముల్:** బొమ్మలు, ప్యాకింగ్ బాక్సులు, అగ్గిపెట్టెల తయారీలో ఉపయోగిస్తారు.
18. **మల్బరీ:** కర్ణాటక, పశ్చిమ బెంగాల్‌లో ఎక్కువగా లభిస్తుంది. హాకీ స్టిక్స్, టెన్నిస్ రాకెట్, క్రికెట్ స్టంప్స్ తయారీలో ఉపయోగిస్తారు.
19. **తెల్సూర్:** పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, కేరళల్లో ఎక్కువగా లభిస్తుంది. పడవలు, రైల్వే స్లీపర్లు తదితరాల్లో ఉపయోగిస్తారు.
20. **చిరిస్:** తేయాకు పెట్టెల తయారీలో వాడతారు.
21. **శీషం:** ఫర్నీచర్, వ్యవసాయ పనిముట్లు, సంగీత పరికరాల తయారీలో ఉపయోగిస్తారు.
22. **మహువా:** దీని పండ్లతో నూనెను, పువ్వులతో వైన్ తయారు చేస్తారు.

Customer profitability analysis means?

BANK EXAMS

BANKING AWARENESS

1. Small (Manufacturing) Enterprises are those engaged in the manufacture, processing or preservation of goods and whose investment in plant and machinery (original cost excluding land and building) does not exceed ____
a) Rs. 1 crore b) Rs. 2 crore
c) Rs. 2.5 crore d) Rs. 5 crore
e) Rs. 10 crore

2. Expand the term ALM used in Banking / Finance sector?
a) Asset Liability Mismatch
b) Asset Liability Maturity
c) Asset Liability Management
d) Asset Liability Manpower
e) None of the above

3. The statements that are to be submitted to RBI, from time to time, by Commercial Banks are called 'BSR'. BSR stands for:
a) Bank's Selling Rate
b) Basic Statistical Return
c) Annual returns submitted by banks to RBI in respect of priority sector advances
d) Quarterly statement of advances to agriculture
e) None of the above

4. The level of CRR to be maintained by scheduled banks with RBI is mentioned in ____.
a) RBI Act 1934
b) BR Act 1949
c) Companies Act 1956
d) NI Act 1885
e) RBI Notification

5. Lien is a/an _____ of the creditor to retain possession.
a) Right b) Obligation
c) Instrument d) Interest
e) None of the above

6. In core banking Solutions:
a) Branches are connected to a central host
b) Branch automation modules and delivery channels are incorporated
c) Transactions are done centrally and online
d) All of the above are correct
e) None of the above

7. Which of the following statement regarding Rural Infrastructure Development Fund (RIDF) is not correct?
a) Domestic banks deposit short fall in priority sector lending targets or weaker section lending or agriculture lending in RIDF.
b) RIDF corpus is estimated annually and for 2015-16 it is Rs.25,000 crore.
c) Interest is Bank Rate less 2% to 4% and period of deposit for RIDF is determined by RBI
d) Amount deposited in RIDF by banks is not eligible investment for priority sector classification
e) None of the above

8. Maximum compensation an Ombudsman is empowered to award in respect of deficiency in service of the Credit Card operations is:
a) Rs. 50,000/- b) Rs. 1 lakh
c) Rs. 5 lakh d) Rs. 10 lakh
e) Rs. 25,000/-

9. Which of the following cannot participate in the call money market?
1. Banks (including co-operative banks)
2. Land development banks
3. Primary dealers
4. Financial institutions
5. Mutual funds players
a) 1, 3 and 4 b) 1, 2 and 3
c) 2, 3 and 4 d) 2, 4 and 5
e) None of the above

10. Treasury bills are issued by ______ through ______ for maturities of 91 days, 182 days and 364 days for pre-determined amounts.
a) RBI, GOI b) GOI, RBI
c) RBI, Exim bank
d) GOI, Exim bank e) RBI, SBI

11. In the call money (a money market instrument), funds borrowed by banks need to be repaid ____.
a) On the same day
b) On the next working day
c) Within a fortnight
d) Within a year
e) Within a week

12. Customer profitability analysis means:
a) Exercise done by bank before lending to a customer
b) Exercise before opening a new branch
c) Assessing the profitability of customer's business
d) Only a and c
e) None of the above

13. Liquidity with a banker means:
a) Cash on Hand
b) Cash and Bank balances
c) Short-term current assets to convert into cash
d) All of the above
e) None of the above

14. In the notice money (a money market instrument), funds borrowed by banks need to be repaid ____.
a) On the same day
b) On the next working day
c) Within a fortnight
d) Within a year
e) Within a week

15. Cardinal principles of lending are ______
a) Safety and liquidity
b) Profitability and diversification of risks
c) Purpose and security
d) Only a and c
e) a, b and c

16. In the term money (a money market instrument), funds borrowed by banks need to be repaid ____.
a) On the same day
b) On the next working day
c) Within a fortnight
d) Within a year
e) Within three years

17. Derivates refer to _____ price.
a) Past b) Present
c) Future d) Market
e) None of the above

18. As a practice, all banks now deduct some amount from their pre- tax income and set aside in a separate account to create a cushion against loans which may go bad. This is called?
a) CRR b) SLR c) Provisioning
d) PLR e) None of the above

19. Which of the following statements regarding CP is not correct?
a) CP is a negotiable instrument
b) CP is issued in the form of a promissory note
c) Banks can invest in CP if it is issued in Demat form
d) CP, being a tradable instrument, carries liquidity risk
e) Minimum amount of CP should be Rs.5 lakh

20. One of the following statements is not true with respect to RTGS:
a) Funds are transferable from the branch of one bank to the branch of another bank
b) Only the corporate and Government departments can avail of the facility
c) The RTGS system is maintained and operated by the RBI
d) Each participant bank here of the RTGS will be required to open a dedicated settlement account for putting through its RTGS transactions
e) None of the above

21. In repo transaction, banks ____ RBI.
a) Lend to b) Borrow from
c) Deposit money in a special account with
d) Extend a repurchase agreement
e) b and d

22. Sanjay, a minor aged 11 years, desires to open a saving account. His mother is illiterate and his father has become sanyasi. He has his grandparents. Who will be his natural guardian?
a) Father b) Mother
c) Grand father
d) Guardian appointed by court
e) Sanjay himself can operate

23. The benefit accruing to traders who play in different markets, simultaneously - profits accrue, as markets are imperfect, is known as ______.
a) Leverage b) Arbitrage
c) Derivative d) Swap
e) None of the above

24. A minor for whom the court has appointed a guardian attains majority on completion of
a) 21 years b) 18 years
c) 15 years d) 17 years
e) 20 years

25. In saving account deposits, interest is paid on_____ balance
a) Maximum b) Average daily
c) Half yearly average
d) Balance at the end of month
e) None of the above

26. A stop payment instruction of a cheque can be issued by?
a) The payee b) The endorsee
c) The drawer d) The drawee
e) None of the above

27. The level of SLR to be maintained is mentioned in _____.
a) RBI Act 1934
b) BR Act 1949
c) Companies Act 1956
d) NI Act 1885
e) None of the above

28. Which of the following components is exempted from DTL (Demand and Time Liabilities) calculation?
a) Foreign outward remittances in transit
b) Net inter-bank borrowings/deposits with maturity not exceeding 14 days (call/ notice money liability)
c) Demand and time deposits
d) Overseas borrowings
e) None of the above

29. Forged cheque is:
a) Valid for payment
b) Invalid and hence cannot be paid
c) Post-dated and hence cannot be paid
d) Stale-cheque and hence cannot be paid
e) Ante-dated and hence cannot be paid

30. Security feature available with smart card:
a) Multiple pins
b) Retinal pattern verification
c) Dynamic signature verification
d) Vein recognition
e) All of the above

31. A bank on whom a cheque is drawn by the customer is called as ___
a) Collecting bank
b) Paying bank
c) Advising bank
d) Issuing bank
e) Confirming bank

KEY:

1) d; 2) c; 3) b; 4) a; 5) a; 6) d; 7) d; 8) b; 9) d; 10) b; 11) b; 12) c; 13) d; 14) c; 15) e; 16) d; 17) c; 18) c; 19) d; 20) b; 21) e; 22) b; 23) b; 24) a; 25) b; 26) c; 27) b; 28) b; 29) b; 30) e; 31) b